# ఎదురు చూడడానికి బదులు, తయారీలు చేయండి ..... 9-1-75

తన యొక్క సర్వ శ్రేష్ఠ లేదా కళ్యాణకారీ సంకల్పంతో సత్యయుగీ, పావన సృష్టి యొక్క సృజన చేసే సృజనాకరుడు శివబాబా మాట్లాడుతున్నారు -

నిరాకారి, ఆకారి, సాకారి ఈ మూడు స్థితులను సమానంగా తయారు చేసుకున్నారా? సాకార రూపంలో స్థితులవ్వడం ఎంత సహజంగా అనుభవం చేసుకుంటున్నారో అంతగానే ఆకారీ స్వరూపం అనగా మీ యొక్క సంపూర్ణ స్థితి లేదా మీ యొక్క అనాదీ స్వరూపం, నిరాకారి స్థితిలో స్థితులవ్వడం కూడా సహజంగా అనుభవం అవుతుందా? సాకారీ స్వరూపం ఆది స్వరూపం, నిరాకారి అనాది స్వరూపం. ఆది స్వరూపం సహజం అనిపిస్తుందా లేక అనాది రూపంలో స్థితులవ్వడం సహజం అనిపిస్తుందా? అది అవినాశీ స్వరూపం మరియు సాకారీ స్వరూపం పరివర్తన అయ్యే స్వరూపం. మరైతే ఏది సహజంగా ఉండాలి? సాకారీ స్వరూపం యొక్క స్మృతి స్వతహాగా ఉంటుందా లేక నిరాకారీ స్వరూపం యొక్క స్థితి స్వతహాగా ఉంటుందా లేదా స్మృతిలోకి తెచ్చుకోవాల్సి వస్తుందా, నేను ఎవరు, ఎలాంటి వాడినో దానిని స్మృతిలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఏముంది. ఇప్పటి వరకు స్మృతి స్వరూపంగా తయారుకాలేదా? ఇదే అంతిమ స్థితియా? లేక చాలా సమయం యొక్క అభ్యాసియే అంతిమంలో ఆ స్థితిని పొంది పాస్‌విత్‌ఆనర్ అవుతారా? వర్తమాన సమయంలో పురుషార్థీల మనసులో ఈ సంకల్పం వస్తుంది - అంతిమంలో విజయీ అవుతాం లేదా అంతిమంలో నిర్విఘ్న మరియు విఘ్న వినాశకులు అవుతామని. ఈ సంకల్పమే రాయల్ రూపం యొక్క సోమరితనం అంటే రాయల్ మాయ. ఇది సంపూర్ణంగా తయారవ్వడంలో విఘ్నం వేస్తుంది. ఈ సోమరితనమే సఫలతామూర్తిగా మరియు సమానమూర్తిగా అవ్వకుండా చేస్తుంది. రెండవ సంకల్పం- వినాశనం యొక్క ఘడియలు లెక్కించుకుంటున్నారు. ఏమవుతుందో, ఎలా అవుతుందో, అవుతుందో అవ్వదో అని ఆలోచిస్తున్నారు. ఇది నిదానమైన స్వరూపం కాదు, ఇది సంశయం యొక్క రూపం. అందువలనే నిదానము అనే మాట వాడకుండా రాయల్ అనే మాట మాట్లాడుతున్నారు. ఏమవుతుందో? ఎలా అవుతుందో? ఈ స్వరూపంతో ఆలోచిస్తున్నారు. సమయం ఎంత సమీపంగా వస్తూ ఉందో అంతగా స్వయాన్ని సత్యయుగ దేవీ దేవతల యొక్క విశేషతలకు సమీపంగా తయారు చేసుకుంటున్నారా? వినాశనం ఎవరికోసం అవుతుంది, ఎవరి కోసం అవుతుందో తెలుసా? తీవ్రపురుషార్థీలు లేదా సంపూర్ణంగా తయారైన ఆత్మల కోసం సంపూర్ణ సృష్టి లేదా సతోప్రధాన ప్రకృతి యొక్క ప్రాలబ్ధాన్ని అనుభవించేందుకు వినాశనం జరగాలి. మరైతే వినాశనం యొక్క ఘడియలు లెక్కించుకుంటూ ఉండాలా లేదా స్వయాన్ని సంపూర్ణ సతోప్రధానంగా తయారుచేసుకునేటందుకు బాబా సమాన లక్షణాలను మాటిమాటికి లెక్కించుకుంటూ ఉండాలా? వినాశన ఘడియల కోసం ఎదురు చూడడానికి బదులు, ఇప్పటి నుండే స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోవడంలో మరియు బాబా సమానంగా తయారయ్యి తయారుగా ఉండాలి. కానీ ఎదురు చూడడంలో ఎక్కువగా ఉంటున్నారు. ప్రాలబ్ధం అనుభవించేవారే ఇలా ఎదురుచూడడంలో ఉంటే సాధారణ ప్రాలబ్ధం పొందే ఇతర ఆత్మల వరకు కూడా ఈ సూక్ష్మ సంకల్పం చేరుతుంది. ఫలితం చూస్తే ఎక్కువమంది ఆత్మలు ఏమంటున్నారంటే వినాశనం అయినప్పుడు చూద్దాం. ప్రత్యక్ష ప్రభావం చూసినప్పుడు మేము కూడా పురుషార్థం చేసేస్తాం, ఏమవుతుందో, ఎలా అవుతుందో ఇది ఎవరికి తెలుసు, నిమిత్తం అయిన ఆత్మల యొక్క ఈ


Created by Universal Document Converter

తరంగాలు ఇతరులను కూడా బలహీనంగా చేయడానికి లేదా భాగ్యహీనులుగా చేయడానికి కారణం అవుతున్నాయి. ఈ సమయంలో మీ అందరిదీ జగన్మాత, జగత్‌పిత లేదా మాస్టర్ రచయిత స్థితి. కనుక రచయిత యొక్క ప్రతి సంకల్పం లేదా వృత్తి యొక్క తరంగాలు రచనలో స్వతహాగానే వచ్చేస్తాయి. అందువలన వర్తమాన సమయంలో నేను ఏదైతే కర్మ చేస్తానో అది చూసి అందరూ చేస్తారు కేవలం ఈ ధ్యాస పెట్టుకోవడమే కాదు, కానీ దాంతో పాటు నేను ఏ సంకల్పం చేస్తానో, నా వృత్తి ఎలా ఉంటుందో, వాయు మండలంలో లేదా ఇతరాత్మలకు అలాంటి తరంగాలు వ్యాపిస్తాయి అనే ఈ స్లోగన్ కూడా స్మృతిలో ఉంచుకోవడం అవసరం. లేకపోతే రచయితలైన మీ యొక్క రచన బలహీనంగా అంటే తక్కువ పదవి పొందేవారిగా అయిపోతారు. రచయిత యొక్క లోపం రచనలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. అందువలన ఇప్పుడు మీ బలహీన సంకల్పాలను కూడా సమర్ధవంతంగా తయారు చేసుకోండి. సంకల్పంతో సృష్టిని రచించారు అని మహిమ ఉంది. అది ఈ సమయం యొక్క మహిమే. ఎలాంటి సంకల్పమో అలాంటి మీ రచన రచించడానికి నిమిత్తం అవుతారు. అందువలనే ప్రతి నక్షత్రంలో వేర్వేరు ప్రపంచం ఉందని చెబుతారు. అనేక ఆత్మలకి నేను ఆధారం అని స్మృతిలో ఉంచుకుంటూ నడుస్తున్నారా? లేక ఇది బాప్‌దాదా పనా? మీ పనియా లేక బాబా పనియా? ప్రాలబ్ధం పొందేవారు పురుషార్ధం చేయాలా లేక బాబా చేయాలా? తీసుకోవడంలో కొంచెం కూడా తక్కువ చేసుకోకూడదనుకుంటున్నారు. లేదా తీసుకునే సమయంలో ఎవరితోనూ తక్కువగా భావించడం లేదు. నాకు కూడా అధికారం ఉందనుకుంటున్నారు. అదేవిధంగా ప్రతి విషయాన్ని చేయడంలో కూడా మిమ్మల్ని మీరు అధికారిగా భావిస్తున్నారా? లేక చేసే సమయంలో మేము చిన్నవాళ్ళం ఇది పెద్దవాళ్ళ పని అని అనుకుంటున్నారా? తీసుకునే సమయంలో అయితే చిన్నవాళ్ళమైనా మేము తక్కువ కాదు అంటున్నారు. చిన్నవారికి కూడా అన్ని అధికారాలు కావాలనుకుంటున్నారు. చిన్నవారిని కూడా పెద్దగా భావించాలా లేక తయారవ్వాలా? ఏది చేస్తారో అది పొందుతారా లేక ఏది ఆలోచిస్తారో అది పొందుతారా? నియమం ఏమిటి? ఆలోచించడం, మాట్లాడడం మరియు చేయడం ఈ మూడు ఒకేలా సమానంగా తయారుచేసుకోండి. ఆలోచించడం మరియు మాట్లాడడం చాలా గొప్పగా; చేయడం ఏమీ లేదు. ఇలాంటి వారు ఆలోచిస్తూ మరియు మాట్లాడుతూనే సమయం అంతా గడిపేస్తారు. చేయడం ద్వారా ఏదైతే పొందాలో అది వారు పొందలేరు. స్వయాన్ని శ్రేష్ఠ పదవి నుంచి వంచితం చేసుకుంటారు. తమ రచనని కూడా వంచితం చేస్తారు. అందువలన చెప్పడం తక్కువ చేయడం ఎక్కువ ఉండాలి. శ్రమ చేసి పొందుతాను అనే లక్ష్యం సదా గుర్తుపెట్టుకోండి. నన్ను కూడా మహారథీగా లేదా సేవాధారిగా భావించాలి. నాకు కూడా అధికారం ఇవ్వాలి, స్నేహం లేదా సహయోగం ఇవ్వాలి. ఇవన్నీ అడిగే వస్తువులు కాదు. అడిగే విషయాలు కాదు. శ్రేష్ట కర్మ, శ్రేష్ట వృత్తి, శ్రేష్ఠ సంకల్పానికి సిద్ధి రూపంలో ఈ అన్ని విషయాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. అందువలన ఈ సాధారణ సంకల్పాలలో లేదా వ్యర్ధ సంకల్పాలలో స్వయాన్ని వ్యర్ధంగా పోగొట్టకండి. అర్ధమైందా!

**ఈవిధంగా బాబా సమానంగా గుణాలు మరియు కర్మ చేసేవారికి, ప్రతి సంకల్పంలో బాధ్యత ఉంది అని భావించే వారికి సంకల్పంలో కూడా సోమరితనం తొలగించుకునేవారికి, సదా బాబా సమానమైన బాబాకి సాతీ అయి తోడు నిలుపుకునేవారికి ప్రతి పాత్రను సాక్షిగా వ్యవహరించే వారికి, సర్వ శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియ స్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# జ్వాలా రూప స్థితి ..... 16-1-75

విశ్వపరివర్తనకు ఆధారమూర్తి, సర్వ సంబంధాలు మరియు ప్రకృతి యొక్క సర్వ ఆకర్షణలకు అతీతమైన ఆకర్షణామూర్తి బాప్‌దాదా జ్ఞాన రత్నాలైన పిల్లలతో మాట్లాడుతున్నారు-

స్వయాన్ని నయనాలలో నిండి ఉన్న కంటి వెలుగుగా లేదా నయన రత్నాలుగా భావిస్తున్నారా? స్వయాన్ని బాప్‌దాదా యొక్క నయన సితారగా భావిస్తున్నారా? నయనాల ఎదురుగా ఉన్నారా? లేక నయనాలలో నిండి ఉన్నారా? రెండురకాలైన సితారలు ఈ సమయంలో మెరుస్తూ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ స్వయాన్ని అడగండి నేను ఏ సితారను. లీనమై ఉన్నవారి లక్షణాలు ఏమిటి? నయనాల ఎదురుగా ఉన్న వారి మధ్యలో అనగా ఇద్దరి మధ్యలో మూడవవారు వచ్చే అవకాశం ఉంటుంది. అంటే ఏదో ఒక విఘ్నం నిరంతరంలో అంతరం తీసుకువస్తుంది. కానీ ఎవరైతే నయనాలలో లీనమై ఉంటారో వారు బాబా సమానంగా ఉంటారు. ఏ పరిస్థితి, లేదా ప్రకృతి అనగా పంచతత్వాలు కూడా బాబా నుండి వారిని వేరు చేయలేవు. వారు సదా విజయీ నిరంతరం ఏకీరసంగా మరియు ఒకరి సంలగ్నతలోనే నిమగ్నమై ఉంటారు. ఒకే బాబా మరియు బాబా సమానంగా సదా ఈశ్వరీయ సేవ అంతే. ఇవి తప్ప ఇంకేమీ వారికి కనిపించవు. వారి దృష్టి , వృత్తి మరియు స్మృతి ఈ మూడు సదా సమర్ధంగా ఉంటాయి. అంటే వ్యర్థం సమాప్తి అయిపోతుంది. ఈవిధంగా అయ్యారా లేక అవ్వాలా, విశ్వపరివర్తనకు ఆధారమూర్తులైన వారు స్వయాన్ని పరివర్తన చేసుకున్నట్లుగా అనుభవం చేసుకుంటున్నారా. ఒకవేళ ఆధారమూర్తులు సంపూర్ణంగా పరివర్తన కాకుండా ఇప్పటికీ స్వయంలో లోపాలను అనుభవం చేసుకున్నట్లయితే తిరిగి విశ్వపరిర్తన ఎలా జరుగుతుంది? ఆధారమూర్తులు స్వయం కోసం కొంచెం సమయం అవసరం అని భావిస్తున్నారా లేక విశ్వ పరివర్తన కోసం ఇప్పుడు సమయం కావాలా? ఆధారమూర్తులైన వారి దృఢ సంకల్పంలో అప్పుడప్పుడు అలజడికర సంకల్పాలు ఉంటున్నాయి. కనుక వినాశనార్థం నిమిత్తమైన ఆత్మల్లో కూడా అప్పుడప్పుడు ఆవేశం, అప్పుడప్పుడు తెలివిలోకి రావడం... ఇలా జరుగుతుంది. ఆధారమూర్తి ఆత్మల యొక్క సంకల్పమే వినాశనార్థం నిమిత్తమైన ఆత్మల ప్రేరణకు ఆధారం. కనుక మిమ్మల్ని మీరు అడగండి. ప్రేరక శక్తిసేన యొక్క సంకల్పం దృఢ నిశ్చయబుద్ధిగా ఉందా మరియు స్వయం తయారుగా ఉన్నారా? ఎలాగైతే యజ్ఞం రచించడానికి బ్రహ్మాబాబాతో పాటు బ్రాహ్మణులు నిమిత్తం అయ్యారో, అలాగే యజ్ఞం నుండి ప్రజ్వలితమయ్యే వినాశీ జ్వాలకు కూడా స్వయం జ్వాలారూపంగా అవ్వనంత వరకు వినాశన జ్వాల కూడా సంపూర్ణ జ్వాలా రూపం తీసుకోదు. ఒకసారి అగ్ని చెలరేగుతుంది, మరలా శీతలం అయిపోతుంది. కారణం ఏమిటి? ఎందుకంటే జ్వాలామూర్తి ప్రేరక ఆధారమూర్తి ఆత్మలు స్వయం ఇంకా సదా జ్వాలారూపంగా అవ్వలేదు. జ్వాలారూపంగా అవ్వాలనే దృఢ సంకల్పం స్మృతిలో ఉండడం లేదు. జ్వాలా రూపంగా అయ్యేటందుకు ముఖ్య మరియు సహజ పురుషార్థం ఏమిటి? ( నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు) ఈ స్మృతి సదా ఉండాలంటే దీనికోసం ఏమి పురుషార్థం చేయాలి? ఇప్పుడు అంతిమ విశేష పురుషార్థం ఏమి మిగిలి ఉంది (ఉపరామ స్థితి) ఇదైతే ఫలితం కానీ దానికి కూడా పురుషార్థం ఏమిటి? (అతీత స్థితి) అతీత స్థితి కూడా దేని ద్వారా వస్తుంది? ఏ సంలగ్నతలో ఉంటే వస్తుంది? ఇప్పుడు ఇంటికి తిరిగి వెళ్ళాలి. ఇదే ధ్యాసలో ఉండాలి. వెళ్ళడం అంటే ఉపరామం అవడం, ఎక్కడికి వెళ్ళాలో అలాంటి పురుషార్థం


Created by Universal Document Converter

స్వతహాగానే నడుస్తుంది. ఈ నిరాకారి ఇంటికి వెళ్ళాలి అంటే మీ వేషం కూడా ఆవిధంగా తయారుచేసుకోవాలి. కనుక ఈ కొత్త సంవత్సరంలో ఇదే విశేష పురుషార్థం చేయాలి, అదేమిటంటే తిరిగి వెళ్లాలి మరియు అందరిని తీసుకువెళ్ళాలి. ఈ స్మృతి ద్వారా స్వతహాగానే సర్వసంబంధాలు, ప్రకృతి యొక్క సర్వ ఆకర్షణల నుండి ఉపరామం అనగా సాక్షి అయిపోతారు. సాక్షి అవడం ద్వారా సహజంగానే బాబాకి తోడు అయిపోతారు, లేదా బాబా సమానంగా అయిపోతారు. సర్వులకు సదా జ్వాలారూపం కనిపిస్తుంది. అప్పుడే ఈ వినాశి జ్వాల కూడా మీ జ్వాలా రూపంతో పాటు స్పష్టంగా కనిపిస్తుంది. స్థాపనకు నిమిత్తం అయిన వారు ఎంత జ్వాలారూపంగా అవుతారో అంతగానే వినాశనం యొక్క జ్వాలా రూపం కూడా ప్రత్యక్షం అవుతుంది. దృఢ సంకల్పం అనే నిప్పు అంటించండి అప్పుడే వినాశన జ్వాల పెరుగుతుంది. ఇప్పుడు శీతలంగా ఉంది. ఆధారమూర్తులు కూడా ఇప్పుడు శీతలంగా ఉన్నారు. సంఘటన రూపంలో జ్వాలారూపం విశ్వ వినాశన కార్యాన్ని సంపన్నం చేస్తుంది. అల్ప ఆత్మల యొక్క దృడ సంకల్పం అల్పకాలికంగానే అక్కడక్కడ వినాశన జ్వాల ప్రజ్వలించడానికి నిమిత్తం అవుతుంది. కానీ మహావినాశనం మరియు విశ్వపరివర్తన అనేది సంఘటన యొక్క ఒకే శ్రేష్ఠ సంకల్పంతో తప్ప సంపన్నం అవ్వదు. అందువలన ఈ సంవత్సరంలో మీ అంతిమ స్థితి, సర్వ కర్మ బంధనాల నుండి ముక్తి, కర్మాతీత స్థితి అతీతము మరియు ప్రియము యొక్క సమానత సదా సరిగ్గా ఉండాలి. ఇలాంటి నిరాకారి స్థితిని సంఘటనా రూపంలో తయారు చేసుకోండి. అప్పుడు వినాశనం యొక్క దృశ్యాలు మరియు వెనువెంట కొత్త ప్రపంచం యొక్క దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ సంవత్సరం అందరూ ఈ పురుషార్థం చేయాలి. ఈ అంతిమ పురుషార్థం ద్వారానే స్వయం యొక్క మరియు వినాశనం యొక్క వేగం తీవ్రం అవుతుంది. సంకల్పం నడుస్తుందా? లేక సమాప్తం అయిపోయిందా ఏమవుతుందో, ఎలా అవుతుందో అని భయపడడం లేదు కదా? అవ్వాలి, కానీ అనే మాట రావడం లేదు కదా. ఒకవేళ అవ్వకపోతే అనుకోవడం లేదు కదా. కొందరు అవ్వాల్సిందే అంటారు. కొందరు అవ్వకపోతే అంటారు. కానీ జరిగేది ఏమిటి? కొందరు అనుకుంటున్నారు బాబా అయితే అవ్యక్తం అయిపోయారు. వ్యక్తంలో ఎదుర్కోవల్సింది మేమే కదా అని, కానీ మీరు కూడా అవ్యక్తం అయిపోండి. అంటే ఎవరు ఎదురుగా వచ్చినా కానీ వ్యక్త భావం యొక్క విషయాలు వారికి కనిపించకూడదు. లేదా చేయాలనే ధైర్యం చాలకూడదు. ఇలా ఇతరుల యొక్క వ్యక్త భావం కూడా తొలగించే అవ్యక్త ఫరిస్తాగా తయారవ్వండి. ఇలాంటి అవ్యక్త స్థితి లేదా వాయుమండలం అంటే పాండవుల కోటను తయారు చేయండి. అప్పుడు ఈ అలజడి సమాప్తి అయిపోతుంది. బాప్‌దాదా అంతిమం వరకు మీ తోడుగా ఉంటారు మరియు సదా పిల్లలపై స్నేహం మరియు సహయోగం అనే ఛత్రఛాయ ఉంటుంది. అందువలన భయపడకండి. వెన్నెముక అయిన బాప్‌దాదా ఎదుర్కొనేటందుకు ఎవరో ఒక వ్యక్తి ద్వారా సమయానుసారం ప్రత్యక్షం అయిపోతారు మరియు ఇప్పుడు కూడా అవుతున్నారు. మంచిది.

**ఈవిధంగా సదా ధైర్యం మరియు ఉల్లాసంలో ఉండేవారికి, ప్రతి పరిస్థితిలో శ్రేష్ఠ స్థితిలో ఉండేవారికి, ప్రకృతి యొక్క ఆకర్షణలకు అతీతంగా ఉండేవారికి, ఆత్మిక తండ్రి యొక్క ఆత్మిక ఆకర్షణలో ఉండేవారికి, ఆత్మిక ఆకర్షణామూర్తులకు, సదా నిశ్చింత మరియు నిశ్చయబుద్ధి, బాబాకి సదా సాతీ, సర్వులకు సదా స్నేహీ సహయోగీ ఆత్మలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సాక్షాత్కారమూర్తి మరియు ఫరిస్తామూర్తి అయ్యేటందుకు ఆహ్వానం ..... 18-1-75

పవిత్ర భవ! మరియు యోగీ భవ! యొక్క అమర వరదానం ఇచ్చేవారు, సర్వ ఆత్మల స్నేహీ పరమపిత శివ మాట్లాడుతున్నారు -

స్నేహీ ఆత్మలందరికీ స్నేహానికి జవాబు స్నేహంతోనే ఇస్తున్నారు. నయనాల యొక్క కన్నీళ్ళ ముత్యాల కంఠహారాన్ని పిల్లలు బాప్‌దాదాకి ధరింపచేశారు. దానికి ఫలితంగా జ్ఞానరత్నాల మాలను బాప్‌దాదా ఇస్తున్నారు. ఈరోజు అమృతవేళ ప్రతి ఒక్క స్నేహీ పిల్లల యొక్క సంకల్పం, బాప్‌దాదా దగ్గరకు చేరుకుంది. ప్రతి ఒక్కరి ఆత్మిక సంభాషణ, ప్రతి ఒక్కరి శుభ సంకల్పం, ప్రతి ఒక్కరు చేసిన ప్రతిజ్ఞ బాబా దగ్గరకు చేరుకున్నాయి. ఆ ఆత్మిక సంభాషణలన్నింటికీ జవాబుగా బాప్‌దాదా స్వయంగా అవ్యక్తంగా కలుసుకోవాలని అభిలషిస్తున్నారు. తండ్రిని పిల్లలు వ్యక్తంలోకి పిలుస్తున్నారు. మరియు తండ్రి పిల్లలను అవ్యక్త వతనానికి పిలుస్తున్నారు. అవ్యక్తవతనవాసి తండ్రి సమానంగా అవ్వడం - పిల్లల పట్ల తండ్రికున్న శుభ కోరిక ఇదే. ఇప్పుడు చెప్పండి, ఎంత సమయంలో అవ్యక్తవతనానికి వస్తారు. అవ్యక్తవతనం యొక్క కలయిక ఎంత సుందరమైనదో తెలుసా, బాప్‌దాదా కూడా పిల్లలు లేకుండా తిరిగి ఇంటికి వెళ్ళలేరు. ఇంటికి వెళ్ళే ముందు అవ్యక్త ఫరిస్తాల సభ అవ్యక్తవతనంలో ఉంటుంది. ఆ సభకి బాప్‌దాదా స్నేహీ పిల్లలందరికీ ఆహ్వానం ఇస్తున్నారు. పిల్లలు తండ్రిని పాత ప్రపంచంలోకి ఆహ్వానిస్తారు లేదా పిలుస్తారు. కానీ తండ్రి పిల్లలైన మిమ్మల్ని ఫరిస్తాల ప్రపంచంలోకి పిలుస్తున్నారు. అక్కడ నుండి జతగా ఆత్మల ప్రపంచానికి వెళ్ళామని. ఈ అలౌకిక అవ్యక్త ఆహ్వానం ఇష్టమేనా? ఇష్టమైతే వ్యక్త జన్మ, వ్యక్త భావాన్ని మరిచిపోడం రావడం లేదా? బాబా సమానంగా నిరంతర ఫరిస్తాగా అవ్వడం రావడం లేదా? ఒక్క సెకను యొక్క సంకల్పాన్ని నిరంతరం దృఢంగా చేసుకోవడం రావడం లేదా. తయారవవల్సిందే. వెళ్ళవలసిందే ఇలా ఒక్క సెకెను యొక్క టికెట్ తీసుకోవడం రావడం లేదా, శక్తి రూపీ ఖజానా (ధనం) ఉండి కూడా ఈ టికెట్ రిజర్వ్ చేసుకోలేకపోతున్నారా? దృష్టితో అద్భుతం చేసి, మీతో పాటు విశ్వంలోని సర్వాత్మలకు ముక్తి-జీవన్ముక్తి అనే వారసత్వం బాబా నుండి ఇప్పించలేరా? బాబా యొక్క మీ యొక్క భక్తులను భ్రమించడం నుంచి త్వరత్వరగా విడిపించే శుభ సంకల్పం తీవ్ర రూపంగా ఉత్పన్నమవడం లేదా? దయాహృదయులైన తండ్రి యొక్క సంతానం దు:ఖం అశాంతిలో తపిస్తున్న ఆత్మలను చూసి సహించగలుగుతున్నారా? దయ రావడం లేదా? అనేక రకాలైన వినాశీ సుఖ శాంతుల్లో విచలితమైన ఆత్మలు తండ్రిని మరియు స్వయాన్ని మర్చిపోయారు. అలా మరిచిపోయిన ఆత్మల పట్ల కళ్యాణ భావన ద్వారా వారికి యదార్ధ గమ్యాన్ని చెప్పి అవినాశి ప్రాప్తి అనే దోసిలి ఇచ్చే సంకల్పం ఉత్పన్నం కావడం లేదా? ఇప్పటి సమయాన్ని అనుసరించి ఏడు రోజుల కోర్సుకు బదులు మీ వరదానాల ద్వారా, మీ సర్వశక్తుల ద్వారా సెకను యొక్క కోర్సు చెప్పండి. అప్పుడే సర్వ ఆత్మలను ఆత్మల ప్రపంచానికి బాబాతో పాటు తీసుకువెళ్ళగలరు. అశరీరి భవ! నిరాకారి భవ! నిరహంకారి మరియు నిర్వికారి భవ!! అనే వరదానాలు వరదాత ద్వారా ప్రాప్తించాయి కదా? ఇప్పుడు ఇలాంటి వరదానాలను సాకార రూపంలోకి తీసుకురండి. అనగా స్వయాన్ని జ్ఞానమూర్తిగా, స్మృతిమూర్తిగా మరియు సాక్షాత్కారమూర్తిగా తయారు చేసుకోండి. ఎవరు, ఎదురుగా వచ్చినా కానీ మస్తకం ద్వారా

Created by Universal Document Converter

మస్తకమణి కనిపించాలి, నయనాల ద్వారా జ్వాల కనిపించాలి. మరియు నోటి ద్వారా వరదానాలే రావాలి. ఇప్పటి వరకు బాప్‌దాదా యొక్క మహావాక్యాలను సాకార స్వరూపంలోకి తీసుకువచ్చేటందుకు ఎలాగైతే నిమిత్తమయ్యారో, ఇప్పుడు ఈ స్వరూపాన్ని సాకారం చేసుకోండి. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహం, సహయోగం, మరియు సేవ కొరకు మాటిమాటికి సంతుష్టత అనే పుష్పాలను వేస్తున్నారు. శ్రమను చూసి ధన్యవాదాలు ఇస్తున్నారు. దాంతో పాటు భవిష్యత్ కోసం ఆహ్వానం కూడా ఇస్తున్నారు. ఇప్పుడు త్వర త్వరగా తీవ్ర వేగంతో మిగిలిపోయిన ఈశ్వరీయ సేవను సంపన్నం చేయండి అంటే స్వయాన్ని బాబా సమానంగా తయారు చేసుకోండి. ఆహ్వానం చేస్తూ చేతులు చాచిన బాబా చేతుల్లో లీనమైపోండి. మరియు సమానంగా అయిపోండి. స్నేహానికి ప్రత్యక్ష స్వరూపం సమానంగా అవ్వడం. ఈరోజే బాప్‌దాదాతో పాటు వెళ్తారా? ఇలా సదా తయారుగా ఉన్నారా? లేక మిగిలిపోయిన సేవా అనే శుభ సంబంధం లాగుతుందా? సర్వ కార్యాలు సంపన్నం చేసేసారా లేక ఇప్పటికీ మిగిలి ఉన్నాయా? అవి మరలా వతనం నుంచి చేస్తారా? ఒక్క సెకెనులో సర్వసంబంధాలతో సేవ చేసే పురుషార్థం చేస్తున్నారు. అదేవిధంగా మీ నిజస్వరూపం లేదా వరదానీ స్వరూపం సదా స్మృతిలో ఉండాలి. అపవిత్రత మరియు విస్మృతి యొక్క నామరూపాలు ఉండకూడదు.  వరదానాల కోర్సు చేయడం అని దీనినే అంటారు. ఇలాంటి కోర్సు చేసారా లేక చేయాలా? మీరు  సప్తాహ కోర్సు పూర్తి చేయకుండా ఏ ఆత్మను క్లాసులో కూర్చోనివ్వరు. అదేవిధంగా బ్రాహ్మణ పిల్లలు ఈ ప్రత్యక్ష కోర్సు చేయకపోతే బాప్‌దాదా వారిని ఏ క్లాసులో కూర్చోనివ్వరో తెలుసా? వారు మొదటి తరగతిలోకి రాలేరు. మొదటి తరగతి ఏమిటి? ఎలాగైతే మీరు వారిని క్లాసులోకి వెళ్లనివ్వరో అలాగే డ్రామా కూడా మొదటి తరగతిలోకి (ఫస్ట్ క్లాస్)  వెళ్ళే అధికారిగా అవ్వనివ్వదు. మొదటి తరగతిలోకి వెళ్ళేటందుకు  ఈ రెండు ముఖ్య  వరదానాలు ప్రత్యక్ష రూపంలో ఉండాలి. విస్మృతి లేదా అపవిత్రత అంటే ఏమిటో తెలియని వారిగా అవ్వాలి.  మీరు సంగమయుగంలో ఉన్నారు కదా! ఈ సంస్కారాలు లేదా స్వరూపం నాది కాదు. పూర్వ జన్మలోనివి . ఇప్పటివి కాదు అని అనుభవం అవ్వాలి. నేను బ్రాహ్మణుడిని ఇది శూద్ర సంస్కారం లేదా స్వరూపం ఇలా మీవి కానట్లుగా; ఎవరి సంస్కారాలో అన్నట్టుగా అనుభవం అవ్వాలి. దీనినే అతీతం మరియు అతి ప్రియం అంటారు. ఎలాగైతే దేహం మరియు దేహీ రెండూ వేర్వేరు వస్తువులో, అజ్ఞానానికి వశమై రెండింటినీ కలిపేశారు. నాది అనే దానిని నేనుగా భావించారు. ఈ పొరపాటు కారణంగానే ఇంత అలజడి,దు:ఖం, లేదా అశాంతి ప్రాప్తించాయి.  అదేవిధంగా ఈ అపవిత్రత మరియు విస్మృతి అనే సంస్కారాన్ని నావి కాదు లేదా బ్రాహ్మణులవి కాదు శూద్రులవి అని భావించాలి. వీటిని నావిగా భావించడం ద్వారా మాయకు వశమైపోతారు. అప్పుడు అలజడి అనగా బ్రాహ్మణత్వం యొక్క గౌరవం నుండి దూరమైపోతారు. ఈ చిన్న పొరపాటును చెక్ చేసుకోండి. ఇది నా సంస్కారం కాదు. ఇది నా స్వరూపం కాదు. అర్థమైందా. కనుక పవిత్ర భవ! మరియు యోగీ భవ! అనే వరదానాలను ప్రత్యక్ష స్వరూపంలోకి తీసుకురండి అప్పుడే బాబా సమానంగా మరియు బాబాకి సమీపంగా రావడానికి అధికారిగా కాగలరు. ఈరోజు కల్పపూర్వపు వారిని, చాలాకాలం నుండి తప్పిపోయి తండ్రి యొక్క స్మృతిలో తపిస్తున్నవారిని, అవ్యక్త మిలనం జరుపుకోవాలనే శుభ సంకల్ప స్మరణ చేసేవారిని, స్నేహమనే త్రాడుతో బాప్‌దాదాని కూడా బంధించేవారిని, అవ్యక్తుడిని కూడా తమ సమానంగా వ్యక్తంలోకి తీసుకువచ్చేవారిని కొత్త కొత్త పిల్లలను లేదా సాకారి దేశం నుండి దూరదేశీ పిల్లలను విశేషంగా


Created by Universal Document Converter

కలుసుకునేటందుకు బాప్‌దాదా కూడా రావాల్సి వచ్చింది. మరైతే ఎవరు శక్తిశాలి అయినట్లు? బంధించిన వారా? లేక బంధింప బడినవారా? బాబా అంటున్నారు -ఓహో పిల్లలూ ఓహో.. శబాష్ పిల్లలూ.. కొత్తవారి పట్ల బాప్‌దాదా విశేషమైన స్నేహం ఉంది. ఎందుకంటే నిశ్చయానిదే సదా విజయం . విశేష స్నేహం కారణంగా కొత్త పిల్లలు సదా అవ్యక్త మిలనం జరుపుకోవాలనే శ్రమలో ఉంటున్నారు. అవ్యక్త రూపం ద్వారా వ్యక్త రూపంగా చేసిన చరిత్రను అనుభవం చేసుకోవాలని సదా శుభ ఆశా దీపాన్ని వెలిగించుకుని ఉంటున్నారు. ఇలా శ్రమించే వారికి ఫలమిచ్చేటందుకు బాప్‌దాదాకి కూడా విశేష స్మృతి స్వతహాగానే ఉంటుంది.

అందువలన బాప్‌దాదా ఈరోజు స్మృతిని మరియు గుడ్‌మార్నింగ్‌ను మరియు నమస్తే మొదట విశేషంగా నలువైపులా ఉన్న కొత్త కొత్త పిల్లలకు ఇస్తున్నారు. వీరితో పాటు అందరు కూడా పిల్లలే, మిగతా వారందరూ కూడా పిల్లలే. అవ్యక్త రూపంలో అవ్యక్త సంభాషణ సదా కాలికమైనది. ఇలాంటి వరదాత యొక్క పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

# పరివర్తన కోసం ప్రతిజ్ఞ 18-1-75

**మధువనం అనే పరివర్తన భూమిపై పవిత్రతా వరదానాన్నిచ్చే శివబాబా సేవా కేంద్రాల నుండి వచ్చిన పిల్లలతో మాట్లాడుతున్నారు -**


మధువనం గురించి ఏమి మహిమ చేస్తారు? ఇది పరివర్తనా భూమి అని అంటారు. మీరందరూ పరివర్తనా భూమికి లేదా వరదానభూమికి వచ్చారు. స్వయంలో లేదా ఇతరుల్లో వరదానాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇక్కడికి రావడం అంటే వరదానం పొందడం, పరివర్తన అవ్వడం. ఇప్పుడు ఏమి పరివర్తన చేయాలి? ఏదైతే విశేష బలహీనత లేదా విశేష సంస్కారం సమయాన్ని అనుసరించి విఘ్న రూపంగా అవుతుందో ఆ సంస్కారాన్ని లేదా బలహీనతను ఇక్కడ పరివర్తన చేసుకుని వెళ్ళాలి. అప్పుడే స్వయంలో పరివర్తన తీసుకువచ్చారని అంటారు. విశేష ఉత్సాహ ఉల్లాసాలతో మరియు సంలగ్నతలో ఇక్కడి వరకు చేరుకుంటున్నారు. కానీ ఇక్కడ మధువనంలో మీ సంలగ్నతను అగ్ని రూపంలో తయారు చేసుకోండి. ఆ అగ్నిలో వ్యర్థ సంకల్పాలు, బలహీనతలు లేదా మిగిలిపోయిన పాత సంస్కారాలు అన్ని భస్మం అయిపోవాలి. మధువనాన్ని అశ్వమేధ రుద్ర జ్ఞాన మహాయజ్ఞం అని అంటారు. యజ్ఞంలో ఏమి చేస్తారు? స్వాహా చేస్తారు. పిల్లలైన మీరు కూడా అమృతవేళ లేచి రోజూ యజ్ఞం రచిస్తున్నారు. సంలగ్నత అనే అగ్నితో. ఆ సంలగ్నత రూపీ అగ్నిలో మీ బలహీనతలు స్వాహా చేస్తున్నారు. కానీ ఇది మహాయజ్ఞం. మధువనానికి రావడం అంటే మహాయజ్ఞానికి రావడం. మధువనాన్ని మహాయజ్ఞం అని ఎందుకంటారు. ఎందుకంటే ఇక్కడ అనేకాత్మల సంలగ్నత యొక్క అగ్ని సమూహంగా ఉంటుంది. దీని యొక్క లాభాన్ని తీసుకోవాలి. అనేకసార్లు స్వతహాగానే ప్రతిజ్ఞ చేస్తారు. సంకల్పం తీసుకుంటారు. అదేవిధంగా మధువనంలో మీరు కూడా అలాంటి ప్రతిజ్ఞ చేసారా? సంకల్పం తీసుకున్నారా? ఏమని భావిస్తున్నారు? ఇకముందు కొరకు సమాప్తి అయ్యేలా ఆహుతి చేస్తున్నారా? మహాయజ్ఞంలో మహా ఆహుతి చేయాలి, సాధారణ ఆహుతి కాదు. అనేకాత్మల సామూహిక

Created by Universal Document Converter

సంలగ్నత అనే అగ్నిలో ఆహుతి చేశారా? ఇక్కడి నుండి వెళ్ళే లోపు ఆహుతి చేసి వెళ్తున్నారా? లేక తిరిగి తీసుకువెళ్తున్నారా? లేక ఏ రకమైన నువ్వులు లేదా ధాన్యం వేయాలో లేక ఆహుతి చేయాలో అని అనుకుంటున్నారా? ఎన్నిసార్లు మహాయజ్ఞానికి వస్తున్నారో అన్నిసార్లు మహాయజ్ఞంలో ఆహుతి చేస్తున్నారా లేదా అని పరిశీలించుకుంటున్నారా? సంపూర్ణ సమర్పణ అయ్యారా లేక తిరిగి తీసుకువెళ్తున్నారా. ఆహుతి సంపూర్ణంగా సమర్పణ చేస్తున్నారా? లేక మిగిలిపోతుందా? ఈ సంస్కారాలు పాత ప్రపంచంలో పనికొస్తాయని ఆలోచించడం లేదు కదా? బలహీన మానవులైతే చేయి వెనక్కి తీసుకుంటారు. ఆహుతి చేసేవారు బలహీనులైతే అగ్నిసెగ తగులుతుంది కనుక సగమే ఆహుతి సగం లోపల, సగం బయట పడిపోతాయి. చేద్దామా వద్దా అని ఆలోచిస్తున్నారా? అవుతుందా అవ్వదా? చేయగలమో లేదో.. ఇలా బుద్ధి అనే చేతిని ముందుకు వెనక్కి జరుపుతున్నారు. అందువలనే సంపూర్ణ స్వాహా జరగడం లేదు. కొన్ని మిగిలిపోతున్నాయి. కొన్ని చెల్లాచెదురు అయిపోతున్నాయి. సంపూర్ణ స్వాహా కానంత వరకు సంపూర్ణంగా సఫలం కానట్లే. ఎక్కువ ఆలోచిస్తున్నారు తక్కువ చేస్తున్నారు. అప్పుడు ఫలం కూడా తక్కువే లభిస్తుంది. ధైర్యం తక్కువగా ఉంటుంది. సంకల్పం శక్తిశాలిగా ఉండడం లేదు. కనుక కర్మలో కూడా బలం రావడం లేదు మరియు ఫలం కూడా తక్కువగా లభిస్తుంది. తరువాత ఏం చేస్తున్నారు. సగం ఇక్కడ, సగం అక్కడ వెదజల్లుతున్నారు. సఫలత లభించలేదు కదా. ఇప్పుడు మీ అందరి ఫలితం ఏమిటి, సఫలత లభించిందా. యజ్ఞంలో సంపూర్ణ ఆహుతి చేశారా, లేక చెల్లాచెదురైపోయాయా? మీ అందరి ఇప్పటి ఫలితం చెల్లాచెదురయ్యాయి, అంటే మిగిలిపోయాయి. ఆలోచించినదానిని ప్రత్యక్షంలో నింపుకుని వెళ్ళాలి. ఈరోజు నుండి ఈ బలహీనత మరలా రాదు, ఇలా సంపూర్ణ సమర్పణ చేసే ధైర్యం ఉందా లేక తక్కువగా ఉందా. వినాశనం అవ్వకపోతే? స్వర్గం రాకపోతే? ఏమవుతుందో, చేరుకుంటామో లేదో? అప్పుడు ప్రజలు ఏమంటారో? ఇలాంటి తెలివిగలవారిగా అవ్వకండి అందరి పరిస్థితి ఇదే. సహజంగా చేయి ముందుకు చాచుతున్నారు. సెగ తగలగానే చేయి వెనక్కి తీసుకుంటున్నారు అంటే ధైర్యం పెట్టుకుంటున్నారు. కానీ ఏదైనా విఘ్నం రాగానే వెనకడుగు వేస్తున్నారు. అలాంటి వారికి ఏమి గతి లభిస్తుంది? గతి-సద్గతి గురించి తెలుసు కదా! జ్ఞానవంతులై ఉండి చేయకపోతే ఏమంటారు? వీటిని తిరిగి తీసుకువెళ్తే ఏమి గతి లభిస్తుంది? అన్నీ తెలిసి ఉండి కూడా చేయకపోతే ఏమంటారు? ప్రకాశ స్వరూపులు మరియు శక్తి స్వరూపులు అయ్యి ఉండి కూడా ఎందుకు చేయలేకపోతున్నారు, కారణం ఏమిటి? జ్ఞానం మీ బుద్ధి వరకు ఉంది; అర్థమైంది అంతే, తెలుసు కానీ ఆ జ్ఞానాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువరావడం లేదా నింపుకోవడం రావడం లేదు. భోజనం ఉంది, తింటున్నారు కూడా కానీ తినటం వేరు, తిని అరిగించుకోవడం వేరు. జీర్ణం కావడం లేదు, రసం తయారవడం లేదు మరియు శక్తి లభించడం లేదు కంఠం వరకు తిన్నారు కానీ రసం తయారుకాలేదు, శక్తి రాలేదు. అరిగించుకున్న తరువాతే శక్తి స్వరూపంగా అవుతుంది. వంటబట్టకపోతే నాలుకకు రుచిగా ఉంటుంది అంతే. వంటబట్టించుకుంటే శక్తి వస్తుంది. అలాగే వినే రసం వచ్చింది, విన్నది అర్థమైంది, కానీ నింపుకోలేదు. అంటే ప్రత్యక్షంలోకి తీసుకురాలేదు. ఎంతగా ధారణలోకి వస్తుందో అంతగా సంస్కారం తయారవుతుంది. అప్పుడే ప్రత్యక్షంగా సఫలతాస్వరూపంగా కనిపిస్తారు. జ్ఞానవంతులు అంటే అర్థమేమిటి? జ్ఞానవంతులు అంటే ప్రతి ఒక్క కర్మేంద్రియంలో జ్ఞానం నిండి ఉండాలి. ఏమి చేయాలి, ఏమి చేయకూడదు... ఇది తెలిస్తే మోసపోయే విషయం ఉంటుందా, కళ్ళు

Created by Universal Document Converter

మరియు వృత్తి మోసగిస్తున్నాయా? ఎప్పుడైతే ఆత్మలో జ్ఞానం వస్తుందో సర్వ ఇంద్రియాల్లో జ్ఞానం నిండిపోతుంది. ఎలాగైతే భోజనం ద్వారా శక్తినిండుతుందో, శక్తి ఆధారంగా పని జరుగుతుందో అలాగే ఇప్పుడు జ్ఞానాన్ని నింపుకోండి. ప్రతి కర్మేంద్రియాన్ని జ్ఞానవంతంగా తయారు చేసుకోండి. ప్రతి సంవత్సరం వస్తారు, ఇప్పుడు చేస్తాం అంటారు, ప్రతిజ్ఞ చేసి వెళ్తారు, కానీ ఎప్పుడు పూర్తవుతుంది? కారణం ఏమిటి, ఆలోచన మరియు కర్మలో తేడా ఎందుకు? కారణం ఏమిటి? పూర్తిగా చేస్తామని ఆలోచిస్తున్నారు కానీ సగమే అవుతుంది ఎంత తేడా! ఇది ఎందుకు వస్తుంది. చాలా ప్లాన్స్ వేస్తున్నారు, ఉల్లాసం కూడా బాగా తెచ్చుకుంటారు, అర్థం చేసుకుని ప్రతిజ్ఞ కూడా చేస్తారు, అన్ని విషయాలు వస్తాయి, కానీ అనుకోవడంలో చేయడంలో తేడా వచ్చేస్తుంది. దీనికి కారణం ఏమిటి? సంస్కారాలను ఆహుతి చేసి వెళ్తున్నారు. మరలా అవన్నీ ఎక్కడ నుండి వచ్చాయి. స్వాహా చేసి వెళ్ళినప్పుడు మరలా ఎందుకు వస్తున్నాయి? దేహాభిమానం, సోమరితనం తిరిగి ఎందుకు వస్తున్నాయి, కారణం ఏమిటంటే స్వాహా చేయాలని సంకల్పం చేసి వెళ్తున్నారు. సమయానుసారం వాటి అవసరాలు పూర్తి చేయాలి, ఈరోజు బీజం వేసేసి సోమరి అయిపోతున్నారు. బాబాకి ఇచ్చేసాము, బాబాకే తెలుసు, బాబా పని అంటున్నారు. మీరు బీజాన్ని పాలన చేయడం లేదు. కనుక వాచా మరియు మనసుపై ధ్యాస అవసరం బీజాన్ని నాటి నీళ్ళు పోస్తారు, అప్పుడు బీజం పక్కా అవుతుంది కదా. మరియు ఆ బీజానికి ప్రతి రోజు నీరు పోయాలి, అదేవిధంగా సంకల్పం అనే బీజాన్ని మరలా మరలా గుర్తు చేసుకుంటు ఉండాలి. దానిలో లోటు వస్తుంది. నిశ్చింత అయిపోతున్నారు, విశ్రాంతికి ఇష్టమైనవారిగా అయిపోతున్నారు. విశ్రాంతి ఇష్టమయ్యే సంస్కారం ఉండకూడదు. సంకల్పం యొక్క చింతన ఉండాలి. ఒక్కొక్క సంస్కారం గురించి చింత ఉండాలి. పురుషార్థంలో ఒక్క లోపం యొక్క మచ్చ కూడా చాలా పెద్దగా కనిపిస్తుంది. అప్పుడు ఈ చిన్న మచ్చ నా విలువను తగ్గించింది అని ఎప్పుడూ గుర్తుంటుంది, ఈ చింతన చింత రూపంలో ఉండాలి, అది లేకపోతే సోమరితనంతో చెబుతున్నారు కానీ చేయడం లేదు. కేవలం వినటం కాదు, విని నింపుకోవాలి కూడా. యుక్తిని ప్రత్యక్షంలోకి తీసుకురండి, విశ్రాంతిని ఇష్టపడడం దేవతా స్థితి యొక్క సంస్కారం, అది బాగా ఆకర్షిస్తుంది, సంగమయుగీ బ్రాహ్మణుల సంస్కారం త్యాగమూర్తి. అది తక్కువగా ప్రత్యక్షంలో ఉంది. త్యాగం లేకుండా భాగ్యం తయారుకాదు. చేసేస్తాము, చూస్తాము, ఇవన్నీ విశ్రాంతిని ఇష్టపడే సంస్కారం, తప్పక చేస్తాము, ఇదే బ్రాహ్మణ సంస్కారం, లౌకిక చదువులో కూడా ఎవరికి చింత ఉంటుందో వారు పాస్ అవుతారు. వారికి నిద్రపట్టదు కూడా. విశ్రాంతిని ఇష్టపడేవారు ఎలా పాసవుతారు? ప్రత్యక్షంలోకి తీసుకురావాలని ఇప్పుడు అనుకుంటున్నారు. చింత ఉండాలి, ఇది శుభచింతన, సంపూర్ణంగా అవ్వాలనే చింత, బలహీనతలను దూరం చేసుకోవాలనే చింత, ప్రత్యక్షం ఫలం ఇవ్వాలనే చింత ఉండాలి.





Created by Universal Document Converter

# స్వమానం అనే ఆసనంపై స్థితులై కర్మ చేసేవారే మహాన్ (గొప్పవారు)..... 23-1-75

సర్వాత్మల పరమపిత శివపరమాత్మ మాట్లాడుతున్నారు -

ఎలాగైతే బాప్‌దాదా యొక్క గొప్పతనం బాగా తెలుసో, అలాగే ఈ సంగమయుగి బ్రాహ్మణ జన్మ గురించి లేదా శ్రేష్ఠ ఆత్మలైన మీయొక్క శ్రేష్ట పాత్ర గురించి అంటే బాగా తెలుసా? ఎలాగైతే బాబా గొప్పవారో అలాగే బాబాతో పాటు ఏ ఆత్మల యొక్క ప్రతి అడుగు లేదా ప్రతి చరిత్ర యొక్క అలాగే బాబాతో పాటు ప్రతి అడుగు, ప్రతి చరిత్రతో ఏ ఆత్మలకైతే సంబంధం లేదా పాత్ర ఉందో వారు కూడా గొప్పవారు. ఈ గొప్పతనాన్ని మంచిగా తెలుసుకుని ప్రతి అడుగు వేయడం ద్వారా ప్రతి అడుగులో కోటానుకోట్ల ప్రాప్తి స్వతహాగానే అవుతుంది. ఎందుకంటే అంతా స్మృతిపై ఆధారపడి ఉంది. స్మృతి సదా శక్తిశాలిగా మరియు మహాన్‌గా ఉంటుందా? లేక అప్పుడప్పుడు మహాన్‌గా, అప్పుడప్పుడు సాధారణంగా ఉంటుందా? ఎవరు ఎలా ఉంటారో, వారు అలాగే సదా స్వయాన్ని స్వతహాగానే భావించి నడుస్తారు. వారు ఒక్కొక్కసారి స్మృతి ఒక్కొక్కసారి విస్మృతిలోకి రారు. అదేవిధంగా మీరు ఉన్నతమైన బ్రాహ్మణులు, విశ్వంలో సర్వ శ్రేష్టాత్మలు మరియు విశేష పాత్రధారులు, మీ అంతిమ జన్మ యొక్క ఈ రూపాన్ని ఈ స్థితిని ఈ వృత్తి యొక్క స్మృతి ఒక్కొక్కసారి విశేషంగా, ఒక్కొక్కసారి సాధారణంగా ఎందుకు ఉంటుంది? మాటిమాటికి దిగిపోవడం మరియు ఎక్కడం ఎందుకు జరుగుతుంది, దీనికి కారణం ఏమిటో తెలుసా? ఇది మీ నిజ స్వరూపం మరియు మీ జన్మయే గొప్పదైనప్పుడు మీ జీవితం యొక్క మరియు జన్మ యొక్క గొప్పతనాన్ని ఎందుకు మరిచిపోతున్నారు? పాత్ర అభినయించడం కోసం తాత్కాలిక రూపాన్ని తయారు చేసుకున్నప్పుడే మరిచిపోతారు. నిజరూపం కాదు కనుకనే మాటిమాటికి స్మృతి, విస్మృతిలోకి వస్తుంటారు. ఇక్కడ మీరు ఎందుకు మరిచిపోతున్నారు? దేహాభిమానం కారణంగా, దేహాభిమానం ఎందుకు వస్తుంది? ఈ కారణాలన్నింటి గురించి చాలా సమయం నుండి మీకు తెలుసు కదా, తెలిసి ఉండి కూడా నివారణ చేయలేకపోతున్నారు. దీనికి కారణం శక్తి యొక్క లోపం మరియు దృఢత లేదు. ఇలాగని కూడా చాలా సమయం నుంచి తెలుసు. అయినా కానీ నివారణ ఎందుకు చేసుకోలేకపోతున్నారు, అదే విషయం మాటిమాటికి అనుభవంలోకి వస్తున్న కారణంగా పరివర్తన చేసుకోవడం సహజంగా మరియు సదాకాలికంగా ఉండాలి కదా! లౌకిక రీతిలో కూడా ఈ విషయం కారణంగా నష్టం జరుగుతుంది, ఫలితం మంచిగా రావడం లేదు అని తెలిస్తే ఒకసారి మోసపోయిన తరువాత స్వతహాగానే జాగ్రత్తగా ఉంటారు. జాగ్రత్తగానే ఉంటారు కదా? లేక మాటిమాటికి మోసపోతారా? దేహాభిమానం కారణంగా లేదా ఏదొక బలహీనతకు వశీభూతం అయిపోవడం వలన ఏమి పరిణామం వస్తుంది? ఈ విషయం గురించి అనేకసార్లు అనుభవీ అయిపోయారు. అనుభవీ అయిన తరువాత కూడా మోసపోతున్నారు. అలాంటివారిని ఏమంటారు? దీని ద్వారా ఏమి రుజువు అయ్యిందంటే మీ గొప్పతనాన్ని తెలుసుకుని కూడా సదా ఆవిధంగా నడవడం లేదు. మీ గొప్పతనాన్ని మీరే ఎందుకు మరిచిపోతున్నారు. కారణం ఏమిటి? ఎందుకంటే విఘ్న వినాశకులు, సర్వ పరిస్థితులను తొలగించేవారు, స్వ స్థితి లేదా శ్రేష్ఠ స్థానంలో మరియు బాప్‌దాదా సంగమయుగంలో ఏదైతే స్వమానం ఇచ్చారో, ఆ స్వమానం అనే ఆసనంపై సదా స్థితి అయి ఉండడం లేదు. మీ ఆసనాన్ని వదిలేసి మాటిమాటికి

Created by Universal Document Converter

క్రిందికి వచ్చేస్తున్నారు. ఆసనంపై ఉండడం ద్వారా స్వమానం కూడా స్వతహాగానే స్మృతిలో ఉంటుంది. లౌకిక రీతిలో కూడా ఏ సాధారణ ఆత్మకైనా పదవి లభిస్తే, స్వమానం స్వతహాగానే పెరిగిపోతుంది. స్వతహాగానే ఆ నషాలో స్థితులవుతారు. అదే విధంగా సదా మీ ఆసనంపై మీరు స్థితి అయి ఉండండి. అప్పుడు స్వమానం నిరంతరం స్మృతిలో ఉంటుంది. అర్థమైందా! ఆసనం నుండి క్రిందకి రావడం అంటే స్మృతి నుండి క్రిందకి అనగా విస్మృతిలోకి రావడం. ఉన్నతాసనంపై స్థితి అయి ఉండడం యొక్క పరిశీలన చేసుకోండి. ఆసనంపై స్థితి అవ్వడం ద్వారా స్వతహాగానే ఆ సంస్కారాలు మరియు కర్మలో పరివర్తన వస్తుంది. అర్థమైందా? బలహీన మాటలు బ్రాహ్మణుల భాష కాదు. శూద్రత్వం యొక్క భాషను ఎందుకు ఉపయోగిస్తున్నారు? స్వదేశం మరియు మాతృభాష యొక్క నషా ఉంటుంది కదా! మరి మీ భాషను వదిలేసి పరభాషను ఎందుకు మాట్లాడుతున్నారు? కనుక ఇప్పుడు ఇది పరివర్తన చేసుకోండి. మొదట పరిశీలించుకోండి, తరువాత మాట్లాడండి. ఆసనంపై స్థితులై సంకల్పం లేదా కర్మ చేయండి. ఈ ఆసనంపై ఉండడం ద్వారా స్వతహాగానే మహానత యొక్క వరదానం ప్రాప్తిస్తుంది. మరైతే వరదాని ఆసనాన్ని వదిలి శ్రమ ఎందుకు చేస్తున్నారు? శ్రమ చేసి చేసి తిరిగి అలసిపోతున్నారు కూడా మరియు మానసికంగా బలహీనం అయిపోతున్నారు. అందువలన ఇప్పుడు సహజ సాధనాన్ని ఉపయోగించండి. మంచిది.

# పరిశీలనాశక్తి యొక్క ప్రయోగం ద్వారా సఫలత ..... 29-1-75

సర్వశక్తులు వరదానాల యొక్క దాత, శివబాబా సత్యమైన రాజఋషి పిల్లల ఎదురుగా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఇక్కడ ఉన్న అందరూ రాజఋషులు, ఇది రాజఋషుల సభ. మధువనం అనే మాట రెండు విషయాలను రుజువు చేస్తుంది, ఒకటి - మధురత, రెండు - బేహద్ వైరాగ్యవృత్తి. అదేవిధంగా రాజఋషి అనే మాటకు అర్థం - రాజ్యం చేసేవారు. రాజఋషి అనగా బీదవారి నుండి రాజుగా అవ్వడం. ఎంత అధికారమో అంతగానే సర్వస్వత్యాగం. సర్వత్యాగి అనగా సమయంపై, సంకల్పంపై, స్వభావం మరియు సంస్కారంపై అధికారాన్ని పొందేవారు. ఎలా కావాలంటే అలా తమ సమయాన్ని, స్వభావాన్ని మరియు సంస్కారాన్ని పరివర్తన చేసుకోగలిగేవారు. అంటే ఎలాంటి సమయమో అలాంటి స్వ స్వరూపాన్ని లేదా స్థితిని ధారణ చేయగలిగిన వారు. ఇటువంటి రాజఋషి అనగా సర్వాధికారి మరియు సర్వ త్యాగిగా అయ్యారా? జన్మ తీసుకుంటూనే కర్మ ప్రమాణంగా, శ్రేష్ఠ స్వమానం ప్రమాణంగా రాజఋషి అనే పదవి బాప్‌దాదా ద్వారా ప్రాప్తించినదా? సర్వాధికారి అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా; ఏమని భావిస్తున్నారు? మీ అందరి యొక్క విశేష స్లోగన్ ఏమిటి? జన్మ సిద్ధ అధికారం అయినప్పుడు జన్మతోనే అది ప్రాప్తిస్తుంది కదా! అనగా అధికారి అయిపోయారు కదా? మాస్టర్ జ్ఞాన సాగరులు అయిపోయారు. అయితే జ్ఞానము అనగా తెలివితో అధికారం ప్రాప్తిస్తుంది. తెలివి తక్కువగా ఉంటే అధికారం కూడా తక్కువగా ఉంటుంది. జ్ఞాన సాగరులు కదా? ఇప్పుడు అంతిమ స్థితి ఏమిటి ? తెలుసా! కర్మాతీతంగా తయారైన స్థితికి గుర్తు ఏమిటి? సదా సఫలతామూర్తి. సమయం కూడా సఫలం,

Created by Universal Document Converter

సంకల్పం కూడా సఫలం, సంబంధ సంప్రదింపుల్లో సదా సఫలం. అలాంటి వారినే సఫలతామూర్తి అని అంటారు. ఇలాంటి సఫలతామూర్తిగా తయారయ్యేటందుకు వర్తమాన సమయాన్ని అనుసరించి విశేషంగా ఏ శక్తి అవసరం? దాని ద్వారా ఈ విషయాలన్నింటిలో సదా సఫలతామూర్తిగా కాగలరు? ఆ శక్తి ఏది? సర్వశక్తులు ప్రాప్తిస్తున్నాయి అయినా కానీ వర్తమాన సమయాన్ని అనుసరించి విశేషంగా పరిశీలనా శక్తి అవసరం. పరిశీలనాశక్తి ఎక్కువగా ఉంటే రకరకాలుగా వచ్చే విఘ్నాలు సంలగ్నతలో విఘ్నంగా అయ్యే వాటిని ముందుగానే తెలుసుకుని, వాటితో యుద్ధం చేయడానికి ముందుగానే సమాప్తి చేసేస్తారు. అందువలన సమయం వ్యర్థంగా వెళ్ళడానికి బదులు సమర్థంలో జమ అవుతుంది. అదేవిధంగా సేవలో ప్రతి ఆత్మ యొక్క ముఖ్య కోరిక మరియు వారి యొక్క ముఖ్య సంస్కారం తెలుసుకుంటారు కనుక ఆరకంగా ఆ ఆత్మకు అదే ప్రాప్తిని ఇస్తారు, అందువలన సేవలో కూడా సదా సఫలం అవుతారు. మూడో విషయం ఏమిటంటే ఇతరుల సంబంధంలోకి రావడం అనేది ముఖ్య సబ్జెక్టు. దీనిలో కూడా ప్రతి ఆత్మ యొక్క సంస్కారాన్ని లేదా స్వభావాన్ని తెలుసుకుంటూ ఆరకంగానే వారిని సదా సంతుష్టంగా ఉంచుతారు. నాలుగో విషయం సమయం యొక్క వేగం. ఏ సమయంలో ఎలాంటి వాతావరణమో లేదా వాయుమండలమో మరియు ఏమి జరగాలో పరిశీలిస్తారు కనుక ఆ సమయానుసారంగా స్వయాన్ని కూడా మరియు ఇతరాత్మలను కూడా తీవ్రవేగంలోకి తీసుకురాగలరు. మరియు ఎలాంటి సమయమో అలాంటి స్వరూపాన్ని ధారణ చేసే ఉత్సాహ ఉల్లాసాలను కూడా నింపగలరు, మరియు సమయ ప్రమాణంగా జ్ఞానవంతులుగా, నియమపూర్వకంగా మరియు ప్రేమపూర్వకంగా కూడా అవుతారు మరియు తయారు చేస్తారు. ఈరకంగా సదా సఫలులు కాగలరు. ఎందుకంటే ఒక్కోసారి నియమపూర్వకంగా అవ్వాలి మరియు ఒక్కొక్కసారి ప్రేమపూర్వకంగా అవ్వాలి, ఈ పరిశీలన ఉంటుంది కనుక సదా సహజంగానే సఫలులు కాగలరు. ఇలాంటి సఫలతామూర్తుల ఎదురుగా ప్రకృతి లేదా పరిస్థితి కూడా దాసి అయిపోతుంది. అనగా వారు ప్రకృతి మరియు పరిస్థితిపై కూడా సదా విజయీ అవుతారు. వారు ప్రకృతికి లేదా పరిస్థితికి వశీభూతం అవ్వరు. ఇలాంటి విజయీలనే సదా సఫలతామూర్తి అని అంటారు. దీని కోసం మూడు స్వరూపాల యొక్క బాబా మాటను గుర్తు పెట్టుకోండి. మూడు స్వరూాలు అనగా నిరాకారి, ఆకారి మరియు సాకారి. ఎలాగైతే సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సత్యమైన గురువు... ఇలా మూడు సంబంధాలతో శిక్షణలను స్మృతిలో పెట్టుకుంటారో, అలాగే మూడు స్వరూపాలతో మూడు ముఖ్య విషయాలను స్మృతిలో ఉంచుకోండి. ఈ మూడు స్వరూపాలతో విశేషంగా మూడు వరదానాలు ఏమిటి? నిరాకారి స్వరూపం యొక్క ముఖ్య శిక్షణ యొక్క వరదానం ఏమిటి? కర్మాతీత భవ! ఆకారీ స్వరూపం లేదా ఫరిస్తా స్థితి యొక్క వరదానం ఏమిటి? డబల్ లైట్ భవ! డబల్ లైట్ అనగా సర్వ కర్మబంధనాల నుండి తేలికగా మరియు లైట్ అనగా సదా ప్రకాశ స్వరూపంలో స్థితి అయ్యేవారు. ఆకారి స్వరూపం యొక్క విశేష వరదానం- డబల్‌లైట్ భవ! దీని ద్వారానే డబల్ కిరీటధారిగా అవుతారు. సాకార స్వరూపం యొక్క విశేష వరదానం ఏమిటి? సాకార స్వరూపం యొక్క విశేష వరదానం- సాకారుని సమానంగా నిరహంకారి మరియు నిర్వికారి భవ! ఈ మూడు వరదానాలు సదా స్మృతిలో ఉంచుకోవడం ద్వారా సదా కాలికంగా సహజంగానే సఫలతామూర్తిగా అయిపోతారు. అర్థమైందా! బాప్‌దాదా కంటే కూడా పిల్లలు శక్తివంతులు. ఎందుకంటే వారు సర్వశక్తివంతుడిని ప్రత్యక్షం చేయడానికి నిమిత్తమయ్యారు.

Created by Universal Document Converter

మరైతే వారు  ఎక్కువ శక్తివంతులు కాదా? సర్వశక్తివంతుడిని సర్వసంబంధాలతో తమవారిగా చేసుకున్నారు లేదా తమ స్నేహం అనే త్రాడుతో బంధించారు, మరైతే ఎక్కువ శక్తివంతులు అవ్వలేదా? విశ్వాధికారిని, విశ్వసేవాధారిగా చేసేసారు. దీనికి నిమిత్తం ఎవరు? సమీప మరియు సహయోగి పిల్లలు.

ఈవిధంగా సదా బాప్‌దాదాని ప్రతి కర్మ మరియు ప్రతి అడుగు ద్వారా ప్రత్యక్షం చేసే సర్వ శ్రేష్ట ఆత్మలకు, ప్రతి ఆత్మను బాబాతో కలిపేటందుకు నిమిత్తం అయ్యేవారికి, సదా బాబా మరియు సేవలో లవలీనంగా ఉండేవారికి, లక్ష్యం మరియు లక్షణము సమానంగా తయారు చేసేవారికి, సాక్షాత్తు బాబా సమానంగా అయి సర్వులకు బాబాని సాక్షాత్కారం చేయించేవారికి ఈవిధంగా నియమపూర్వకంగా మరియు ప్రేమపూర్వకంగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# సెకనులో వ్యక్తం నుండి అవ్యక్తం అయ్యే వేగం ..... 30-1-75

సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

అందరూ ఈ సమయంలో ఒకే సంలగ్నతలో, ఒకే సంకల్పంలో కూర్చుని ఉన్నారు. ఆ ఒకే సంకల్పం లేదా సంలగ్నత ఏమిటి? బాబాని ఆహ్వానం చేయటం లేదా తండ్రి పిల్లల మిలన మేళా జరుపుకోవడం? స్నేహం మరియు దృఢ సంకల్పంతో సర్వశక్తివంతుడైన బాబాని ఆహ్వానిస్తున్నారు. అలాంటప్పుడు స్వయంలో ఏ శక్తి అయితే లోటుగా లేదా బలహీనంగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారో ఆ శక్తిని స్వయంలో ఆహ్వానం చేయలేరా? కేవలం స్మృతితో, స్నేహబలంతో, ప్రాప్తించిన అధికార బలంతో మరియు సమీప సంబంధం యొక్క బలంతో బాబాని అవ్యక్తం నుండి వ్యక్తంలోకి తీసుకురాగలుగుతున్నప్పుడు ప్రతి శక్తిని తీసుకురాలేరా? లేదా స్వయాన్ని కూడా వ్యక్తం నుండి అవ్యక్తంగా తయారు చేసుకోలేరా? బాబాని అవ్యక్తం నుండి వ్యక్తంలోకి తీసుకురావడం సహజం అయినప్పుడు స్వయాన్ని అవ్యక్తంగా తయారుచేసుకోవడంలో కష్టమెందుకు! పాత రోజుల్లో ప్రసిద్ధ కథల్లో చప్పట్లు కొట్టగానే వస్తువు లేదా వ్యక్తి హాజరైనట్లు లేదా దేవదూతలు ప్రత్యక్షం అయినట్లు చెబుతారు. దేవదూతల కథ చాలా ప్రసిద్ధమైనది. ఈ కథలు ఎవరి గురించి, జ్ఞాన ఫరిస్తాలు లేదా మూడు లోకాల్లో ఎగిరే ఫరిస్తాలు ఎవరు? స్వయాన్ని ఈవిధంగా భావిస్తున్నారా? జ్ఞానం మరియు యోగం అనే రెండు రెక్కలు జోడించబడి ఉన్నాయా? మీరు జ్ఞానం మరియు యోగ బలం ద్వారా ఒక్క సెకనులో ఈ రెక్కల ఆధారంగా సాకార లోకం నుండి నిరాకార లోకం వరకు చేరుకుంటున్నారు కదా? అలాంటి ఫరిస్తాలకు ఒక్క సెకనులో ఏ శక్తి అవసరమైతే ఆ శక్తి సంకల్పం చేయగానే ఆ ఆహ్వానాన్ని అందుకుని స్వరూపంలోకి వచ్చేయాలి. ఇలా చప్పట్లు కొట్టడం వస్తుందా, ఇలాంటి ఫరిస్తాలుగా అయ్యారా? వీరికే కల్పం అంతా మహిమ చేయబడుతూ వచ్చింది. వర్తమాన సమయంలో పురుషార్థం యొక్క వేగం ఒక్క సెకను అయి ఉండాలి. అప్పుడే సమయం మరియు స్వయం రెండింటి వేగం సమానము అని అంటారు. దీనినే తీవ్ర లేదా మొదటి స్థితి అని అంటారు.


Created by Universal Document Converter

సంగమయుగంలో సర్వశక్తులు ఇలా మీ అధికారంలో ఉండాలి. శస్త్రాల వలె స్వయంలో శక్తులుండాలి. ఏది ఎప్పుడు కావాలంటే అప్పుడు కర్తవ్యంలో ఉపయోగించగలిగి ఉండాలి. అర్థమైందా? మంచిది.

# జ్ఞానాన్ని స్వయంలో నింపుకోవడం ద్వారానే అమూల్య ముత్యాలు మరియు అమోఘ శక్తి ప్రాప్తిస్తాయి..... 4-2-75

జ్ఞాన ఖజానానిచ్చి సదా సంతోషంగా తయారు చేసేవారు మరియు సర్వ శక్తులను ఇచ్చే శివబాబా మాట్లాడుతున్నారు -

సంగమయుగీ శ్రేష్టాత్మలు ఛాత్రకుల వలె ఉన్నారు. ముత్యపుచిప్ప గురించి చెబుతారు కదా - ప్రతి చినుకును స్వయంలో నింపుకోవడం ద్వారా ముత్యంగా తయారు చేస్తుంది. అదేవిధంగా మీరందరూ కూడా ఏవైతే జ్ఞాన విషయాలు లేదా మహావాక్యాలు వింటున్నారో మరియు ధారణ చేస్తున్నారో ఆ ఒక్కొక్క మాట ఏ విధంగా అవుతుంది? మీరు కూడా వాటిని ముత్యాలుగా తయారు చేస్తున్నారు, ఇక్కడ ఒక్కొక్క మాట కోటానుకోట్లకు అధిపతిగా తయారుచేస్తుంది. ఒక్కొక్క మాట అమూల్యంగా ఎప్పుడవుతుందంటే ఆ మాటను మీరు ధారణ చేసినప్పుడు. ఛాత్రక పక్షి చినుకును ఎలాగైతే గ్రహిస్తుందో అదేవిధంగా మీరు కూడా ఈ జ్ఞానాన్ని


Created by Universal Document Converter

విని మీలో నింపుకుంటున్నారు. నింపుకున్న దానికి ప్రత్యక్ష స్వరూపంగా ఏమి కనిపిస్తుంది? ప్రతి సంకల్పం, ప్రతి మాట మరియు ప్రతి కర్మ కోటానుకోట్ల సంపాదన జమ చేసుకునేటందుకు ఆధారం అవుతాయి. అంటే ప్రతి సెకెను యొక్క మాటలో ఆ ఆత్మ కోటానుకోట్లకు అధిపతి స్వరూపంలో కనిపిస్తుంది. స్థూలధనం యొక్క నషా మరియు సంతోషం ముఖంలో మెరుస్తూ కనిపిస్తుంది, కానీ అది అల్పకాలికమైనది. జ్ఞాన ఛాత్రకులైన వారి ముఖంలో సంతోషం యొక్క మెరుపు సదా స్పష్టంగా కనిపిస్తుంది. మీ దర్పణంలో మూడవనేత్రం ద్వారా మీ యొక్క ఇలాంటి మెరుపును ప్రతి సమయం చూస్తున్నారా? ప్రతి సెకెను యొక్క జమలెక్కను పరిశీలించు కుంటున్నారా? ఎంత కలిసొస్తుంది(+) ఎంత తక్కువ అవుతుంది (-) ఇలా మీ యొక్క లెక్క స్పష్టంగా పెట్టుకునే అభ్యాసీలేనా? విశేష సమయం తీసి లెక్కలు చూసుకుంటున్నారా? ఇప్పుడిప్పుడే సంపాదన, ఇప్పుడిప్పుడే పోగొట్టుకోవడం ఈ ఎక్కడం దిగడం ఎక్కువగా ఉంటే ఆలోచించడం చూడడం మరియు మాట్లాడడంలో విశేష సమయం తీయాల్సి ఉంటుంది. అలా కాకుండా సంపాదన ఏకీరసంగా ఉంటే జమ జరుగుతుంది,మాటిమాటికి నష్టం అనే మాట ఉండదు అనగా ఖాతా స్పష్టంగా ఉంది. ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో ఒక్క సెకెనులో లెక్క తీయగలరా? ఏమి ఫలితం కనిపిస్తుంది, ఇప్పుడైతే అనేక ఆత్మలతో అనేక జన్మలుగా తయారైన ఖాతా దానిని పాపకర్మల ఖాతా అని అంటారు, దానిని భస్మం చేసుకోవాలి. స్వయం యొక్క ఇలాంటి ఖాతాను తయారుచేసుకోలేరా? ఇదైతే పాత ఖాతా, మీరైతే పాత ఖాతాను సమాప్తి చేసుకుని, కొత్త జన్మ, కొత్త ఖాతాను తయారు చేసుకునేవారు. పాత ఖాతా అంతా సమాప్తి అవుతూ ఉంది అని అనుభవం అవుతుందా? ఒకవేళ పాతఖాతా అంతటనీ పూర్తిగా సమాప్తి చేసుకునే యుక్తి రాకపోతే ఆ మిగిలిపోయిన కొంచెం ఖాతా మాటిమాటికి మనసును తినేస్తుంటుంది. మాయకు కొంచెం అయినా అప్పు ఉండిపోతే అప్పు ఇచ్చిన మాయ మాటిమాటికి విసిగిస్తుంది. ఈ అప్పు తీరిపోయిందా, మాయ యొక్క అప్పు పాత ఖాతాలో మిగిలిపోయింది అందుకే మాయ మాటిమాటికి అలజడి చేస్తుంది. ఏదో ఒక మానసిక అప్పు రూపంలో, ఆ అప్పు తీర్చాల్సి ఉంటుంది. మీ ఖాతాను పరిశీలించుకోండి- ఏదైనా మిగిలిపోయిన అప్పు సంకల్పం రూపంలో లేదా సంస్కారం రూపంలో లేదా స్వభావం రూపంలో మిగిలిపోలేదు కదా? ఎలాగైతే శారీరక రోగం లేదా అప్పు బుద్ధిని ఏకాగ్ర చిత్తం అవ్వనివ్వదు, అనుకోనప్పటికీ తన వైపుకి మాటిమాటికి లాగుతుంటుంది. అదేవిధంగా మానసిక అప్పు కూడా బుద్ధియోగాన్ని ఏకాగ్రం అవ్వనివ్వదు అంతే కాకుండా విఘ్న రూపంగా కూడా అవుతుంది. సమయం యొక్క సమాప్తి ఇప్పుడు సమీపంగా ఉంది. మీ యొక్క లెక్కలన్నింటినీ పరిశీలించుకోండి మరియు సమాప్తి చేసుకోండి. లెక్కలు చూడడం వస్తుంది కదా? మాస్టర్ జ్ఞానసాగరులు కదా? పాతఖాతా యొక్క అప్పు వ్యర్థ సంకల్పాలు లేదా వికల్పాల రూపంలో ఉంటుంది లేదా ఏదొక స్వభావ సంస్కార రూపంలో ఉంటుంది. ఈ విషయాల ఆధారంగా పరిశీలించుకోండి - ఒకే సంకల్పం ఉంటుందా? స్మృతి కూడా ఒకరినే చేస్తున్నారు లేదా ఒకరినే చేయాలనుకుంటున్నారు, కాని మరొకటి అవుతుందా? ఏది తనవైపుకి ఆకర్షిస్తుంది, ఎందుకు ఆకర్షిస్తుంది? ఏదైనా భారం ఉందా, తనవైపునకు లాగుకోవడానికి? తేలికైన వస్తువు ఎప్పుడూ కిందికి రాదు, ఎక్కేకళలోనే ఉంటుంది, ఏరకమైన భారం ఉన్నా ఎంతగా పైకి ఎగరాలనుకున్నా పైకి వెళ్ళదు కిందికే వచ్చేస్తుంది, అదేవిధంగా రోజంతటిలో మనసా, వాచా, కర్మణాలో, సంప్రదింపులు మరియు సేవలో ఈ విషయాలను పరిశీలించుకోండి.


Created by Universal Document Converter

సేవలో కూడా ప్లాన్ మరియు ప్రత్యక్షంలో సంకల్పం మరియు కర్మలో తేడా ఎందుకు వస్తుంది? ఆ తేడాకు కారణం ఆలోచిస్తే స్పష్టంగా ఏమి కనిపిస్తుందంటే ఏదొక లోపం ఉన్న కారణంగానే ప్లాన్ మరియు ప్రత్యక్షతలో తేడా వస్తుంది. సర్వశక్తుల్లో ఏదో ఒక శక్తి విశేష లోపంగా ఉంటుంది. ఎలాగైతే యుద్ధ మైదానంలో సర్వ శస్త్ర ధారులుగా కాకపోతే సమయానికి ఏదైనా సాధారణ శస్త్రం అయినా అవసరపడితే ఆ సాధారణ శస్త్రం లేకపోయినా కానీ చాలా నష్టం జరుగుతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా సర్వ శక్తులు సమూహంగా ఉండాలి, అంటే సర్వ శస్త్రధారిగా ఉండాలి. మీ బుద్ధిని అనుసరించి ఇది సాధారణ విషయం అని నిర్ణయిస్తున్నారు కానీ అది కూడా సమయానుసారం చాలా మోసగిస్తుంది. అందువలన మీ బిరుదు - మాస్టర్ సర్వశక్తివాన్. తండ్రి సర్వశక్తివంతుడైనప్పుడు పిల్లలు మాస్టర్ సర్వశక్తివంతులు అవ్వరా! విజయీ అనగా సర్వ శస్త్రధారి అని అర్థము. పరిశీలనతో పాటు పరివర్తన ఎందుకు చేయలేకపోతున్నారు ఎప్పుడైతే సర్వశక్తులు స్వయంలో నిండుతాయో అప్పుడే పరివర్తన జరుగుతుంది. అనగా జ్ఞానవంతులతో పాటు శక్తివంతులుగా అవ్వాలి, రెండింటిలో సమానత ఉండాలి. 75 శాతం జ్ఞానవంతులుగా ఉండి శక్తివంతులుగా అవ్వడంలో 3,4 మార్కులు తక్కువ ఉన్నా కానీ సమానత అవ్వదు. సమానత అంటే సమానంగా ఉండాలి. జ్ఞానవంతులుగా అయిన దానికి ఫలితం -ప్లానింగ్ చేస్తారు. శక్తివంతులు అయ్యేదానికి ఫలితం - ప్రత్యక్షంలోకి వస్తుంది. జ్ఞానవంతులు అయినదానికి ఫలితం- సంకల్పం మరియు శక్తివంతులు అయిన దానికి ఫలితం - స్వరూపంలోకి రావడం. రెండింటి సమీపత మరియు సమానత ఉండాలి. రెండింటి సమానరూపంగా అవ్వడమే సంపూర్ణంగా అవ్వడం. యోగంలో మరియు సేవలో ఎంత సమయం బిజీగా ఉంచుకుంటారో అంతగా స్వతహాగానే అప్పు ఇచ్చిన వారు (మాయ) వచ్చే ధైర్యం లేదా తీరిక దొరకదు. మంచిది.

# పవిత్రత- ప్రత్యక్షతకు ఆధారం మరియు వ్యక్తిత్వానికి జనని ..... 5-2-75

ఆత్మిక రీవి యొక్క సంస్కారాన్ని నింపేవారు, సర్వోత్తమ వ్యక్తిత్వాన్ని తయారుచేసేవారు, విశ్వం యొక్క పరమపిత శివుడు మాట్లాడుతున్నారు -

ఈరోజు బాబా దేవాది దేవుడిగా రాజాధిరాజులుగా తయారుచేసే రచయిత యొక్క రచన అనగా శ్రేష్ఠాత్మల యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. మీరు ఉన్నతోన్నతంగా, బాబా కంటే కూడా ఉన్నతంగా తయారయ్యే ఆత్మలు. ఈరోజు అటువంటి ఉన్నతాత్మల యొక్క రెండు విషయాలు విశేషంగా చూస్తున్నారు. అవి ఏమిటి? ఒకటి - ఆత్మిక రీవి, రెండు - వ్యక్తిత్వం. ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క ఉన్నతమైన సంతానం. మీ ముందు దేవతలు కూడా శ్రేష్టం కాదు. రాజులు కూడా మీ చరణాల ముందు వంగుతారు మరియు ప్రసిద్ధ ఆత్మలు కూడా బికారి అయి ఈశ్వరీయ ప్రసాదం తీసుకునేటందుకు కోరికతో వస్తారు. ఇలా సర్వాత్మల కోసం నిమిత్తమై ఉన్న మీరందరూ మాష్టర్ జ్ఞానదాత మరియు వరదాతలు. ఇలాంటి రీవి ఉందా? వాస్తవానికి పవిత్రతయే రీవి మరియు పవిత్రతయే వ్యక్తిత్వం. ఇప్పుడు మిమ్మల్ని మీరు చూసుకోండి - ఎంత శాతం పవిత్రతను ధారణ చేశాను? పవిత్రతకు పరిశీలన లేదా గ్రహింపు ప్రతి ఒక్కరి


Created by Universal Document Converter

రీవి మరియు వ్యక్తిత్వం ద్వారానే తెలుస్తుంది. రీవి ఏమిటి? రీవి గల ఆత్మకు హద్దులోని వినాశీ వస్తువులు లేదా వ్యక్తుల పట్ల ఎప్పుడూ ఆకర్షణ ఉండదు. లౌకిక రీతిలో కూడా రీవి గలవారికి, వ్యక్తిత్వం ఉన్న ఆత్మలకు చిన్న చిన్న వస్తువులపై కళ్ళు వెళ్ళవు. ఎవరైనా పడేసుకున్న ఏ వస్తువుని స్వీకరించాలనే కోరిక వారికి ఉండదు. వారి నయనాలు సదా సంపన్నంగా ఉన్నామనే నషాలో ఉంటాయి అనగా నయనాలు కిందకి చూడవు. వారి మాటలు మధురంగా మరియు అమూల్యంగా మరియు లెక్కించేవిగా ఉంటాయి. వారిని సంప్రదిస్తే సంతోషం అనుభవంలోకి వస్తుంది అదేవిధంగా ఆత్మిక రీవి గల వారు వీరికంటే కోటానుకోట్ల రెట్లు శ్రేష్ఠమైన వారు ఇలాంటి రీవిలో ఉండే ఆత్మలు ఎప్పుడూ కూడా పరస్పర అవగుణాలు లేదా బలహీనతలవైపు దృష్టి వెళ్ళదు. ఏవైతే ఇతరులు వదలాలనుకుంటారో లేదా తొలగించుకునే పురుషార్థంలో ఉంటారో అలా వదిలిన వస్తువులను అనగా పడేసిన వాటిని పడేసే విషయాలను ఆత్మిక రీవిగల ఆత్మ సంకల్పంలో కూడా ధారణ చేయదు. ఇతరుల వస్తువుల వైపు, సంకల్పం అనే నేత్రం కూడా వెళ్ళదు. పాత తమోగుణీ స్వభావ సంస్కారాలు, బలహీనతలు శూద్రులవి, బ్రాహ్మణులవి కాదు. శూద్రుల వస్తువులవైపు సంకల్పం ఎలా వెళ్తుంది? ఈరోజు ఒక రూపాయి దొంగిలిస్తే రేపు లక్షలు దొంగిలించే వారవుతారని చెబుతారు కదా! అలాగే ఇక్కడ కూడా ఒక్క సెకెను అయినా లేదా సంకల్పంమాత్రంగా అయినా ధారణ చేస్తే రాయల్ ఆత్మగా పిలవబడరు. ఆత్మిక రీవి గల ఆత్మల యొక్క మాటలు మహావాక్యాలుగా ఉంటాయి. ఆ వ్యాక్యాలు స్వర్ణిమ వాక్యాలుగా ఉంటాయి. అవి విన్నవారు కూడా స్వర్ణిమ యుగానికి వెళ్ళడానికి అధికారులు అయిపోతారు. ఒక్కొక్క మాట రత్నం వలె విలువైనదిగా ఉంటుంది. దు:ఖాన్ని ఇచ్చే, పడవేసే రాళ్ళలాంటి మాటలు వారు మాట్లాడరు. సాధారణ మరియు వ్యర్థ మాటలు కూడా మాట్లాడరు, సమర్థంగా మరియు స్నేహంతో మాట్లాడతారు. రోజంతటిలో మాట్లాడే మాటలు ఇంత శ్రేష్టంగా ఉంటున్నాయా? లెక్కించుకుంటే స్మృతిలోకి వస్తుంది, ఈరోజు ఇలాంటి ఇన్ని మాటలు మాట్లాడానని, రీవి గల ఆత్మల గుర్తు లేదా విశేషత ఏమిటంటే 50 మాటలు మాట్లాడి విస్తారం చేయడానికి బదులు పది మాటల్లో సార రూపంగా మాట్లాడతారు. సంఖ్యని తగ్గిస్తారు, లక్షణంగా మాట్లాడతారు. ఇలాంటి ఆత్మిక రీవిగల ఆత్మల సంప్రదింపుల్లోకి ఏ ఆత్మ వచ్చినా కానీ వారికి కొద్ది సమయంలో కూడా ఆ ఆత్మ యొక్క దాత స్థితి వరదాత స్థితి అనుభూతి అవుతుంది. శీతలత లేదా శాంతి అనుభూతి అవుతుంది. మా సంప్రదింపుల్లోకి వచ్చిన ఈ ఫరిస్తా ఎవరని ప్రతి ఒక్కరు మనసులో వీరి గురించి గుణగానం చేస్తారు. కొంచెం సమయంలోనే తపిస్తున్న, భ్రమిస్తున్న ఆత్మకు చాలాకాలం యొక్క దప్పిక తీరినట్లు, గమ్యం చూపించినట్లు అనుభవం అవుతుంది. పరుసవేది యొక్క సాంగత్యంతో లోహం కూడా బంగారంగా అవుతుందని దీనినే అంటారు. అనగా ఆత్మిక రీవి గలవారి, ఆత్మిక దృష్టితో అద్భుతం జరిగిపోతుంది. ఇలాంటి రీవిని అనుభవం చేసుకుంటున్నారా? ఇప్పుడు సేవ యొక్క వేగం తీవ్రం అవ్వాలి అది ఎప్పుడు అవుతుందంటే ఎప్పుడైతే ఇలాంటి ఆత్మిక రీవి ముఖం ద్వారా కనిపిస్తుందో అప్పుడే సర్వాత్మల యొక్క నింద పూర్తి చేయగలుగుతారు. పవిత్రత యొక్క వ్యక్తిత్వం ఎలా ఉండాలంటే మస్తకం ద్వారా శుద్ధ ఆత్మ మరియు సతోప్రధాన ఆత్మ కనిపించాలి అంటే అనుభవం చేసుకోగలగాలి. నయనాల ద్వారా సోదరవృత్తి అనగా శుద్ధ, శ్రేష్ట వృత్తి ద్వారా వాయుమండలాన్ని లేదా తరంగాలను పరివర్తన చేయగలగాలి. లౌకిక వ్యక్తిత్వం గల ఆత్మ తన ప్రభావాన్ని వేయగలుగుతున్నప్పుడు పవిత్రత యొక్క వ్యక్తిత్వం అంత ప్రభావశాలిగా ఉండదా?


Created by Universal Document Converter

శుద్ధ స్మృతి ద్వారా నిర్బల ఆత్మలను సమర్థ స్వరూపులుగా తయారు చేయగలుగుతున్నారా ఇలాంటి దేవి మరియు వ్యక్తిత్వాన్ని స్వయంలో ప్రత్యక్ష రూపంలో తీసుకురండి. అప్పుడే స్వయాన్ని మరియు బాబాని ప్రత్యక్షం చేయగలరు. ఇప్పుడు విశేషంగా దయాహృదయులుగా అవ్వండి. స్వయంపై కూడా మరియు సర్వులపై కూడా దయా హృదయులు, అప్పుడు సహజంగానే సర్వులకు స్నేహి, సహయోగి అయిపోతారు. అర్థమైందా. బాగ్య సితార ఇలా మెరుస్తూ ఉంది కదా? భూమిపై ఉన్న నక్షత్రాలను ఇలా మెరుస్తూ చూడాలని అందరూ అనుకుంటున్నారు. మంచిది.

స్వర్ణిమ వాక్యాల ద్వారా స్వర్ణిమయుగంలోకి తీసుకువచ్చేవారికి, సర్వుల పట్ల సదా దయా హృదయులుగా ఉండేవారికి, సర్వగుణ సంపన్నులకు, సర్వప్రాప్తులు చేసుకునేవారికి, ఒక్క ఆత్మను కూడా వంచితంగా ఉంచని వారికి, ఇటువంటి సుఖదాత, ఆత్మిక దేవి, వ్యక్తిత్వంలో ఉండేవారికి సదా మెరుస్తూ ఉండే సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# సంతుష్టతయే సంపూర్ణతకు గుర్తు.....7-2-75

సర్వాత్మల పట్ల స్నేహాన్ని మేల్కొలిపే వారు, సర్వుల హితకారి శివబాబా మాట్లాడుతున్నారు-

ఇప్పుడు ఈ సమయంలో మీ యొక్క ముఖ కవళికలు మరియు భవిష్యత్తును తెలుసుకోగలుగుతున్నారా? ఎంతెంత సమయానికి సమీపంగా వెళ్తున్నారో, సమయాన్ని అనుసరించి మీ సంపూర్ణత యొక్క గుర్తులు అనుభవంలోకి వస్తున్నాయా? సంపూర్ణత యొక్క ముఖ్యగుర్తులు ఏవి? ఆత్మ సంపూర్ణతను పొందుతుందని, ఏ ముఖ్య విషయం ఆధారంగా అందరికీ అనుభవం అవుతుంది. ఆ ముఖ్య విషయం ఏమిటంటే అలాంటి ఆత్మ సదా స్వయంతో, అన్ని సబ్జెక్టులలో సంతుష్టంగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటుంది మరియు వెనువెంట ఇతరాత్మలతో కూడా సదా సంతుష్టంగా ఉంటుంది. కనుక సంతుష్టతయే సంపూర్ణతకు గుర్తు. ఎంతెంతగా ప్రతి సమయం సర్వాత్మల యొక్క సంతుష్టత యొక్క ఆశీర్వాదం లేదా సూక్ష్మ స్నేహం మరియు సహయోగం లభిస్తూ ఉంటాయో దాని ద్వారా తెలుసుకోవచ్చు వీరు సంపూర్ణతకు సమీపంగా వచ్చారని. దీంట్లోనే అద్భుతముంది. ఎలాంటి సంస్కారాలు గలవారైనా అసంతుష్టంగా ఉండే ఆత్మ సంప్రదింపుల్లోకి వచ్చినా వారు కూడా అనుభవం చేసుకోవాలి నేను నా సంస్కారాల కారణంగానే అసంతుష్టంగా ఉంటున్నాను కానీ ఈ విశేషాత్మలు నా పట్ల స్నేహము లేదా సహయోగము యొక్క లేదా దయాహృదయం యొక్క శుభ భావన యొక్క దృష్టి సదా కలిగి ఉన్నారని. అంటే తమలోపం తామే అనుభవం చేసుకోవాలి. అంతే కాని ఫిర్యాదు రాకూడదు- నిమిత్తమైన ఈ ఆత్మలు ఆత్మనైన నన్ను సంతుష్టం చేయలేదని, ఇలా సర్వాత్మల ద్వారా సంతుష్టమణి అనే సర్టిఫికెట్ పొందాలి. అప్పుడే సంపూర్ణతకు సమీపంగా ఉన్నారని అంటారు. ఎంతగా సంపూర్ణత నిండుతూ ఉంటుందో అంతగానే సర్వాత్మల యొక్క సంతుష్టత కూడా పెరుగుతూ ఉంటుంది. సర్వులను సంతుష్టత చేసే ముఖ్య సాధనం ఏమిటి? (ప్రతి ఒక్కరూ చెప్పారు) ఈ అన్ని విషయాలు కూడా అవసరమే, ఈ విషయాలన్నింటినీ పరిస్థితి వచ్చినప్పుడు ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. కానీ ఒక్క విషయం ఏమిటంటే ఎలాంటి సమయమో, ఎలాంటి పరిస్థితియో, ఏ రకమైన ఆత్మ

Created by Universal Document Converter

ఎదురుగా ఉన్నా కానీ, ఆవిధంగా స్వయాన్ని మలుచుకోగలిగి ఉండాలి, మీ స్వభావ సంస్కారాలకు వశీభూతం అవ్వకూడదు. స్థూల రూపంలో ఎలాంటి సమయమో అలాంటి రూపమో, ఎలాంటి దేశమో అలాంటి వేషమో ఎలాగైతే తయారుచేసుకుంటారో అలాగే స్వభావం లేదా సంస్కారాల్లో కూడా అంతే సహజంగా అనుభవం అవ్వాలి. ఇలా మీ స్వభావ సంస్కారాల్లో కూడా సమయానుసారంగా పరివర్తన చేసుకోగలరా? కఠినమైన వస్తువు మలచబడదు. కఠినమైన సంస్కారాన్ని కూడా సమయానుసారం మలచుకోలేరు. అందువలన సహజ సంస్కారం ఉండాలి. ఎలాంటి సమయమో అలా స్వయాన్ని తయారు చేసుకోగల సహజత్వం ఉండాలి. ఇది అభ్యసించాలి నావి కూడా కొన్ని స్వభావ సంస్కారాలుండాలి కదా అని స్వభావ సంస్కారాల్లోకి రాకూడదు. ఆది అనాది సంస్కారాలు ఏవైతే ఉన్నాయో అవే స్వరూపంలో ఉండాలి. సంస్కారాల పరివర్తన అనేది అనాది కాలం నుంచి ఉంది. అనగా చక్రంలోకి రావడంతోనే పరివర్తన అవుతూ ఉంటారు. అనగా ఆత్మలో సంస్కారాలు పరివర్తన అనే అభ్యాసం స్వతహాగానే ఉంది. అప్పుడప్పుడు సతోప్రధానంగా, అప్పుడప్పుడు సతో, రజో లేదా తమో సంస్కారాలు సమయానుసారంగా మారుతూనే ఉంటాయి. ఇప్పుడు జ్ఞానసాగరులై , పాత్రధారులై ఉన్నతోన్నత వేదికపై పాత్ర అభినయిస్తూ ఉన్నారు. శక్తివంతులు కూడా, దయా సాగరులు కూడా, సర్వశక్తివంతుని వారసత్వానికి అధికారులు కూడా. మరైతే స్వభావ సంస్కారాలను సమయానుసారం లేదా సేవానుసారం లేదా ఎవరో ఒకరి కళ్యాణం కోసం లేదా స్వ ఉన్నతి కోసం పరివర్తన చేసుకోవడం అతి సహజంగా అనుభవం అవ్వాలి. ఇదే విశేష ఆత్మల యొక్క అంతిమ విశేష పురుషార్థం. ఇలాంటి పురుషార్థం యొక్క అనుభవీలేనా? ఇలా సంపూర్ణ బంగారంగా అయ్యారా? దీని ద్వారా మీ నెంబర్ ఏమిటో పరిశీలన చేసుకోవచ్చు లేదా మీ సంగమయుగీ భవిష్య ఫలితమేమిటో తెలుసుకోవచ్చు. నిమిత్తమైన విశేష ఆత్మలు కదా? కనుక ఈ శాతాన్ని తీయండి. స్వభావ సంస్కారాలను మీ శస్త్ర స్వరూపంలో ఉపయోగించగలుగుతున్నారా లేక కష్టమా? ప్రతి విషయంలో సఫలత ఎంత శాతం వస్తుంది? దూరంగా ఉండి సంతోషంగా ఉండేవారు కాదు, దూరం పెట్టేవారు కాదు, సంప్రదింపుల్లోకి వస్తూ కూడా సంబంధంలో ఉంటూ కూడా స్వయమే మీ సంప్రదింపులను, సంబంధాన్ని పెంచుకుంటూ సఫలతామూర్తులవ్వాలి. అప్పుడే ముందు నెంబర్ తీసుకోగలరు. బేహద్ యజమానికి సంబంధం బేహద్‌గా ఉండాలి. అదెలా అవుతుంది? అవకాశం దొరకదు కానీ ప్రతి కార్యానికి యోగ్యులైతే స్వయంలో యోగ్యత ఉంటే స్వతహాగానే నిమిత్తం అవుతారు. ఈ సంవత్సరంలో ఇలాంటి విశేషతను చూపించండి. సాకార బాబాలో ఎలాంటి విశేషత చూశారో అలాంటి విశేషత చూపించండి. ప్రతి ఒక్కరి హృదయం నుండి మా బాబా అనే మాట రావాలి.



Created by Universal Document Converter

# నిశ్చయమనే ఆసనంపై అచంచల స్థితి..... 8-2-75

ప్రతి పరిస్థితిలో అచంచలంగా లేదా స్థిరంగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు-

అందరూ స్వయాన్ని నిశ్చయమనే ఆసనంపై స్థితులైనట్లు అనుభవం చేసుకుంటున్నారా? నిశ్చయం అనే ఆసనం ఎప్పుడూ కదలడం లేదు కదా? ఏవిధమైన పరిస్థితి అయినా లేదా ప్రకృతి లేదా ఎవరైనా వ్యక్తి నిశ్చయం యొక్క ఆసనాన్ని కదిలించడానికి ఎంతగా ప్రయత్నించినా కానీ వారు కదపలేకుండా ఉండాలి. అలాంటి అచంచల స్థిరమైన ఆసనమేనా? నిశ్చయమనే ఆసనంపై సదా అచంచలంగా ఉండేవారు, నిశ్చయబుద్ధి విజయంతి అని మహిమ చేయబడ్డారు. అచంచలంగా ఉన్నదానికి గుర్తు - ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలో సదా విజయీ; ఇలాంటి విజయీ రత్నంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఏ విషయంలోనూ కదిలేవారు కాదు కదా? అప్పుడప్పుడు ఏదోక విషయంలో అలజడి అవుతున్నాము లేదా అనేక రకాల సంకల్పాలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి అనే పురుషార్థీలు చేతులెత్తండి, అవును అలా అవుతుంది అని ఎవరైనా భావిస్తున్నారా? చేయి ఎత్తకపోతే పెద్ద పెద్ద పరీక్షలు రానున్నవి; అప్పుడేం చేస్తారు? ఎంత పెద్ద పరీక్ష వచ్చినా అందరూ పాస్ అయిపోతారా? అయితే పరీక్ష యొక్క తారీఖు ప్రకటించమంటారా! అందరూ తయారేనా? ఈ విషయం అని మాకు తెలియదు, అనుకోలేదు కూడా, ఇది కొత్త విషయం అని అనరు కదా! ఏ విషయాలైతే సంభవం అని భావిస్తున్నారో అవి అసంభవ రూపంలో పరీక్ష అయ్యి వస్తాయి. అప్పుడే నిశ్చయానికి పరీక్ష జరుగుతుంది అయినా కానీ అచంచలంగా ఉంటారా? నిశ్చయబుద్ధి అయ్యేటందుకు ముఖ్యంగా నాలుగు విషయాలున్నాయి. నాలుగింటిలో పూర్తి శాతం ఉండాలి. ఆ నాలుగు విషయాలు మీకు తెలుసు కూడా, వాటిపై నడుస్తున్నారు కూడా. మొదటి విషయం బాబాపై నిశ్చయం - బాబా ఎవరో, ఎలాంటి వారో, ఏ స్వరూపంతో పాత్ర అభినయిస్తున్నారో వారిని ఆవిధంగానే తెలుసుకోవాలి మరియు అంగీకరించాలి. రెండు -బాబా ద్వారా ప్రాప్తించిన జ్ఞానాన్ని అనుభవం ద్వారా స్పష్టంగా తెలుసుకోవాలి మరియు అంగీకరించాలి. మూడు - స్వయం కూడా ఎవరో ఎలాంటివారో, అనగా మీ అలౌకిక జన్మ యొక్క శ్రేష్ఠ జీవితాన్ని లేదా ఉన్నత బ్రాహ్మణ జీవితాన్ని, మీ శ్రేష్ఠ పాత్రను, మీ శ్రేష్ఠ స్థితి మరియు స్థానం యొక్క గొప్పతనం ఏమిటో ఆవిధంగా స్వయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలి, అంగీకరించాలి మరియు ఆవిధంగా నడవాలి. నాలుగో విషయం - వర్తమాన శ్రేష్ఠ పురుషోత్తమ కళ్యాణకారి ఎక్కే కళ యొక్క సమయాన్ని తెలుసుకోవాలి మరియు తెలుసుకుని ప్రతి అడుగు వేయాలి. ఈ నాలుగు విషయాల్లో పూర్తి నిశ్చయం ప్రత్యక్ష జీవితంలో ఉండాలి. అలాంటి వారినే నిశ్చయబుద్ధి విజయంతి అని అంటారు. నాలుగు విషయాల్లో శాతం కావాలి, నిశ్చయముంది అని కేవలం ఈ విషయంలోనే సంతోషం అయిపోవడం కాదు. శాతం కూడా ఎక్కువగా ఉందా? ఒక్క విషయంలో అయినా శాతం తక్కువ అయితే నిశ్చయం యొక్క ఆసనం ఏ సమయంలో అయినా లేదా ఏ చిన్న పరిస్థితి అయినా అలజడి చేయగలదు. అందువలన శాతాన్ని పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు సంపన్నంగా అయ్యే సమయం సమీపంగా వస్తూ ఉంది కనుక చిన్నలోపం సమయానికి పెద్ద నష్టం చేస్తుంది. ఎందుకంటే ఎంతెంత అతి స్వచ్ఛంగా సతోప్రధానంగా అవుతున్నారో ఆ అతి స్వచ్ఛము అనే స్థితి అనుసారంగా ఈరోజు ఏదైతే చిన్న లోపం లేదా సాధారణ మచ్చ అని అనుభవం అవుతుందో అది చాలా


Created by Universal Document Converter

పెద్దదిగా కనిపిస్తుంది. అందువలన ఇప్పటి నుండి ఇటువంటి సూక్ష్మ పరిశీలన చేసుకోండి మరియు లోపాన్ని సంపన్నం చేసుకునే తీవ్ర పురుషార్ధం చేయండి. రోజురోజుకీ ఎంతెంత శ్రేష్టంగా తయారవుతుంటారో, అంతగా విశ్వంలో ప్రతి ఆత్మ యొక్క దృష్టిలో ప్రసిద్ధమవుతుంటారు. అందరి దృష్టి మీవైపుకు వస్తూ వంటుంది. ఇప్పుడు అందరూ ఎదురు చూస్తున్నారు- స్థాపనకు నిమిత్తం అయిన వీరు సుఖ శాంతిమయ కొత్త ప్రపంచం యొక్క కార్యాన్ని ఎప్పుడు సంపన్నం చేస్తారో అని, ఆ స్థాపన ఆధారంగా ఈ దు:ఖ దాయీ ప్రపంచం పరివర్తన అయిపోతుంది. వారి దృష్టి స్థాపన చేసేవారిపై ఉంది, కానీ స్థాపన చేసేవారి దృష్టి ఎక్కడ ఉంది? తమ పనిలో తాము నిమగ్నమై ఉన్నారా లేక వినాశకారులవైపు దృష్టి పెడుతున్నారా? వినాశన సాధనాల యొక్క సమాచారం వినటం ఆధారంగా నడవడం లేదు కదా? వారు డీలా అయిపోతే మీరు కూడా డీలా అయిపోవడం లేదు కదా? స్థాపన ఆధారంగా వినాశనం అవుతుందా లేక వినాశనం ఆధారంగా స్థాపన అవ్వాలా? స్థాపన చేసేవారు వినాశనం యొక్క జ్వాలను ప్రజ్వలితం చేయడానికి నిమిత్తం అయ్యారు. అంతేకాని వినాశనం చేసేవారు స్థాపన చేసేవారి పురుషార్ధం యొక్క జ్వాలను ప్రజ్వలితం చేయడానికి నిమిత్తం అవ్వలేదు. స్థాపన చేసేవారు ఆధారమూర్తులు, అలాంటి ఆధారమూర్తులు వినాశనం యొక్క విషయాల వలన చలించడం లేదు కదా? అలజడిలో అయితే లేరు కదా? అవుతుందో, అవదో, ప్రజలు ఏమంటారో లేదా ప్రజలు ఏం చేస్తారో ఈ వ్యర్ధ సంకల్పాలు నిశ్చయం అనే ఆసనాన్ని కదపడం లేదు కదా? అందరూ నిశ్చయబుద్ధి మేము అని చేయి ఎత్తారు, నిశ్చయం అనగా ఏ విషయంలోనూ ఎందుకు, ఏమిటి మరియు ఎలా అనే సంకల్పం ఉత్పన్నం కాకూడదు. ఎందుకంటే సంశయం యొక్క సూక్ష్మ రూపం సంకల్పాల రూపంలో ఉంటుంది. సంశయం లేదు కానీ సంకల్పం వస్తుంది కానీ ఆ సంకల్పం ఏ వంశం యొక్క అంశం? ఈ సంకల్పం సంశయానిదా లేదా వంశానిదా? నాలుగు విషయాలలో సంపూర్ణ నిశ్చయబుద్ధి అయితే ఇలాంటి సంకల్పాలు ఉత్పన్నం అవుతాయా? ఇది కళ్యాణకారీ యుగం, కళ్యాణకారీ తండ్రి యొక్క శ్రీమతంపై నడిచే ఆత్మలు కళ్యాణం యొక్క లేదా ఎక్కే కళ యొక్క సంకల్పాల తప్ప మరే ఇతర సంకల్పాలైనా చేయవచ్చా? వారి యొక్క ప్రతి సంకల్పం ప్రతి కార్యం గురించి వర్తమానం గురించి, భవిష్యత్తు గురించి సమర్ధ సంకల్పాలే ఉంటాయి కానీ వ్యర్ధంగా ఉండవు. భయపడడం లేదు కదా? ఎదుర్కోవలసి ఉంటుంది, పరీక్షలో ఎదుర్కోవడం అంటే ముందుకు వెళ్ళడం అనగా సంపూర్ణతకు అతి సమీపం అవ్వడం. ఇప్పుడు ఈ పరీక్ష రానున్నది, స్వయం స్పష్టమైన  బుద్ధి గలవారిగా ఉంటే ఇతరులకు కూడా స్పష్టం చేయగలరు. అంటే అవ్వకూడదు అని కాదు దీని అర్ధం డ్రామాలో ఏదైతే జరుగుతుందో సమయానుసారం వాటిలో వెన్న నుండి వెంట్రుక అయితే తీయాల్సిందే. ఏదైనా కష్టం వచ్చిందా? బాప్‌దాదా నయనాల్లో కూర్చోబెట్టుకుని హృదయ సింహాసనంపై కూర్చోపెట్టుకుని, వాటిని దాటిస్తూ వస్తున్నారు కదా? ఎవరైనా కానీ అంతిమం వరకు తోడు ఉంటాము లేదా ఎలాంటి పరిస్థితి అయినా దాటిస్తాము అనే ప్రతిజ్ఞ లేదా కార్యం చేయగలరా? చేయలేరు కదా? వెంటే తీసుకువెళ్ళాలి కదా? సర్వశక్తివంతుడు తోడుగా ఉన్నా కానీ ఇలాంటి సంకల్పాలు ఉత్పన్నం అవ్వడాన్ని ఏమంటారు? కనుక ఇలాంటి వ్యర్ధ సంకల్పాలను సమాప్తి చేసుకుని ఏ స్థాపనా కార్యం కోసం నిమిత్తం అయ్యారో బాప్‌దాదాకి సహాయకారులో ఆ కార్యంలో నిమగ్నం అవ్వండి. మీ సంలగ్నత అనే అగ్నిని పెంచుకోండి. ఈ సంలగ్నత అనే అగ్ని ద్వారా వినాశనాగ్ని తీవ్ర వేగం యొక్క


Created by Universal Document Converter

స్వరూపాన్ని ధారణ చేస్తుంది. మీరు రచించిన అవినాశీ జ్ఞాన యజ్ఞంలో యజ్ఞానికి నిమిత్త బ్రాహ్మణులుగా ఏదైతే అయ్యారో ఈ యజ్ఞంలో మొదట స్వయం యొక్క సర్వ బలహీనతలను లేదా లోపాలను ఆహుతి అవ్వండి. అప్పుడే పాత ప్రపంచం అంతా ఆహుతి అయిన తరువాత సమాప్తి అవుతుంది. ఇప్పుడు దృఢ సంకల్పం అనే నిప్పును అంటించండి. అప్పుడే అది సంపన్నం అవుతుంది. మంచిది.

ఈవిధంగా సంలగ్నతలో నిమగ్నం అయ్యేవారికి, సదా నిశ్చయం యొక్క ఆసనంపై స్థితులై కార్యం చేసేవారికి, ప్రతి పరిస్థితులో అచంచలంగా మరియు స్థిరంగా ఉండేవారికి బాప్‌దాదాకి సదా సమీప మరియు సహయోగులకు ఇలాంటి స్నేహీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# ఆధ్యాత్మిక శక్తుల ద్వారా విశ్వపరివర్తన ఏవిధంగా అవుతుంది? ..... 9-2-75

నిర్బల ఆత్మలను శక్తివంతులుగా తయారుచేసే వారు, సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని అశరీరి ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? ఈ శరీరం ద్వారా ఏది కావాలంటే ఆ కర్మ చేయించే శక్తిశాలి ఆత్మ మీరు. ఈవిధంగా అనుభవం చేసుకుంటున్నారా? ఈ శరీరానికి యజమాని కర్మేంద్రియాల ద్వారా కర్మ చేసేవారు. ఈ కర్మేంద్రియాల నుండి ఎప్పుడు కావాలంటే అప్పుడు అతీత స్వరూపం యొక్క స్థితిలో స్థితులు కాగలుగుతున్నారా? అనగా రాజయోగం యొక్క సిద్ధి- కర్మేంద్రియాలకి రాజుగా అయ్యే శక్తిని పొందారా? రాజు లేదా యజమాని కర్మేంద్రియాలకు ఎప్పుడూ వశీభూతం అవ్వరు, వశీభూతం అయ్యేవారిని యజమాని అని అనరు. విశ్వ యజమానికి సంతానం అయిన కారణంగా తండ్రి విశ్వానికి యజమాని అయినప్పుడు పిల్లలు తమ కర్మేంద్రియాలకు యజమానిగా కాకపోతే ఏమంటారు? యజమానికి పిల్లలు అని అంటారా? పేరేమో మాస్టర్ సర్వశక్తివాన్ మరియు స్వయాన్ని యజమానిగా భావిస్తూ నడవలేకపోతే మాస్టర్ సర్వశక్తివంతులు అయినట్లా? మేము మాస్టర్ సర్వశక్తివంతులం ఇదైతే పక్కా నిశ్చయమే కదా? లేక నిశ్చయం కూడా ఇప్పుడే వస్తుందా? నిశ్చయంలో శాతం ఉంటుందా? బాబాకి అయితే పిల్లలే కదా? 90 శాతం పిల్లలమే కాని పదిశాతం కాదు అని అనేవారు ఎవరైనా ఉన్నారా? అలాంటి పిల్లలను ఎప్పుడైనా చూశారా? నిశ్చయం అనగా వందశాతం నిశ్చయం. ఇలా వందశాతం నిశ్చయబుద్ధి పిల్లల యొక్క మొదటి గుర్తు ఏమిటి? నిశ్చయబుద్ధి యొక్క మొదటి గుర్తు- విజయీ, నిశ్చయబుద్ధి విజయంతి అని అంటూ ఉంటారు కూడా, విజయం ఎలా లభిస్తుంది? నిశ్చయంతో. మరైతే నిరంతరం నేను మాస్టర్ సర్వశక్తివాన్ అనే నిశ్చయము మరియు స్మృతి ఉంటుందా? స్మృతి లేకుండా సమర్థత వస్తుందా? విజయీ అయ్యేటందుకు ఆధారం - స్మృతి. ఒకవేళ స్మృతి బలహీనంగా ఉంటే, నిరంతరం లేకపోతే మరియు స్మృతి శక్తిశాలిగా లేకపోతే ఎలా విజయీగా అవుతారు. మొదట ఈ నిశ్చయాన్ని సదా

Created by Universal Document Converter

స్మృతి స్వరూపంగా తయారు చేసుకోవాల్సి ఉంటుంది. నడుస్తూ తిరుగుతూ లౌకిక వృత్తి (వ్యాపారం) మరియు లౌకిక సంబంధాలు సదా స్మృతిలో ఉంటాయి కదా ఆ స్మృతితోనే సమర్ధత వస్తుంది నేను ఇలాంటి కుటుంబానికి చెందినవాడినని, ఇలాంటి వృత్తి చేసేవాడిని, అలాగే మరజీవా బ్రాహ్మణ జన్మ యొక్క సంబంధాలు లేదా వృత్తి లేదా స్వ స్వరూపం సదా స్మృతిలో ఉండాలి. స్మృతి బలహీనంగా ఉండడం వలన విజయం కనిపించడం లేదు. విజయం లభించాలి అని ఎదురు చూస్తూ సమయాన్ని వృధా చేయకండి. విజయీగా అవ్వడానికి పునాది ఏదైతే ఉందో దానిని గట్టిగా చేసుకోండి. మార్గంలో పయనించకుండానే గమ్యానికి చేరిపోతామా, ఆలోచించండి? మార్గంలో తప్పకుండా పయనించాల్సి ఉంటుంది కదా కనుక విజయము అనేది గమ్యము, నిరంతర స్మృతి అనేది మార్గము. ఈ మార్గంలో పయనిస్తున్నారా లేక గమ్యం కనిపించాలని ఎదురుచూస్తున్నారా? లభించిన ఈశ్వరీయ లాటరీని పూర్తిగా ఉపయోగించుకోకపోతే సంతోషం లేదా శక్తి యొక్క అనుభవం ఎలా చేసుకుంటారు? ఎవరి దగ్గర ఎంత ధనం ఉన్నప్పటికీ దానిని ఉపయోగించడం ద్వారానే సుఖం యొక్క ప్రాప్తిని పొందగలుగుతారు. ఉపయోగించుకోకపోతే ధనాన్ని చూసుకుని కేవలం సంతోషమే ఉంటుంది. కానీ దాని ద్వారా ఏదైతే సుఖం ప్రాప్తించాలో దానిని అనుభవం చేసుకోలేరు. అలాగే లాటరీ అయితే లభించింది కానీ దానిని ఉపయోగించుకోవాలి అనగా జీవితంలోకి తీసుకురావాలి. అలా చేయకపోతే సుఖము, ఆనందం లేదా విజయీ అయిన సంతోషాన్ని అనుభవం చేసుకోలేరు. అనుభవీగా అవ్వాలి కదా! అనుభవం అనేది జీవితం యొక్క ముఖ్య ఖజానా. లౌకిక పద్ధతిలో కూడా అనుభవీ ఆత్మలు గొప్పవారిగా భావించబడతారు. ఈ ఈశ్వరీయ మార్గంలో కూడా అనుభవీ ఆత్మగా అవ్వాలి. ఏదైతే చెప్పారో అది అనుభవం చేసుకున్నారా? నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని అని భావిస్తున్నారు కానీ దానిని అనుభవం కూడా చేసుకున్నారా? నడుస్తున్నాం కదా దానికదే అనుభవం అవుతుంది అనుకోకండి ఏ పని అయినా దానిని చేసే తారీఖు నిర్ణయించుకోనంత వరకు ఆ పని అవ్వదు. పురుషార్థం తీవ్రమవ్వదు. ఏదైనా లౌకిక లేదా అలౌకిక పని అయినా కానీ తారీఖు నిర్ణయించుకున్న తరువాత కర్మలో కూడా స్వతహాగానే బలం వస్తుంది. ఫలానా తారీఖుకు ఈ పని పూర్తి చేయాలని అర్ధమవుతుంది. ఆ తారీఖుని స్మృతిలో ఉంచుకోవడం ద్వారా కర్మలో వేగం కూడా వస్తుంది. రేపటికి పూర్తి చేయాలంటే వేగం కూడా అలాగే ఉంటుంది. ఈ జ్ఞానం యొక్క ముఖ్య సూక్తి – ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. దీనికి రేపు లేదా ఎల్లుండి కాదు. దీనికోసం తారీఖు ఏమిటంటే – ఇప్పుడే, గంట తరువాత కూడా కాదు. చేస్తాము అనటం కాదు, చేయాల్సిందే అనే నిశ్చయం పెట్టుకోవాలి. చేయాల్సిందే ఇదే దృఢ సంకల్పం, దృఢ సంకల్పం లేకుండా దృఢత రాదు. పురుషార్థం యొక్క సమయం ఎంత తక్కువగా ఉంది? చాలా సమయం ఉన్నట్లుగా కనిపిస్తుందా? సమయం యొక్క ధ్యాస అయితే పెట్టుకోవాలి కదా? ప్రాలబ్ధం ఎంత సమయం పొందాలి. రెండు యుగాల ప్రాలబ్ధం మరి పురుషార్థం చేసి ప్రాలబ్ధం చేసే సమయం ఎంత తక్కువగా ఉంది. ఇది సదా స్మృతిలో ఉంచుకోవాలి. చాలాకాలం యొక్క ప్రాలబ్ధం పొందాలంటే చాలాకాలం యొక్క పురుషార్థం కూడా కావాలి కదా. చివరి సమయంలో పురుషార్థం చేస్తే ప్రాలబ్ధం కూడా చివరలోనే లభిస్తుంది. పురుషార్థం మొదట చేయరు కానీ మొదటి ప్రాలబ్ధం కావాలి. చివరిలో మిగిలిందేదో పొందితే ఏమవుతుంది? మొదటి నెంబర్ ప్రాప్తి కావాలనే లక్ష్యం ఉన్నప్పుడు పురుషార్థం కూడా అలాగే చేయండి. ఏ విషయం ఎదురుగా వచ్చినా కానీ దానిని మార్గమధ్య దృశ్యంగా భావించండి.


Created by Universal Document Converter

మార్గంలో పయనిస్తున్నప్పుడు అనేక రకాలైన దృశ్యాలు కనిపిస్తూ ఉంటాయి. కానీ గమ్యాన్ని చేరాలనుకునేవారు వాటిని చూడరు. వారి బుద్ధిలో గమ్యం చేరుకోవాలనే ఉంటుంది. అదేవిధంగా ఇక్కడ కూడా బుద్ధిలో గమ్యాన్ని పెట్టుకోండి కానీ విషయాలను పెట్టుకోకండి. చిన్న విషయాన్ని చూడడంలోనే సమయాన్ని పోగొడితే సమయానికి గమ్యానికి చేరుకోగలరా? కనుక ఇప్పుడు దృఢత తీసుకురావాల్సిన సమయం. లేకపోతే కొంచెం సమయం తరువాత ఈ సమయం గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. ఆ సమయంలో ఏదైతే చేయాలో అది చేయలేకపోయామని ...ఇలా తరువాత ఆలోచించడం కంటే ముందుగా ఈ సమయాన్ని పరివర్తన చేయండి. విశ్వపరివర్తనకు నిమిత్తులు; బాబా కార్యం ఏదైతే ఉందో ఆ కార్యానికి బాబాతో పాటు స్వయాన్ని కూడా నిమిత్తంగా భావించండి. విశ్వంలో స్వయం కూడా ఉన్నారు కదా, విశ్వాన్ని పరివర్తన చేసేవారు మొదట స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి. నేను విశ్వాన్ని పరివర్తన చేయడానికి నిమిత్తం అయినప్పుడు స్వయాన్ని పరివర్తన చేసుకోవడం కష్టమేముంది అని సదా అనుకోవాలి. అప్పుడు ఏ విధంగా అవుతుంది, ఏమవుతుంది, అవుతుందా, అవ్వదా? అనే ప్రశ్నలు రావు. రెండవ విషయం ఏమి స్మృతిలో ఉంచుకోవాలంటే ఈ విశ్వపరివర్తన అనే కార్యం ఎన్నిసార్లు చేశాను? లెక్కలేనన్నిసార్లు చేసారు. ఇది పక్కాయే కదా? బాబాతో పాటు నేను కూడా అనేకసార్లు నిమిత్తమయ్యాను. అనేకసార్లు చేసిన విషయంలో కష్టం ఏమైనా ఉంటుందా? అతి పురాతన విషయాన్ని కేవలం నిమిత్తంగా అయ్యి తిరిగి చేయాలంతే. తిరిగి చేయడం అనేది సహజంగా ఉంటుందా, కష్టంగా ఉంటుందా? కనుక ఇది కూడా స్మృతిలో ఉండాలి. కొంచెం అయినా కష్టం అనే సంకల్పం వస్తే ధైర్యాన్నిచ్చే ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోండి. అనేకసార్లు చేశాను అనే విషయం స్మృతిలోకి రావడం ద్వారా సమర్థత వచ్చేస్తుంది. నేను బాబా సమానంగా శక్తులను స్వరూపంలో చూపించేవాడిని అనగా శక్తి స్వరూపాన్ని ఈ వరదానాన్ని సదా స్మృతిలో ఉంచుకోవాలి. సంబంధం పెట్టుకోవడం ద్వారా ఇక్కడి వరకు చేరుకున్నారు, కానీ ఇప్పుడు బాబాపై స్నేహం, బాబా కార్యంతో స్నేహం, బాబా ద్వారా లభించిన జ్ఞానంతో స్నేహం ఈ మూడింటి సమానత పెట్టుకోండి. బాబాపై స్నేహంలో ఎక్కువగా ఉన్నారు, మిగతా రెండింటిలో తేలికగా ఉన్నారు. జ్ఞానం ద్వారా శక్తి వస్తుంది ఒక్కొక్క వాక్యం కోటానుకోట్లకు అధిపతిగా తయారుచేసేది. ఇంత గొప్పతనాన్ని ఇస్తూ ఆ వాక్యాలను ధారణ చేయండి. గొప్పతనం తెలుసుకుంటే స్నేహం ఉంటుంది. గొప్పతనం తెలుసుకోనంత వరకు స్నేహం ఉండదు గొప్పతనం తెలుసుకోవడం ద్వారా స్నేహం స్వతహాగానే ఉంటుంది. నిశ్చయబుద్ధి విజయంతి కదా! అలౌకిక జన్మ లభించింది నేను బాబా సంతానాన్ని అని నిశ్చయబుద్ధి అయ్యారు కనుక తండ్రి యొక్క వారసత్వమే విజయం. మాస్టర్ సర్వశక్తివంతులకు వారసత్వం ఏమిటి? శక్తులు . కనుక పిల్లలుగా అవ్వటం అంటే విజయీగా అవ్వడం. విజయం యొక్క తిలకం స్వతహాగానే పెట్టబడుతుంది. పెట్టుకోనక్కర్లేదు అది అవినాశి. అధికారి అయిపోయారు కదా స్నేహీ మరియు సహయోగి అయ్యే అదృష్టం మంచిగా ఉంది. కుటుంబం అంతా ఏకీమతంగా ఉండడం ఇది అదృష్టానికి గుర్తు. కుటుంబ సభ్యులందరూ పురుషార్థం యొక్క పోటీలో ఒకరికంటే ఒకరు ముందుకువెళ్ళే సంలగ్నతలో నిమగ్నమై ఉన్నారు. ధైర్యంతో సహాయం స్వతహాగానే ప్రాప్తిస్తుంది (వీర్‌చంద్ కోసం) వీరిది మోహజీత్ కుటుంబం; ఇలాంటి మోహజీత్ కుటుంబాలు ఎన్ని తయారు చేశారు. శ్రేష్ఠ లక్ష్యం పెట్టుకున్నారు ఇప్పుడు ఇలాంటి కుటుంబాల యొక్క పుష్పగుచ్ఛం తయారు చేయండి. పది-పదకొండు ఇలాంటి కుటుంబాలు తయారయితే అహ్మదాబాద్ యొక్క

Created by Universal Document Converter

నెంబరు ముందుకు వెళ్ళిపోతుంది. గుజరాత్ వారికి కుటుంబాలు నడిపించే వరదానం డ్రామానుసారం లభించింది. కానీ మోహాజీత్ కుటుంబం మరియు అందరూ ఒకే సంలగ్నతలో శ్రేష్ఠ పురుషార్ధం యొక్క వరుసలో ఉండాలి. అలాంటి పుష్పగుచ్ఛాన్ని తయారుచేయండి. మంచిది.

# సర్వ శక్తుల సహితంగా సేవలో సమర్పణ ..... 10-2-75

గౌరవం ఇవ్వని వారికి కూడా గౌరవం ఇచ్చేవారు, నిందించే వారికి కూడా గమ్యం చూపించేవారు, త్యాగం ద్వారా సర్వోత్తమ భాగ్యం తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -

ఈనాటి ఈ సంఘటన జ్ఞానీ ఆత్మల సంఘటన. ఇలాంటి జ్ఞాని ఆత్మలు లేదా యోగి ఆత్మలు బాప్‌దాదాకు కూడా అతి ప్రియం మరియు విశ్వానికి అతి ప్రియం. ఇలాంటి జ్ఞాని ఆత్మలు మరియు యోగి ఆత్మలకు భక్తిమార్గంలో మహిమ మరియు పూజ జరుగుతుంది. వర్తమాన సమయంలో కూడా ఆ ఆత్మలు పూజ్యనీయులు మరియు మహిమా యోగ్యులు. పూజ్యనీయులు అనగా ఉన్నత ఆత్మలు మరియు మహిమా యోగ్య ఆత్మలు అనగా ఇలాంటి ఆత్మల గుణాల యొక్క మహిమ లేదా వర్ణన ఇప్పుడు కూడా అందరూ చేస్తారు. భవిష్య మహిమ మరియు పూజకు ఆధారం వర్తమాన సమయం. భవిష్యత్తులో అనగా భక్తిలో ఎవరు ఎంత మహిమ మరియు పూజకు యోగ్యులవుతారో దానిని ఇప్పుడే బుద్ధి బలం ద్వారా సాక్షాత్కారం చేసుకోగలరు. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు చూసుకోండి, ఈ సమయంలో కూడా ఆత్మనైన నాకు సర్వాత్మలు అనగా ఎవరైతే సంప్రదింపుల్లోకి వస్తారో మీ బ్రాహ్మణ కుల ఆత్మలు అయినా, వెనువెంట అజ్ఞానీ ఆత్మలు అయినా కానీ వారందరూ మిమ్మల్ని శ్రేష్ఠంగా అనగా పూజ్యనీయ దృష్టితో చూస్తున్నారా? పూజ్యులు అని పెద్దవారిని కూడా అంటారు. అయితే సర్వాత్మలు ఆ దృష్టితో చూస్తున్నారా? లేక భావిస్తున్నారా? కేవలం కొద్దిమంది ఆత్మలే పూజ్యులుగా అనుభవం చేసుకుంటుంటే వర్తమానం ఆధారంగానే భవిష్యత్ అంతా ఉంటుంది. ఎవరైతే నాతోటి ఆత్మలు లేదా సంబంధంలోకి వచ్చేవారున్నారో ఆత్మనైన నా ద్వారా విశేష గుణాలు అనుభవం అవుతున్నాయా? ఒకవేళ గుణాలు అనుభవంలోకి వస్తే ఇప్పుడు కూడా ఆ ఆత్మలు మనసులోనే లేదా మాటలో కూడా గుణగానం తప్పక చేస్తారు. గుణాలు ఏవైనా కానీ అవి వాటి ప్రభావం తప్పక వేస్తాయి. గుణాలు దాగి ఉండవు. ఈవిధంగా పూజ్యులు మరియు గుణగానం చేయించుకునే జ్ఞాని ఆత్మ లేదా యోగి ఆత్మలుగా అయ్యారా? కొద్దిమంది ఆత్మలు చేస్తున్నారా లేదా సర్వాత్మల పట్ల సర్వ గుణాలను మహిమ చేస్తున్నారా? కొన్ని గుణాల మహిమే చేస్తున్నారా? ముందుగానే త్రాసులో గుణాల మహిమ అనే పళ్ళెం బరువుగా ఉందా, సాధారణ నడవడిక అనే పళ్ళెం బరువుగా ఉందా? సమయానుసారం ఇప్పుడు మీ యొక్క అన్ని సబ్జెక్టుల ఫలితాన్ని పరిశీలించుకోండి, ఎంత వరకు జమ చేసుకున్నాను. మనసా, వాచా, కర్మణా ద్వారా ప్రతి సబ్జెక్టును ఎంత వరకు సంపన్నం చేశాను. సర్వ గుణ సంపన్నంగా అయ్యారా లేక గుణ సంపన్నంగా అయ్యారా? కళ్యాణకారి అయ్యారా లేక విశ్వ కళ్యాణకారి అయ్యారా? ఇప్పుడు పరిశీలించుకున్న తరువాత సంపన్నం చేసుకునేటందుకు కొంచెం సమయం ఉంది. కానీ కొంచెం సమయం తరువాత సంపన్నం చేసుకునే సమయం కూడా


Created by Universal Document Converter

సమాప్తి అయిపోతుంది. అప్పుడేం చేస్తారు. సంపన్నంగా తయారైన ఆత్మలను చూసేవారిగా అయిపోతారు. పదవి పొందేవారిగా అవ్వలేరు. కనుక సాక్షాత్కారమూర్తి అవ్వాలి లేదా సాక్షాత్కారం చేయించేవారిగా అవ్వాలి. ఈవిధంగా సాక్షాత్కార మూర్తిగా అయ్యేటందుకు సార రూపంలో స్వయంలో మూడు గుణాలను చూసుకోండి. ఒకటి - సర్వాధికారిగా అయ్యానా? రెండు - పరోపకారి అయ్యానా? మూడు - సర్వులపట్ల సత్కారిగా అయ్యానా? అనగా సర్వులకు గౌరవం ఇచ్చే మరియు తీసుకునే యోగ్యంగా అయ్యానా? గుర్తు పెట్టుకోండి - గౌరవం ఇవ్వటమే తీసుకోవడం. ఈ మూడు విషయాల ఆధారంగానే విశ్వం ముందు విశ్వకళ్యాణకారిగా ప్రసిద్ధమవుతారు. వీటి యొక్క స్పష్టీకరణ మీకు బాగా తెలుసు. సర్వాధికారి అనగా సర్వ కర్మేంద్రియాలపై అధికారి. ఏవిధంగా అయితే ఈ శరీరం యొక్క భిన్న భిన్న శక్తులు చేతులు, పాదాలు మొదలైనవో అదేవిధంగా ఆత్మకు కూడా శక్తులున్నాయి. అవి మనస్సు, బుద్ధి, సంస్కారాలు. ఈ సూక్ష్మ శక్తులపై కూడా అధికారి అయ్యారా మీ రచన అయిన ప్రకృతిపై అధికారి అయ్యారా, ప్రకృతి యొక్క ఏ తత్వము తనవైపు ఆకర్షితం చేయడం లేదు కదా? విజ్ఞానం ద్వారా ప్రకృతి లేదా భూమి యొక్క ఆకర్షణకు అతీత స్థితికి చేరుకోగలుగుతున్నప్పుడు మాస్టర్ సర్వశక్తివంతులు, ప్రకృతి యొక్క ఆకర్షణలకు అతీతంగా అనగా వ్యక్తభావానికి అతీతంగా అవ్యక్త లేదా సర్వశక్తివాన్ స్థితిని ప్రాప్తింప చేసుకోవడం కష్టంగా అనుభవం అవటం అనేది బావుండదు. బాబా ద్వారా లభించిన సర్వశక్తుల్లో కొన్నింటిని ఉదాహరణ రూపంలో చిత్రాన్ని కూడా తయారుచేశారు. వారసత్వం రూపంలో ప్రాప్తించిన శక్తులు అనగా స్వయం యొక్క వారసత్వం లేదా సంపదపై మీ అధికారం ఉందా? ఎప్పుడు కావాలంటే అప్పుడు ఏ శక్తి ద్వారా అయినా స్వయాన్ని సఫలం చేసుకోగలగాలి. స్థూల వారసత్వంపై అధికారం ఉంటుంది కనుక ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో ఆ వస్తువుని ఉపయోగించుకోగలుగుతారు. ఎందుకంటే అది మీ వారసత్వం కనుక. అదేవిధంగా ఈశ్వరీయ వారసత్వానికి ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో, ఏ శక్తి కావాలంటే ఆ శక్తిని కార్యంలో ఉపయోగించగలుగుతున్నారు. ఈ వారసత్వానికి కూడా అధికారులేనా. వీరినే సర్వాధికారి అంటారు. ప్రతి ఆత్మ పట్ల, సదా ఉపకార భావన అనగా శుభ భావన మరియు శ్రేష్ట కామనలు ఉండాలి. ప్రతి ఆత్మని చూస్తూ ఈ ఆత్మలందరూ ప్రతి సమయం బాబాకి స్నేహిగా మరియు సహయోగిగా అయ్యేటందుకు స్వయాన్ని అర్పణ చేసుకున్నారని అనుభవం అవ్వాలి. ఇలా బలిహారం అవ్వడానికి నిమిత్తంగా ఎందుకయ్యారు. ఎందుకంటే బాబా మీ అందరి ముందు స్వయాన్ని బలిహారం చేసుకున్నారు. అందరి ముందు స్వయాన్ని సర్వశక్తుల సమేతంగా సేవలో సమర్పితం చేసుకున్నారు. తమ సమయాన్ని, సుఖాలను, ప్రాప్తి పొందాలనే కోరికలను సర్వుల పట్ల మహాదాని అయి దాత అయ్యారు. ఈవిధంగా తండ్రిని అనుసరించండి. స్వయం కోసం పేరు, ప్రతిష్ఠ, గౌరవం అన్నీ పొందాలనే కోరికను బలిహారం చేసేవారే పరోపకారిగా కాగలరు. తీసుకోవాలనే కోరిక వదిలి ఇచ్చే మహాదానులే పరోపకారిగా కాగలరు. అదేవిధంగా సత్కారి అనగా సర్వుల పట్ల గౌరవభావన, సత్కారిగా అయ్యేటందుకు స్వయాన్ని సర్వుల సేవాధారిగా భావించాలి. సేవాధారి యొక్క పరిభాష కూడా గుహ్యమైనది. కేవలం స్థూల సేవ లేదా వాచా ద్వారా సేవ, సంప్రదింపులు లేదా సాధనాల ద్వారా సేవ చేయటం ఇదే కాదు; మీ యొక్క ప్రతి గుణం ద్వారా దానం చేయడం లేదా ఇతరులను కూడా గుణవంతులుగా తయారుచేయడం, మీ సాంగత్యం యొక్క రంగు అంటించడం, ఇది శ్రేష్ఠ


Created by Universal Document Converter

సేవ. అవగుణాలను చూస్తూ కూడా చూడకూడదు, స్వయంలోని గుణాల యొక్క శక్తి ద్వారా ఇతరుల్లో ఉన్న అవగుణాలను తొలగించాలి. అంటే నిర్బలులను శక్తిశాలిగా తయారుచేయాలి. నిర్బలులను చూసి వదిలేయకూడదు లేదా అలసిపోకూడదు నిరాశ చెందిన కేసులను కూడా స్వ సేవ ద్వారా మీ శ్రేష్ఠ స్వమానంలో స్థితులై గౌరవం ఇవ్వడం ద్వారా సర్వుల సత్కారిగా కాగలరు. స్వయం యొక్క త్యాగం ద్వారా ఇతరులకు గౌరవం ఇస్తూ మీ భాగ్యాన్ని తయారు చేసుకోవాలి. చిన్న - పెద్ద, మహారథీ లేదా కాలిబలంవారిని అందరినీ గౌరవ దృష్టితో చూడండి. గౌరవం ఇవ్వని వారికి కూడా గౌరవం ఇచ్చేవారు, నిందించేవారికి కూడా గమ్యం చూపించేవారు, గ్లాని చేసేవారిని కూడా గుణగానం చేసేవారు అలాంటి వారినే సర్వ సత్కారీ అంటారు. ఈ సంవత్సరం విశేషంగా రెండు రకాల సేవ జరగాలి. ఒకటి - స్వయాన్ని సంపన్నం చేసుకునే సేవ. దీని కోసం ఈ సంవత్సరంలో నలువైపులా విశేష స్థానాల్లో ఉన్నతి యొక్క సాధనాలు యోగభట్టీ మరియు ధారణా భట్టీలు పెట్టుకోవాలి. ప్రతి చోటా నలువైపులా గ్రూపుల వారీగా భట్టీ కార్యక్రమం పెట్టుకోండి. స్వతంత్రంగా ప్రతి ఒక్కరికి భట్టీ యొక్క అనుభవం చేయించండి. గత సంవత్సరంలో ఎలాగైతే యోగభట్టీ యొక్క కార్యక్రమం పెట్టుకున్నారో అదేవిధంగా ధారణ మరియు స్మృతి రెండు సబ్జెక్టుల్లో స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకునే భట్టీ ఉండాలి. ఇలాంటి కార్యక్రమం అందరూ కలిసి తయారు చేసుకోండి. రెండవ విషయం - విశ్వ సేవ. దీని కోసం ప్రతి ఒక్క సేవా కేంద్రం మీ యొక్క చుట్టుపక్కల స్థానాల్లో సందేశమిచ్చే కార్యక్రమం తీవ్ర వేగంతో చేయాల్సి ఉంటుంది. మీ దగ్గరలోని ఏ స్థానం సందేశం ఇవ్వడం నుండి వంచితంగా ఉండకూడదు. వంచితంగా ఉండిపోతే ఆ తరువాత సందేశం ఇచ్చే అవకాశం ఉండదు. వంచితం అయిపోయిన ఆత్మల యొక్క భారం నిమిత్త ఆత్మలైన మీపై ఉంటుంది. అందువలన చక్రవర్తి అవ్వండి. మహాదాని అనగా మహాదానమిస్తూ ముందుకు వెళ్ళండి. నిమిత్తమైన ఒక్కొక్క శ్రేష్ఠాత్మ కేవలం రెండు నాలుగు స్థానాలు కాదు దగ్గర్లో స్థానాలన్నీ చుట్టూ తిరగడానికి నిమిత్తం అవ్వాలి. ప్రతీ స్థానంలో మీ వలె వారిని నిమిత్తంగా తయారుచేసి మీరు ముందుకు వెళ్తుండండి. ఆ స్థానంలో కూర్చుండి పోకండి. కనుక ఈ సంవత్సరం చుట్టూ తిరిగే విశేష సేవ చేయాలి. సందేశం ఇస్తూ మీ సమానంగా నిమిత్తంగా తయారు చేస్తూ విశ్వమంతటికి లేదా మీ యొక్క దగ్గరలోని వారికి సందేశం ఇవ్వాలి. ఇప్పుడు సహయోగులను తయారు చేసుకునే కర్తవ్యం చేయండి. సమయానుసారంగా సమయం యొక్క వేగం ఎలాగైతే తీవ్రం అవుతూ ఉందో అదేవిధంగా సేవకు ఫలితంగా ప్రత్యక్షఫలంగా తయారైపోయిన ఆత్మలు నిమిత్తంగా అయ్యేటందుకు సహజంగానే వెలువడుతూ ఉంటారు. కేవలం లక్ష్యం, ధైర్యం మరియు పరిశీలన అవసరం. కల్పపూర్వపు మహిమ ఉంది కదా! పాండవులు బాణం వేశారు, నీరు వచ్చింది. అనగా పురుషార్థం చేశారు మరియు ఫలం లభించింది. ఇది ప్రత్యక్ష ఫలం యొక్క సమయం అలాంటి సీజన్ సమయం యొక్క వరదానం నుండి దీని యొక్క లాభాన్ని పొందండి. సాధనాలను సమయాన్ని లేదా సంపదను మీకోసం ఉపయోగించడాన్ని త్యాగం చేయండి. అప్పుడే ఈ ప్రత్యక్షఫలం యొక్క భాగ్యాన్ని పొందగలరు. సేవ కోసం అర్పణ చేసిన సంపదను స్వయం కోసం లేదా స్వయం యొక్క విశ్రాంతి కోసం ఉపయోగించడం ద్వారా ఎప్పుడూ కూడా సఫలత లభించదు. ఎలా అయితే సేవ యొక్క ప్రారంభంలో తాము తినే రొట్టెలను కూడా తక్కువ చేసకుని ప్రతి వస్తువును సేవలో ఉపయోగించడం ద్వారా దానికి ప్రత్యక్ష ఫలంగా ఆత్మలైన మీరు వచ్చారు. కానీ మధ్యలో బాబా, డ్రామా, స్వయం కోసం సహజ సాధనాలను


Created by Universal Document Converter

ఉపయోగించుకునే అనుభవం చేయించారు. కానీ ఇప్పుడిక అంతిమంలో ప్రకృతి దాసీ అయినా కానీ సర్వ సాధనాలు ప్రాప్తించినా కానీ స్వయం కోసం కాకుండా సేవ కోసం ఉపయోగించండి. ఎందుకంటే ఇప్పుడు ఇక ముమ్ముందు అనేకాత్మలు సాధనాలను తమ సంపదను మీ కంటే ఎక్కువలో ఎక్కువ అర్పణ చేస్తారు. కానీ స్వయం కోసం ఎప్పుడూ స్వీకరించకూడదు. స్వయం కోసం స్వీకరించడం అంటే స్వయాన్ని శ్రేష్ఠ పదవి నుండి వంచితం చేసుకోవడం అందువలన త్యాగమూర్తులై సేవ యొక్క ప్రత్యక్ష ఫలాన్ని తీసుకురండి. అర్థమైందా!

ఇప్పుడు నిమిత్తంగా అయ్యే వారసులను మరియు సేవలో సహయోగిగా అయ్యేవారి యొక్క పుష్పగుచ్ఛాన్ని బాప్‌దాదా ముందు అర్పణ చేయండి. అప్పుడే విశ్వకళ్యాణకారీ నుండి విశ్వరాజ్యాధికారి అని అంటారు. దీనికి బహుమతి లభిస్తుంది. బహుమతి ఇవ్వడానికి క్రితం సారి ఫలితం రాలేదు, అందువలన ఈసారి పురుషార్థం చేసి మరలా డబల్‌బహుమతి పొందండి. ఇలా అర్పణ చేసేవారు, మొదటి నెంబర్‌లోకి వచ్చేవారికి, ప్రత్యక్ష ఫలం ఇచ్చేవారికి, బాబాను ప్రత్యక్షం చేసేవారికి, శక్తిసేన, పాండవసేన యొక్క జెండా ఎగురవేసేవారికి, విశ్వం ముందు బాప్‌దాదా యొక్క జయజయ ధ్వనులు చేయడానికి నిమిత్తంగా అయ్యే విజయీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాయతో యుద్ధం చేసే పాండవుల కొరకు ధారణలు ..... 11-2-75

పాండవుల కొరకు కల్పపూర్వపు మహిమ ఏదైతే ఉందో ఆ విశేషతలన్నింటినీ వర్తమాన సమయంలోని జీవితంలో అనుభవం అవుతున్నాయా? పాండవులు పర్వతాలపైకి వెళ్ళి స్వయాన్ని కరిగించుకున్నారు అనే మహిమ ఉంటుంది. దీని యొక్క రహస్యం ఏమిటి? ఏ విషయంలో కరిగారు. సూక్ష్మ విషయానికే స్థూల రూపంలో స్మృతిచిహ్నం ఉంటుంది. చైతన్యానికి స్మృతిచిహ్నం స్థూలంలో ఎలా ఉంటుందో అదేవిధంగా సూక్ష్మాన్ని స్పష్టం చేసేటందుకు ఉదాహరణ ఇస్తారు. స్వయాన్ని సఫలతామూర్తిగా తయారుచేసుకునేటందుకు నిమిత్త పురుషార్థీల పురుషార్థంలో ఏవైతే విఘ్నాలు ఎదురుగా వస్తాయో, ఆ విఘ్నాల కారణంగానే స్వయాన్ని సఫలతా మూర్తులుగా తయారు చేసుకోలేరు. లేదా మాటిమాటికి ఆ స్వభావం లేదా సంస్కారం కారణంగానే అసఫలత వస్తుంది. దానినే నిజ సంస్కారం లేదా స్వభావం అని అంటారు. అలాంటి నిజ సంస్కారాలను కరిగించాలి. అనగా స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి. అది చూసి మీ సంప్రదింపుల్లోకి వచ్చినవారు స్వయాన్ని పరివర్తన చేసుకున్నారని అనుభవం చేసుకోవాలి. దీనిలోనే సఫలత ఉంది. డ్రామానుసారం సహజ యోగి, శ్రేష్ఠ యోగి మరియు సఫలతామూర్తులుగా అయ్యేటందుకు ఎన్ని సాధనాలైతే లభించాయో అంతగానే ఫలితం చూపించారా? వాతావరణం కూడా అనుకూలంగా ఉంది. దానికి బదులుగా వాతావరణాన్ని శక్తిశాలిగా తయారుచేయుటంలో సహయోగి అవ్వటంలో ఫలితం చూపండి. దాంతో పాటు శ్రేష్ఠ సాంగత్యం అనే సాధనం కూడా లభించింది. ఏ ఆత్మలైతే తమ భాగ్యాన్ని పొందడానికి వస్తారో వారికి కూడా మీ సాంగత్యం యొక్క శ్రేష్ఠత అనుభవం అవ్వాలి. ఇదే బదులివ్వడం. అందరూ అనుభవం చేసుకోవాలి ఈ ఆత్మలందరూ సాంగత్యం

Created by Universal Document Converter

యొక్క రంగులో రంగరించబడి ఉన్నారని ఆత్మిక సాంగత్యం మరియు మీ చరిత్రల ద్వారానే శ్రేష్టంగా అవుతారు. మీ కర్మయోగి స్థితి ద్వారా మరియు మీ గుణమూర్తి స్వరూపం ద్వారా వచ్చేటటువంటి ఆత్మలకు ఉదాహరణగా అయి వారు సహజంగా ప్రాప్తి పొందేవంటి సాధనంగా అవ్వండి. ప్రత్యక్ష, సాకార స్వరూపం యొక్క మీ ఉదాహరణ చూసి వారిలో కూడా విశేష ఉత్సాహ ఉల్లాసాలు కలగాలి. ప్రతి కార్యంలో ప్రతి ప్రత్యక్ష ఉదాహరణలో మొదట నేను ఉదాహరణ అవ్వాలి, ప్రతి విషయానికి మేమే శాంపిల్ అని భావించాలి. ఎప్పుడైతే ఇలాంటి లక్ష్యం పెట్టుకుంటారో అప్పుడే పురుషార్థం యొక్క వేగాన్ని తీవ్రం చేసుకోగలరు. విశ్రాంతి సాధనాలు ప్రాప్తించాయి కానీ విశ్రాంతికి ఇష్టమైనవారిగా కాకూడదు. పురుషార్ధంలో కూడా విశ్రాంతికి ఇష్టమైనవారిగా అంటే సోమరిగా కాకూడదు. విశ్రాంతి సాధనాలతో లాభం పొందుతూ అవి సదాకాలిక ప్రాప్తి పొందడంలో విఘ్నంలా కాకూడదు. ఈ ధ్యాస అవసరం. ఒకవేళ ఏ విధమైన సిద్ధి లేదా ప్రాప్తిని స్వీకరించరంటే అక్కడ తక్కువ అయిపోతుంది. సాధనాలు లభించినా కానీ వాటిని త్యాగం చేయండి. ప్రాప్తించినా కానీ త్యాగం చేయడాన్ని త్యాగం అంటారు. అవి లేకుండా వాటిని త్యాగం చేశాము అంటే అది శ్రమ అయింది తప్ప త్యాగం కాదు. ఇంత ధ్యాస, స్వయంపై పెట్టుకుంటున్నారా లేదా సహజ యోగి అనగా సహజ సాధనాల ద్వారా యోగిగా అవ్వడం అని అనుకుంటున్నారా? ప్రతి విషయంలో ధ్యాస తప్పనిసరిగా ఉండాలి. ఇప్పుడు ఫలితం పొందేస్తే ఇకముందు కోసం కట్ అయిపోతుంది అనగా సమాప్తి అయిపోతుంది. మైనస్ అవుతుందా, ప్లస్ అవుతుందా అనేది ఎప్పుడూ పరిశీలించుకోవాలి. మంచిది.

# విదేశాలలో ఈశ్వరీయ సేవ యొక్క గొప్పతనం 2-8-75

డబల్ విదేశీ పిల్లల కొరకు విదేశీగా తయారు చేసే జ్యోతిర్మయ బ్రహ్మమహాతత్వ నివాసి అయిన శివబాబా మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా ఎదురుగా ఏ పిల్లలు సదా ఉంటారు? సదా ఎదురుగా ఉండే పిల్లల యొక్క విశేషత ఏమిటి? అలాంటి విశేష ఆత్మలను బాప్‌దాదా కూడా విశేష రూపంతో కలుసుకోవలసి ఉంటుంది. అలాంటి పిల్లలు నయన సితారలు లేదా ప్రపంచానికి వెలుగు అని అంటారు. స్థూల శరీరంలో కూడా అన్నింటికంటే విశేషమైన మరియు సదా అవసరమైన అవయవం - నయనాలు. కళ్ళు లేకపోతే ప్రపంచం లేదు. అదేవిధంగా ఈ పిల్లలు కూడా అంత విశేష మహిమాయోగ్యులు. ఇలాంటి పిల్లలు సేవాధారిగా ఉంటారు. కనుక విశ్వానికి లేదా ప్రపంచానికి వెలుగు అనగా ప్రకాశం లేదా జ్యోతి సమానం. ఎలాగైతే శరీరం కోసం నయనాలు అవసరమో అలాగే ప్రపంచం కోసం వెలుగు అవసరం. ఒకవేళ ఇలాంటి ఆత్మలు నిమిత్తం కాకపోతే ఈ ప్రపంచం అడవిగా అయిపోతుంది అంటే ప్రపంచం ప్రపంచంలా ఉండదు. ఈవిధంగా సదా స్వయాన్ని సితారగా భావించి కర్మ చేస్తున్నారా? సితార మరియు మెరిసే సితార కూడా. ఇలాంటి పిల్లలే బాప్‌దాదా యొక్క నయనాలలో ఇమిడి ఉంటారు. అనగా బాబా యొక్క సంలగ్నతలో సదా నిమగ్నమై

Created by Universal Document Converter

ఉంటారు మరియు వారి నయనాల్లో కూడా సదా బాప్‌దాదా నిండి ఉంటారు. ఇటువంటి కంటి వెలుగు బాబాని తప్ప ఏ వ్యక్తిని లేదా వస్తువును చూస్తూ కూడా చూడరు. ఇలాంటి స్థితి తయారైందా లేక ఇప్పటి వరకు కూడా మిగతా ఏవైనా కనిపిస్తున్నాయా? దేనిలో అయినా అంశమాత్రంగా అయినా ఏ రసం అయినా కనిపిస్తుందా? ప్రపంచం నిస్సారంగా అనుభవం అవుతుందా? వీరందరూ చనిపోయారు అని బుద్ధి ద్వారా అనుభవం అవుతుందా? చనిపోయినవారికి ఏమైనా పొందాలనే కోరిక ఉంటుందా? లేదా ఏదైనా సంబంధం యొక్క అనుభూతి ఉంటుందా? ఈవిధంగా కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా సదా ఒకని రసంలోనే ఉండే ఏకీరస స్థితి కలవారిగా అయిపోయారా లేక ఇప్పటి వరకు కూడా చనిపోయినవారితో ఏదో ఒక రకమైన ప్రాప్తి పొందాలని కోరిక ఉందా లేదా ఏ వినాశీ రసమైనా తనవైపుకు ఆకర్షితం చేస్తుందా? ఎప్పటి వరకు అయితే ఏదోక ప్రాప్తి యొక్క కోరిక లేదా కామన ఉంటుందో లేదా ఏదైనా రసం యొక్క ఆకర్షణ ఉంటుందో బాప్‌దాదా యొక్క నయన సితారలుగా అవ్వలేరు లేదా సదా నయనాలలో బాప్‌దాదా నిండి ఉండరు. ఒకరు విశేష ఆత్మలు వారిని కంటి రత్నాలు లేదా నయన సితారలు లేదా ప్రపంచానికే వెలుగు అని అంటారు. మొదటి నెంబరులో కంటి వెలుగు ఉన్నారు. రెండో నెంబరులో ఏమి ఉంది? కంటి రత్నాలు ప్రసిద్ధం, కంటి రత్నాలు లేదా ప్రపంచానికే వెలుగు. అదేవిధంగా రెండవ నెంబరు వారు ఏ రూపంలో ప్రసిద్ధులు? భుజాల రూపంలో.. బ్రహ్మ యొక్క భుజాలు అనేకం చూపిస్తారు. రెండో నెంబరు వారు భుజాలు అనగా సహయోగిఆత్మలు మరైతే స్వయాన్ని మొదటి నెంబరుగా భావిస్తున్నారా? లేక రెండవ నెంబరు వారా? లండన్ గ్రూప్ ఏ నెంబర్‌లో ఉంది? డబల్ విదేశీ గ్రూపు బాప్‌దాదాని విశేషంగా ఆహ్వానించారు. అంతా విదేశీయులే కానీ వీరు డబల్ విదేశీయులు కనుక డబల్ విదేశీయులను విశేష రూపంతో బాప్‌దాదా చూపించాల్సి వచ్చింది. ఎప్పుడైతే నయనరత్నాలుగా అవుతారో అప్పుడే ఆవిధంగా చేయగలరు. భుజాలుగా కానీ విదేశీయులు సేవ కోసం కొత్త ప్లాన్ తయారు చేయాలి. భారతదేశంలో సేవాధారి ఆత్మలు ఎలాగైతే కొత్త కొత్త పద్ధతులు కనిపెడుతున్నారో అలాగే డబల్ విదేశీయలు ఏమి పరిశోధన చేశారు? భారతదేశంలో కనిపెట్టింది విదేశాల్లో కూడా చేస్తున్నారు కదా. అలాగే విదేశీయుల ఆవిష్కరణ భారతదేశంలో కూడా జరగాలి. ప్రదర్శిని, ప్రొజక్టర్ షో లేదా గీతా పాఠశాల ఇవన్నీ భారతీయులు కనిపెట్టారు. అదేవిధంగా విదేశీయులు ఏమి పరిశోధించారు? (మార్షియస్‌లో ప్రైమ్ మినిస్టర్‌ని పిలిచారు) ఎవరినైనా పిలవడం అనేది కూడా ఇక్కడ నుండే మొదలైంది. కాని దానిని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చింది అక్కడి వారు. భారతవాసీలు ప్రత్యక్షంలోకి తీసుకురాలేదు. ఇది సరే ఏదైతే చేశారో దానికి బాప్‌దాదా ధన్యవాదాలు చెబుతున్నారు. కానీ అక్కడ కొత్తగా ఏదైనా కనిపెట్టారా? విదేశీయులు విదేశం యొక్క వాతావరణం అనుసారంగా ఏదొక విహంగ మార్గం యొక్క సేవ కోసం ప్లాన్ తయారు చేయాలి. దాని ద్వారా కొంచెం సమయంలోనే విదేశాలలో సందేశం వ్యాపించాలి. టి.వి లేదా రేడియోలో మీ దగ్గర వస్తాయి. కానీ అక్కడి వారికి సర్వ సాధారణం. మీరొచ్చినట్టునట్లే ఇతరులకు కూడా వస్తుంది. భారతదేశంలో అయితే ఇది గొప్ప విషయం. కానీ ఈ విషయం కొన్ని స్థానాల్లో సాధారణమైనది. మరైతే ఎంత పురుషార్థం చేశారు. కొద్ది సమయంలో ధైర్యం ఉత్సాహ, ఉల్లాసాలు చూపిస్తూ సేవను పెంచారు. దాని కోసం బాప్‌దాదా చివరలో వచ్చినా ముందుకు వెళ్ళారు అని టైటిల్ ఇస్తున్నారు. కానీ ఇప్పుడు విదేశీయులందరూ పరస్పరంలో కలుసుకుని కొత్త ప్లాన్ తయారు చేయాలి. దాని ద్వారా విదేశాల్లో


Created by Universal Document Converter

ఎంత శక్తిశాలి ధ్వని వ్యాపించాలంటే అది భారతవాసీల వరకు చేరుకోవాలి. విదేశీ సర్వీస్‌కు ముఖ్య పునాది ఏమిటంటే విదేశీయుల ధ్వని ద్వారా భారత దేశం యొక్క కుంభకర్ణులు మేల్కొంటారు. విదేశీ సేవ యొక్క లక్ష్యం ఇదే. విదేశీయులు విదేశాల్లో చూపించడం గొప్ప విషయం ఏమీ కాదు. కానీ ఈ లక్ష్యంతో విదేశాల్లో సేవ డ్రామాలో నిశ్చయించబడింది. ఇప్పటి వరకూ కూడా ఏది కొత్తగా కనిపెట్టినా దాని ధ్వని విదేశాల నుండే ఇక్కడకు వస్తుంది. పరిశోధన భారతవాసీలు చేస్తారు కానీ భారతవాసీలు భారతదేశం యొక్క పరిశోధనను విదేశీయుల ద్వారానే నమ్ముతారు. అదేవిధంగా ఈ ఈశ్వరీయ ప్రత్యక్షత యొక్క ధ్వని కూడా విదేశీ సేవ ద్వారానే భారతదేశంలో పేరు ప్రసిద్ధం అవుతుంది. విదేశీయులు ఈ కార్యానికి నిమిత్తం అయ్యారు. అందువలన ఇప్పుడు ఇలాంటి పరిశోధన చేయండి ఒక ఆత్మను నిమిత్తంగా తయారు చేయండి. వారి అనుభవం యొక్క ధ్వని, గొంతు యొక్క ధ్వని కాదు, అనుభవం యొక్క ధ్వని విదేశాల నుండి భారతదేశం వరకు చేరుకోవాలి. అంతిమ సమయంలో విదేశీ సేవకు ఇంత గొప్పతనం ఎందుకు ఇచ్చారు. విదేశానికి వెళ్ళేవారికి కూడా సంకల్పం వస్తుంది. ఇలాంటి ప్రమాదకర లేదా దగ్గర సమయంలో విదేశాలకు ఎందుకు పంపిస్తున్నారని? అంతిమంలో విదేశాల నుండి బారతదేశమే రావాలి అయినా కానీ విదేశీ సేవ వృద్ధి పెరుగుతుంది. మంచి మంచి సహయోగులను విదేశీసేవార్థం పంపిస్తున్నారు. భారతదేశంలో కూడా వారు అవసరమే.. ఆహ్వానాలున్నాయి అయినా కానీ ఎందుకు పంపిస్తున్నారు? ఇతర మతస్తులకు స్వర్గంలోకి వచ్చే పాత్ర లేదని కూడా తెలుసు; అయినా కానీ ఎవరైతే ఇతర మతంలోకి మారిపోయారో ఆ ఆత్మలకు తమ యొక్క ఆది ధర్మంలోకి తీసుకువచ్చేటందుకు పంపిస్తున్నారు. వారు చాలా కొద్దిమందే ఉంటారు. విదేశీ సేవకు ముఖ్య ఆధారం లేదా లక్ష్యం ఏమిటంటే విదేశాల ద్వారా భారతదేశం వరకు ధ్వని చేరుకోవాల్సిన రహస్యం డ్రామాలో నిర్ణయించబడింది. అందువలనే విదేశీ సేవకు మొదటి అవకాశం ఇవ్వబడింది. ఇక గీతాపాఠశాలలు తెరవడం లేదా టీవీలో మాట్లాడడం ఇవేవీ లక్ష్యం కావు. ఇవన్నీ లక్ష్యానికి చేరుకునేటందుకు సాధనాలు. అర్థమైందా! కనుక పరస్పరం చర్చించుకోండి. త్వరత్వరగా భారతదేశం వరకు ధ్వని ఎలా వ్యాపించాలో, విదేశాల ద్వారా భారతదేశానికి ధ్వని ఏవిధంగా వస్తుందో చర్చించుకోండి ఈరోజు విశేషంగా విదేశీయుల కోసం బాప్‌దాదా కూడా విదేశీగా అవ్వాల్సి వచ్చింది. బాప్‌దాదా విదేశీగా కాకపోతే కలుసుకోలేరు కూడా. విదేశీ విశేషాత్మలు ఎవరైతే విశేష కార్యం కోసం నిమిత్తమై ఉన్నారో అలా కానున్న గ్రూపును చూసేటందుకు సాకార రూపంలో కలుసుకునేటందుకు నిరాకారుడు మరియు ఆకారీ కూడా సాకారీ రూపం యొక్క ఆధారం తీసుకోవలసి వచ్చింది. సదా స్వయాన్ని ఇలాంటి విశేషాత్మగా భావించి మనసా, వాచా, కర్మణా విశేష సంకల్పం, మాట మరియు కర్మ చేస్తూ ఉండండి. రెండువైపులు గ్రూపులు మంచివారు. మీ కారణంగా ఇతరాత్మలకు కూడా అవకాశం లభించింది. దానిలో కూడా విశేషంగా మధువన నివాసీయులు స్వయాన్ని సదా అదృష్టవంతులుగా భావించండి. ఎందుకంటే మధువనంలో తప్ప బాప్‌దాదా మరెక్కడా కలుసుకోరు (లూసాకాలో ఎందుకు రారు) ఆకారి రూపం ద్వారా ఎక్కడికైనా వెళ్ళవచ్చు. ఎప్పుడైనా ఎవరికైనా సమయం వచ్చినప్పుడు పరిస్థితులను అనుసరించి ఆ సమయం సహజంగానే స్వతహాగానే అక్కడికి తీసుకువస్తుంది. మంచిది.

**స్వయం గురించి సమయం గురించి తెలుసుకునేవారికి, సదా సర్వ రసనల నుండి అతీతంగా ఒకే రసంలో ఉండేవారికి బాప్‌దాదాను నయనాల్లో నింపుకునేవారికి, బాప్‌దాదా**



Created by Universal Document Converter

యొక్క నయన సితారలకు సదా స్వయాన్ని జ్యోతి స్వరూపంగా సితారలుగా నడిచేవారికి, అతీతమైన మరియు ప్రియమైన ఆత్మలకు మరియు సర్వ శ్రేష్ఠ ఆత్మలతో పాటు విశేషంగా డబల్ విదేశీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# శివశక్తి లేదా పాండవసేన తయారయ్యేటందుకు జాగ్రత్తలు..... 3-8-75

మాయతో చేసే యుద్ధంలో విజయాన్ని ప్రాప్తింప చేసేవారు, సర్వాత్మల కళ్యాణం చేసేవారు, సర్వ రకాల బంధనాలు లేదా ఆకర్షణల నుండి అతీతంగా ఉండేవారు, సర్వోన్నత సేనాధిపతి శివబాబా ఆత్మిక యుద్ధవీరులకు మనోహర శిక్షణలు లేదా జాగ్రత్తలు ఇస్తూ మాట్లాడిన మధుర మరియు అమూల్య మహావాక్యాలు -

అందరూ యోగయుక్త, యుక్తియుక్త స్థితిలో స్థితులై మీ కార్యం చేస్తున్నారా? ఎందుకంటే వర్తమాన సమయాన్ని అనుసరించి సంకల్పం, మాట, కర్మ ఈ మూడు యుక్తియుక్తంగా ఉండాలి. అప్పుడే సంపన్నంగా లేదా సంపూర్ణంగా కాగలరు. నలువైపులా వాతావరణం యోగయుక్తంగా మరియు యుక్తియుక్తంగా ఉండాలి. యుద్ధమైదానంలో ఎప్పుడైతే యుద్ధవీరులు శత్రువుల ఎదురుగా నిలబడతారో, అప్పుడు తమపై మరియు తమ శస్త్రాలపై అనగా తమ శక్తులపై ఎంత ధ్యాస ఉంటుంది. ఇప్పుడు సమయం సమీపంగా వస్తూ ఉంది అనగా యుద్ధమైదానంలో ఎదురుగా నిలబడాల్సిన సమయం. ఇలాంటి సమయంలో నలువైపులా సర్వశక్తుల యొక్క ధ్యాస, స్వయంపై ధ్యాస అవసరం. ఒకవేళ కొంచెం అయినా ధ్యాస తక్కువ అయితే సమయాన్ని అనుసరించి నలువైపులా అలజడులు పెరిగిపోతున్నాయి ఆ నలువైపులా అలజడుల యొక్క వాతావరణం యొక్క ప్రభావం యుద్ధంలో ఉపస్థితి అయి ఉన్న ఆత్మిక సైన్యంపై కూడా పడుతుంది. రోజురోజుకు సంపూర్ణత యొక్క సమయానికి సమీపంగా వచ్చే కొలదీ ప్రపంచంలో అలజడులు మరింత పెరుగుతాయి కానీ తక్కువ అవ్వవు. నలువైపులా లాగుతున్న జీవితం వలె అనుభవం అవుతుంది. ఒకవైపు ప్రకృతి యొక్క చిన్న చిన్న ఆపదల ద్వారా కలిగే నష్టం యొక్క ఆందోళన, రెండవవైపు ప్రాపంచిక ప్రభుత్వం యొక్క కఠినమైన నియమాల యొక్క ఆందోళన. మూడవ వైపు వ్యవహారంలో లోటు యొక్క ఆందోళన మరియు నాల్గవవైపు లౌకిక సంబంధీకులు మొదలైనవారితో స్నేహం మరియు స్వేచ్ఛ కారణంగా సంతోషం యొక్క అనుభవం అల్పకాలికంగా ఉంటుంది. కానీ అది కూడా అప్పుడు సమాప్తి అయిపోయి భయం యొక్క అనుభూతి యొక్క ఆందోళనలో ఉంటారు. ఇలా నలువైపులా ఆందోళనలు ప్రజల్లో పెరగనున్నవి. నలువైపులా ఆందోళనలో ఆత్మలు తపిస్తారు. ఎక్కడికి వెళ్తే అక్కడే ఆందోళన, శరీరంలో కూడా ఏదైనా నరం లాగుతుంటే ఎంత అలజడి అయిపోతారు. బుద్ధి లాగేస్తుంటుంది. అదేవిధంగా ఇలాంటి వాతావరణం పెరిగిపోతుంది. ఏ గమ్యం కనిపించదు. ఏమి చేయాలో తెలియదు. అవును అనినా, కాదు అనినా గొడవే. సంపాదించినా కష్టమే, సంపాదించకపోయినా కష్టమే. ధనం దాచుకున్నా కష్టమే దాచుకోకపోయినా కష్టమే. ఇలాంటి వాతావరణం తయారవుతుంది. ఇలాంటి సమయంలో నలువైపులా ఆందోళనల

Created by Universal Document Converter

యొక్క ప్రభావం ఆత్మిక పాండవసేనపై పడకూడదు. ఆందోళనలోకి వచ్చే సమస్యలు స్వయానికి లేకపోయినా కానీ వాతావరణం యొక్క ప్రభావం బలహీన ఆత్మపై సహజంగానే పడుతుంది. ఏమవుతుందో? ఎలా అవుతుందో? అని భయంతో కూడిన ఆలోచనలు వస్తాయి. కానీ ఇలాంటి విషయాల యొక్క ప్రభావం పడకూడదు. దీని కోసం మధ్యమధ్యలో ఈశ్వరీయ స్మృతియాత్ర యొక్క కార్యక్రమాలు ఏవొకటి జరగాలి. మధువనం ద్వారా అధికారికంగా విశేష కార్యక్రమాలు జరగాలి. దీని ద్వారా ఆత్మల యొక్క కోట గట్టిగా అవుతుంది. ఈరోజుల్లో సేవ కూడా చాలా పెరుగుతుంది. కానీ పెరగడంతో పాటు యుక్తియుక్తంగా ఉండడం కూడా చాలా అవసరం. ఈరోజుల్లో అందరూ జ్ఞానీ ఆత్మగా అవ్వడానికి రావడం లేదు. ఒకటి క్వాలిటీ ఆత్మలు అనగా బాబా సమానంగా అయ్యేవారు. మాస్టర్ బాబా సమాన స్వరూపులుగా ఉంటారు. మొదటి క్వాలిటీ బాబా సమానంగా అవ్వడం, రెండవ క్వాలిటీ బాబా యొక్క సంబంధంలో ఉండేవారు మరియు మూడవ క్వాలిటీ కేవలం బాబా లేదా సేవ యొక్క సంప్రదింపుల్లో ఉండేవారు. ఈరోజుల్లో సంబంధం మరియు సంప్రదింపుల్లో ఉండేవారు ఎక్కువగా వస్తారు. స్వరూపంగా తయారయ్యేవారు తక్కువగా వస్తారు. అందరూ ఒకలాంటి వారు రారు. రోజురోజుకీ క్వాలిటీ ఆత్మలు తగ్గి బలహీన ఆత్మలు అనగా ప్రజా సంఖ్య ఎక్కువగా వస్తుంది. అలాంటి వారికి ఏదో ఒక విషయమే నచ్చుతుంది. రెండు కూడా కాదు. అన్ని విషయాల్లో నిశ్చయం ఉండదు. కనుక సంప్రదింపుల్లోకి వచ్చేవారిని కూడా వారికి ఏది కావాలంటే ఆ రకంగానే వారిని సంప్రదింపుల్లో ఉంచాలి. ప్రమాదకరమైన సమయం వస్తుంది మరియు సమస్యను అనుసరించి కూడా వారు ప్రతిరోజు వచ్చే విద్యార్థిగా అవ్వటం కూడా కష్టం అవుతుంది. కానీ సంప్రదింపుల్లో ఉండేవారు చాలామంది వస్తారు. ఎందుకంటే చివరి సమయం కదా! చివరి స్థితి ఎలా ఉంటుంది? మొదట్లో ఉన్న ఉత్సాహ ఉల్లాసాలు ఎవరికో కొద్దిమందికే ఉంటాయి. ఎక్కువ మంది సంబంధంలోకి మరియు సంప్రదింపుల్లోకి వచ్చేవారిగా ఉంటారు. కనుక ఈ ధ్యాస ఉంచుకోవాలి. సంప్రదింపుల్లోకి వచ్చిన ఆత్మను సరిగ్గా పరిశీలన చేయకుండా సంప్రదింపుల నుండి వారిని వంచితం చేయకూడదు. ఎవరూ ఖాళీ చేతులతో వెళ్ళకూడదు. వారు నియమాలలో నడవలేరు కానీ వారు స్నేహంలో ఉండాలనుకుంటారు. ఇలాంటి ఆత్మలపై కూడా తప్పకుండా ధ్యాస పెట్టాలి. ఈ గ్రూపు మూడవ నెంబరువారని అర్థం చేసుకోవాలి. వారిని ఆ రకంగానే సంభాళించాలి. సమయాన్ని అనుసరించి వాతావరణాన్ని శక్తిశాలిగా తయారుచేసుకోవడం అవసరం. సమయాన్ని అనుసరించి బ్రాహ్మణాత్మలు సాధారణ రీతిగా దినచర్య గడపడం ఉండకూడదు. లేకపోతే ఆ ప్రభావం పెరిగిపోతుంది అందువలన విశేష పద్ధతిలో వాతావరణాన్ని స్మృతియాత్ర ద్వారా శక్తివంతంగా తయారుచేయడంలో పిల్లలందరికీ ధ్యాస ఇప్పించవలసి ఉంటుంది. స్వయాన్ని ప్రాపంచిక వాతావరణం నుండి రక్షించుకోవడం ఎలా? ఆ స్థితి ఏమిటి? కర్మయోగి అయినా కానీ యోగి స్థితి అని దేనిని అంటారు? ఈ రకమైన విషయాలపై ఇప్పుడు విశేష ధ్యాస పెట్టాలి. ఎందుకంటే ఇప్పుడు డ్రామానుసారం నలువైపులా పెద్ద పెద్ద సేవలు చేసే సమయం కొంచెం సమయంలో సమాప్తం అయిపోతుంది. పెద్ద పెద్ద ప్రోగ్రాములు బయట చేయలేనప్పుడు టీచర్స్ ఖాళీ అయిపోతారు. బయట సేవ లేకపోతే ఇక మిగిలింది సెంటర్‌కి వచ్చేవారి యొక్క సేవ. బయట సర్వీసులతో బుద్ధి ఫ్రీగా ఉంటుంది లేకపోతే ప్లాన్స్ వేస్తున్నాము, మననం చేస్తున్నాము, చాలా బిజీగా ఉంటున్నాము అని అంటారు. కానీ ఇప్పుడైతే అది కూడా లేదు. కనుక ఇప్పుడు స్మృతియాత్ర అనే సబ్జెక్టుపై ఎక్కువ ధ్యాస పెట్టాలి.

Created by Universal Document Converter

ప్రతి సెంటర్‌లో ఏదొక కార్యక్రమం జరగాలి. దాని ద్వారా సెంటర్‌కు వచ్చే ఆత్మల్లో బలం నిండాలి. అలాంటి సమయంలో వారు కూడా అతీతంగా ఉండాలి. సాక్షి అయి సమస్యను ఎదుర్కోగలగాలి దాని కోసం యోగబలం కావాలి. కనుక ఎంత వరకు బయట సర్వీస్ యొక్క కొత్త కొత్త ప్లాన్స్ తయారు చేసే బాధ్యత తక్కువగా ఉంటుందో మిగతా పాయింట్స్ పైన ధ్యాస ఎక్కువగా ఉండాలి. లేకపోతే ఖాళీ అయిపోయి వ్యర్థం వైపు ఎక్కువగా వెళ్ళిపోతారు. సేవలో బిజీగా ఉండడం ద్వారా వ్యర్థ విషయాల నుండి రక్షణగా ఉంటారు. ఇప్పుడు అలాంటి సేవలకు అవకాశం తక్కువగా ఉంది కనుక సమయం చాలా ఉంటుంది. అప్పుడు వ్యర్థ వాతావరణంలో సమయం పోతుంది అందువలన బ్రాహ్మణులను జాగ్రత్తగా, తెలివైనవారిగా చేసేటందుకు లేదా స్వయం యొక్క రక్షణ కోసం ఇలాంటి పాయింట్లు చెప్పాలి. లేదా క్లాసుల యొక్క కార్యక్రమం తయారుచేయాలి. వాటి ద్వారా మధువనం అనే లైట్‌హౌస్ నుండి విశేషమైన లైట్ మాకు వస్తోంది అని వారు అనుభవం చేసుకోవాలి.

డ్రామానుసారం కార్యవ్యవహారమైతే సరిగానే నడుస్తుంది. ఇప్పుడు కార్యవ్యవహారాలు నడిపించడం ద్వారానే రాజ్యం నడిపించే సంస్కారం పెరుగుతుంది కదా! అది రాజ సింహాసనం, ఇది రాజ ఆసనం. రాజ్యం చేసేవారిగా అయి సింహాసనంపై కూర్చుంటారు. రాజ్యం చేసేవారు అనగా అధికారి అయిపోయారు. ఏ ఆకర్షణకు కర్మభోగానికి లేదా కర్మేంద్రియాలకు ఆధీనం కాకూడదు, అధికారి అవ్వాలి. ఇప్పుడు ఇది రాజ ఆసనం. యోగం కోసం ఆసనంపై స్థితి అవుతారు కదా! ఆసనం ఉండేదే కూర్చునేటందుకు లేదా ఆసీనులు అయ్యేటందుకు. కనుక స్థితిలో స్థితులవ్వడమే ఆసనంపై కూర్చోవడం, ఎంతెంత ఈ ఆసనంపై కూర్చునే అభ్యాసం ఉంటుందో అంతగానే రాజ సింహాసనంపై కూర్చునే అధికారం ప్రాప్తిస్తుంది. అభ్యాసం అవుతూ ఉంది కదా? సహజ సిద్ధ రూపం పొందుతూ ఉంది, చేయాల్సిన అవసరం ఉండదు అయిపోతుంది. స్వభావమే అలా అయిపోతుంది. ఎలాగైతే ఇతర ఏ స్వభావానికైనా వశమైతే ఆ పని చేయడం స్వతహాగానే అయిపోతుంది. అదేవిధంగా ఇది కూడా స్వభావంగా అయిపోవాలి. అధికారిగా ఉండే స్వభావం. యోగం చేయాలి అని సంకల్పం చేయగానే అయిపోవాలి. బాబా అనగానే యోగం కుదరాలి. ఇదే సమీప స్థితి. ఆసనంపై కూర్చున్నారు. సింహాసనంపై కూర్చున్న రాజు ఎప్పుడైనా కానీ నేను రాజుననే విషయం మరిచిపోతాడా? అలాగే ఈ ఆసనంపై అనగా ఈ స్థితిలో స్థితులైతే నేను అధికారిని అని మరిచిపోలేరు. అందరూ యదార్థంగా మరియు యోగయుక్తంగా ఉన్నారా? ఎంతో కొంత అయితే ఉంటూనే ఉంటుంది మరియు ఉండాలి కూడా. లేకపోతే అంతిమ పేపర్ ఎలా ఉంటుంది ఇవి కూడా ప్రత్యక్ష పరీక్షలు ఈ పరీక్షలే మార్కులను జమ చేస్తాయి. ఇలా మార్కులు జమ అవుతూ అవుతూ పాస్‌విత్‌ఆనర్ జాబితాలోకి వచ్చేస్తారు. కనుక ఏదైతే జరుగుతుందో అది పరీక్షలో మార్కులు జమ చేసేటందుకు. అన్ని విషయాల్లో జమ చేసుకోవాలి కేవలం స్మృతియాత్రలోనే కాదు నాలుగు సబ్జెక్టులలో మార్కులు జమ చేసుకోవాలి అప్పుడే పాస్‌విత్‌ఆనర్ అవుతారు. సఫలత అయితే ప్రతి కార్యంలో ముందుగానే నిర్ణయించబడి ఉంది. పరదా లోపల ఉన్నా లేక పరదా బయట ఉన్నా కొన్ని పరిస్థితుల్లో సఫలత పరదా లోపల ఉంటుంది మరియు కొన్ని పరిస్థితుల్లో సఫలత ప్రత్యక్షంగా ఉంటుంది. రెండు పరిస్థితుల్లో సఫలత, ప్రత్యక్షత ఉంటుంది. కొన్ని సమయాల్లో గుప్తంగా కూడా చూడాల్సి ఉంటుంది. దాగి ఉన్నది ప్రత్యక్షం అవ్వడంలో కొంచెం సమయం పడుతుంది. ప్రత్యక్షంగా ఉన్నదైతే ఆ సమయంలోనే కనిపిస్తుంది కనుక దాగి ఉన్నా కాని సఫలతయే, అది ఎవరూ తొలగించలేరు మంచిది.

Created by Universal Document Converter

# ఇప్పుడు విధి యొక్క స్థితిని దాటి సిద్ధి స్వరూపంగా అవ్వాలి ..... 29-8-75

సర్వ రిద్ధి సిద్ధుల యొక్క దాత, సర్వుల మనోకామనలను పరిపూర్ణం చేసేవారు, మహాదాని మూర్తి, వరదాని మూర్తి మరియు అవ్యక్తమూర్తి బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఏ సభ కొలువుదీరి ఉంది? వర్తమాన సమయంలో స్వయాన్ని ఏ స్వరూపంలో చూస్తున్నారు. బాప్‌దాదా ఎలాగైతే బహురూపియో అదేవిధంగా మీరందరూ కూడా బహురూపి. కానీ ఈ సమయంలో ఏ స్వరూపాన్ని ధారణ చేసి ఈ సభలో కూర్చున్నారు. ఈనాటి సభ ఎవరిదో తెలుసా? వర్తమాన సమయంలో ప్రపంచం వారు శ్రేష్ఠ ఆత్మలైన మిమ్మల్ని ఏ స్వరూపంతో ఆహ్వానం చేస్తున్నారో చెప్పండి. శ్రేష్ఠ ఆత్మలైన మిమ్మల్ని అందరినీ ఆహ్వానిస్తున్నారా? లేక ఒక ఆత్మనే ఆహ్వానిస్తున్నారా? ఎవరిని ఆహ్వానిస్తున్నారు? వర్తమాన సమయంలో మిమ్మల్ని ఏ స్వరూపంతో ఆహ్వానం చేస్తున్నారు. ఇప్పుడు ప్రపంచంలో ఎలాంటి సమయం నడుస్తుంది, ఎవరి ఆహ్వానం జరుగుతుంది, వర్తమాన సమయంలో రెండు రూపాలతో ఆహ్వానిస్తున్నారు. వారు మిమ్మల్నే ఆహ్వానం చేస్తున్నారు. కాని మీకు తెలియనే తెలియడం లేదు. ఈ సమయంలో చాలా ఎక్కువగా వరదాని లేదా విశ్వ కళ్యాణకారి, దాత రూపంలో శ్రేష్ఠాత్మలైన మిమ్మల్ని అందరినీ నలువైపులా ఆహ్వానం చేస్తున్నారు. ఎందుకంటే భక్తి మార్గం ద్వారా లేదా భక్తి ఆధారంగా శ్రేష్ఠ కర్మల ద్వారా ఏవైతే అల్పకాలిక సాధనాలు అనగా వైభవాలు ఈ ప్రపంచంలో ప్రాప్తిస్తున్నాయో వాటి అన్నింటి యొక్క అల్పకాలిక ప్రాప్తి యొక్క సింహాసనం ఊగడం మొదలైపోయింది. ఆధారమైన సింహాసనం ఎవరిదైనా కదలడం మొదలైతే ఆ సమయంలో ఏమి జ్ఞాపకం వస్తుంది? ఆ సమయంలో సదాకాలిక ప్రాప్తిని ఇచ్చేవారు లేదా సుఖశాంతులను ఇచ్చే తండ్రి మరియు వెనువెంట శివశక్తులు లేదా మహాదాని, వరదాని దేవీలు స్మృతి వస్తారు. ఎందుకంటే దేవీలు లేదా మాతల యొక్క హృదయం స్నేహీగా లేదా దయాహృదయంగా ఉంటుంది కనుక వర్తమాన సమయంలో మాత రూపానికి పూజ లేదా ఆహ్వానం ఎక్కువ చేస్తున్నారు. సిద్ధి స్వరూపం అనగా సర్వ కార్యాలను సిద్ధి చేసే ఆత్మల యొక్క ఆహ్వానం వర్తమాన సమయంలో ఎక్కువ ఉంది. ఈరోజుల్లో అనేక అలజడుల్లో అలజడి అయిపోయిన నిర్బల ఆత్మలు, గమ్యాన్ని వెతికే ఆత్మలు మరియు సుఖ శాంతుల ప్రాప్తుల కొరకు తపించే ఆత్మలు పురుషార్థం యొక్క విధిని కోరుకోవడం లేదు. విధికి బదులు సహజ సిద్ధిని కోరుకుంటున్నారు. సిద్ధి తరువాత విధి యొక్క గొప్పతనాన్ని తెలుసుకుంటారు. ఇలాంటి ఆత్మలకు విశ్వ కళ్యాణకారీ ఆత్మలైన ఏ స్వరూపం కావాలి? వర్తమాన సమయంలో కావాల్సింది ప్రేమ స్వరూపం. నియమ స్వరూపం కాదు, ప్రేమ స్వరూపం. మొదట ప్రేమను ఇవ్వండి తరువాత నియమం చెప్పండి. ప్రేమ ఇచ్చిన తరువాత నియమాన్ని కూడా స్నేహ సాధనంగా వారు అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే బాహ్య రూపంగా మెరిసే ప్రపంచంలో లేదా విజ్ఞాన యుగంలో విజ్ఞానం యొక్క సాధనాలు అనేకం ఉన్నాయి కానీ ఎంతెంతగా రకరకాల అల్పకాలిక ప్రాప్తినిచ్చే సాధనాలు వస్తున్నాయో అంతగానే సత్యమైన స్నేహము లేదా ఆత్మిక ప్రేమ, స్వార్థ రహిత ప్రేమ సమాప్తి అయిపోతూ ఉంది. ఆత్మలతో స్నేహం సమాప్తి అయిపోయి సాధనాలతో ప్రేమ పెరిగిపోతూ ఉంది. అందువలన అనేక రకాలైన ప్రాప్తులున్నా కానీ స్నేహం అప్రాప్తిగా ఉన్న కారణంగా (లోటుగా ఉన్నకారణంగా) సంతుష్టత లేదు. రోజురోజుకీ ఈ అసంతుష్టత

Created by Universal Document Converter

మరింత పెరుగుతుంది. ఈ సాధనాలు గమ్యాన్ని దూరం చేసేవి. మనల్ని భ్రమింపజేసేవి అని అనుభవం చేసుకుంటారు. ఇవి ఆత్మను తపింప చేసేవి. కల్పపూర్వపు మహిమ ఉంది కదా – గుడ్డివారి సంతానం గుడ్డివారని. అలాగే మృగతృష్ణ సమానంగా సర్వప్రాప్తుల నుండి వంచితం అయిపోయినట్లు సమయానుసారం నలువైపులా అనుభవం చేసుకుంటారు.

అలాంటి సమయంలో ఇలాంటి ఆత్మల యొక్క సర్వ మనోకామనలను పూర్తి చేసేవారు లేదా మనసు కోరుకున్న ప్రత్యక్ష ఫలాన్ని ఇచ్చేటందుకు ఎలాంటి ఆత్మలు నిమిత్తం అవుతారు. ఎవరైతే స్వయం సిద్ధి స్వరూపంగా ఉంటారో వారు నిమిత్తమవుతారు. రాత్రి పగలు విఘ్నాలను తొలగించే విధిలో ఉండకూడదు. స్వయం బాబా ద్వారా లభించిన ప్రత్యక్ష ఫలం( భవిష్య ఫలం కాదు) అతీంద్రియ సుఖం లేదా సర్వ శక్తుల యొక్క వరదానాన్ని పొందిన వరదానిమూర్తులైన ఆత్మలే నిమిత్తం అవుతారు. బాబా ఇది చేయండి, అది చేయండి ఇలా స్వయం అడిగే వారు కాదు. రాయల్ రూపంగా కూడా అడిగే సంస్కారం అంశమాత్రంగా కూడా ఉండదు. బాబా ఇది మీ పని కనుక మీరు చేస్తారు ఇలా బాబాకి స్మృతి ఇప్పిస్తూ బాబాని కూడా తమ వలె మానవునిగా చేయరు. ఎందుకంటే చెబితే చేసేవారు మనుష్యులుగా లెక్కించబడతారు. చెప్పకుండా చేసేవారు దేవతలుగా లెక్కించబడతారు. దేవతలకు రచయిత అయిన బాబాని ఏవిధంగా తయారు చేసేస్తున్నారు. ఇలాంటి మాస్టర్ సర్వశక్తివాన్, సర్వాధికారి ఆత్మలు ఇతరులకు కూడా సహజ సిద్ధిని ప్రాప్తింపచేయగలరు. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. సాధారణ పరిశీలన కాదు సమయానుసారం పరిశీలన కూడా సూక్ష్మ రూపంలో ఉండాలి. ప్రతి సబ్జెక్టులో విధి స్వరూపంగా ఎంత వరకు అయ్యాను మరియు సిద్ధి స్వరూపంగా ఎంత వరకు అయ్యాను అని పరిశీలించుకోండి అనగా ప్రతి సబ్జెక్టులో విధిలో ఎంత సమయం వెళ్తుంది సిద్ధి ఎంత సమయం అనుభవం అవుతుంది? నాలుగు సబ్జెక్టులలో మనసా, వాచా, కర్మణా మూడు రూపాలు ఏ స్థితి వరకు చేరుకున్నాను? ఇది పరిశీలించుకోవాలి. మహారథీల కొరకు ఇప్పుడు ఇది విధి యొక్క సమయం కాదు సిద్ధి స్వరూపాన్ని అనుభవం చేసుకునే సమయం. లేకపోతే వర్తమాన సమయం యొక్క అనేక అలజడులు ఇప్పటి వరకు విధిలోనే నిమగ్నం అయి ఉన్న ఆత్మను తన స్థితి నుండి అలజడిలోకి సహజంగా తీసుకువచ్చేలా ప్రభావితం చేస్తాయి. అందువలనే మహిమ ఉంది – పాండవులు అంతిమ సమయంలో ఉన్నత పర్వతాలపై శరీరం వదిలారు. అనగా దేహాభిమానం లేదా దు:ఖమయ ప్రపంచం యొక్క ప్రభావాలన్నింటితో అతీతంగా స్వయం ఉన్నత స్థితిలో స్థితులయ్యారని అర్థం. ఉన్నత స్థితిలో స్థితులై క్రింద ఉన్న వారి యొక్క ఆటను సాక్షిగా చూడండి. ఇలాంటి స్థితిలో ఉండేవారే సమస్యా స్వరూపంగా కాదు, సమాధాన స్వరూపంగా అవుతారు. కనుక వర్తమాన సమయంలో ఇలాంటి స్థితి కావాలి. ఈవిధంగా ఉన్నారా? కొంచెం కూడా అలజడిలోకి రావడం లేదు కదా? ఏమవుతుందో, ఎలా అవుతుందో, మాకేమవుతుందో, ఇలా అలజడిలోకి రావడం లేదు కదా? అచంచల స్వరూపులే కదా? అచంచలంలో ఏ అలజడి ఉండదు. ఇలాంటి స్థితి గలవారే విజయీ రత్నం అవుతారు. బాప్‌దాదా ఈరోజు పిల్లల ఆజ్ఞాను సారం ఆజ్ఞాకారీ యొక్క పాత్ర అభినయిస్తున్నారు. కార్యక్రమం ప్రకారం రాలేదు. కనుక మీరు కూడా తండ్రిని అనుసరించండి. రేపు ఆత్మల యొక్క ఆహ్వానం, బాబా యొక్క ఆహ్వానం కాదు. మీరు కూడా మీ విశ్వమహారాజ స్వరూపంలో లేదా విశ్వ యజమాని యొక్క బాల్యస్వరూపంలో (శ్రీకృష్ణుడు) మంచిగా స్థితి అయి ఉండండి. దీని ద్వారా మీ యొక్క భక్తులు అల్పకాలికంగా


Created by Universal Document Converter

కూడా దర్శనంతో ప్రసన్నం అయిపోతారు. రోజంతటిలో ఎంత మంది భక్తులకు బాబా ద్వారా భక్తి యొక్క ఫలాన్ని ఇచ్చారో తరువాత మరలా అనుభవం చెప్పాలి. మీ భక్తులను రాజీ చేసుకుంటారు కదా? ఒకరి స్మృతిచిహ్నమే లేదు, ఒకరితో పాటు మీరందరూ కూడా ఉన్నారు. కనుక రేపు మీ అందరి యొక్క జన్మాష్టమి జరుపుకుంటారు. అందరు కృష్ణుని సమానంగా దేవతా స్వరూపంలో ఉంటారు కదా. మీ అందరి దేవతా స్వరూపం యొక్క స్మృతిదినం ప్రపంచం వారు జరుపుకుంటారు. మరి మీరేం చేస్తారు? వారు జరుపుకుంటారు. మీరు జరుపుకునే వారి పట్ల మహాదాని, వరదాని అవుతారు.

సదా బాబా సమానంగా సర్వ సిద్ధి స్వరూపులకు , ప్రతి సెకెను సర్వుల పట్ల విశ్వకళ్యాణకారి, వరదాని అయిన వారికి స్వయం ద్వారా బాబాని సాక్షాత్కారం చేయించేవారికి సాక్షాత్తు తండ్రి స్వరూప సాక్షాత్కార మూర్తులకు, సదా నిరాకారి మరియు సదా సదాచారి శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సమీపము మరియు సమానము
## మహీనము మరియు మహానము.....1-9-75

సదా కర్మ బంధనాలకు అతీతమైన శివబాబా పిల్లలకు కర్మాతీత స్థితిని పొందేటందుకు ఆహ్వానం చేస్తూ అన్నారు - ఇప్పుడు స్వయాన్ని కర్మాతీత స్థితికి సమీపంగా అనుభవం చేసుకుంటూ వెళ్తున్నారా? కర్మాతీత స్థితికి సమీపంగా చేరుకున్న దానికి గుర్తు ఏమిటో తెలుసా? సమీపానికి గుర్తు సమానత. దేనిలో? ధ్వనిలోకి రావడము మరియు ధ్వనికి అతీతంగా వెళ్ళడము, సాకార స్వరూపంలో కర్మయోగి అవ్వటము మరియు సాకార స్మృతికి అతీతంగా నిరాకారి స్థితిలో స్థితులవ్వడం, వినటము మరియు స్వరూపంగా అవ్వటము, మననం చేయడం మరియు మగ్న స్థితిలో ఉండటము, ఆత్మిక సంభాషణ చేయడం మరియు ఆత్మీయతలో స్థితులవ్వడం, ఆలోచించడం మరియు చేయడం, కర్మేంద్రియాల్లోకి రావడం అనగా కర్మేంద్రియాలను ఆధారం తీసుకోవడం మరియు కర్మేంద్రియాల నుండి అతీతం అయిపోవడం. ప్రకృతి ద్వారా ప్రాప్తించిన సాధనాలను స్వయం కోసం ఉపయోగించటం మరియు సమయ ప్రమాణంగా ప్రకృతి సాధనాల నుండి నిరాధారమవ్వడం. చూడడము, సంప్రదింపుల్లోకి రావడము మరియు చూస్తూ కూడా చూడకపోవడం. సంప్రదింపుల్లోకి వస్తూ కమలపుష్ప సమానంగా ఉండడం. ఈ అన్ని విషయాల్లో సమానత రావాలి. దానినే కర్మాతీత స్థితికి సమీపంగా రావడం అని అంటారు. ఇలాంటి మహీన (లోతైన) మరియు మహాన్ (గొప్ప) స్థితిని పొందారా? అలజడి ఉందా లేక అచంచలంగా ఉన్నారా? అంతిమ పరీక్షలో నలువైపులా అలజడి ఉంటుంది. ఒకవైపు వాయుమండలం లేదా వాతావరణం యొక్క అలజడి, రెండవవైపు వ్యక్తుల ద్వారా అలజడి, మూడవవైపు సర్వ సంబంధాలలో అలజడి నాల్గవవైపు అవసర సాధనాల లోటు యొక్క అలజడి ... ఇలా నలువైపులా అలజడుల మధ్యలో అచంచలంగా ఉండండి. ఇదే అంతిమ పరీక్ష. ఏదో ఒక ఆధారంగా అధికారి స్థితిలో స్థితులవ్వటం అనేది ఇలాంటి పురుషార్థం అంతిమ పరీక్షా సమయంలో సఫలతామూర్తులుగా


Created by Universal Document Converter

అవ్వనివ్వదు. వాతావరణం బావుంటే స్మృతియాత్రలో ఉండడం. పరిస్థితి లేకపోతే స్థితిలో ఉండడం అనగా పరిస్థితి ఆధారంగా స్థితి లేదా ఏదో ఒక సాధనం ఆధారంగా సఫలత ఇలాంటి పురుషార్థం అంతిమ పరీక్షలో ఫెయిల్ చేసేస్తుంది. అందువలన స్వయాన్ని తీవ్ర వేగంతో బాబా సమానంగా తయారుచేసుకోండి. త్వరగా అంతిమ పరీక్ష అయిపోతే సూర్యవంశీ ప్రాలబ్ధం పొందుతాము అని భావిస్తున్నారా? పరీక్ష కోసం తయారేనా? అవ్వాల్సిందేనా లేక అయిపోతుందా? లేక సమయం తయారు చేస్తుంది. ఇలాంటి సోమరితనం యొక్క సంకల్పాలు సమర్థంగా కానివ్వవు. సమర్థ సంకల్పాల ముందు రకరకాలైన వ్యర్థ లేదా సోమరితనం యొక్క సంకల్పాలు సమాప్తం అయిపోతాయి. సోమరితనం లేదు కదా? జాగ్రత్తగా తెలివైనవారిగా ఉన్నారా? ఎవరెడీ అనగా ఇప్పుడిప్పుడే ఎలాంటి పరిస్థితిలోనైనా లేదా వాతావరణంలోనైనా ఆజ్ఞ లభించగానే లేదా శ్రీమతం లభించగానే ఒక్క సెకనులో సర్వ కర్మేంద్రియాల ఆధీనత నుండి అతీతం అయిపోవాలి. కర్మేంద్రియాజీత్ అయ్యి ఒకే సమర్థ సంకల్పంలో స్థితి అయిపోవాలి. శ్రీమతం లభించడం మరియు స్థితులవ్వడం రెండూ వెనువెంటే జరిగిపోవాలి. బాబా చెప్పారు మరియు పిల్లలు ఆ సెకనులోనే అలాంటి స్థితిని తయారు చేసుకున్నారు వారినే ఎవరెడీ అంటారు. సమానత గురించి ఇంతకు ముందు చెప్పిన విషయాల ఆధారంగానే సమీప స్థితి తయారవుతుంది ఈవిధంగా అన్ని విషయాల్లో ఎంత వరకు సమానంగా తయారయ్యారు? అనేది పరిశీలించుకోండి. ఆజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకురవాడంలో ఒక సెకెనుకు బదులు ఒక నిమిషం పట్టినా మొదటి తరగతిలో పాస్ అవ్వలేరు ఎక్కుతూ దిగుతూ లేదా స్వయాన్ని సెట్ చేసుకుంటూంటే మొదటి తరగతి యొక్క పదవిని పోగొట్టుకుంటారు. అందువలన సదా ఎవరెడీ. కేవలం ఎవరెడీ కాదు సదా ఎవరెడీ. వర్తమాన సమయం వరకు ఏమి ఫలితం కనిపిస్తుందో తెలుసా? పాండవులు తీవ్ర పురుషార్థం యొక్క వరుసలో ఉన్నారా లేక శక్తులు ఉన్నారా? తీవ్ర పురుషార్థం యొక్క వరుసలో ఎక్కువమంది ఎవరున్నారు? పాండవులందరూ శక్తులకే ఎక్కువగా ఓటు వేస్తున్నారు, కానీ పురుషార్థం యొక్క లెక్కతో పాండవులు కూడా శక్తి రూపులే సర్వశక్తివంతుని శక్తులు అందరూ; బాప్‌దాదా పాండవులవైపు మాట్లాడుతున్నారు. ఒకవేళ పాండవులను ముందు పెట్టకపోతే వేటాడవలసిన వారిని శక్తుల ముందుకు ఎలా తీసుకువస్తారు? అందువలన పాండవులు విశేషంగా బ్రహ్మాబాబా వారసుల యొక్క సంబంధంతో పురుషార్థంలో తండ్రిని అనుసరించాలి. పాండవులు లౌకిక బాధ్యత తీసుకోవడంలో కూడా ముందుంటారు. కేవలం లౌకిక బాధ్యతకు బదులు బేహద్ విశ్వకళ్యాణం యొక్క బాధ్యతను కూడా తీసుకోవాలి. హద్దులోని సంపాదన చేసుకోవాలనే సంలగ్నత ఎలా ఉంటుందో అలాగే బేహద్ సంపాదన చేసుకోవాలనే సంలగ్నతలో నిమగ్నం అవ్వండి. సంపాదన కోసం స్వయం యొక్క సుఖ సాధనాలను కూడా త్యాగం చేసే అనుభవీలు మరైతే బేహద్ సంపాదన కోసం దేహ సౌకర్యాలను త్యాగం చేయడం లేదా దేహ స్మృతిని త్యాగం చేయడం గొప్ప విషయమా? అందువలన పాండవులు తీవ్ర పురుషార్థం యొక్క వరుసలో మొదటి నెంబర్ తీసుకోవాలి అర్థమైందా! వెనుక ఉండకూడదు శక్తుల కంటే వెనుక ఉండిపోతే బ్రహ్మాబాబా వారసులుగా తండ్రి యొక్క గౌరవాన్ని నిలబెట్టలేనట్లే. ఇది బావుంటుందా? అందువలన ఈ సంవత్సరంలో వచ్చే సంత్సరం కోసం ఎదురు చూడకండి. ఈ సంవత్సరంలోనే మొదటి నెంబర్ తీసుకోండి. అయితే మేము రెండో నెంబర్ అయిపోతామా అని శక్తులు అనుకుంటున్నారు. శక్తులు లేకుండా కూడా శివతండ్రి యొక్క ఏ పని నడవదు, నడుస్తుందా? దీంట్లో కూడా శక్తులు


Created by Universal Document Converter

త్యాగం చేయాల్సి ఉంటుంది. శక్తుల త్యాగం పూజింపబడుతుంది. ఏదైతే త్యాగం చేస్తారో దానికి భాగ్యం స్వతహాగానే తయారవుతుంది. కనుక ఇద్దరూ సోదరుల రూపంలో తీవ్ర పురుషార్థం చేయండి. వార్తల ఆధారంగా పురుషార్థం చేయడం కాదు, మీ పురుషార్థం ద్వారానే వినాశనం యొక్క సమాచారం నలువైపులా వ్యాపిస్తుంది. మొదట పురుషార్థం తరువాత వార్తలు. మొదట వార్తలు తరువాత పురుషార్థం కాదు. మంచిది.

# హృదయ సింహాసనాధికారులే సత్యయుగీ విశ్వరాజ్యాధికారులు.....2-9-75

భక్తులకు భక్తి యొక్క ఫలాన్నిచ్చేవారు, ప్రకృతిని తమ ఆధీనం చేసుకునేవారు, సత్యన్నారాయణుని యొక్క సత్యకథను వినిపించి సత్యయుగాన్ని స్థాపన చేసేవారు, సత్యశివబాబా త్రిమూర్తి సింహాసనాధికారి పిల్లలను సంబోధిస్తూ చెప్పారు -

పిల్లలైన మీరందరూ స్వయాన్ని త్రిమూర్తి సింహాసనాధికారులుగా భావిస్తున్నారా? ఈనాటి ఈ సభ త్రిమూర్తి సింహాసనాధికారుల సభ. 1) అకాలమూర్తి ఆత్మ యొక్క భృకుటి రూపి సింహాసనం 2) విశ్వం యొక్క రాజ్య సింహాసనం 3) సర్వ శ్రేష్ట బాప్‌దాదా యొక్క హృదయమనే సింహాసనం. ఈవిధంగా ప్రతి ఒక్కరూ స్వయాన్ని మూడు సింహాసనాధికారులగా అనుభవం చేసుకుంటున్నారా? కేవలం తెలుసుకున్నారా? మీరు జ్ఞాన స్వరూపులేనా లేక అనుభవీ స్వరూపులు కూడా? నేను శ్రేష్టాత్మను, అనేకసార్లు ఈ సింహాసనాలను అధిష్టించాను ఈవిధంగా అనేకసార్లు యొక్క స్మృతి స్పష్టరూపంలో మరియు సహజ రూపంలో అనగా ఇప్పటి విషయంలాగే అనుభవం అవుతుందా? ఎప్పటి విషయమో కాదు ఇప్పటి విషయమే. ఇలా అనుభవం చేసుకునేవారు బాప్‌దాదాకి అతి స్నేహి మరియు అతి సమీపం. ఈ అన్ని సింహాసనాలకు ఆధారం - బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారిగా అవ్వడం. దాని కోసం ముఖ్య సాధనం ఏమిటో తెలుసా? హృదయ సింహాసనం. ఎవరైతే స్వయం సింహాసనాధికారిగా అవుతారో వారికి తెలుస్తుంది బాప్‌దాదాకి అందరికంటే ఎటువంటి పిల్లలు ప్రియమనిపిస్తారో. బాబాని ప్రపంచంవారు ఏమని భావిస్తున్నారు? భగవంతుడు అంటే ఎవరు? సత్యమే భగవంతుడు, సత్యాన్నే భగవంతుడిగా భావిస్తారు. బాప్‌దాదా వినిపించేది కూడా సత్యనారాయణుని కథ మరియు స్థాపించేది కూడా సత్యయుగం. బాబా సత్యమైన తండ్రి, సత్యమైన టీచర్, సత్యమైన గురువుగా ప్రత్యక్ష పాత్ర అభినయిస్తున్నారు అలాంటి సత్యమైన తండ్రికి ఏది ప్రియం అనిపిస్తుంది? సత్యత. ఎక్కడ సత్యత ఉంటుందో అక్కడ స్వచ్ఛత లేదా శుభ్రత తప్పకుండా ఉంటుంది. సత్యమైన హృదయానికి యజమాని రాజీ అవుతారని మహిమ కూడా ఉంది. హృదయ సింహాసనాధికారులు తప్పకుండా సేవాధారిగా ఉంటారు కానీ సేవాధారికి గుర్తు - సంబంధము సంప్రదింపుల్లో ప్రతి సంకల్పము, ప్రతి మాటలో సత్యత మరియు స్వచ్ఛత కనిపిస్తుంది. అనగా ఇలాంటి హృదయ సింహాసనాధికారి శ్రేష్ఠ ఆత్మ యొక్క ప్రతి సంకల్పం సత్యం అవుతుంది, ప్రతి మాట సత్యం అవుతుంది. సత్యము అనగా నిజము మరియు సత్యము అనగా సఫలం కూడా అనగా ఏ సంకల్పము లేదా మాట వ్యర్థం లేదా సాధారణంగా ఉండదు.

Created by Universal Document Converter

వారు ఎలాంటి సేవాధారులంటే వారి యొక్క ప్రతి అడుగులో ప్రతి సమయం వారి దృష్టిలో సర్వాత్మల పట్ల నిస్వార్థ సేవయే సేవ కనిపిస్తుంది. నిద్రపోతున్నా కానీ మేల్కొన్నా కానీ సేవ మరియు నడుస్తున్నా కానీ సేవ. కలలో కూడా కేవలం సేవ తప్ప మరే విషయం రాదు. అలాంటి సేవాధారులు అచంచలంగా మరియు అలసిపోనివారిగా ఉంటారు. అలాంటి వారే బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారిగా ఉంటారు. అర్థమైందా వారి గుర్తులేమిటో? ఇలాంటి హృదయ సింహాసనాధికారులకు విశ్వం యొక్క రాజ్య సింహాసనం ప్రాప్తించడం నిశ్చితం అయిపోయింది. ఎలాగైతే ముందస్తుగా సీట్‌ని బుక్ చేసుకుంటారో అలాగే కల్పకల్పము వారికి రాజ్య సింహాసనం నిశ్చితం. ప్రకృతిని ఆధీనం చేసుకుని విజయీగా అయ్యే పిల్లలకు విశ్వరాజ్యాధికారిగా అవుతామో లేదో అనే సంకల్పం కూడా రాదు. ఇలాంటి విజయీ లేదా యజమానుల ముందు ప్రకృతి కూడా దాసి వలె ముందు వెనుక వంగుతూ ప్రణామం చేస్తుంటుంది. ఇలాంటి శ్రేష్టాత్మల ముందు ప్రతి సమయం సేవాధారి అయి సదా సేవ చేస్తుంది. మీ యొక్క ఇలాంటి శ్రేష్ట స్వరూపం కనిపిస్తుందా? ఇప్పుడు ప్రకృతి మీ కోసం ఎదురుచూస్తూ ఉంది తమ యజమానికి సేవ చేసుకోవాలని, సాగరం, భూమి, విశ్వ యజమాని యొక్క సేవార్థం ఎదురు చూస్తున్నాయి. కనుక స్వయాన్ని ఇప్పుడు సంపన్నంగా తయారుచేసుకోండి. భక్తులు దేవీదేవతలను, శక్తులను, సాలిగ్రామ రూపంలో పూజిస్తూ పెద్దగా ఆహ్వానిస్తున్నారు. తమ ప్రియమైన నిద్రను కూడా త్యాగం చేసి అరచి అరచి. మిమ్మల్ని అందరినీ ఆహ్వానిస్తున్నారు. మా వరదాని, మహాదాని ఆత్మలు లేదా మా ఇష్టదేవత మా ఆహ్వానం వినాలని. అప్రాప్తి నుండి ప్రాప్తినివ్వాలని. అదేవిధంగా ఇప్పుడు సమయం కూడా సమీపంగా వస్తున్న కారణంగా భక్తులతో పాటు ప్రకృతి కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తూ ఉంది. ఎప్పుడు మా యొక్క సతోప్రదాన యజమాని మాకు రాజి అయి మాపై రాజ్యం చేస్తారని. ప్రకృతి కూడా సతోప్రధాన శరీరం ధరిస్తుంది. మరైతే ప్రకృతి యొక్క ఆహ్వానం లేదా భక్తుల యొక్క ఆహ్వానం కనిపిస్తుందా లేదా వినిపిస్తుందా? వీరి యొక్క ఆహ్వానంతో పాటు మరోవైపు బాప్‌దాదా కూడా ఆహ్వానం చేస్తున్నారు – సమానంగా మరియు సంపూర్ణంగా అయి సూక్ష్మవతన నివాసి ఫరిస్తాగా అయి బాబాతో పాటు ఇంటికి వెళ్ళాలా లేక సంగమయుగం ఎక్కువగా ఇష్టం అనిపిస్తుందా? ఎవరెడీగా అయిపోయారా? ఎక్కడ కూర్చోపెట్టినా ఏ రూపంలో కూర్చోపెట్టినా ఎంత వరకు కూర్చోపెట్టినా కూర్చుంటాము అనే సదా స్థితిలో ఉంటున్నారా? ఆత్మిక సైన్యానికి అంతిమ ఆజ్ఞ ఎంత సమయంలో లభిస్తుంది. ఆజ్ఞ ఒక్క సెకెనులో లభిస్తుంది. ఒక గంట ముందు కూడా తెలియదు. అప్పుడే అష్టరత్నాలు వస్తారు. తారీకు నిర్ణయించి చెప్పి పరీక్ష పెట్టరు అనగా అంతిమ తారీఖు ఏదైతే డ్రామాలో నిశ్చితమై ఉందో ఆ తారీఖు లేదా సమయం చెప్పబడదు సుమారుగా చెప్తారు అంతే కానీ అంతిమ పరీక్షలో ఒకటే ప్రశ్న ఉంటుంది మరియు ఒకే సెకెను సమయం ఉంటుంది అందువలన పిల్లలు ఎవరెడీ అవ్వాలి. ప్రతి సమయం స్వయాన్ని పరిశీలించుకోండి సర్దుకునే శక్తి మరియు ఎదుర్కొనే శక్తి రెండు శక్తులతో సంపన్నం అయిపోయారా? సర్దుకునే శక్తిని చాలా సమయం నుండి కర్తవ్యంలోకి తీసుకువచ్చే అభ్యాసం ఉండాలి. అంతిమ సమయంలో సర్దుకోవడం మొదలుపెట్టకూడదు. అలాగైతే సర్దుకోవడంలోనే సమయం గడిచిపోతుంది. కనుక సర్దుకునే కార్యాన్ని ఇప్పుడే సంపన్నం చేయాలి. అప్పుడే ఒకే బలం, ఒకే నమ్మకం లేదా నిరంతరం నీతోనే తింటాను నీతోనే కూర్చుంటాను, నీతోనే మాట్లాడతాను మరియు నీవు చెప్పిందే వింటాను అని చేసిన ప్రతిజ్ఞ నిలుపుకోగలరు. ఎనిమిది


Created by Universal Document Converter

గంటలు నీతో మాట్లాడతాను లేదా వింటాను. మిగతా గంటలు ఆత్మలతో మాట్లాడతాను లేదా వింటాను అని అయితే ప్రతిజ్ఞ చేయలేదు కదా! నిరంతరం అని ప్రతిజ్ఞ చేశారు. కనుక దీంట్లో చతురులు అవ్వకండి. బాబా ఇచ్చిన పాయింట్లు బాబా ముందుకి న్యాయవాది రూపంలో పెట్టకూడదు. అమృతవేళ కొందరు న్యాయవాది అయి వస్తున్నారు. సత్యయుగంలో న్యాయస్థానం ఉండదు. అందువలన బాప్‌దాదా ముందు ఇలాంటి తుంటరితనం చేయకండి. న్యాయమూర్తి బదులు న్యాయమూర్తి అవ్వండి. కానీ ఎవరికి? స్వయానికి స్వయం న్యాయమూర్తి అవ్వండి, ఇతరులకు కాదు. రోజంతటిలో అమృతవేళ సమయంలో పిల్లల యొక్క విచిత్రమైన ఆటలు చూసి నవ్వుకునే అవకాశం బాప్‌దాదాకి లభిస్తుంది ఆ సమయంలో ప్రతి ఒక్కరి ఫోజు మరియు పొజిషన్ ఫోటో తీసే విధంగా ఉంటుంది. సాక్షి అయ్యి ఒక్క రోజు మిమ్మల్ని మీరు చూసుకున్నా కూడా చాలా నవ్వుకుంటారు. కొందరు యుద్ధవీరులై వస్తున్నారు బాబా ఇచ్చిన శస్త్రాలను బాబా ముందు ఉపయోగిస్తున్నారు. బాబా మీరు ఇలా చెప్పారు, జ్ఞానం ఇలా చెబుతుంది అంటున్నారు. బాబా నవ్వుకుంటూ ఆటను చూస్తుంటారు. యుద్ధవీరులకు బదులు విజయీగా అవ్వండి అప్పుడే త్రిమూర్తి సింహాసనాధికారులుగా కాగలుగుతారు. అర్థమైందా! మంచిది.

ఈవిధంగా సదా విజయీ సర్వ ప్రతిజ్ఞలను నిలుపుకునేవారికి, బాప్‌దాదా యొక్క అతి స్నేహి మరియు సమీపంగా ఉండేవారికి, ప్రకృతిని దాసిగా తయారుచేసుకునేవారికి మరియు సర్వాత్మల యొక్క సర్వ మనోకామనలను పూర్తి చేసేవారికి శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# ఫరిస్తా స్వరూపంలో స్థితులవ్వండి ..... 5-9-75

భూలోకవాసి మనుష్యుల నుండి ఆకాశ వతనవాసి ఫరిస్తాలుగా తయారుచేసేవారు, సదా జ్యోతి రూపము ప్రముఖ హీరో పాత్రధారి, జీరో (బిందువు) శివబాబా పిల్లల సమ్ముఖంలో ఫరిస్తాగా అయ్యే పురుషార్థం చెబుతూ మాట్లాడిన మధుర మహావాక్యాలు -

ఫరిస్తా స్వరూపం యొక్క స్థితిలో సదా స్థితులవుతున్నారా? ఫరిస్తా స్వరూపం యొక్క ప్రకాశంలో ఇతరాత్మలకు కూడా ప్రకాశమే కనిపిస్తుంది. హద్దులోని పాత్రధారి తమ యొక్క హద్దులోని పాత్ర అభినయిస్తున్నప్పుడు ప్రకాశం కారణంగానే అతి సుందర స్వరూపంగా కనిపిస్తారు. అదే పాత్రధారి సాధారణ జీవితంలో సాధారణ కాంతిలో పాత్ర అభినయిస్తే ఎలా కనిపిస్తారు? లైట్ యొక్క ఫోకస్ వారి ముఖకవళికలను పరివర్తన చేసేస్తుంది. అదేవిధంగా బేహద్ డ్రామాలో మీరు కూడా హీరో, హీరోయిన్ పాత్రధారులే. అవ్యక్త స్థితి అనే కాంతిలో ప్రతి పాత్ర చేయడం ద్వారా మీరు ఎలా కనిపిస్తారు అవ్యక్త ఫరిస్తాగా కనిపిస్తారు. సాకారికి బదులు సూక్ష్మవతనవాసిగా కనిపిస్తారు. సాకారీగా ఉంటూ ఆకారీగా అనుభవం అవుతారు. అప్పుడు ప్రతి పాత్ర ప్రతి ఒక్కరిని స్వతహాగానే ఆకర్షితం చేసే విధంగా ఉంటుంది. ఎలాగైతే ఈరోజుల్లో హద్దులోని సినిమా లేదా డ్రామా కలియుగీ మానవులను ఆకర్షించడానికి ముఖ్య కేంద్రం. వదలాలనుకున్నా, చూడకూడదనుకున్నా హద్దులోని పాత్రధారుల పాత్ర తనవైపుకు ఆకర్షిస్తూ ఉంటుంది. దానికి

Created by Universal Document Converter

ఆధారం లైటింగ్. అదేవిధంగా అంతిమ సమయంలో, మాయ యొక్క ఆకర్షణ అతి అయి, ఆ తరువాత అంతం అయినప్పుడు బేహద్ హీరో పాత్రధారి, సదా జీరో స్వరూపంలో స్థితులై జీరో బాబాతో పాటు ప్రతి పాత్ర అభినయించేవారు మరియు దివ్య జ్యోతి స్వరూపులు అనగా స్థితి కూడా లైట్ మరియు వేదికపై ప్రతి పాత్ర కూడా అభినయించే డబల్‌లైట్ ఫరిస్తాలు కూడా ప్రతి ఆత్మను స్వతహాగానే తమవైపుకు ఆకర్షితం చేస్తారు. ఈనాటి ప్రపంచంలో డ్రామా కాకుండా ఫరిస్తాల నయనాల వలే ఆకర్షితం చేసే మరొక సాధనం ఏది? టెలివిజన్ (టివి) టీవీ ద్వారా ప్రాపంచిక దృశ్యాలను చూస్తూ ఆకర్షితం అయిపోయి పడిపోయే కళలోకి వచ్చేస్తారు. కానీ ఫరిస్తాల నయనాలు దివ్య దూరదర్శిని వలె పనిచేస్తాయి. ఫరిస్తాల నయనాల ద్వారా కేవలం ఈ ప్రపంచమే కాదు మూడులోకాలను దర్శనం చేయించేవిగా ఉంటాయి. ఇలాంటి ఫరిస్తాల మస్తకంలో మెరుస్తున్న మణి ఆత్మలకు సెర్చ్‌లైట్ వలె లేదా లైట్‌హౌస్ సమానంగా స్వ స్వరూపాన్ని, స్వ మార్గాన్ని లేదా శ్రేష్ఠ గమ్యాన్ని స్పష్టంగా సాక్షాత్కారం చేయిస్తాయి. ఇలాంటి ఫరిస్తాల యొక్క యుక్తియుక్త మాట లేదా అమూల్య మాట ప్రతి బికారీ ఆత్మను రత్నాలతో జోలెను నింపేవిగా ఉంటాయి. దేవతలు కూడా భక్తులకు ప్రసన్నమై పూలవర్షం కురిపించారని మహిమ ఉంటుంది కదా! అదే ధంగా శ్రేష్ఠాత్మలైన మీ ద్వారా విశ్వాత్మలకు సర్వ శక్తులు, సర్వ గుణాలు లేదా సర్వ వరదానాల యొక్క పూలవర్షం సర్వుల కోసం కురుస్తుంది. అప్పుడే మిమ్మల్ని అందరినీ దేవత అనగా ఇచ్చేవారిగా భావించి భక్తగణం ద్వాపరయుగం నుండి దేవతల యొక్క మహిమ మరియు పూజ చేస్తూ వచ్చారు. ఎందుకంటే అంతిమ సమయంలో సర్వ ఆత్మలు దాంట్లో కూడా విశేషంగా భారతవాసీ ఆత్మలు దేవతా ధర్మం అంతిమం వరకు వృద్ధి పొందే ఆత్మలు, సత్యయుగంలో మీ దేవతా రూపం యొక్క పాలన పొందరు కదా కనుక తరువాత ఈ ధర్మం వృద్ధి అయ్యే సమయం మొదలుకుని అంతిమం వరకు మీ దేవతా రూపం, దాత రూపం లేదా వరదాత రూపాన్ని అనుభవం చేసుకుంటారు. అంతిమ దేవతా రూపం ద్వారా పొందిన అనేక ప్రాప్తుల యొక్క సంస్కారాన్ని లేదా స్మృతులు సర్వాత్మల్లో నిండిపోతాయి. అందువలన ప్రత్యక్ష రూపంలో సత్యయుగీ సృష్టిలో కాకుండా ద్వాపరయుగీ సృష్టి వేదికపైకి వస్తూనే దేవతా స్వరూపం యొక్క ప్రాప్తి యొక్క స్మృతులన్నీ ప్రత్యక్షం అవుతాయి అప్పుడే మహిమ చేస్తారు మరియు పూజిస్తారు అర్థమైందా! మీ అంతిమ ఫరిస్తా రూపం గురించి. ఇలాంటి బేహద్ పాత్రధారులు స్వతహాగానే తమవైపుకు ఆకర్షితం చేయరా? ఇదే డబల్‌లైట్ స్థితి ఇదే మిమ్మల్ని అందరినీ మరియు బాబాని ప్రత్యక్షం చేసేవి. జీరో మరియు హీరో ఇద్దరు కూడా ప్రత్యక్షం అవుతారు. అర్థమైందా (కరెంట్‌పోయింది) అప్పుడు బాబా అన్నారు – ఇప్పుడు కూడా చూడండి కరెంట్ ఆధారంగా ఎన్ని పనులు జరుగుతాయి. ఇప్పుడు కూడా మిమ్మల్ని అందరినీ ఆకర్షించే వస్తువులన్నీ కరెంట్ ఆధారంగానే ఉన్నాయి. మంచిది.

**ఈవిధంగా సదా జీరోతోపాటు హీరో పాత్ర అభినయించేవారికి, సదా ఇచ్చేటటువంటి దేవతా స్వరూపులకు విశ్వంలో స్వయాన్ని మరియు బాబాని ప్రత్యక్షం చేసేవారికి విశ్వంలోని సర్వాత్మల యొక్క సర్వ మనోకామనలు సంపన్నం చేసేవారికి, ఇలాంటి ఫరిస్తాలకు, ఫరిస్తాల ప్రంచంలో ఉండేవారికి, ఫరిస్తాల ప్రపంచం కంటే అతీతంగా ఉండే బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# మూడు కంబైండ్ స్వరూపాలు ..... 6-9-75

బాబా మరియు దాదా కంబైండ్ రూపంలో తమ ప్రతిజ్ఞను సదా నిలుపుకునేవారు, స్వచ్ఛమైన ఆత్మిక సహచరి అయిన త్రిమూర్తి శివబాబా మాట్లాడుతున్నారు -

ప్రతి ఒక్కరు మీ యొక్క మూడు రూపాల కంబైండ్ స్వరూపాలు తెలుసా? 1) అనాది కంబైండ్‌రూపం 2) సంగమయుగి కంబైండ్‌రూపం 3) భవిష్య కంబైండ్ రూపం. ఈ మూడు తెలుసా? మనుష్య ఆత్మలైన మీ యొక్క అనాది కంబైండ్ రూపం ఏది? పురుషుడు లేదా ప్రకృతి అనండి లేదా ఆత్మ మరియు శరీరం అనండి. ఈ అనాది కంబైండ్ రూపం ఈ అనాది డ్రామాలో నిర్ణయించబడి ఉంది. భవిష్య కంబైండ్ రూపం ఏమిటి? చతర్భుజ విష్ణు రూపం. మీ యొక్క సంగమయుగీ కంబైండ్ రూపం ఏది - శివుడు మరియు శక్తి. శక్తి, శివుడు లేకుండా ఏమి చేయలేదు మరియు శివతండ్రి కూడా శక్తులు లేకుండా ఏమీ చేయలేరు. కనుక అందరి యొక్క సంగమయుగీ కంబైండ్ రూపం- శివశక్తి. కేవలం మాతలే కాదు, పాండవులు కూడా శక్తి స్వరూపులు. స్మృతిచిహ్న రూపంలో ఈనాటి జగద్గురువులు కూడా మీ యొక్క కంబైండ్ రూపాన్ని అనగా శివశక్తులను పూజచేస్తున్నారు. మీరు కంబైండ్ శివశక్తి అనే స్మృతి సదా ఉండాలి. కలిసి ఉన్నప్పుడు మర్చిపోగలరా! మరెందుకు మరిచిపోతున్నారు స్వయాన్ని ఒంటరిగా భావిస్తున్నారు అందువలనే మరిచిపోతున్నారు కల్పపూర్వపు స్మృతిచిహ్నంలో కూడా అర్జునుడు బాబా యొక్క తోడును మరిచిపోయినప్పుడు అనగా సారధిని మరిచిపోయినప్పుడు ఏవిధంగా అయిపోయాడు? నిర్బలంగా, బలహీనంగా అయిపోయాడు. ఎప్పుడైతే నా తోడు లేదా సారధి బాబా అని స్మృతి వస్తుందో అప్పుడు విజయీ అవుతాడు. నిరంతరం సహజ స్మృతికి సహజ యుక్తి ఇదే - సదా మీ యొక్క కంబైండ్ రూపాన్ని తోడు పెట్టుకోండి లేదా స్మృతిలో పెట్టుకోండి అప్పుడు ఎప్పుడూ కూడా బలహీన సంకల్పాలు కలలో కూడా రాలేవు. మేల్కొంటూ నిద్రపోతూ కూడా కంబైండ్ రూపంలో ఉండండి. తండ్రి సదా పిల్లల తోడు ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నారు మరియు నిలుపుకుంటున్నారు కూడా; మరి మీరు ఆ ప్రతిజ్ఞ యొక్క లాభం పొందాలి కదా! ఇలాంటి సాంగత్యం కాని, ఇలాంటి స్నేహితుడు గాని మరలా ఎప్పుడైనా దొరుకుతారా? అనేక జన్మలుగా ఆత్మల సాంగత్యం చేస్తూ దు:ఖాన్ని అనుభవం చేసుకుని; ఇప్పుడు కూడా ఆత్మల సాంగత్యమే మంచిగా అనిపిస్తుందా? బాబా సాంగత్యాన్ని మరిచిపోయి, ఇతరుల సాంగత్యంలోకి వెళ్ళిపోతున్నారా? కొందరు వైభవాలను, కొందరు వ్యక్తులను సహచరులుగా తయారు చేసుకుంటున్నారు అనగా వారి సాంగత్యాన్ని నిలుపుకోవడంలో ఎంతగా నిమగ్నం అయిపోతున్నారంటే బాబాకి చేసిన ప్రతిజ్ఞ గురించి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు.. ఇలాంటి సమయంలో ఏ ఆట ఆడుతున్నారో తెలుసా? ఆట ఆడే సమయంలో చాలా లీనం అయిపోతున్నారు. ఇప్పుడైతే మరిచిపోయారు. గారడీ ఆట కంటే చాలా రమణీయమైన ఆట ఆడుతున్నారా? చెప్పిన వారు ఆడుతున్నారని కాదు, చూసేవారు కూడా చెప్పవచ్చు ఈ సాకార ప్రపంచంలో మీ గురించి ఒక ఆట చూపిస్తారు, ఆడకోతి, మగకోతి యొక్క ఆట. ఆడకోతిని మగకోతితో నిశ్చితార్థానికి పట్టుకుని తీసుకువస్తారు. కానీ ఆ ఆడకోతి తుంటరిగా పరదా తీసేసి దూరంగా వెళ్ళిపోతుంటుంది, వెనక్కి తిరిగి పోతుంటుంది. కోతి ముందుకు వస్తుంటుంది, ఆడ కోతి వెనక్కి వెళ్తుంటుంది. ఈ రమణీయమైన ఆటను మనోరంజనం కోసం చూపిస్తారు. పిల్లలు కూడా ఆ సమయంలో చాలా

Created by Universal Document Converter

తుంటరి అయిపోతున్నారు. బాబా ఎదురుగా వస్తున్నారు పిల్లలు నిర్లక్ష్యంగా బాబాని చూస్తూ కానీ చూడడం లేదు, వింటూ కానీ వినడం లేదు. ఇలాంటి ఆట ఇప్పుడు ఆడకండి. మీ యొక్క మూడు రూపాలను స్మృతిలో ఉంచుకోండి. అప్పుడే సదాకాలికంగా సదా సాతీ అయిన బాబా తోడును నిలుపుకోగలరు. మిమ్మల్ని మీరు ఒంటరిగా భావించడం ద్వారా నడుస్తూ నడుస్తూ జీవితంలో ఉదాశీనత వచ్చేస్తుంది. అతీంద్రియ సుఖమయ జీవితం, సర్వ సంబంధాలతో సంపన్న జీవితం మరియు సర్వ ప్రాప్తులతో సంపన్న జీవితం ఆ సమయంలో నిస్సారంగా లేదా పూర్తి అసారంగా, నీరసంగా లేదా పూర్తి నిస్సారంగా అనుభవం అవుతుంది. త్రినేత్రులు అయినా కానీ ఏ దారి కనిపించదు. ఏమి చేయాలో, ఎక్కడికి వెళ్ళాలో ఏమి తెలీదు. జీవన్ముక్తి ద్వారాలు తెరిచే వారికి ఏ దారి కనిపించదు. త్రికాలదర్శి అయి ఉండి కూడా తమ వర్తమానాన్ని తెలుసుకోలేరు. సృష్టిలోని సర్వాత్మల భవిష్య పరిణామాన్ని తెలిసినవారు , ఆ సమయంలో తమ కర్మల యొక్క పరిణామాన్ని తెలుసుకోలేరు. ఇలాంటి సమయంలో బాప్‌దాదా ఏమి చేస్తారు? చాలా సంతోషపరుస్తారు మరియు అలకతీరుస్తారు. అయినా కానీ పిల్లలు తుంటరితనం చేస్తారు. ఆ సమయం అయిపోయిన తరువాత మరలా బాబాని సంతోష పరుస్తారు. పిల్లలు కూడా చాలా చతురులు. జ్ఞాన స్వరూపునికి స్మృతి ఇప్పిస్తూ ఉంటారు. ఏం చేస్తారో మీకు తెలుసు కదా? బాబా మీరు క్షమాసాగరులు, కృపాళువు, దయా సాగరులు... ఇలాంటి మాటలతో సంతోషపరుస్తారు. అప్పుడు బాబా మరలా ఏమి చేస్తారు? బాబా అప్పుడు ప్రేమ మరియు నియమం యొక్క సమానత పెట్టుకుంటారు. ఇది తండ్రి మరియు పిల్లల యొక్క కథ. కథ వినడంలో అందరూ సంతోషపడుతున్నారు కానీ ఈ కథను మార్చండి. ఎలాగైతే బాబా వినమ్ర సేవాధారి అయి సేవలో ఉపస్థితి అయి ఉన్నారో అలాగే ప్రతి ఒక్కరూ బాబాకి తోడు మరియు సహయోగి పిల్లలందరూ బాబా సమానంగా వినమ్ర సేవాధారిగా అవ్వాలి. వినమ్ర సేవాధారులు నిర్లక్ష్యంగా ఉండరు. రేయింబవళ్లు సేవలో తత్పరులై ఉంటారు. ఎలాగైతే బాబా పిల్లల ముందు విశ్వాసపాత్రులుగా తోడు నిలుపుకుంటున్నారో అలాగే పిల్లలు కూడా విశ్వాసపాత్రులై ప్రతి ఆజ్ఞపై నడిచి తోడు నిలుపుకోవాలి. ఇలా సదా తోడుగా అవ్వాలి. మంచిది.

**సదా ఈవిధమైన సత్యమైన సాతీలకు, ప్రతి ఆజ్ఞపై స్వయాన్ని బలిహారం చేసుకునేవారికి, విశ్వాసపాత్రులకు బాబా ఆజ్ఞపై నమ్మకంగా నడిచేవారికి, బాబా సమానంగా శ్రేష్టంగా తయారుచేసేవారికి, శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# గ్లానిని మహిమగా భావించి దయాహృదయులుగా అవ్వండి ..... 9-9-75

అపకారికి కూడా ఉపకారం చేయాలని నేర్పించేవారు, సర్వుల కళ్యాణకారి శివబాబా, సౌభాగ్యశాలిగా తయారయ్యే పిల్లలతో మాట్లాడుతున్నారు -

మెరుస్తున్న మీ అదృష్ట సితారను చూస్తున్నారా? అదృష్ట సితార సదా మెరుస్తూ ఉందా? లేక అప్పుడప్పుడు మెరుస్తుంది లేక అప్పుడప్పుడు మెరుపు తక్కువ అవుతుందా? అనగా పరిస్థితులనే మేఘాలలో దాగిపోతుందా? లేదా స్థూల సితారల వలె; ఎలా అయితే స్థూల సితారలు స్థానాన్ని



Created by Universal Document Converter

మారుస్తాయో అలాగే స్థితి మారడం లేదు కదా? అదృష్ట రేఖ ఇప్పుడే ఎక్కే కళలో మరియు ఇప్పుడిప్పుడే ఆగిపోయే కళలలో లేదా పడిపోయే కళలో ఇలా మార్పు చెందడం లేదు కదా? ఎందుకంటే సంగమయుగంలో అదృష్ట రేఖను పరివర్తన చేసే తండ్రి ఎదురుగా పాత్ర అభినయిస్తున్నారు. అదృష్టాన్ని తయారుచేసే తండ్రికి స్వయంగా పిల్లలు మరి అలాంటి వారి అదృష్టం శ్రేష్టంగా మరియు అవినాశిగా ఉండాలి. ఇలాంటి అదృష్టాన్ని ఇతర ఏ ఆత్మ తయారుచేసుకోలేదు. ఇలాంటి అదృష్టవంతులుగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇలా తయారు చేసుకునేవారి గుర్తు ఏముంటుందో తెలుసా? ఇలాంటి అదృష్టవంతులు ప్రతి సంకల్పంలో , ప్రతి మాటలో, కర్మలో తండ్రిని అనుసరించేవారిగా ఉంటారు. సంకల్పం కూడా బాబా సమానంగా విశ్వకళ్యాణం యొక్క సేవార్థం ఉంటుంది. ప్రతి మాటలో నమ్రత, నిర్మాణత మరియు అంతగానే మహానత ఉంటుంది. స్మృతి స్వరూపంలో ఒకవైపు బేహద్ యజమానిగా ఉంటారు, రెండవవైపు విశ్వసేవాధారి ఆత్మగా ఉంటారు. ఒకవైపు అధికారి స్థితి యొక్క నషా, రెండవవైపు సర్వులకు గౌరవం ఇచ్చేవారిగా ఉంటారు. బాబా సమానంగా ప్రతి ఆత్మకు దాత మరియు వరదాతగా ఉంటారు. శత్రువైనా కానీ ఏదో జన్మలో మిగిలిపోయిన కర్మలఖాతాను పూర్తి చేసేందుకు నిమిత్తమైన ఆత్మ అని భావించి; పడవేయడానికి నిమిత్తమైన ఆత్మను కూడా తన శ్రేష్ట స్థితి ద్వారా; సంస్కారాల ఘర్షణ జరుగుతున్న ఆత్మ పట్ల కూడా; ద్వేషం వృత్తి పెట్టుకునే ఆత్మకు కూడా.... ఇలా సర్వాత్మల పట్ల దాత, వరదాతగా ఉంటారు. తిరస్కరించే ఆత్మను కళ్యాణకారీ ఆత్మగా అనుభవం చేసుకుంటారు. గ్లాని యొక్క మాటలను లేదా నిందల యొక్క మాటలను మహిమ లేదా గాయనం వలె అనుభవం చేసుకుంటారు. గ్లాని గాయనంగా (మహిమ) అనుభవం అవుతుంది. ద్వాపరయుగం నుండి మీరందరూ బాబాని గ్లాని చేశారు. కానీ బాబా గ్లానిని కూడా గాయనంగా భావించి స్వీకరించారు. గ్లానికి బదులు భక్తి యొక్క ఫలంగా జ్ఞానాన్ని ఇచ్చారు, ద్వేషించలేదు. మరింత దయాహృదయులయ్యారు ఈవిధంగా తండ్రిని అనుసరించండి. ఇలా తండ్రిని అనుసరించేవారే శ్రేష్ట అదృష్టవంతులు. బాబా నుండి విముఖమైన ఆత్మలను కూడా తమవారిగా తయారుచేసుకుని తమ కంటే ఉన్నత ప్రాలబ్ధాన్ని ప్రాప్తింపచేస్తారు. ఇలాంటి శ్రేష్ట అదృష్టవంతులైన పిల్లలు బాబా సమానంగా ప్రతి ఆత్మను తమకంటే ముందుకు తీసుకువెళ్ళాలనే శుభభావన పెట్టుకుంటూ విశ్వకళ్యాణకారిగా అవుతారు. వీటినే నిరంతరయోగి స్థితి యొక్క లక్షణాలు అని అంటారు. ఇలాంటి ఉన్నత గమ్యాన్ని పొందేవారు, మాట మరియు భావన పరివర్తన చేసుకుంటారు. అనగా నిందను కూడా స్తుతిలోకి పరివర్తన చేసుకుంటారు. గ్లానిని కూడా మహిమలోకి పరివర్తన చేసుకుంటారు. తిరస్కారాన్ని కూడా సత్కారంలోకి పరివర్తన చేసుకుంటారు. అవమానాన్ని స్వ అభిమానంలోకి పరివర్తన చేసుకుంటారు. అపకారాన్ని ఉపకారంలోకి పరివర్తన చేసుకుంటారు. మాయా విఘ్నాలను కూడా బాబా సంలగ్నతలో నిమగ్నమయ్యే సాధనంగా భావించి పరివర్తన చేసుకుంటారు. ఈ విధంగా బాబా సమానమైన వారే సదా విజయీ అష్టరత్నాలుగా అవుతారు మరియు భక్తులకు ఇష్టంగా అవుతారు. ఇలాంటి స్థితికి చేరుకుంటున్నారా? లేక స్నేహి ఆత్మల పట్ల సహయోగి ఆత్మలుగా అవుతున్నారా? నిరాశ చెందినటువంటి వారిని ఆశా సితారలుగా తయారుచేయడంలోనే అద్భుతం ఉంది. ఇలాంటి అద్భుతం చూపించేవారిగా తయారయ్యారా? లేక కేవలం బాబా యొక్క అద్భుతాన్ని చూసి హర్షించేవారిగా తయారయ్యారా? తండ్రిని అనుసరించడం అంటే అద్భుతం చేసేవారిగా అవ్వడం

Created by Universal Document Converter

అంతేకాని చూసి హర్షితం అవ్వటం కాదు. అర్థమైందా? వీరినే ఫాలోఫాదర్ అంటారు. ఎలాంటి సమయమో ఆవిధంగా మీ అడుగులు వేసుకుంటూ వెళ్ళాలి అంతిమ సమయం అని భావిస్తున్నారు కనుక మీ స్థితి కూడా అంతిమ సంపూర్ణ స్థితికి చెందినదిగా ఉందా? సమయము అంతిమము మరియు పురుషార్థం యొక్క వేగం లేదా స్థితి మధ్యమంగా ఉంటే ఏమి ఫలితం వస్తుంది? మధ్యమ పురుషార్థం వారు స్వర్గ సుఖాల యొక్క ప్రాలబ్ధాన్ని అనగా సత్యయుగాన్ని మధ్యలో పొందుతారు. ఇలాంటి లక్ష్యం అయితే లేదు కదా? లక్ష్యం అయితే మొదటి జన్మలో రావాలని కనుక లక్షణాలు కూడా మొదటి తరగతికి చెందినవిగా ఉండాలి కదా! సమయ ప్రమాణం మరియు లక్ష్య ప్రమాణంగా పురుషార్థాన్ని పరిశీలించుకోండి. మంచిది

ఈవిధంగా తండ్రి సమానంగా సర్వులకు గౌరవం ఇచ్చేవారికి, తండ్రి ఇచ్చే వారసత్వానికి అధికారులకు, ప్రతి సంకల్పం మరియు అడుగులో తండ్రిని అనుసరించేవారికి, శ్రేష్ఠ అదృష్టాన్ని తయారుచేసుకునే అదృష్ట సితారలకు నిరంతరం తండ్రి యొక్క స్మృతి మరియు సేవలో తత్పరులై ఉండే సదా విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# జ్ఞాన సాగరులు మరియు శక్తిశాలి ఆత్మలే సఫలతా మూర్తులు ..... 10-9-75

జ్ఞానసాగరులు, శక్తిసాగరులు, సదా జాగృతి జ్యోతి, అలసిపోని సేవాధారులైన పిల్లలను నిద్రాజీత్‌గా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -

సదా ప్రతి స్థితిలో మాస్టర్ జ్ఞాన సాగరులుగా, శక్తిశాలిగా మరియు సఫలతా మూర్తులుగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఎందుకంటే జ్ఞాన సాగరులు మరియు శక్తిశాలి ఆత్మకు ఫలితమే సఫలతా మూర్తి. వర్తమాన సమయంలో స్మృతి అనగా శక్తిశాలి మరియు జ్ఞానము అనగా జ్ఞానసాగరులుగా అవ్వడం. ఈ రెండు స్థితుల యొక్క ఉద్దేశ్యం సఫలతామూర్తులుగా అవ్వడం. దీనినే ప్రత్యక్షఫలం అని అంటారు. ఈ సమయం యొక్క ప్రత్యక్ష ఫలం మీ భవిష్య ఫలాన్ని ప్రఖ్యాతి చేస్తుంది. భవిష్యఫలం ఆధారంగా ఇప్పటి ప్రత్యక్ష ఫలాన్ని అనుభవం చేసుకోవడం నుండి వంచితులుగా ఉండకూడదు. వర్తమానంలో ఏమి కనిపించదు, లేదా ప్రాప్తించదు. ఈ చదువే భవిష్యత్ కొరకు అని ఎప్పుడూ భావించకండి. నా భవిష్యత్ చాలా ఉజ్వలంగా ఉంటుంది, ఇప్పుడు నేను గుప్తంగా ఉన్నాను అంతిమంలో ప్రఖ్యాతి అవుతాను అనుకోకండి. ఎందుకంటే భవిష్య మెరుపు, భవిష్య ప్రాలబ్ధం లేదా అంతిమసమయంలో ప్రసిద్ధమయ్యే ఆత్మ యొక్క మెరుపు ఇప్పటి నుండే సర్వులకు అనుభవం అవ్వాలి. అందువలన మొదట ప్రత్యక్షఫలం మరియు దానితో పాటు భవిష్య ఫలం, ప్రత్యక్ష ఫలం లేకుంటే భవిష్యఫలం కూడా లేదు. స్వయాన్ని స్వయం ప్రత్యక్షం చేసుకోలేకపోయినా కానీ, వారి సంప్రదింపు, స్నేహం మరియు సహయోగం వారిని స్వతహాగానే ప్రసిద్ధం చేసేస్తుంది. ఏరకంగానైనా స్వయాన్ని సిద్ధి చేసుకునేవారు ఎప్పుడూ కూడా ప్రసిద్ధికాలేరు ఇది ఈశ్వరీయ నియమం. అందువలన నా గురించి నాకు తెలుసు, నేను సరిగ్గానే ఉన్నాను, ఇతరులు తెలుసుకోకపోయినా లేదా ఇతరులు గ్రహించకపోయినా, ఆఖరికి

Created by Universal Document Converter

గ్రహిస్తారు లేదా ఇకముందు ఏమి జరుగుతుందో చూడండి, ఈ సంకల్పాలు కూడా జ్ఞాన స్వరూప, స్మృతి స్వరూప, ఆత్మ కొరకు స్వయాన్ని మోసగించే సోమరితనం యొక్క మధురమైన నిద్ర. ఇలాంటి అల్పకాలిక విశ్రాంతినిచ్చే అల్పకాలికంగా మనసుకు భరోసా ఇచ్చే మాయా నిద్రలు అనేకరకాలున్నాయి. ఏ విషయంలో అయినా మీ ప్రాలబ్ధాన్ని లేదా ప్రత్యక్ష ఫలం యొక్క ప్రాప్తిని కోల్పోతున్నారంటే తప్పకుండా ఇలాంటి అనేక రకాలైన నిద్రలో నిద్రపోతున్నట్టే కనుకనే నిద్రపోయినవారు పోగొట్టుకున్నారు అని అంటారు. పోగొట్టుకోవడమే నిద్రపోవడం. ఇలాంటి వారు ఎప్పుడూ కూడా సమయానికి సఫలతను పొందలేరు అనగా సఫలతామూర్తి కాలేరు. కల్పం అంతటిలో కేవలం సంగమయుగానికే డ్రామా ప్లాన్ అనుసారంగా ఒక వరదానం ఉంది. అది ఏమిటి? సంగమ యుగానికి ఏమి వరదానం ఉంది? ప్రత్యక్ష ఫలం యొక్క వరదానం. ఇది కేవలం సంగమయుగానిదే. ఇప్పుడిప్పుడే ఇవ్వడం, ఇప్పుడిప్పుడే పొందడం. మొదట చూస్తారు తరువాత చేస్తారు పక్కా వ్యాపారస్తులు. సంగమయుగం యొక్క విశేషత ఏమిటంటే ఈ యుగంలోనే బాబా కూడా ప్రత్యక్షం అవుతారు, ఉన్నతోన్నత బ్రాహ్మణులు కూడా ప్రత్యక్షం అవుతారు. మీ అందరి 84 జన్మల కథ కూడా ప్రత్యక్షం అవుతుంది. శ్రేష్ఠ జ్ఞానం కూడా ప్రత్యక్షం అవుతుంది. ఈ కారణంగానే ప్రత్యక్ష ఫలం లభిస్తుంది. ప్రత్యక్ష ఫలాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ప్రత్యక్ష ఫలం పొందే సమయంలో భవిష్య ఫలం గురించి ఆలోచిస్తుంటే అలాంటి ఆత్మను ఏమంటారు? ఆ ఆత్మను మాస్టర్ జ్ఞాన సాగరులు అంటారా లేక ఇది కూడా ఒక అజ్ఞానమేనా? ఏ రకమైన అజ్ఞానమైనా కానీ అజ్ఞానాన్ని నిద్ర అని అంటారు. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – ఏ రకమైన అజ్ఞాన నిద్రలో నిద్రపోలేదు కదా? సదా జాగృతిజ్యోతిగా అయ్యారా? మెలుకవగా ఉన్నదానికి గుర్తు ఏమిటంటే మేల్కొని ఉండడం అంటే పొందటం. సర్వప్రాప్తులు చేసుకునే సదా జాగృతి జ్యోతులేనా, సదా జాగృతిజ్యోతిగా అయ్యేటందుకు ముఖ్యమైన ధారణ ఏమిటో తెలుసా? సాకార బాబాలో అది విశేషంగా ఉండేది, ఏమిటో చెప్పండి, సాకార బాబా యొక్క విశేష ధారణ ఏమిటి? జాగృతిజ్యోతిగా అయ్యేటందుకు ముఖ్య ధారణ అలసిపోనివారిగా అవ్వడం. అలసిపోతే నిద్ర వచ్చేస్తుంది, సాకార తండ్రిలో అలసిపోని స్థితి యొక్క విశేషతను సదా అనుభవం చేసుకున్నారు ఆ తండ్రిని అనుసరించేవారే సదా జాగృతిజ్యోతిగా అవుతారు. నడుస్తూ నడుస్తూ ఏ రకమైన అలసట లేదా అజ్ఞాన నిద్ర నన్ను నిద్రింపచేయడం లేదు కదా? అందువలనే కల్పపూర్వం యొక్క స్మృతిచిహ్నంలో కూడా నిద్రాజీత్‌గా అయ్యే విశేష గుణం గురించి గాయనం చేయబడింది. అనేక రకాలైన నిద్రల నుండి నిద్రాజీత్‌గా అవ్వండి. ఏయే రకాలైన నిద్ర నిద్రాజీత్‌గా అవ్వనివ్వడం లేదో ఆ జాబితా తీయాలి. ఆ నిద్రకు గుర్తు – ఆవలింతలు మరియు అజ్ఞాన నిద్రకు గుర్తు ఉదాసీనత. ఈవిధంగా గుర్తులను తీయండి ముఖ్యంగా రెండు విషయాలు 1) సోమరితనం 2) నిర్లక్ష్యం. మొదట ఈ గుర్తులు వస్తాయి తరువాత నిద్రమత్తు ఎక్కుతుంది. అందువలన దీని గురించి మంచిగా పరిశీలించుకోవాలి, పరిశీలించుకోవడంతో పాటు పరివర్తన చేసుకోవాలి. కేవలం పరిశీలించుకోవడం కాదు; పరిశీలన మరియు పరివర్తన రెండూ చేయాలి. అర్థమైందా! మంచిది.

**ఈవిధంగా స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేసేవారికి, బాబా సమానంగా సదా అలసిపోనివారికి, ప్రతి సంకల్పం మాట మరియు కర్మ యొక్క ప్రత్యక్ష ఫలం అనుభవం చేసుకునేవారికి, సర్వ ప్రాప్తి స్వరూప విశేష ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# విశ్వ పరివర్తనయే బ్రాహ్మణ జీవనం యొక్క విశేష కర్తవ్యం ..... 13-9-75

విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారి, సదా సాక్షిస్వరూప శివబాబా విశ్వపరివర్తనలో సహయోగి పిల్లలను చూస్తూ మాట్లాడుతున్నారు -

విశ్వ రచయిత తండ్రి ఈరోజు తన సహయోగి విశ్వపరివర్తక శ్రేష్ట ఆత్మలను చూస్తున్నారు. ఎలాగైతే బాబా విశ్వ పరివర్తన కోసం నిమిత్తమయ్యారో అలాగే మీరందరూ కూడా సదా స్వయాన్ని ఈ కార్యార్థం నిమిత్తం అయినట్లుగా భావించి నడుస్తున్నారా? నేను పరివర్తన చేయాలి, సదా ఇది స్మృతి ఉంటుందా? విశ్వాన్ని పరివర్తన చేసేవారు మొదట స్వయాన్ని పరివర్తన చేసుకుంటారు. ఎవరైతే ఏ విషయంలో అయినా స్వయాన్ని పరివర్తన చేసుకోలేరో వారు విశ్వపరివర్తనా కార్యార్థం ఏవిధంగా నిమిత్తం కాగలరు? ఒక్క సెకనులో మీ స్మృతిని పరివర్తన చేసుకోండి అనగా స్వయాన్ని దేహంగా కాదు, ఆత్మస్వరూపంలో స్థితులై చూడండి అని బాప్‌దాదా డైరెక్షన్ ఇస్తే ఒక్క సెకనులో స్వయం యొక్క స్మృతిని పరివర్తన చేసుకోగలుగుతున్నారా అదేవిధంగా మీ వృత్తిని సెకెండులో పరివర్తన చేసుకోలుగుతున్నారా? మీ స్వభావ సంస్కారాలను సెకెనులో పరివర్తన చేసుకోగలుగుతున్నారా? ఆత్మ అయిన మీ యొక్క ఏ సంప్రదింపులు అయినా సెకెనులో పరివర్తన చేసుకోగలుగుతున్నారా? మీ సంకల్పాలను సెకెనులో వ్యర్థం నుండి సమర్థంలోకి పరివర్తన చేసుకోగలుగుతున్నారా? మీ పురుషార్థం యొక్క వేగాన్ని సెకెనులో సాధారణం నుండి తీవ్రం చేసుకోగలుగుతున్నారా? సెకెనులో సాకార వతనం నుంచి అతీతంగా నిరాకారి పరంధామ నివాసిగా స్వయాన్ని తయారు చేసుకోగలుగు తున్నారా? దీనినే పరివర్తనాశక్తి అని అంటారు. సంగమయుగంలో విశేషమైన ఆటయే - పరివర్తన. ఎలాగైతే ఇతర శక్తుల గురించి పరిశీలన చేసుకుంటున్నారో అలాగే పరివర్తనా శక్తి ఈ అన్ని విషయాల్లో ఎంత వరకు స్వయంలో వచ్చిందో పరిశీలించుకుంటున్నారా? పురుషార్థంలో విఘ్న రూపాలు పరివర్తనా శక్తి యొక్క లోపం. సర్వ ప్రాప్తులకు ఆధారం - పరివర్తనా శక్తి. స్వయాన్ని పరివర్తన చేసుకోలేకపోతున్న కారణంగానే ఎంత ఉన్నత లక్ష్యం పెట్టుకుంటున్నారో అంతగా ఆ లక్ష్యాన్ని ప్రాప్తింప చేసుకోలేకపోతున్నారు. పరివర్తన చేసుకునే శక్తి లేనికారణంగానే కావాలనుకున్నా కానీ, సాధన చేస్తున్నా కానీ, సాంగత్యం చేస్తూ కూడా శక్తిని అనుసరించి నియమాల్లో నడుస్తూ కూడా మరియు స్వయాన్ని బ్రాహ్మణులుగా పిలిపించూ కూడా మీతో మీరు సంతుష్టంగా లేరు. ఒక్క పరివర్తనా శక్తి సర్వశక్తివంతుడైన తండ్రికి మరియు సర్వ శ్రేష్ట ఆత్మలకు సమీపంగా వెళ్ళే సాధనం అవుతుంది. పరివర్తనాశక్తి లేకపోతే సదా ప్రతి ప్రాప్తి నుండి వంచితంగా స్వయాన్ని ఒడ్డున నిల్చున్నట్లుగా అనుభవం చేసుకుంటారు. అన్ని విషయాలలో దూరం దూరం నుండే చూసేవారిగా మరియు వినేవారిగా అనుభవం చేసుకుంటారు. స్నేహం, సహయోగం మరియు శక్తి యొక్క అనుభవాన్ని చేసుకునేటందుకు సదా దప్పికతో ఉంటారు. అనేక రకాలైన స్వార్థ కోరికలు లేదా ఆశలు లేదా కామనల యొక్క విస్తారం తుఫాను వలె స్వయం ఎదుట వస్తూ ఉంటుంది. ఈ తుఫాను కారణంగా ప్రాప్తి అనే గమ్యం సదా దూరంగా కనిపిస్తుంది.

ఈరోజు ఇలాంటి విశ్వపరివర్తకులైన పిల్లల యొక్క దృశ్యాన్ని చూశారు. సాకార ప్రపంచంలో నీటి యొక్క తుఫాను వస్తే ఆ దృశ్యాల గురించి వింటుంటారు. వింటున్నప్పుడు



Created by Universal Document Converter

ఆనందం వస్తుందా లేక దయ వస్తుందా లేక భయం కూడా వస్తుందా, ఏమవుతుంది? అప్పుడప్పుడు భయం అనిపిస్తుందా, అప్పుడప్పుడు దయ వస్తుందా, పాండవులకు భయం వేస్తుందా, దయ వస్తుందా లేక ఆనందం వస్తుందా? భయం అయితే ఉండకూడదు. నేను స్త్రీని ఆ సమయంలో ఈ స్మృతిలో ఉండడం కూడా పొరపాటు. మిమ్మల్ని మీరు ఎప్పుడూ ఒంటరివారిగా భావించకూడదు. మీ కంబైండ్ రూపాన్ని అనగా శివశక్తి రూపాన్ని స్మృతిలో ఉంచుకోవాలి. కేవలం శక్తి కాదు, శివశక్తి. కంబైండ్ రూపం యొక్క స్థితి ద్వారా ఎలాగైతే స్థూలంలో ఇద్దరిని చూసి యుద్ధం చేసేటందుకు సంకోచిస్తారో అలాగే కంబైండ్ స్థితి యొక్క ప్రభావం ఆ సమయంలో ప్రకృతి మరియు వ్యక్తిపై పడుతుంది. అనగా ఏ రకంగా అయినా సరే యుద్ధం చేయడానికి సంకోచిస్తారు. కేవలం వ్యక్తియే కాదు, ప్రకృతి యొక్క తత్వాలు కూడా సంకోచిస్తాయి అనగా అవి కూడా యుద్ధం చేయలేవు. ఒక్క అడుగు దూరంలో అయినా కూడా సురక్షితులైపోతారు. శస్త్రాలున్నా కానీ శక్తిశాలీ శస్త్రాలు కూడా నిర్బలం అయిపోతాయి. కానీ ఆ సెకను పరివర్తనాశక్తిని ఉపయోగించండి. నేను ఒంటరిని కాదు, నేను స్త్రీని కాను, శివశక్తిని; బాబాతో కలిసి ఉన్నాను అని భావించాలి. దీనిలో కూడా పరివర్తనా శక్తి కావాలి కదా! అనగా స్వయం యొక్క శక్తిశాలి స్మృతి మరియు వృత్తి ద్వారా వ్యక్తిని లేదా ప్రకృతిని పరివర్తన చేయాలి. ఇప్పుడు వచ్చేవన్నీ రెండూ మూడు తరగతుల యొక్క పరీక్షలు. అంతిమ పరీక్ష యొక్క రూపురేఖ వీటికంటే ఎన్నో రెట్లు భయానక రూపంలో ఉంటుంది అప్పుడేమి చేస్తారు? కొందరికి ఒక సంకల్పం నడుస్తుంది, ఏమిటది? కొంతమంది స్నేహంతో అంటున్నారు - ఇలాంటి దృశ్యాల కంటే ముందుగానే మమ్మల్ని పిలిచేయండి, మేము కూడా వతనం నుండి చూస్తామని. కానీ శక్తిస్వరూపం యొక్క ప్రత్యక్ష పాత్ర లేదా శక్తి అవతారం యొక్క ప్రత్యక్ష పాత్ర స్వయం ద్వారా సర్వశక్తివంతుడైన తండ్రిని ప్రత్యక్షం చేసే పాత్ర ఇలాంటి పరిస్థితుల్లోనే జరుగుతుంది. అందువలన ఇలాంటి దృశ్యాలను, అకాల మృత్యువుల యొక్క నగాధాను చూసేటందుకు, వినేటందుకు పరివర్తనా శక్తిని పెంచుకోండి. ఒక్క సెకెనులో పరివర్తన చేయండి, ఎందుకంటే ఆట అంతా ఒక్క సెకెనుపైనే ఆధారపడి ఉంది. ఇలాంటి సమయంలో ఒకవైపు కొత్తదేమీ కాదు అనే పాఠాన్ని గుర్తుచేసుకోవాల్సి ఉంటుంది. పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం వంటి స్థితి ఉంటుంది. కనుక సాక్షి స్థితిలో చూడడంలో ఆనందం కూడా వస్తుంది మరియు వెనువెంట విశ్వకళ్యాణకారీ స్థితిలో దయ కూడా వస్తుంది. రెండింటి సమానత ఉండాలి. సాక్షి స్థితి ఉండాలి విశ్వకళ్యాణకారి స్థితి ఉండాలి. అర్థమైందా? ఇది సాకారీ ప్రపంచం యొక్క సమాచారం. ఆకారీ వతనం యొక్క సమాచారం ఏమిటి? ఇంతకు ముందు చెప్పాను కదా - పరివర్తనా శక్తి లోపంగా ఉండడం వలన అనేక రకాలైన కోరికల యొక్క తుఫాను కనిపిస్తుందని, వాటిలో ఎక్కువమంది పిల్లలు నెంబర్‌వారీగా కనిపిస్తున్నారు. వారి యొక్క పిలుపు ఏమి వినిపిస్తుంది మేం అనుకుంటున్నాము అయినా కానీ ఎందుకు అవ్వడం లేదు. ఇలా జరగాలి కానీ జరగడం లేదు. చాలా పురుషార్థం చేశాము ఇలా అనేక రకాలైన మనసు యొక్క ధ్వనులు వినిపిస్తున్నాయి. అందువలన ఈ తుఫాను నుండి తొలగించుకునే సాధనం - పరివర్తనా శక్తిని పెంచుకోండి, అప్పుడు ప్రత్యక్షఫలాన్ని పొందగలరు. సదా స్మృతి ఉంచుకోండి - నేను బాబాకి సహయోగిని, విశ్వపరివర్తన చేసే విశ్వ పరివర్తకుడిని, పరివర్తన చేయటమే నా కార్యం, అనగా ఈ కార్యార్థమే బ్రాహ్మణ జీవితం ప్రాప్తించింది కనుక మీ నిజ కార్యాన్ని స్మృతిలో ఉంచుకుని నడవండి.


Created by Universal Document Converter

ఈవిధంగా ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకెను బాబాతో పాటు ఉండే సహయోగి ఆత్మలకు, ప్రకృతి మరియు పరిస్థితి లేదా వ్యక్తులను పరివర్తన చేసేవారికి, సదా బాబా సమానంగా మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో స్థితులై ఉండేవారికి, స్వయం పట్ల మరియు సర్వుల పట్ల సదా కళ్యాణం యొక్క భావన ఉంచుకునేవారికి, విశ్వ కళ్యాణకారి, విశ్వపరివర్తక ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# అకాల సింహాసనాధికారి మరియు మహాకాలమూర్తులై సర్దుకునే శక్తిని ప్రయోగించండి ..... 14-9-75

అకాలమూర్తి, మహాకాళేశ్వరుడు, సర్వశక్తివంతుడు, అశరీరి శివబాబా మాట్లాడుతున్నారు-

స్వయాన్ని ప్రతి పరిస్థితి నుండి దాటే శక్తిశాలి స్థితిలో స్థితులై ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారా? శక్తిశాలి పరిస్థితులను మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి గలవారే సహజంగా దాటగలరు. రోజురోజుకి ప్రకృతి ద్వారా విరాటరూపంతో పరిస్థితులు కనిపిస్తుంటాయి. ఇప్పటి వరకు ఇవి సాధారణ పరిస్థితులు, విరాట రూపాన్ని ప్రకృతి ఇప్పుడు ధారణ చేయనున్నది. దీంట్లో విశేషంగా ఆపదల యొక్క యుద్ధం అకస్మాత్తుగా జరుగుతుంది. ఇప్పుడైతే కొద్ది సమయం ముందు తెలుస్తుంది. కానీ ప్రకృతి యొక్క విరాత రూపం ఏవిధంగా ఉంటుంది? ఒకే సమయంలో ప్రకృతిలోని అన్ని తత్వాలు వెనువెంట మరియు అకస్మాత్తుగా యుద్ధం చేస్తాయి. ఏ రకమైన ప్రకృతి సాధనం రక్షించే పనిచేయదు. సాధనాలు మరింత సమస్యారూపంగా అవుతాయి. అలాంటి సమయంలో ప్రకృతి యొక్క విరాతరూపాన్ని ఎదుర్కొనేటందుకు ఏ విషయం అవసరం ఉంటుంది? స్వయం అకాల సింహాసనాధికారి అకాలమూర్తి అయ్యి మహాకాలుడైన బాబాతో పాటు మాస్టర్ మహాకాల స్వరూపంలో స్థితులైతేనే ఎదుర్కోగలరు. మహావినాశనం చూసేటందుకు మాస్టర్ మహాకాలునిగా అవ్వాల్సి ఉంటుంది. మాస్టర్ మహాకాలునిగా అయ్యేటందుకు సహజ విధి ఏమిటి? అకాలమూర్తిగా అయ్యేటందుకు విధి - ప్రతి సమయం అకాల సింహాసనాధికారిగా ఉండాలి, కొంచెం అయినా దేహాభిమానం ఉంటే అకాలమృత్యువుల అకస్మాత్తు యుద్ధంలో అది ఓడింపచేస్తుంది. ఎలాగైతే ప్రకృతి యొక్క పంచతత్వాలు విరాత రూపాన్ని ధరిస్తాయో, అలాగే పంచవికారాలు కూడా తమ శక్తిశాలి రూపాన్ని ధరించి అంతిమయుద్ధం అతి సూక్ష్మ రూపంలో ప్రయత్నిస్తుంటాయి. అనగా మాయ మరియు ప్రకృతి రెండూ తమ తమ పూర్తి శక్తితో అంతిమ దావా వేస్తాయి. మామూలుగా స్థూల యుద్ధంలో కూడా అంతిమ దృశ్యం సంతోషాన్ని భయంకరంగా మరియు ధైర్యాన్ని పెంచేదిగా కూడా ఉంటుంది. అదేవిధంగా బలహీన ఆత్మల కొరకు భయాన్ని ఉత్పన్నం చేసేదిగా మరియు మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మల కొరకు ఆ దృశ్యాలు ధైర్యం మరియు ఉల్లాసం ఇచ్చేవిగా ఉంటాయి. ఇలాంటి సమయంలో ఏదైతే స్థితి వినిపించానో దాని కొరకు విశేషంగా ఏ శక్తి అవసరం? సెకనులో గెలుపు ఓటమి యొక్క ఆటలో విశేషంగా ఏ శక్తి అవసరం? ఇలాంటి సమయంలో సర్దుకునే శక్తి అవసరం. మీ యొక్క దేహాభిమాన సంకల్పాలను దేహ ప్రపంచం యొక్క పరిస్థితుల సంకల్పాలను, ఏమవుతుందో!! అనే అలజడి యొక్క సంకల్పాలన్నింటినీ సర్దుకోవాలి. శరీరం


Created by Universal Document Converter

మరియు శరీరం యొక్క సర్వ సంప్రదింపులు, వస్తువులను కూడా అవసర సాధనాల ప్రాప్తి యొక్క సంకల్పాన్ని కూడా సర్దుకోవాలి. ఇంటికి వెళ్ళాలనే సంకల్పం తప్ప ఇతర ఏ సంకల్పాల విస్తారం ఉండకూడదు. ఇప్పుడిక ఇంటికి వెళ్ళిపోతున్నాం - ఇదే సంకల్పం ఉండాలి. శరీరం యొక్క ఏ సంబంధం లేదా సంప్రదింపులు క్రిందికి తీసుకురాకూడదు. ఎలాగైతే ఈ సమయంలో ధ్యానంలోకి వెళ్ళేవారు సాక్షాత్కారం ఆధారంగా అనుభవం చెబుతారు - నేను ఆత్మ, ఈ ఆకాశతత్వం కంటే అతీతంగా ఎగిరి వెళ్తున్నాను. ఈ విధంగా జ్ఞానీ లేదా యోగీ ఆత్మలు అనుభవం చేసుకుంటారు. ఆ సమయంలో ధ్యానం (ట్రాన్స్) యొక్క సహాయం లభించదు. జ్ఞానము మరియు యోగం యొక్క ఆధారం కావాలి. దీని కోసం ఇప్పటి నుండి అకాల సింహాసనాధికారి అయ్యే అభ్యాసం కావాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు అశరీరి స్థితిని అనుభవం చేసుకోగలగాలి. బుద్ధియోగం ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీరం యొక్క ఆధారంలోకి రావాలి. అశరీరి భవ! అనే వరదానాన్ని ఇప్పుడు కార్యంలో ఉపయోగించండి.

ఇలాంటి సమయంలో శ్రీమతాన్ని ఏవిధంగా తీసుకుంటారు? టెలిఫోన్ లేదా టెలిగ్రామ్ ద్వారానా? వైర్‌లెస్ సెట్ కావాలా? వైర్‌లెస్ (ఎలాంటి వైరు లేకుండా విద్యుత్ అయస్కాంత తరంగాల ద్వారా సమాచారాన్ని పంపే యంత్రం) ఉంది కాని అది సెట్ అయి ఉందా? వైర్‌లెస్ యొక్క సెటింగ్ ఎలా అవుతుంది? పూర్తిగా వైస్‌లెస్ (పాపరహితంగా) అనగా నిర్వికారీగా అవ్వటమే వైర్‌లెస్ సెట్ యొక్క సెట్టింగ్. అంశానికి కూడా అంశమాత్రంగా అయినా వికారాలుంటే వైర్‌లెస్ సెట్ పనికిరాకుండా చేస్తాయి. అందువలన లోతైన రూపంతో స్వయాన్ని స్వయమే పరిశీలించుకునేవారిగా అవ్వండి. అప్పుడే ప్రకృతి మరియు పంచవికారాల యొక్క అంతిమ వీడ్కోలు యుద్ధంలో విజయీ అయ్యి ఎదుర్కోగలరు. అప్పుడు ప్రకృతి యుద్ధం చేయడానికి బదులు శుభాకాంక్షల యొక్క దృశ్యాలను ఎదురుగా తీసుకువస్తుంది. జై జై కారాల యొక్క బాజాలు నలువైపులా మ్రోగించబడతాయి మరియు బాప్‌దాదా యొక్క విజయీమాలలోని మణులు విశ్వం మధ్యలో ప్రత్యక్షం అవుతారు. విశ్వమంతా అమర భవ! అనే నినాదాలు చేస్తారు. ఇలాంటి సమయం కోసం తయారుగా ఉన్నారా? లేక సమయం మిమ్మల్ని తయారు చేస్తుందా? లేదా సమయాన్ని మీరు ఆహ్వానిస్తారా? సమయానికి మేల్కొనేవారికి ఏమి బిరుదు ఇస్తారు. సమయం వచ్చినప్పుడు మేల్కొన్నది ఎవరు? సమయానికి మేల్కొంటాము, సమయం తయారు చేస్తుంది లేదా సమయానికి అన్ని అయిపోతాయి అని ఆలోచించేవారు బ్రాహ్మణ వంశానికి బదులు క్షత్రియ వంశంలోని వారిగా అయిపోతారు. అందువలన ఈ ఆధారాన్ని కూడా తీసుకోకూడదు. అర్థమైందా. ఇక ముందు ఏమి జరుగనున్నదని ప్రశ్నిస్తున్నారు. వినాశనం అవుతుందా, అవ్వదా? వినాశన జ్వాలను ప్రజ్వలితం చేసేవారే ఇలా అలజడిలో ఉంటే వినాశనానికి నిమిత్తం అయిన వినాశకారీ ఆత్మలు తయారుచేసిన వినాశనం యొక్క ప్లాన్‌లో కూడా అలజడి వచ్చేస్తుంది. ఎలాగైతే నిమిత్త ఆత్మలు అవుతుందా? అవ్వదా? ఇప్పుడు అవుతుందా లేక ఎప్పుడు అవుతుందని ఆలోచిస్తున్నారో అలాగే వినాశకారీ ఆత్మలు ఇప్పుడు చేద్దామా మళ్ళీ చేద్దామా? చేద్దామా వద్దా అనే అలజడిలో ఉన్నారు. కలియుగీ పర్వతానికి వ్రేలు ఇస్తున్నట్లు స్మృతిచిహ్నం చిత్రం ఉంది కదా! అదేవిధంగా వినాశనం చేయించడానికి నిమిత్తమైన సర్వాత్మలలో అవ్వాల్సిందే అనే సంకల్పం దృఢంగా ఉండాలి. ఈ సంకల్పం రూపీ వ్రేలు ఎప్పటి వరకు అందరూ ఇవ్వరో అప్పటి వరకు వినాశన కార్యం కూడా ఆగి ఉంది. ఈ వ్రేలుతోనే కలియుగీ పర్వతం సమాప్తి కానున్నది. మంచిది.


Created by Universal Document Converter

ఈవిధంగా విరాటరూపాన్ని మాస్టర్ మాహాకాలుని స్థితి ద్వారా ఎదుర్కొనేవారికి, సదా అకాల సింహాసనాధికారులకు, ప్రకృతిని అధీనం చేసుకునేవారికి, బాబా యొక్క సర్వప్రాప్తులకు అధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# మాయా చక్రాల నుండి అతీతంగా స్వదర్శన చక్రధారులైన వారే భవిష్యత్తులో చక్రవర్తులు కాగలరు..... 18-9-75

నిర్బలులను మహా శక్తిశాలిగా తయారుచేసేవారు, మాయా చక్రాల నుండి ముక్తులుగా తయారుచేసేవారు, దయాహృదయులు లేదా స్నేహమూర్తి శివబాబా స్వదర్శనచక్రధారుల నుండి చక్రవర్తి అయ్యే పిల్లలను చూసి మాట్లాడారు -

ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరి యొక్క వర్తమానం మరియు భవిష్యత్తు రెండింటినీ చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వదర్శన చక్రధారి నుండి చక్రవర్తి. వర్తమానం చక్రధారి మరియు భవిష్యత్తులో చక్రవర్తి. చక్రధారి కాకపోతే చక్రవర్తి కూడా కాదు. ఏ పిల్లలకైతే ఈ సంగమయుగం అనగా ఈ కొద్దిపాటి అమూల్య సమయంలో నిరంతరం సదాకాలికంగా చక్రం తిరుగుతూ ఉంటారో అనగా అవినాశీ చక్రధారి అవుతారో ఆ ఆత్మలే సదాకాలిక చక్రవర్తిగా కాగలరు. చక్రధారిగా అయ్యే ఆత్మ సదా మాయకు అధికారిగా ఉంటుంది. మాయపై అధికారి అయిన ఆత్మలే తండ్రి యొక్క బేహద్ వారసత్వానికి అధికారులు అవుతారు. అనగా స్వదర్శన చక్రధారి నుండి చక్రవర్తి అవుతారు. సదా చక్రం మరియు రాజ ఛత్రం రెండూ కనిపిస్తున్నాయా? చక్రధారి ఆత్మ యొక్క గుర్తులు ఏమి కనిపిస్తాయి? మీ గుర్తులు మీరు చూశారా? చక్రధారులు ఇప్పుడు కూడా ప్రకాశ చక్రధారిగా కనిపిస్తారు. చక్రానికి గుర్తుగా వారిలో ప్రకాశ చక్రం కనిపిస్తుంది. ఇలాంటి చక్రధారులు సదా మాయ యొక్క అనేక రకాలైన చక్రాల నుండి ముక్తులుగా ఉంటారు. తమ దేహం యొక్క స్మృతి, అనేక వ్యర్థ సంకల్పాల యొక్క చక్రాల నుండి, లౌకిక, అలౌకిక చక్రాల సంబంధం నుండి, తమ యొక్క అనేక జన్మల స్వభావ సంస్కారాల చక్రాల నుండి, ప్రకృతి యొక్క అనేక రకాల ఆకర్షణల యొక్క చక్రాల నుండి వారు సదా ముక్తులుగా ఉంటారు. వారు కేవలం స్వదర్శన చక్రం తప్ప మరే ఇతర చక్రంలోకి రారు. ఇతరాత్మలను కూడా బాబా నుండి ప్రాప్తించిన శక్తుల ద్వారా అనేక చక్రాల నుండి సహజంగానే విడిపిస్తారు. మాయ యొక్క అనేక రకాల చక్రాలకు గుర్తు ఏమిటి? ఎలాగైతే చక్రధారి ఆత్మ ప్రకాశ కిరీటధారిగా ఉంటుందో మరియు తండ్రి యొక్క వారసత్వానికి అధికారిగా ఉంటుందో అలాగే మాయ యొక్క అనేక రకాల చక్రాల్లోకి వచ్చేవారి గుర్తు ఏముంటుంది? ఎలాగైతే స్వదర్శన చక్రధారుల శిరస్సుపై ప్రకాశ కిరీటం ఉంటుందో అలాగే వీరి శిరస్సుపై అనేక రకాల విఘ్నాల యొక్క భారం ఉంటుంది, కిరీటం ఉండదు. సదా ఏదొక రకమైన భారం వారి శిరస్సుపై అనగా బుద్ధిలో అనుభవం అవుతుంటుంది. అటువంటి ఆత్మ సదా రుణగ్రస్థులుగా మరియు రోగగ్రస్తులుగా ఉంటారు. వారి మస్తకంలో మరియు నోటి ద్వారా సదా ప్రశ్నార్థకాలే ఉంటాయి. ప్రతి విషయంలో ఎందుకు? ఏమిటి? మరియు ఏ విధంగా.. ఈ ప్రశ్నలే ఉంటాయి. ఒక్క సెకెండు కూడా బుద్ధి ఏకాగ్రంగా

Created by Universal Document Converter

అనగా బిందురూప స్థితిలో ఉండదు. ఫుల్‌స్టాప్‌కి గుర్తు - బిందువు. అనగా మనసులో కూడా బిందు స్వరూపం యొక్క స్థితి ఉండదు వాచా మరియు కర్మణాలో కూడా జరిగిపోయిందేదో జరిగిపోయింది, కొత్తదేమీ కాదు, ఏదైతే జరుగుతుందో అది కళ్యాణకారి ఇలా... ఈవిధంగా ఫుల్‌స్టాప్ అనగా బిందువు పెట్టడం రాదు. ప్రశార్థకం రాయడానికి వంకరగా ఉంటుంది, బిందువు రాయడం సహజంగా ఉంటుంది. రాయడానికి ఫుల్‌స్టాప్ కంటే క్వశ్చన్ మార్కు కొంచెం కష్టంగా ఉంటుంది. ఈవిధంగా స్వయంతో లేదా ఇతరులతో లేదా బాబాతో అనేక రకాలుగా ప్రశ్నిస్తూ ఉంటారు ఇలాంటి గుర్తులున్న ఆత్మ స్వదర్శనచక్రధారి నుండి చక్రవర్తి అవ్వదు.

ఈవిధమైన ఆత్మ యొక్క ప్రతి సంకల్పంలో స్వయం గురించి కూడా ప్రశ్నలుంటాయి. నేను సఫలతామూర్తిగా కాగలనా? సర్వుల సంప్రదింపుల్లో నేను సఫలత పొంది సమీప ఆత్మగా అవుతానా? నేను అందరి స్వభావ సంస్కారాలతో నడవగలనా? అందరినీ సంతుష్టం చేయగలనా? ఈవిధంగా అనేక రకాల ప్రశ్నలు స్వయం గురించి ఉంటాయి మరియు ఇతరుల గురించి కూడా ఉంటాయి. వీరి నాతో ఈ విధంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? నాకు విశేష సహయోగం ఎందుకు లభించడం లేదు? నాకు పేరు ప్రతిష్టలు ఎందుకు లభించడం లేదు?

ఈవిధంగా స్వయం గురించి ప్రశ్నలుంటాయి. అదేవిధంగా బాబా గురించి కూడా ప్రశ్నలుంటాయి. బాబా సర్వశక్తివంతుడైతే నా బుద్ధిని ఎందుకు పరివర్తన చేయడం లేదు? దృష్టి ద్వారా అద్భుతం చేసేవారు నా వైపు ఎందుకు దృష్టి పెట్టడం లేదు? తండ్రి అయినప్పుడు నేను ఎలా ఉన్నా, ఏ విధంగా ఉన్నా బాబా వాడినే కదా, బాధ్యత బాబాదే కదా, నన్ను దాటించాలి కదా, బాబా దాత అయినప్పుడు నేను ఏది అడిగితే అది ఎందుకు ఇవ్వడం లేదు? బాబా త్రికాలదర్శి నా యొక్క మూడు కాలాల గురించి బాబాకు తెలిసినప్పుడు తన శక్తితో నాకు శ్రేష్ట పదవిని ఎందుకు ఇవ్వడం లేదు? ఈవిధంగా మధురాతి మధురమైన ఫిర్యాదులు బాబా ముందు పెడుతున్నారు. ఒక వైపు జన్మజన్మల భారం, రెండోవైపు తండ్రికి పిల్లలైన కారణంగా బాబా ద్వారా ప్రాప్తించిన సర్వ అధికారాలకు బదులివ్వాల్సిన కర్తవ్యం చేయని కారణంగా అనగా తమ విధి తాము నిర్వర్తించని కారణంగా రుణగ్రస్థులుగా అయిపోతున్నారు. ఈ రుణ భారం ఆత్మ యొక్క బలహీనతలన్నింటిని బయటకు తీసుకువస్తుంది ఈవిధంగా డబల్ భారం కలిగిన వారు, స్వదర్శన చక్రధారిగా ఏ విధంగా అవుతారు?

ఒకరు చక్రధారులు, రెండవ వారు - భారం కలిగిన వారు; ఇలాంటి భారం కలిగిన ఆత్మలు డబల్‌లైట్ ధారిగా ఏ విధంగా అవుతారు? అనుభవం అవ్వడం లేదు, వారి నోటి నుండి మాటిమాటికి ఇదే మాట వస్తుంది. వింటారు నడుస్తారు కూడా కాని ప్రాప్తి యొక్క గమ్యం కనిపించదు. చాలా కష్టం అనే మాట బాబా విన్నప్పుడు మరియు అలాంటి పిల్లల్ని చూసినప్పుడు బాబా ఏం చేస్తారు? నవ్వుకుంటారు. అయినా కానీ దయాహృదయులు కనుక తండ్రి సంబంధం ఉంది కనుక మాటిమాటికి ధైర్యాన్ని మరియు ఉల్లాసాన్ని ఇస్తుంటారు- పిల్లలైన మీరే అనేక సార్లు విజయం పొందారు, ధైర్యం మీది సహాయం బాబాది నడుస్తూ ఉండండి. ఆగిపోకండి. కల్పం పూర్వం వలె మరలా విజయీలు అవ్వండి అని చెప్తారు. కేవలం ఒక్క సెకెండు అయినా కానీ సత్యమైన మనస్సుతో సర్వ సంబంధాలతో బాబాని స్మృతి చేయండి. ఆ ఒక్క సెకెనులో బాబా కలయిక అనుభూతి లేదా ప్రాప్తి రోజంతటిలో అనేకసార్లు మనల్ని అన్ని వైపుల నుండి దూరం చేసి బాబా వైపుకు ఆకర్షిస్తూ ఉంటుంది. ఎంత నిర్బలంగా ఉన్నా కాని ఒక్క సెకెనైతే స్మృతి


Created by Universal Document Converter

చేయగలరు కదా? ఇలాంటి నిర్బల ఆత్మలు ఒక్క సెకెను స్మృతి చేసినా కానీ ఆ ధైర్యానికి బదులుగా బాబా వేల రెట్లు సహాయకారి అవుతారు. ఇంత కంటే సహజమైనది ఏముంటుంది? లేదా మీ తరపున యోగం కూడా బాబాయే చేయాలా? నాజూకు పిల్లలు కదా! నాజూకు పిల్లలు బాబాతో గారం చేస్తున్నారు, ఇలాంటి గారం కలవారిగా అవ్వకండి. రాజయుక్తులగా మరియు యుక్తియుక్తులుగా అవ్వండి అర్థమైందా. మంచిది.

ఈవిధంగా చక్రధారి నుండి చక్రవర్తిగా అయ్యేవారికి, స్వయాన్ని మరియు సర్వులను నిర్బలం నుండి మహా బలవాన్‌గా తయారుచేసుకునేవారికి, సర్వ బలహీనతలను సెకెనులో సంకల్పంలో బలిచ్చేవారికి, మహా బలి అయ్యే మహాబలవాన్ అనగా మాస్టర్ సర్వశక్తులను శస్త్రాల వలె కార్యంలో ఉపయోగించే కర్మయోగులకు కర్మయోగి, సహజయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# శక్తులు లేదా పాండవుల యొక్క విశేషతలు ..... 19-9-75

సర్వాత్మల జాతకం తెలిసిన వారు, జ్ఞాన సాగర, త్రికాలదర్శి శివపరమాత్మ చెబుతున్నారు-

ఈరోజు అమృతవేళ సేవాస్థానాలన్నింటికీ విహరించారు. ఆ విహార యాత్ర యొక్క సమాచారాన్ని చెబుతున్నారు. ఏమి చూశారంటే, ప్రతి ఒక్క ఆత్మిక బిడ్డ ఆత్మిక సుఖాన్ని పొందేటందుకు బాబాని కలుసుకునేటందుకు, ఆత్మిక సంభాషణ చేసేటందుకు లేదా తమ మనసులోని విషయాలను మనోభిరాముడి ముందు పెడుతూ స్వయాన్ని డబల్‌లైట్‌గా చేసుకునే వరదానాన్ని పొందుతున్నారు మరియు ఇస్తున్నారు కూడా. కొంతమంది పిల్లలు విశ్వ కళ్యాణి స్వరూపంలో స్థితులై బాబా ద్వారా లభించిన సర్వశక్తుల యొక్క వరదానాన్ని లేదా మహాదానాన్ని అనేకాత్మలకు ఇస్తున్నారు. మూడు రకాలైన ఫలితాన్ని చూశారు 1) తీసుకునేవారు 2) కలుసుకునేవారు మరియు 3) తీసుకుని ఇచ్చేవారు అనగా సంపాదించుకునేవారు. ఇలా నలువైపులా మూడురకాలైన పిల్లలను చూశారు.

ఇవన్నీ చూస్తూ దీని తరువాత ఈశ్వరీయ విద్యార్థి రూపంలో చూశారు. ప్రతి ఒక్కరు విద్యార్థి రూపంలో ఈశ్వరీయ జ్ఞానాన్ని చదువుకునేటందుకు ఉత్సాహ ఉల్లాసాలతో వారి వారి ఆత్మిక విశ్వ విద్యాలయం వైపుకు వస్తున్నారు. నెంబరువారీగా పురుషార్థాన్ని అనుసరించి అందరూ తమ చదువులో నిమగ్నమై ఉన్నారు. ప్రతి సేవాకేంద్రం యొక్క ఆత్మిక మెరుపు ఎవరిది వారిదే. దాంట్లో కూడా మూడు రకాలు చూశారు. ఒకరు కేవలం వినేవారు అనగా విని హర్షించేవారు. రెండవవారు - విని లీనం చేసుకునేవారు మరియు మూడవవారు - బాబా సమానంగా జ్ఞానసాగరులై ఇతరులను తయారుచేసేవారు. ఇవన్నీ చూస్తూ మూడవ స్థితిని కూడా చూశారు. అది ఏమిటంటే కర్మయోగి స్థితి. ఈ మూడో స్థితిలో ఏమి చూశారు? ఒకరు కమలపుష్ప సమానం. రెండవ వారు ఆత్మిక గులాబి పుష్పంతో సమానం మూడవవారు రకరకాల పుష్పాలు. ఆ రకరకాల పుష్పాలలో కూడా ఎక్కువమంది సూర్యముఖీ పుష్పాలు (పొద్దుతిరుగుడు పువ్వు) అనగా ఏ సమయంలో జ్ఞాన సూర్యునికి సన్ముఖంగా ఉంటారో అప్పుడు వికసించి ఉంటారు మరియు

Created by Universal Document Converter

అప్పుడప్పుడు జ్ఞానసూర్యుడైన బాబాకి దూరం అవడం వలన పుష్పాలకు బదులు మొగ్గలుగా అయిపోతారు. అనగా రంగు రూపం మారిపోతున్నాయి. కమల పుష్పం అయిన వారు ఏమి చేస్తున్నారు? సర్వ కార్యాలు చేస్తూ సర్వుల సంబంధంలోకి, సంప్రదింపుల్లోకి వస్తూ అతీతంగా మరియు వెనువెంట బాబాకి ప్రియంగా ఉన్నారు. వాయుమండలం లేదా ఆసురీ సాంగత్యం, అనేక రకాల వృత్తి కలిగిన ఆత్మల యొక్క తరంగాల మధ్యలో కర్మ చేస్తూ కూడా కర్మ మరియు యోగం రెండింటిలో సమాన స్థితిలో స్థితులై ఉన్నారు. అనేకరకాల అలజడుల్లో కూడా అచంచలంగా ఉన్నారు. కానీ ఇలాంటి ఆత్మలు ఎంతమంది ఉన్నారు? 25%. దీంట్లో కూడా ఎక్కువమంది శక్తులు, ఇలా ఎందుకు అని పాండవులు ఆలోచిస్తున్నారు. పాండవుల విశేషత కూడా చెప్తాను. కానీ కొద్ది సమయం ఓపిక పట్టండి. పాండవపతి యొక్క వారసులు; పాండవులకు కూడా మహిమ ఉంది. కమలపుష్పం తరువాత ఆత్మిక గులాబి పుష్పం అయిన వారు ఎలా ఉన్నారు? సదా తమ యొక్క ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులై ఉంటూ సర్వులని కూడా ఆత్మీయత యొక్క దృష్టితో చూసేవారు. సదా మస్తకమణిని చూసేవారే ఆత్మిక గులాబి పుష్పాలు మరియు తమ ఆత్మీయత యొక్క స్థితి ద్వారా సదా అనగా ప్రతి సమయం సర్వ ఆత్మలను తమ స్మృతి, దృష్టి, వృత్తి మరియు వృత్తి ద్వారా ఆత్మీయంగా తయారుచేయాలనే శుభ సంకల్పంలో ఉండేవారు అనగా ప్రతి సమయం యోగి ఆత్మ, సేవాధారి ఆత్మ అయ్యి నడిచేవారు. ఇలాంటి ఆత్మిక గులాబి పుష్పాలు నలువైపులా తోట మధ్యలో చాలా తక్కువమంది అక్కడక్కడ కనిపించారు. వీరి శాతం తక్కువ 10%. వెరైటీ పుష్పాలలో ఒకరు సూర్యముఖీ పుష్పాలు, రెండవ క్వాలిటీ - ప్రతి సీజన్‌లో చాలా సుందరమైన రంగురంగుల పువ్వులు వాటిపై వాతావరణం యొక్క రంగు, రూపం యొక్క మెరుపు చాలా బాగుంటుంది. ఇది తోట యొక్క అందాన్ని పెంచుతాయి. ఇలా సీజన్ వారీగా పూచే రంగురంగుల పుష్పాల యొక్క దృశ్యాలను చాలా చూశారు. ఇది రంగు రూపం కలిగి ఉంటాయి అనగా బ్రహ్మాకుమారీ కుమారులుగా ఉంటారు జ్ఞానం అనే రంగు కూడా ఉంటుంది, రంగు ఉంది రూపం ఉంది కానీ ఆత్మీయత తక్కువ ఉంటుంది. ఆత్మిక దృష్టి మరియు ఆత్మిక వృత్తి యొక్క సుగంధం ఉండదు. సీజన్ అనుసరించి అనగా కొద్ది సమయం కోసం వికసించి ఉంటారు మరియు కొద్ది సమయం తరువాత వాడిపోయినట్లు కనిపిస్తారు అంటే సదా ఏకీరసంగా ఉండరు. ఇలాంటి రంగురంగుల పుష్పాలు సీజన్‌లోనే వికసిస్తాయి. ఇలాంటి వారు ఎక్కువమంది ఉన్నారు. వర్తమాన సమయంలో ఆత్మిక దృష్టి మరియు వృత్తి యొక్క అభ్యాసం చాలా అవసరం కానీ 75% ఈ ఆత్మీయత యొక్క అభ్యాసంలో బలహీనంగా ఉన్నారు. ఎక్కువమంది ఏదోక రకమైన ప్రకృతి యొక్క ఆకర్షణకు వశీభూతం అయిపోతున్నారు. వ్యక్తి లేదా వైభవం ఎప్పుడో అప్పుడు తమకు వశం చేసుకుంటున్నాయి. దీనిలో కూడా మనసా సంకల్పాల చక్రంలో చాలా అలజడి అయిపోతున్నారు ఆ అలజడి కారణంగా స్వయం మానసికంగా బలహీనం అయిపోతున్నారు. వాస్తవానికి బ్రాహ్మణాత్మ సంకల్పంలో అయినా వికారీ దృష్టి మరియు వృత్తి పెట్టుకుంటుంది అంటే శరీరాన్ని చూస్తుంది అంటే, శరీరం ద్వారా వికారీ భావన పెట్టుకుంటుందంటే ఇలాంటి భావన పెట్టుకునేవారు కూడా మహాపాపీ జాబితాలోకి వస్తారు. బ్రాహ్మణ జీవితంతో చాలా పెద్ద పాపం లేదా మచ్చ ఈ వికారీ భావనగా లెక్కించబడుతుంది. బ్రాహ్మణులు అనగా దివ్యబుద్ధి యొక్క వరదానం కలవారు, దివ్యనేత్రం యొక్క వరదానం పొందిన వారు. ఇలాంటి దివ్యబుద్ధి మరియు దివ్యనేత్రం కలిగిన వారి బుద్ధిలో సంకల్పం ద్వారా అయినా,

 Created by Universal Document Converter

దివ్యనేత్రంతో ఒక్క సెకెను కోసం అయినా దృష్టి ద్వారా ఈ దేహాన్ని తాకలేరు. దివ్యబుద్ధి యొక్క, దివ్య నేత్రం యొక్క శుద్ధ ఆహారం మరియు వ్యవహారం - శుద్ధ సంకల్పాలు. ఒకవేళ మీ శుద్ధ సంకల్పాల రూపి ఆహారాన్ని అనగా భోజనాన్ని వదిలి అశుద్ధ ఆహారాన్ని స్వీకరిస్తే అనగా సంకల్పంలో వశీభూతం అయిపోతే ఇలాంటి అపవిత్ర ఆహారం తినేవారు అపవిత్ర ఆత్మగా పిలవడబడతారు అనగా మహాపాపి, ఆత్మహత్య చేసుకున్నవారిగా పిలవబడతారు. కనుక సంకల్పం ద్వారా కూడా ఈ మహాపాపం చేయకుండా స్వయాన్ని సదా రక్షించుకునే ప్రయత్నం చేయండి. లేకపోతే ఈ మహాపాపం యొక్క శిక్ష చాలా కఠిన రూపంలో అనుభవించాల్సి వస్తుంది. అందువలన దివ్యబుద్ధి కలిగినవారిగా మరియు సదా శుద్ధ ఆహారిగా అవ్వండి. అర్థమైందా!

పాండవుల యొక్క విశేషత ఏమి చూశారు? పాండవులు సేవ కోసం బాగా శ్రమించేవారు మరియు ప్లానింగ్ బుద్ధి కలవారు. అలసిపోనివారిగా అయి సేవావేదికపై ప్రతి సమయం ఎవరెడీగా ఉంటారు. సేవా సబ్జెక్టులో మైదానంలోకి వచ్చేవారు ఎక్కువమంది పాండవులే. ఈ విశేషతలో పాండవులు ముందున్నారు మరియు ఈ సేవకు ఫలితంగా ధైర్యం మరియు ఉల్లాసాన్ని అనుభవం చేసుకుంటు వెళ్తున్నారు పాండవులు వికారీ వాతావరణం యొక్క తరంగాల మధ్యలో ఎక్కువగా ఉంటారు. అలాంటి వాతావరణంలో ఉంటూ కూడా అతీతంగా మరియు ప్రియంగా ఉంటారు. కనుక దీంట్లో సఫలత పొందినందుకు పాండవులకు శక్తుల కంటే అదనపు మార్కులు లభిస్తాయి. కానీ ఈ అదృష్టాన్ని మరింత ఎక్కువగా ఉపయోగించుకోండి లేదా ఇలాంటి స్వర్ణిమ అవకాశాన్ని మరింత ఎక్కువగా తీసుకోండి. ఈనాటి విహార యాత్ర యొక్క సమాచారం విన్నారా? మంచిది.

**ఈవిధంగా సైగ ద్వారా అర్థం చేసుకునే తెలివైనవారికి, స్థూల, సూక్ష్మ శుద్ధ ఆహారి, సదా శ్రేష్ట వ్యవహారి, ప్రతి సంకల్పంలో విశ్వకళ్యాణం యొక్క భావన ఉంచుకునే విశ్వకళ్యాణి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# స్వమానంలో స్థితులవ్వడమే సర్వ ఖజానాలు మరియు సంతోషానికి తాళం చెవి ..... 22-9-75

సర్వాత్మల యొక్క శుభ చింతకులు, అవినాశి జ్ఞానం, శక్తి మరియు సంతోషం యొక్క ఖజానా ఇచ్చే విదేహీ శివబాబా మాట్లాడుతున్నారు -

ఈనాటి ఈ సభ స్వమానంలో స్థితులయ్యే వారిని, సర్వులను స్వ భావనతో చూసేవారిని లేదా ప్రతి ఆత్మ పట్ల శుభకామన పెట్టుకునేవారికి ఇది మూడు విషయాలు. స్వయం పట్ల స్వమానం, ఇతరుల పట్ల స్వయం యొక్క భావన మరియు సదా శుభకామన. ఇలాంటి స్థితి సదా సహజంగా ఉంటుందా? సహజంగా ఆ స్థితిలో ఉండడం మరియు కష్టంగా ఆ స్థితిలో స్థితులవ్వడం. వీటి యొక్క తేడా తెలుసు కదా! వర్తమాన సమయంలో ఈ స్థితి సదా సహజంగా మరియు స్వతహాగా ఉండాలి. సదా మరియు స్వతహాగా ఆ స్థితి ఎందుకు ఉండడం లేదో స్వయాన్ని పరిశీలించుకోండి. దీనికి ముఖ్య కారణం స్వమానంలో స్థితులవ్వడం లేదు. స్వమానం అనే ఒక మాట ప్రత్యక్ష జీవితంలో ధారణ అయిపోతే సహజంగానే సంపూర్ణత పొందగలరు. స్వమానంలో స్థితులవ్వడం ద్వారా స్వతహాగానే సర్వుల పట్ల స్వ భావన లేదా శుభ కామన ఉంటుంది. స్వమానంలో స్థితులవ్వడమే మొదటి పాఠం. స్వమానంలో స్థితులవ్వడమే జీవితం యొక్క సమస్యకు పరిష్కార సాధనం. ఆది నుండి ఇప్పటి వరకు నేనెవరు అనే ఈ చిక్కు ప్రశ్నను సమాధానపరచడంలోనే ఉన్నారు. ఆదిలో ఎప్పుడైతే స్థాపనా కార్యం ప్రారంభమైందో అప్పుడు అందరికీ ఏం చెబుతుండేవారు. నేనెవరు? ఈ విషయం ఎంత పక్కాగా స్మృతిలో ఉండేదంటే వీరందరి పాఠం ఒక్కటే అది నేనెవరు? అని అందరికీ తెలుసు. ఆ ఒక్క పాఠమే ఇప్పటికీ నడుస్తుంది. అందువలనే దీనిని చిక్కు ప్రశ్న అని అంటారు. ఇంత చిన్న ప్రశ్న ఉన్నతోన్నత బ్రాహ్మణులను కూడా పరాజితులను చేసింది. భ్రమించేవారిగా చేసింది, పజిల్ అయిపోయింది అంటే సంపూర్ణరీతిగా ఎవరూ పరిష్కరించలేకపోయారు దీనిని. స్వమానానికి బదులు దేహాభిమానం లేదా ఇతరాత్మల పట్ల అభిమాన దృష్టి ఉంటుంది, ఎందుకని? ఈ సమస్యను పరిష్కరించారా లేదా ఇప్పటి వరకు పరిష్కరిస్తూ ఉన్నారా? నేనెవరు.. ఈ ఒక్క మాట యొక్క సమాధానంలోనే జ్ఞానం అంతా ఇమిడి ఉంది. ఈ ఒక్క మాటే సంతోష ఖజానాకి, సర్వశక్తుల ఖజానాకి, జ్ఞాన ధన ఖజానాకు, శ్వాస మరియు సమయం యొక్క ఖజానాకి తాళంచెవి. తాళంచెవి అయితే లభించింది కదా. ఏరోజైతే మీరు జన్మించారో అంటే సర్వ బ్రాహ్మణుల యొక్క జన్మదినాన బహుమతి లభిస్తుంది కదా! అయితే జన్మదినోత్సవ బహుమతిగా బాబా ఏదైతే ఇచ్చారో దానిని సదా ఉపయోగించుకుంటూ ఉండండి. అప్పుడు సర్వ ఖజానాలతో సంపన్నంగా, సదాకాలికంగా సంపన్నంగా తయారుకాగలరు. ఈవిధంగా సర్వ ఖజానాలకు సంపన్న ఆత్మ యొక్క మనసులో సంతోషంతో ఉల్లాసంతో ప్రతి సమయం ఏ మాట వెలువడుతుంది. నోటి యొక్క మాట కాదు, మనసు యొక్క మాట ఏమి వినబడుతుంది? ఆదిలో బ్రహ్మాబాబా మనసు యొక్క ధ్వని ఏమిటి? ఓహో నేను.. ఎలాగైతే ఇతరుల కోసం ఓహో.. ఓహో అంటారో అలాగే ఓహో నేను... ఇది స్వమానం యొక్క మాట. దేహాభిమానం యొక్క మాట కాదు. నేనెవరు అనే తాళంచెవి మీకు ఉపయోగించడం వస్తుందా? తాళంచెవిని జాగ్రత్త చేసుకోవడం వస్తుందా, సమయానికి గుర్తు రావడం లేదు. ఈ తాళంచెవిని దొంగిలించేందుకు మాయ కూడా నలువైపులా తిరుగుతూ


Created by Universal Document Converter

ఉంటుంది. ఒక్క సెకెను అయినా కానీ సోమరితనం యొక్క కునికిపాట్లులోకి వెళ్తే ఈ తాళంచెవిని దొంగిలిద్దామని మాయ చూస్తుంటుంది. ఎలాగైతే ఈరోజుల్లో దొంగలు స్పృహ తప్పేలా చేసి దొంగిలిస్తారో అదేవిధంగా మాయ కూడా స్వమానం యొక్క స్పృహ అనగా స్మృతిని మాయం చేసి స్పృహ లేని వారిగా తయారుచేసేస్తుంది. అందువలన సదా స్వమానం యొక్క తెలివిలో ఉండండి. అమృతవేళ స్వయానికి స్వయమే ఈ పాఠాన్ని పక్కా చేసుకోండి అనగా రివైజ్ చేసుకోండి నేనెవరు? అమృత వేళ నుండి ఈ తాళంచెవిని ఉపయోగించండి మరియు అనేక రకాలైన ఖజానాల గురించి ఏదైతే చెప్పానో వాటి గురించి మాటిమాటికి తెలుసుకోండి ఏమేమి ఖజానాలు లభించాయి మరియు సమయప్రమాణంగా ఈ అన్ని ఖజానాలను మీ జీవితంలో ఉపయోగించండి. నిన్న చెప్పాను కదా – కేవలం బ్యాంకు బాలన్సుగా పెట్టుకోవడం కాదు కానీ దానిని కర్మలో ఉపయోగించాలని, అప్పుడు సహజంగానే ఎలాంటి స్మృతియో అలాంటి స్థితి తయారవుతుంది. కల్పపూర్వపు స్మృతిచిహ్నం శాస్త్రాలలో రాయబడి ఉంది, బాబా గురించి చెబుతారు. నేనెవరు? సర్వులలో శ్రేష్టం అని వర్ణన చేసారు కదా బాబా గురించి, అదేవిధంగా ఎలా అయితే బాబాకి ఉన్నతోన్నతమైన భగవంతుడు అని మహిమ ఉందో అలాగే భగవంతుడైన తండ్రి ఏమి మహిమ చేస్తున్నారు? ఉన్నతోన్నతమైన పిల్లలు అని అంటున్నారు. ఇలాంటి మీ ఉన్నతమైన అనగా శ్రేష్ట స్వమానాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఉన్నతమైన తండ్రికి పిల్లవాడిని మరియు యజమానిని, స్వయం తండ్రి శ్రేష్టాత్మలైన మన యొక్క మాలను స్మరిస్తున్నారు. బాబా మహిమ, ఆత్మలు చేస్తారు కానీ శ్రేష్టాత్మలైన మీ యొక్క మహిమ స్వయం బాబా చేస్తున్నారు. సర్వ శ్రేష్టాత్మల యొక్క సహయోగం లేకుండా బాబా కూడా ఏమీ చేయలేరు. కనుక మీరు ఇంత శ్రేష్ట స్వమానం కలిగినవారు. బాబాని సర్వ సంబంధాలతో ప్రఖ్యాతి చేసేవారు లేదా బాబా పరిచయాన్నిచ్చే శ్రేష్టాత్మలు మీరు. ప్రతి కల్పంలో ఉన్నతోన్నతమైన తండ్రితో పాటు ఉన్నతోన్నతమైన పాత్ర అభినయించేవారు మీరు. అన్నింటికంటే గొప్ప స్వమానం యొక్క విషయం ఏమిటంటే సంగమయుగంలో తండ్రిని కూడా మీ స్నేహం మరియు సంబంధం అనే త్రాడుతో బంధించేవారు, బాబాని కూడా మీ సమానంగా సాకారిగా తయారుచేసేవారు, బాబా నిరాకారి రూపంలో తన సమానంగా తయారు చేస్తారు మరియు మీరు నిరాకారుని సాకారంలోకి వచ్చే విధంగా మీ సమానంగా తయారు చేస్తున్నారు. స్వయం కూడా బాబా యొక్క సర్వ మహిమలతో సమానంగా తయారవుతున్నారు అందువలన బాబా అంటున్నారు – మీరు మాస్టర్. ఇప్పుడు అర్థమైందా నేనెవరు? అనేది. ఎవరు ఎలాంటివారో ఆవిధంగా మిమ్మల్ని మీరు తెలుసుకోవడం ద్వారా సదా స్వమానంలో ఉంటారు. మరియు దేహాభిమానం నుండి స్వతహాగానే దూరంగా ఉంటారు. స్వమానం నుండి దేహాభిమానం రాలేదు. మీ జన్మదిన కానుకలను సదా మీ దగ్గర జాగ్రత్తగా ఉంచుకోండి, సోమరితనంలో మర్చిపోకండి దీని ద్వారా స్వతహాగా, సహజంగా మరియు సదా సర్వుల పట్ల స్వ భావన మరియు శుభ కామన ఉంటుంది. అర్థమైందా! సమస్య సహజమైనదే కదా! తెలివైనవారికి సహజమైనది మరియు సోమరితనం ఉన్న ఆత్మలకు గుహ్యమైనది. మీరందరూ బేహద్ తెలివైన పిల్లలు కదా కేవలం తెలివైనవారు కాదు, బేహద్ తెలివైన పిల్లలు. మంచిది

ఈవిధంగా విశాల బుద్ధి, అన్నింటిలో బేహద్ బుద్ధిని ధారణ చేసేవారు, సర్వ ఆత్మలను అనేక రకాలైన హద్దుల నుండి తొలగింపచేసేవారు, బేహద్ బుద్ధిమంతులు, బేహద్ తెలివైనవారు, బేహద్ వైరాగ్య వృత్తి కలవారు. సదా బేహద్ స్థితిలో మరియు స్థానంలో ఉండే సర్వ శ్రేష్ట ఆత్మలకు బేహద్ తండ్రి యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# బేహద్ వైరాగి త్యాగి మరియు సేవాధారులే విశ్వ మహారాజులు..... 27-9-75

మనుష్యాత్మలకు ప్రకాశాన్ని మరియు శక్తిని ఇచ్చేవారు, విశ్వ మహారాజు యొక్క శ్రేష్ట ప్రాలబ్ధాన్ని ప్రాప్తింపచేసేవారు, దృష్టి ద్వారా అద్భుతం చేసేవారు, ధర్మరాజుపురి యొక్క శిక్షల నుండి రక్షించే పురుషార్థం చేయించేవారు, విశ్వ కళ్యాణకారి పరమాత్మ శివబాబా మాట్లాడుతున్నారు-

ఆత్మిక మిలనం అనేది వాణి ద్వారా అవుతుందా లేక వాణికి అతీతంగా అయితే ఆత్మిక మిలనం అవుతుందా? అంతిమ స్థితి అనేది వాణికి అతీతంగా ఒక్క సెకెండులో ఆత్మిక దృష్టి యొక్క మెరుపు చూపించే విధంగా ఉంటుంది. మెరుపు చూపించండి అనే మహిమ ఉంది. నయనాల ద్వారా మస్తకమణి యొక్క మహిమ ఉంది. అంతిమ సమయంలో దృష్టి ద్వారా అద్భుతం చేసే మహిమ ఉంది. మీరు ప్రతి ఒక్కరు లైట్ హౌస్ మరియు మైట్ హౌస్ యొక్క స్థితిలో ఉంటే ఒక్క స్థానంలో స్థితులై ఉంటూ కూడా విశ్వం యొక్క నలువైపులా మీ యొక్క ప్రకాశాన్ని ఇచ్చే కర్తవ్యం చేయగలరు. విశ్వమహారాజుగా అయ్యేవారు, లైట్ మరియు మైట్ హౌస్‌గా ఉంటారు. రాజ్య పదవి పొందేవారు సంప్రదింపుల్లోకి వచ్చేటటువంటి షావుకారులు (ధనవంతులు) లేదా ప్రజలు. లైట్‌హౌస్‌గా ఉండరు కానీ లైట్ స్వరూపంలో ఉంటారు. లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ రెండింటిలో తేడా ఉంది. ఎప్పటి వరకు విశ్వ సేవకులు అవ్వరో అప్పటి వరకు విశ్వ మహారాజుగా కాలేరు. విశ్వ మహారాజుగా అయ్యేటందుకు మూడు స్థితులను దాటవలసి ఉంటుంది. మొదటి స్థితి – ఒక్క సెకెండులో బేహద్ త్యాగి. ఆలోచిస్తూ సమయాన్ని పోగొట్టేవారు కాదు. వెంటనే మరియు ఒక్క దెబ్బతో బాబాకు బలిహారం అయిపోయేవారు. రెండవ విషయం – బేహద్ మరియు నిరంతర అలసిపోని సేవాధారి మరియు మూడవ విషయం – సదా బేహద్ వైరాగ్యవృత్తి కలవారు. బేహద్ త్యాగి, బేహద్ సేవాధారి మరియు బేహద్ వైరాగి. ఈ మూడు స్థితులను దాటేవారే విశ్వమహారాజుగా కాగలరు మరియు అంతిమంలో లైట్‌హౌస్ మరియు మైట్ హౌస్‌గా అవ్వగలరు. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – మూడు స్థితుల్లో ఏ స్థితి వరకు చేరుకున్నాను? స్వయానికి స్వయమే న్యాయమూర్తులు అవ్వండి. ధర్మరాజుపురికి వెళ్ళే ముందు ఎవరైతే స్వయానికి స్వయం న్యాయమూర్తులు అవుతారో వారే ధర్మరాజుపురి యొక్క శిక్షల నుండి రక్షింపబడతారు. బాబా కూడా పిల్లలను ధర్మరాజపురిలో చూడాలనుకోవడం లేదు. ధర్మరాజుపురి యొక్క శిక్షల నుండి రక్షించుకునేటందుకు సహజ ఉపాయం ఏమిటో తెలుసా? అజ్ఞాన కాలంలో కూడా చెబుతారు – ఆలోచించి అర్థం చేసుకుని పనిచేయండి. మొదట ఆలోచించండి తరువాత కర్మ చేయండి లేదా మాట్లాడండి. ఒకవేళ ఆలోచించి అర్థం చేసుకుని కర్మ చేస్తే వ్యర్థ కర్మకి బదులు ప్రతి కర్మ సమర్థంగా అవుతుంది. కర్మ చేసే ముందు ఆలోచన అనగా సంకల్పం ఉత్పన్నమవుతుంది. ఈ సంకల్పమే బీజం. బీజం అనగా సంకల్పం శక్తిశాలిగా ఉంటే మాట మరియు కర్మ స్వతహాగానే శక్తిశాలిగా ఉంటాయి. అందువలన వర్తమాన సమయం యొక్క పురుషార్థంలో ప్రతి సంకల్పాన్ని శక్తిశాలిగా తయారుచేసుకోవాలి. సంకల్పమే జీవితం యొక్క శ్రేష్ట ఖజానా. ఎలాగైతే స్థూల ఖజానా ద్వారా ఏది కావాలంటే ఎంత కావాలంటే అంత పొందవచ్చో.. అలాగే శ్రేష్ట సంకల్పం ద్వారా కూడా సదాకాలిక శ్రేష్ట ప్రాలబ్ధాన్ని పొందగలరు. సదా ఈ చిన్న సూక్తిని స్మృతిలో ఉంచుకోండి – ఆలోచించి, అర్థం చేసుకుని కర్మ చేయాలి

Created by Universal Document Converter

మరియు మాట్లాడాలి. అప్పుడు సదాకాలికం కొరకు శ్రేష్ఠ జీవితం తయారు చేసుకోగలరు మరియు ధర్మరాజుపురి యొక్క శిక్షల నుండి కూడా రక్షించుకోగలరు. న్యాయమూర్తి యొక్క పని ఏమిటి? ఆలోచించి అర్ధం చేసుకుని నిర్ణయం ఇవ్వడం. అదేవిధంగా ప్రతి సంకల్పంలో మీకు మీరు న్యాయమూర్తిగా అవ్వండి. దీని ద్వారా స్వర్గంలో కూడా విశ్వమహారాజు అనే శ్రేష్ఠ పదవిని ప్రాప్తింపచేసుకోగలరు. మంచిది.

ఈరోజు విశేషంగా కొత్త కొత్త పిల్లలను కలుసుకునేటందుకు బాప్‌దాదా కూడా పాత ప్రకృతిని ఆజ్ఞ చేసుకోవాల్సి వచ్చింది. కొత్త పిల్లల యొక్క బలిహారం బాబాని కూడా మీ సమానంగా తయారుచేసింది. బాప్‌దాదా కూడా ఇలాంటి గారాభ పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరి యొక్క సంలగ్నత స్నేహము మరియు మిలనం జరుపుకోవాలనే ధ్వని బాప్‌దాదా దగ్గరికి సదా చేరుకుంటుంది. దానికి బదులిచ్చేటందుకు బాప్‌దాదా కూడా రావాల్సి వస్తుంది. మంచిది.

**ఈవిధంగా అతి స్నేహి, గారాభ, సదా ఒకరి సంలగ్నతలోనే నిమగ్నం అయ్యి ఉండేవారు, లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ డివిజన్‌లోకి వచ్చే తీవ్ర పురుషార్థీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# కల్పమంతటిలో విశేష పాత్ర అభినయించే
# శ్రేష్ఠ ఆత్మల యొక్క విశేషతలు ..... 30-9-75

సర్వ శ్రేష్ఠ పాత్ర అభినయించేవారు, తన జ్ఞాన ప్రకాశంతో చంద్రుడిని (బ్రహ్మ) 16 కళలతో ప్రకాశింపజేసే జ్ఞాన సూర్య శివబాబా మాట్లాడుతున్నారు -

కల్పమంతటిలో సర్వాత్మల కంటే శ్రేష్ఠ పాత్ర అభినయించే విశేష ఆత్మలుగా స్వయాన్ని భావిస్తున్నారా? ఆది నుండి అంతిమం వరకు విశేష ఆత్మలైన మీ యొక్క విశేషతలు ఏవి? లేదా మీరు ఏ విశేష పాత్ర అభినయించారో తెలుసా? 1) విశేష కర్మ చేసిన కారణంగా విశేష ఆత్మగా పిలవబడతారు 2) విశేష గుణాల ప్రభావం కారణంగా విశేష ఆత్మగా పిలవబడడం 3) పదవి లేదా పేరు ప్రతిష్ఠల కారణంగా విశేష ఆత్మలుగా పిలవబడడం మరియు 4) సంబంధ సంప్రదింపుల ద్వారా అనేకులకు విశేష ప్రాప్తిని ఇచ్చిన కారణంగా విశేష ఆత్మలుగా పిలవబడడం. ఈ అన్ని విశేషతలను ఎదురుగా పెట్టుకుని ఈ నాలుగు విశేషతలు ఎంత వరకు మరియు ఎంత శాతం ఉన్నాయో పరిశీలించుకోండి.

సత్యయుగం ఆదిలో విశేషాత్మలైన మీ యొక్క మొదటి స్థితి ఏ విధంగా ఉంటుంది? ఆ స్థితి యొక్క విశేషతలను ఈనాటికి కూడా భక్తులు పాడుతూ ఉన్నారు. సంపన్నము మరియు సంపూర్ణత యొక్క మహిమ. ఇవైతే అందరికీ స్మృతిలో ఉంది కదా? ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్ళండి. సత్యయుగం తరువాత ఎక్కడకు వస్తారు (త్రేతాయుగం) అక్కడ విశేషత ఏమిటి, అక్కడ విశేషత ఎంత గొప్పదంటే ఈనాటి కలియుగి నేతలు కూడా ఆ రాజ్యం గురించే కలలు కంటూ ఉంటారు. ఏ ప్లాను ఆలోచిస్తున్నా కానీ మీ యొక్క రెండవ స్థితిని అతి విశేషంగా భావించి దానిని ఎదురుగా పెట్టుకుంటారు. ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్ళండి త్రేతా తరువాత ఏమి వస్తుంది ? (ద్వాపరయుగం) ద్వాపరయుగంలో కూడా ఎక్కడ వరకు చేరుకున్నారు?

Created by Universal Document Converter

ద్వాపరయుగంలో కూడా రాజ్యశక్తి ఉంటుంది కదా? ద్వాపరయుగంలో ధర్మసత్తా మరియు రాజ్యసత్తా రెండు ముక్కలు పంచబడుతుంది. అందువలనే అది ద్వాపరం అయింది. అనగా రెండు పురాలు అయిపోయాయి కదా. ఒకటి – రాజ్య శక్తి; రెండు – ధర్మ శక్తి అయినా కానీ విశేషాత్మలైన మీ యొక్క విశేష సంస్కారం మాయ అవ్వదు. ఇతర ధర్మపితలు ధర్మశక్తి ఆధారంగా ధర్మ స్థాపన చేస్తారు కానీ మీ విశేషతల యొక్క పూజ మహిమ మరియు వందనం ప్రారంభం అవుతుంది. స్మృతిచిహ్నం కూడా విశేషాత్మలైన మీకే తయారు చేస్తారు. విశేషాత్మలైన మీ గురించే గుణగానం చేస్తారు, రాజ్య శక్తిలో కూడా రాజరికం యొక్క శక్తులన్నీ ఉంటాయి. మీ విశేషతలకు స్మృతి చిహ్నంగానే శాస్త్రాలు తయారవుతాయి. మీ విశేషతలు స్మృతి వస్తున్నాయా మంచిది. ఇంత కంటే ముందుకు వెళ్ళండి ఎక్కడికి చేరుకున్నారు ( కలియుగం) కలియుగం యొక్క విశేషత ఏమిటి? విశేష ఆత్మలైన మీ పేరుతోనే అన్ని పనులు ప్రారంభం అవుతాయి. ప్రతి కార్యం యొక్క విధిలో మీ విశేషతల యొక్క సిద్ధినే స్మరిస్తారు. మీ పేరుతో అనేకాత్మలు శరీర నిర్వహణ చేసుకుంటున్నారు. అనగా కలియుగంలో మీ పేరుకు మహిమ ఉంటుంది. ఇదే విశేషత. మీ పేరు స్థూల, సూక్ష్మ ప్రాప్తులన్నింటికీ ఆధారంగా అవుతుంది. ఈ విశేషత గురించి తెలుసా మంచిది.

ఇంకా ముందుకు వెళ్ళండి – ఎక్కడికి చేరుకున్నారు? (సంగమయుగం) అంటే ఎక్కడ ఉన్నారో అక్కడికి చేరుకున్నారు. సంగమయుగం యొక్క విశేషత అయితే స్వయం ఇప్పుడు అనుభవం చేసుకుంటున్నారు. ఇలా కల్పం అంతటి విశేషతలను సదా స్మృతిలో ఉంచుకుంటూ సదా అలౌకిక విచిత్ర నాట్యం చేస్తుండండి. గోప గోపికల నాట్యం చాలా ప్రసిద్ధమైనది కదా! మరి నిరంతరం నాట్యం చేస్తున్నారా లేదా కార్యక్రమం అనుసారంగా నాట్యం చేస్తున్నారా? అది ఉల్లాసం యొక్క నాట్యం. కానీ ఇది సంపూర్ణ పౌర్ణమి యొక్క నృత్యం ఇది చాలా ప్రసిద్ధమైనది. దీని రహస్యం ఏమిటి? పౌర్ణమి అనగా మీ యొక్క సంపూర్ణతకు గుర్తు. ఈ నాట్యం యొక్క విశేషతలు ఇప్పటి వరకు వర్ణన చేస్తున్నారు. ఆ విశేషతలు ఏమిటి? ఆ సమయం యొక్క గోప గోపికల విశేషత ఏమిటి? మీ విషయాలే కదా? ముఖ్య విశేషత ఏమిటి? మూడు విషయాలు చెప్పండి. ఒక విశేషత – రాత్రిని పగలుగా చేసుకున్నారు. పగలు అనగా ప్రతి ఒక్క గోపగోపికల జీవితంలో సతోప్రధానత అనే సూర్యుడు ఉదయించాడు. ప్రజల కొరకు కుంభకర్ణ నిద్ర యొక్క రాత్రి అనగా తమోప్రధానం. రెండవ విశేషత – మొత్తం సమయం జాగృతి జ్యోతిగా ఉన్నారు అనగా మాయ సంకల్ప రూపంలో కూడా రాలేదు. మాయావి ప్రజలు అనగా మాయ మూర్ఛితం అయిపోయింది. స్పృహ తప్పిపోయింది. ఎందుకంటే జాగృతి జ్యోతులందరూ నిరంతరం బాబా తోడుగా సంలగ్నతలో నిమగ్నమై ఉన్నారు. మూడవ విశేషత – అందరూ చేతిలో చేయి వేసుకుని కలిసి ఉంటారు, తాళం కలుస్తుంది. అనగా సంస్కారాలు కలిసాయి. స్నేహం మరియు సహయోగం యొక్క సంఘటన. ఈ నృత్యంలో చక్రంలా గుండ్రంగా ఉంటారు. అనగా ఇది శక్తి స్వరూపము ప్రకృతి మరియు మాయ యొక్క ప్రభావాన్ని వేయనివ్వకుండా కోట కట్టిన దానికి గుర్తు. ఇవే విశేషతలు. అందువలనే ఈ నృత్యానికి విశేష మహాత్మ్యం ఉంది. ఇవి సంగమయుగం యొక్క విశేషతల మహిమ. మరి ఇలాంటి నాట్యం నిరంతరం చేయాలి. ఎన్నిసార్లు ఈ నాట్యం చేశారు, అనేకసార్లు చేశారు. మరలా అప్పుడప్పుడు ఎందుకు మరిచిపోతున్నారు? సంస్కారాలు కలవటం అంటే తాళం కలవటం. ఇలాంటి పరిస్థితి ఏదైనా వచ్చినప్పుడు ఏమంటారు? ఆ సమయంలో భక్తులుగా


Created by Universal Document Converter

అంటే బలహీనులుగా అయిపోతున్నారు. సంస్కారాలను కలుపుకోవలసి ఉంటుంది. చనిపోవలసి ఉంటుంది, వంగవలసి ఉంటుంది, వినవలసి ఉంటుంది మరియు సహించుకోవాలసి ఉంటుంది. ఇది ఎలా అవుతుంది? ఇలా, అలా అంటూ భక్తులు అయిపోతున్నారు. అందువలన ఇప్పుడు ఆ భక్తి స్థితి యొక్క వంశం యొక్క అంశాన్ని కూడా సమాప్తి చేయండి. అప్పుడే ఈ నృత్య మండలి లోపలికి చేరుకోగలరు లేకుంటే నృత్యాన్ని చూసేవారిగా అయిపోతారు. చేయటంలో ఉన్న ఆనందం, చూడడంలో ఉండదు. అయితే మీ యొక్క విశేషతలన్నీ విన్నారు కదా! ఇలాంటి సర్వ శ్రేష్ట ఆత్మలేనా, ఇలాంటి సర్వ శ్రేష్ట ఆత్మల కొరకు బాప్‌దాదా కూడా రావలసి వచ్చింది. మంచిది.

ఎలాంటి విశేష ఆత్మలు అంటే బాప్‌దాదాని కూడా అతిథిగా చేసుకునేవారు, ఇలాంటి మహాన్ ఆత్మల యొక్క ప్రతి సంకల్పం అనేకులను మహాన్‌గా తయారుచేసేదిగా ఉంటుంది. ఇలాంటి అదృష్టవంతుల యొక్క మస్తకంలో సదా అదృష్ట సితార మెరుస్తూ ఉంటుంది. ఇలాంటి పదమాపద భాగ్యశాలి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# ఏకాంతము, ఏకాగ్రత మరియు దృఢ సంకల్పం ద్వారా సిద్ధి యొక్క ప్రాప్తి.....1-10-75

సిద్ధి స్వరూపంగా తయారుచేసేవారు, భవిష్యఫలంతో పాటు వర్తమాన ప్రత్యక్షఫలం ఇచ్చేవారు, ప్రాణేశ్వరుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా ఏయే విశేష ఆత్మలను ఏ కార్యార్థం ఎంచుకుంటున్నారో తెలుసా? ఈరోజు బాప్‌దాదా సృష్టి అంతా విహరించడానికి బయలుదేరారు. విశేషంగా విదేశీ పిల్లల ద్వారా విదేశ సేవ మరియు రకరకాలుగా మారిపోయిన పిల్లలను చూసేటందుకు బయలుదేరారు (ఇతర ధర్మాలలోకి మారిపోయిన పిల్లలను) సేవాకేంద్రాలు మరియు సేవాధారి పిల్లలు. వీరి మనసులో రాత్రి పగలు ప్రత్యక్షత యొక్క మాటలు మరియు బాబాని ప్రత్యక్షం చేయాలనే ఒకే సంకల్పం ఉంటుంది. ఇలాంటి సేవాధారులే అలసిపోని సంలగ్నతతో రేయింబవళ్ళు శ్రమలో నిమగ్నమై ఉన్నారు. ఇలాంటి పిల్లల్ని చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. కొత్త కొత్త పిల్లల యొక్క తీవ్ర సంలగ్నత యొక్క ఉల్లాసం కలుసుకోవాలనే తపన గాలిపటాల మాదిరిగా హైజంప్ చేసేటటువంటి ముఖకవళికలు చూశారు. మంచి పుష్పగుచ్ఛం రకరకాల పువ్వుల యొక్క అందం చాలా సుందరంగా అనిపిస్తుంది. మొగ్గలు మరియు ఆకులు వెరైటీగా ఉన్నాయి. మధురంగా నిందించే కొంతమంది ఆత్మలను కూడా చూశారు. కొంతమంది ఆత్మలు కలయిక యొక్క ఆనందంలో కన్నీళ్ళ ముత్యాల మాలలు బాప్‌దాదాకు ధరింపచేస్తూ చూశారు. తరచుగా బాబా మిలనం యొక్క పాటలు పాడుకునేవారు కూడా ఉన్నారు. ఆ తరువాత విదేశం అంతా విహరించారు. మరోవైపు నలువైపులా ఉన్న అజ్ఞాని లేదా భక్తి ఆత్మలను కూడా చూశారు. వారిలో ఏమి చూశారు? ఒకవైపు అనేక ఆత్మలు తమ శరీర నిర్వహణార్ధం జీవన సాధనాల కోసం ఏదో ఒక యంత్రాల ద్వారా స్వయం నిమగ్నం అయి ఉన్నారు. దాంతోపాటు కొంతమంది ఆత్మలు వినాశనార్ధం నిమిత్తమైన యంత్రాలను ఇంకా ఉన్నతి చేయడంలో నిమగ్నమై ఉన్నారు. రెండవవైపు కొంత మంది గృహస్థీలు మరియు భక్తాత్మలు జంతర్‌మంతర్‌లా తమ భావన యొక్క ఫలం పొందేటందుకు

Created by Universal Document Converter

లేదా అల్పకాలిక ప్రత్యక్షప్రాప్తి పొందేటందుకు తమ తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. విశేషంగా భారతదేశం మరియు కొన్ని విదేశీ స్థానాల్లో సిద్ధి పొందాలనే కోరికతో దేవీలను విశేషంగా ఆహ్వానిస్తున్నారు. ఎక్కువమంది సిద్ధి వెనుక పడుతున్నారు. సిద్ధి పొందేటందుకు స్వయాన్ని సమర్పణ చేసుకునేటందుకు కూడా తయారవుతున్నారు. సిద్ధి యొక్క విధిలో ముఖ్యంగా రెండు విషయాలు చేస్తున్నారు. ఏ సిద్ధి కొరకైనా 1.ఏకాంతం 2. ఏకాగ్రత. ఈ రెండు విధుల ద్వారా సిద్ధిని పొందుతారు.

ఈరోజు బాప్‌దాదా సిద్ధి స్వరూప పిల్లలను ఎంచుకుంటున్నారు. వారి యొక్క స్మృతిచిహ్న చిత్రాల ద్వారా కూడా ఇప్పటి వరకు అనేకానేక మంది సిద్ధులను పొందుతున్నారు. సిద్ధులను ప్రాప్తింపచేసుకునే దృశ్యం చూసేదిగా ఉంది. ఎలాగైతే మీరు బాబా స్మృతి ద్వారా అతీంద్రియ సుఖం యొక్క అనుభవం చేసుకుంటారో అలాగే భక్తులు కూడా సిద్ధి ప్రాప్తింపచేసుకునే సమయంలో అల్పకాలిక సుఖం తక్కువగా ఏమీ అనుభవం చేసుకోవడం లేదు. ఇలా అంతా విహరించిన తరువాత సాకార స్వరూపంలో ఉన్న పిల్లలను చూశారు. భక్తులు ఏ దేవీల ద్వారా అయితే సిద్ధులను ప్రాప్తింపచేసుకుంటున్నారో ఆ దేవీలు స్వయం సిద్ధిని పొందాలనే సంకల్పం ఎప్పుడు పెట్టుకుంటారు. నడుస్తూ.. నడుస్తూ.. ఈ సంకల్పం తప్పకుండా ఉత్పన్నం అవుతుంది అది ఏమిటంటే శ్రమిస్తున్నా కానీ సిద్ధి ఎందుకు లభించడం లేదని. సమయం అనుసరించి సంపూర్ణ స్థితి యొక్క ప్రత్యక్షత ఎందుకు తక్కువగా ఉంది? బాబా కూడా ప్రశ్నిస్తున్నారు ఎందుకని? సిద్ధి స్వరూపంగా అయ్యేటందుకు ఏ ముఖ్య విషయాన్ని ధారణ చేయాలి? పాండవుల గురించి కల్పపూర్వపు మహిమ ఉంది కదా - ఎక్కడ బాణం వేస్తే అక్కడ సెకెనులో గంగ వచ్చిందని అనగా సెకెనులో అసంభవం కూడా సంభవం అయిపోయి ప్రత్యక్షఫల రూపంలో కనిపించాలి; దీనినే సిద్ధి అని అంటారు. ఇలా ఇప్పుడు అవ్వడం లేదు ఎందుకంటే ప్రత్యక్షఫలం యొక్క ప్రాప్తి కొరకు ప్రతి సెకెను మీ సంపూర్ణ సర్వశక్తి సంపన్న స్వరూపం యొక్క స్మృతి ప్రత్యక్షంగా సంకల్పం రూపంలో ఉండడం లేదు. నేను పురుషార్థిని సంపన్నం అయిపోతాను, అవ్వడం అయితే తప్పనిసరి, నెంబర్‌వారీగా అవుతారు, శ్రమించడం మనపని, అదైతే శక్తిని అనుసరించి చేస్తున్నాము. ఇలా ప్రతి సెకెను సంకల్ప రూపీ బీజం సర్వశక్తి సంపన్నంగా ఉండడం లేదు. అయిపోతాను అని సంకల్పం చేస్తున్నారు అంటే అది భవిష్య సంకల్పం. దృఢ నిశ్చయం లేదా ప్రత్యక్ష ఫలం యొక్క రసం యొక్క బలం నిండిన సంకల్పం లేని కారణంగా సిద్ధి కూడా ప్రత్యక్షంలో లభించడం లేదు. రెండు ఘడియల తరువాత, కొన్ని గంటల తరువాత లేదా కొన్ని రోజుల తరువాత ఇలా భవిష్యత్తులో ప్రాప్తిస్తుంది మరి దీనికి కారణం అర్థమైందా. మీ సంకల్ప రూపీ బీజం కారణంగా ప్రత్యక్ష సిద్ధి లభించడం లేదు. అనేక రకాలైన సాధారణ సంకల్పాలు ఉంటున్నాయి. సమయప్రమాణంగా అవుతాము, ఇప్పుడు అందరూ ఎక్కడ తయారైపోయారు.. ఇలాంటి సంకల్పాలు చేస్తున్నారు. ముందు నెంబరు వారే తయారవ్వలేదు, అంతిమంలో ఎనిమిదిమందే ఉంటారు, ఇలా భవిష్య జ్ఞానానికి సంబంధించి సాధారణ సంకల్పాలు చేస్తున్నారు. బీజాన్ని బలహీనం చేస్తున్నారు. భవిష్య సంకల్పం ఆ సమయంలో ఉపయోగించకూడదు. అయినప్పటికీ ఉపయోగించేస్తున్నారు దాని కారణంగా ప్రత్యక్షఫలం కూడా భవిష్య ఫల స్వరూపంలోకి పరివర్తన అయిపోతుంది. ప్రత్యక్షఫలం పొందేటందుకే సంకల్ప రూపీ బీజాన్ని దృఢ నిశ్చయం అనే నీటితో తడపాలి. ఇది అవ్వాల్సిందే, ఇది జరగాల్సిందే... అనే నీటితో శక్తిశాలిగా తయారుచేయండి


Created by Universal Document Converter

అప్పుడే ప్రత్యక్ష సిద్ధి స్వరూపంగా అయిపోతారు. మీ స్మృతిచిహ్న చిత్రాల ద్వారా సిద్ధిని ప్రాప్తింప చేసుకునేవారికి విశేషంగా రెండు విషయాల యొక్క విధి చెప్పబడింది. ఏకాంతవాసి మరియు ఏకాగ్రత. ఇదే విధిని కల్పపూర్వం వలే సాకారంలోకి తీసుకురండి. ఏకాగ్రత తక్కువగా ఉన్న కారణంగానే దృఢ నిశ్చయం కూడా తక్కువగా ఉంది. ఏకాంతవాసిగా తక్కువగా అవుతున్న కారణంగానే సాధారణ సంకల్పాలు బీజాన్ని బలహీనం చేసేస్తున్నాయి అందువలన ఈ విధి ద్వారా సిద్ధి స్వరూపంగా అవ్వండి. బాబా విహరించినప్పుడు ఎవరినైతే చూశారో వారు మీరే కదా! కనుక మీ స్మృతిచిహ్న రూపాన్ని ఇప్పుడు స్మృతి రూపంగా తయారు చేసుకోండి. పాండవుల స్మృతిచిహ్నం ద్వారా కూడా భక్తులు సిద్ధిని అడుగుతూ ఉంటారు.

ఈవిధంగా అనేకాత్మలకు సిద్ధిని ప్రాప్తింపచేసేవారికి, సర్వ సిద్ధి స్వరూప మాస్టర్ విధాత మరియు వరదాతలకు తమ యొక్క ప్రతి సంకల్పం ద్వారా అనేకుల యొక్క అనేక కోరికలను పూర్తి చేసేవారికి, సర్వ ప్రాప్తి స్వరూపులకు, సర్వ మహానాత్మలకు, విదేశీ ఆత్మల సహితంగా సర్వులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# ఫిర్యాదులను సమాప్తి చేసి సంపూర్ణంగా తయారయ్యేటందుకు ప్రేరణ ..... 1-10-75

అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊపేవారు, సర్వ సంబంధాల యొక్క అలౌకిక అనుభవాన్ని ఇచ్చేవారు, సర్వాత్మల హితకారి శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు - బాబా సమానంగా నిరాకారి, దేహం యొక్క స్మృతికి అతీతంగా, ఆత్మిక స్వరూపంలో స్థితులై, సాక్షి అయ్యి మీ యొక్క మరియు సర్వాత్మల యొక్క పాత్రను చూసే అభ్యాసం గట్టిగా అవుతూ ఉందా? సదా సాక్షి స్థితి స్మృతిలో ఉంటుందా? ఎప్పటి వరకు సాక్షి స్వరూపం యొక్క స్మృతి సదా ఉండదో అప్పటి వరకు బాప్‌దాదాని కూడా మీ తోడుగా తయారుచేసుకోలేరు. సాక్షి స్థితి అనేది బాబా తోడుని అనుభవం చేయిస్తుంది. స్వయాన్ని ఈశ్వరునికి స్నేహిగా భావిస్తున్నారు. అనగా మీ మనోమిత్రునిగా బాప్‌దాదాని చేసుకున్నారు కదా! మనస్సు యొక్క మనోభిరామునిగా బాబానే చేసుకున్నారు కదా! మనోభిరాముడైన బాబాతో తప్ప మరెవ్వరితోను మనస్సుని ఇచ్చిపుచ్చుకోవటం అనేది సంకల్పమాత్రంగా కూడా లేదు కదా! ఈవిధంగా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ సర్వసంబంధాల యొక్క సుఖాన్ని సర్వసంబంధాల ప్రీతి యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకున్నట్లయితే ఎక్కడా కూడా ఏ సంబంధంలోకి బుద్ధి వెళ్ళలేదు. ప్రతీ శ్వాస, ప్రతీ సంకల్పంలో సదా బాబా యొక్క సర్వసంబంధాలలోనే బుద్ధి నిమగ్నమై ఉండాలి. వ్యర్ధ సంకల్పాలు చాలా వస్తున్నాయి, బుద్ధి బాబా వైపు జోడించబడటం లేదు, వద్దనుకున్నా కానీ బుద్ధి యొక్క తగుల్పాటు అటుఇటు వెళ్ళిపోతుంది లేదా స్థూల ప్రవృత్తి యొక్క బాధ్యత బుద్ధిని ఏకాగ్రంకానివ్వటం లేదు అని కొంతమంది పిల్లలు ఫిర్యాదు చేస్తున్నారు. పాత ప్రపంచం యొక్క సంప్రదింపులు, వాతావరణం వృత్తిని చంచలంగా తయారుచేస్తున్నాయి. ఎంత తీవ్ర పురుషార్ధం చేయాలనుకుంటున్నామో అంత చేయలేకపోతున్నాం ఇలా రోజంతటిలో ఇలాంటి ఫిర్యాదులు బాప్‌దాదా దగ్గరకి చాలా వస్తున్నాయి. మాస్టర్ సర్వశక్తివంతులుగా పిలవబడుతూ కూడా తమ స్వభావ సంస్కారాలతో గట్టిగా

Created by Universal Document Converter

అయిపోతున్నారు. బాప్‌దాదాకి కూడా ఇలాంటి విషయాలు వినినప్పుడు మధురమైన నవ్వు వస్తుంది మరియు దయ కూడా వస్తుంది. మీ స్వభావ సంస్కారాలనే తొలగించుకోలేకపోతే మొత్తం విశ్వం నుండి తమోప్రదాన ఆసురీ సంస్కారాలను తొలగించేవారిగా ఏవిధంగా అవుతారు? తమ సంస్కారాలకి తామే వశం అయిపోయేవారు, స్వయం యొక్క సంస్కారాలతో స్వయమే అలజడి అయిపోతూ ఉంటే ఇతరుల అలజడులను ఏవిధంగా తొలగించగలరు? ఇలాంటి సంస్కారాల నుండి ముక్తి పొందే సరళమైన యుక్తి ఏమిటి? కర్మలోకి వచ్చే ముందు మొదట సంస్కారం అనేది సంకల్పంలో వస్తుంది. ఇలా చేస్తాను, ఇలా అవ్వాలి, వీరు ఏమనుకుంటున్నారో నాకు కూడా అన్నీ చేయటం తెలుసు... ఇలా ఈ రూపంలో సంకల్పాలలో సంస్కారం ఉత్పన్నమవుతుంది. ఈ సమయంలో సంస్కారం అనేది సంకల్పాల రూపంలో తన రూపాన్ని చూపిస్తుంది అని కూడా తెలుసు. కనుక సదా ఈ అలవాటు చేస్కోండి లేదా అభ్యాసం చేయండి అదేమిటంటే ప్రతీ సంకల్పాన్ని మొదట పరిశీలించుకోవాలి - ఈ సంకల్పం బాబా సమానంగా ఉందా? ఏవిధంగా అయితే కొంతమంది పెద్దవ్యక్తులు ఏదైనా తినే ముందు ఆ పదార్ధాన్ని పరిశీలన చేయించుకుంటారు. ప్రెసిడెంట్ లేదా ఎవరైనా విశేష వ్యక్తులు లేదా ఎవరైనా రాజులు ప్రతీ భోజనానికి ముందు పరిశీలన చేస్తారు ఆ తరువాత వారు స్వీకరిస్తారు, అలాగే వారికి ఎవరైనా ఏదైనా వస్తువు ఇవ్వాలన్నా కానీ పరిశీలిస్తారు దాంట్లో ఏవిధమైన అశుద్ధత కలవలేదు కదా! కల్తీ జరగలేదు కదా అని పరిశీలిస్తారు. కానీ ఆ గొప్ప వ్యక్తులు మీ ముందు ఎవరు? మీ రాజ్యంలో ఈ గొప్ప వ్యక్తులు పాదం కూడా పెట్టలేరు. ఇప్పుడు కూడా మీ పాదాలపై పడేవారు. కనుక మీరు రాజులకు కూడా రాజుగా అవుతున్నారు. మరియు సృష్టి అంతటిలో విశేషాత్మలుగా పిలవబడుతున్నారు. అలాంటి విశేష ఆత్మలైన మీ సంకల్ప రూపి బుద్ధి యొక్క భోజనం కొరకు కూడా పరిశీలన జరగాలి కదా! పరిశీలించకుండా స్వీకరిస్తున్నారు అందువలన మోసపోతున్నారు. కనుక ప్రతీ సంకల్పాన్ని మొదట పరిశీలించండి. బంగారాన్ని పరిశీలించే యంత్రం ఉంటుంది కదా! బంగారం ఎంత స్వచ్ఛమైనది, ఎంత కల్తీ ఉంది, అసలైన బంగారమా లేక నకిలీ బంగారమా అని పరిశీలిస్తారు. అదేవిధంగా ఈ సంకల్పం బాప్‌దాదా సమానంగా ఉందా లేక లేదా అని పరిశీలించుకోండి. ఈ ఆధారంతో పరిశీలించుకోండి, ఆ తర్వాత వాణి మరియు కర్మలోకి తీసుకురండి. ఆధారాన్ని మర్చిపోతున్నారు. అప్పుడే శూద్ర సంస్కారాలు లేదా విషము యొక్క కల్తీ అయిపోతుంది. ఎలాగైతే భోజనంలో విషం కలిసిపోతే అది మూర్ఛితులుగా చేసేస్తుందో అదేవిధంగా సంకల్ప రూపి ఆహారంలో లేదా భోజనంలో పాత శూద్రత్వం యొక్క విషం కలిసిపోతే బాబా యొక్క స్మృతి మరియు సమర్ధ స్వరూపం నుండి మూర్ఛితులు అయిపోతారు. స్వయాన్ని విశేషాత్మగా భావిస్తూ మిమ్మల్ని మీరే పరిశీలించుకోండి. అర్ధమైందా! విశేష ఆత్మను అనే గౌరవంలో ఉండండి అప్పుడు అలజడి అవ్వరు. మంచిది. సంస్కారాలను తొలగించుకునేటందుకు ఇదే యుక్తి. ఈ కార్యంలో సదా బిజీగా ఉంటే లేదా సదా పవిత్రహంస యొక్క స్థితిలో స్థితులైతే శుద్ధం లేదా అశుద్ధం; శూద్రత్వం లేదా బ్రాహ్మణత్వం వీటిని సహజంగానే పరిశీలించగలరు. మరియు బుద్ధి ఈ కార్యంలో బిజీగా ఉన్న కారణంగా వ్యర్ధ సంకల్పాలు అనే ఫిర్యాదు నుండి కూడా ముక్తులు అయిపోతారు. రెండవ విషయం - రోజంతటిలో బాబా నుండి సమయప్రమాణంగా సర్వసంబంధాల సుఖాన్ని పొందలేకపోతున్నారు. గోపగోపికలు మరియు పాండవుల గురించి చరిత్ర ఉంది. బాబా నుండి సర్వ సంబంధాల యొక్క సుఖాన్ని తీసుకోవాలి మరియు నిమగ్నమై


Created by Universal Document Converter

ఉండాలి. అనగా సర్వసంబంధాల ప్రేమలో లవలీనమై ఉండాలి. ఆ అనుభవం ఇప్పుడు చేసుకోలేదు. తండ్రి మరియు శిక్షకుడు... ఈ విశేష సంబంధాల యొక్క సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారు కానీ సర్వసంబంధాల సుఖాల యొక్క ప్రాప్తిని తక్కువగా అనుభవం చేసుకుంటున్నారు. అందువలన ఏ సంబంధం యొక్క సుఖాన్ని అనుభవం చేసుకోలేదో ఆ సంబంధం ద్వారా బుద్ధి యొక్క తగుల్పాటు వెళ్ళిపోతుంది. ఆ ఆత్మతో తగుల్పాటు బుద్ధి యొక్క సంలగ్నతలో విఘ్న రూపం అయిపోతుంది. కనుక రోజంతటిలో భిన్న భిన్న సంబంధాల యొక్క అనుభవం చేసుకోండి. ఒకవేళ ఈ సమయంలో బాబాతో సర్వ సంబంధాల యొక్క సుఖం పొందకపోతే సర్వ సుఖాల ప్రాప్తిలో, సర్వ సంబంధాల రసన పొందటంలో లోటు వచ్చేస్తుంది. ఈ సుఖాన్ని ఇప్పుడు పొందకపోతే ఎప్పుడు పొందుతారు? ఆత్మలతో సర్వ సంబంధాలను అయితే కల్పమంతా చేసుకుంటారు కానీ బాబాతో సర్వ సంబంధాల యొక్క అనుభవం ఇప్పుడు చేసుకోకపోతే మరెప్పుడు చేసుకోలేరు కనుక ఈ సర్వ సంబంధాల సుఖంలో రాత్రి పగలు మిమ్మల్ని మీరు బిజీ చేసుకోండి. ఈ సుఖంలో నిరంతరం ఉండటం ద్వారా ఇతర సర్వ సంబంధాలు నిస్సారంగా మరియు నీరసంగా అనుభవం అవుతాయి. అందువలన బుద్ధి ఒకే గమ్యం వైపు స్థితి అవ్వటం ద్వారా భ్రమించటం అనేది సమాప్తి అయిపోతుంది మరియు మీరు ఈ సుఖాల యొక్క ఊయలలో ఇలాంటి స్థితి తయారుచేసుకోవటం ద్వారా తీవ్రపురుషార్థిగా స్వతహాగా మరియు సహజంగా అయిపోతారు. ఫిర్యాదులు అన్నీ సమాప్తం అయిపోయి సంపూర్ణం అయిపోతారు. అర్థమైందా! మీ ఫిర్యాదులకి జవాబు. మంచిది.

**ఈవిధంగా సదా అతీంద్రియ సుఖాల యొక్క ఊయలలో ఊగేవారికి, సదా బాబాతో సర్వ సంబంధాలను నిలుపుకునేవారికి, సదా స్వయాన్ని సాక్షిగా మరియు బాబా తోడుగా భావించేవారికి, ఈశ్వరునికి స్నేహి అయిన వారికి, సదా అదృష్టవంతులకు, బాబా సమానమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

నిశ్చింతాచక్రవర్తిగా తయారు చేసేవారు, సర్వ సంతోష ఖజానాల తాళంచెవి ఇచ్చేవారు, శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

విధాత అయిన తండ్రి ద్వారా విధి మరియు విధానం తెలిసినవారిగా స్వయాన్ని భావిస్తున్నారా? విధి మరియు విధానం తెలిసినవారు ప్రతి సంకల్పం మరియు ప్రతి కర్మలో సిద్ధి స్వరూపంగా ఉంటారు. ఈవిధంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? సిద్ధి స్వరూపం అనగా నిశ్చింత చక్రవర్తి భవిష్య రాజ్యభాగ్యాన్ని ప్రాప్తింపచేసుకోవడానికి ముందు వర్తమాన సమయంలో కూడా నిశ్చింత చక్రవర్తులు. అనగా సంకల్పంలో కూడా చింత లేదా దు:ఖం యొక్క అల ఉండకూడదు. ఎందుకంటే దు:ఖధామం నుండి తొలగి ఇప్పుడు సంగమయుగంలో ఉన్నారు. ఇప్పుడు సంగమయుగి నిశ్చింతాచక్రవర్తిగా స్వయాన్ని భావిస్తున్నారా, నిశ్చింత చక్రవర్తి అనగా సంతోష ఖజానాలన్నింటికి యజమాని. సంతోషాల ఖజానా బ్రాహ్మణుల జన్మసిద్ధ అధికారం. ఈ అధికారం కారణంగానే ఈనాటి వరకు శ్రేష్ఠాత్మల యొక్క నామాలకు మరియు రూపాలకు సత్కారం జరుగుతూ ఉంది. మీరు ఎలాంటి నిశ్చింతా చక్రవర్తులంటే మీ పేరుతోనే అనేక ఆత్మల అల్పకాలిక దు:ఖం దూరం అయిపోతుంది. మీ చిత్రాలను చూసి చరిత్రను పాడుతున్నారు. దు:ఖీ ఆత్మ సంతోషాన్ని అనుభవం చేసుకోవడం మొదలుపెడుతుంది. ఈవిధంగా మీరు చైతన్య నిశ్చింతా చక్రవర్తియేనా? మీ ఖజానాలు ఏమిటో తెలుసా? ఖజానాలన్నింటినీ స్మృతిలో ఉంచుకుని సదా హర్షితంగా అనగా సదా ప్రకృతి మరియు పంచతత్వాల ఆకర్షణకు అతీతంగా ఉండాలి. ఇదే సంతోష ఖజానాతో సంపన్న స్వరూప ఆత్మ ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే అనుభవం చేసుకుంటున్నారా? ఖజానాల తాళంచెవి జాగ్రత్తగా ఉంచుకుంటున్నారు కదా, తాళం చెవిని పోగొట్టుకోవడం లేదు కదా? సమయానుసారంగా ఆత్మల యొక్క సూక్ష్మ పిలుపు వినబడుతుందా? లేదా స్వయంలోనే సదా బిజీగా ఉంటున్నారా? కల్పపూర్వపు మీ భక్తాత్మలు తమ తమ ఇష్ట దేవతలను ఆహ్వానిస్తున్నారు, రండి రండి.. అంటున్నారు. ప్రతి రోజు తమ పిలుపుల యొక్క పాటలతో అలంకరిస్తూ అనగా బాగా బాజాలు మ్రోగిస్తూ గట్టిగా పిలవడం ప్రారంభిస్తున్నారు. మిమ్మల్ని అందరినీ రాజీ చేసుకునేటందుకు అనేక సాధనలు అవలంబిస్తున్నారు. మరి చైతన్యంలో గుప్త రూపంలో వాటిని వింటూ చూస్తూ దయ రావడం లేదా? లేదా ఇప్పటి వరకు మీపై మీరు దయ చూపించుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారా? విశ్వకళ్యాణకారి, మహాదాని, వరదాని స్వరూపంలో స్థితులవ్వడం ద్వారానే దయ వస్తుంది. స్వయాన్ని జగన్మాతగా లేదా జగత్‌పిత యొక్క స్వరూపంలో అనుభవం చేసుకోవడం ద్వారానే దయ ఉత్పన్నం అవుతుంది. ఏ ఆత్మ

Created by Universal Document Converter

యొక్క దు:ఖాన్ని లేదా భ్రమించడాన్ని సహించలేరు. కానీ ఈ స్వరూపంలో చాలా తక్కువ సమయం ఉంటున్నారు. సమయాన్ని అనుసరించి సేవ యొక్క స్వరూపం బేహద్‌గా మరియు విశాలంగా ఉండాలి. బేహద్ స్వరూపం ఏది? ఇప్పుడు మీరు ఏదైతే చేస్తున్నారో దానిని బేహద్ అంటారా? బేహద్ మేళా జరిగింది ఇక ముందు అనగా గతంతో పోలిస్తే ఇప్పుడు బేహద్‌గా భావిస్తున్నారు కానీ అంతిమ బేహద్ స్వరూపం ఏమిటి? సమయం యొక్క వేగాన్ని అనుసరించి కేవలం సందేశం ఇచ్చే కార్యంలో కూడా ఇప్పటి వరకు ఎంత శాతం మందికి సందేశం ఇచ్చారు. సత్యయుగ ఆదిలోని 9లక్షల ప్రజలు మీ ముందు కనిపిస్తున్నారా ఆదిలోని ప్రజలకు కూడా కొన్ని విశేతలుంటాయి కదా. ఇలాంటి విశేషత సంపన్న ఆత్మలో సేవాకేంద్రాలు అన్నింటిలో కూడా కనిపిస్తున్నారా లేక వారు ఇప్పుడు కూడా పరదా లోపలన ఉన్నారా? 16వేల మాల కనిపిస్తుందా, టీచర్స్ 16వేల మాల తయారుచేసారా? పరదా తెరిచే తారీఖు ఏది? సమయప్రమాణంగా ఇప్పుడైతే అవ్వాల్సిందే కానీ ఇలా భావించి కూడా సోమరిగా అవ్వకూడదు. ఇప్పుడు బేహద్ ప్లాన్స్ తయారు చేయండి. బేహద్ ప్లాన్ అనగా ఏ ఆత్మలకైతే మీరు సేవ చేస్తున్నారో ఆ ఒక్కొక్క ఆత్మ అనేకులకు నిమిత్తం అయ్యేదిగా ఉండాలి. ఒక్కొక్క ఆత్మ బేహద్ ఆత్మల సేవ కోసం నిమిత్తమయ్యే విధంగా ఉండాలి. ఇప్పటి వరకు మీరు ఒక్కొక్క ఆత్మ కోసం సమయం ఇస్తున్నారు, ఇప్పుడు మీరు ఎలాంటి ఆత్మల సేవ చేయాలంటే ఆ ఆత్మయే అనేకుల సేవార్థం నిమిత్తం అవ్వాలి. వారి పేరు ద్వారా సేవ జరగాలి. ఏవిధంగా అయితే కొంతమంది ఆత్మలు తమ సంబంధ సంప్రదింపులు మరియు సేవ ఆధారంగా ప్రసిద్ధులుగా ఉంటారు. అనగా వారి గుణాలు మరియు కర్తవ్యం యొక్క ముద్ర అనేకులపై ముందు నుండి ఉంటుంది. ఇలాంటి వారిలో కేవలం ధనవంతులు అనే విషయం విషయమే కాదు. కేవలం పదవిలో ఉన్నవారు అన్న విషయం కూడా కాదు. వీరిలో కొంతమంది సాధారణమైన వారు కూడా ఉంటారు. కానీ వారి గుణాలు మరియు సేవ ఆధారంగా తమ తమ క్షేత్రాల్లో ప్రసిద్ధులుగా ఉంటారు. రాజకీయంలో కాని, ధార్మికంలో కాని వారు ప్రభావశాలిగా ఉంటారు. అలాంటి ఆత్మలను ఎంచుకోండి. వారు మీ తరపున అనేకమంది ఆత్మల సేవార్థం నిమిత్తమవుతూ ఉండాలి. ఇలాంటి క్వాలిటీ సేవ ఇప్పుడు మిగిలి ఉంది. ప్రసిద్ధమైన పేరు గలవారు రెండు రకాలు. ఒకరు పదవిలో ఉన్న కారణంగా, ఇంకొకరు వారి గుణాలు మరియు కర్తవ్యం ఆధారంగా. పదవి ఆధారంగా పేరున్న వారి ప్రభావం అల్పకాలికంగానే పడుతుంది. గుణాలు మరియు కర్తవ్యం ఆధారంగా పేరున్న ఆత్మల యొక్క ప్రభావం సదాకాలికంగా పడుతుంది. కనుక ఆత్మిక సేవార్థం నిమత్తమయ్యేటందుకు ఇలాంటి ప్రసిద్ధ ఆత్మలను వెలికి తీయండి అప్పుడు కొంచెం సమయంలో బేహద్ సేవ చేయగలరు. దీనినే విహంగ మార్గం అని అంటారు. అంటే ఒకరి ద్వారానే అనేకులకు బాణం తగులుతుంది. ఇలాంటి ఆత్మలు రావడం ద్వారా అనేక ఆత్మలు స్వతహాగానే వస్తారు. ఇప్పుడు ఇలాంటి సేవ కోసం రూపురేఖ తయారు చేయండి. ఇలాంటి సేవకు నిమిత్తమయ్యే ఆత్మలు మీ వలె ఈశ్వరీయ విద్యార్థులుగా ప్రతి రోజూ వచ్చేవారిగా ఉండరు, వారి సంబంధం, సంప్రదింపులు సమీపంగా మరియు స్నేహయుక్తంగా ఉంటాయి. ఇలాంటి ఆత్మలకు విశాలబుద్ధి గలవారిగా అయ్యి వారి కోరికననుసరించి వారి ప్రాప్తి యొక్క ఆధారాన్ని తెలుసుకుని వారి అనుభవం ద్వారా అనేకుల సేవకు నిమిత్తంగా చేయవలసి ఉంటుంది.


Created by Universal Document Converter

# ఇప్పుడు దృఢ సంకల్పం అనే అగ్నితో రావణున్ని కాల్పండి ..... 4-10-75


అకాలమూర్తి ఆత్మలకు ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క వరదానం ఇచ్చే బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఫరిస్తాల సభలో కూర్చుని ఉన్న ఫరిస్తాగా స్వయాన్ని భావిస్తున్నారా? ఫరిస్తా అనగా వారి యొక్క సర్వ సంబంధాలు లేదా సర్వ బంధాలు ఒకనితోనే ఉంటాయి. ఒకనితోనే సర్వబంధాలు మరియు సదా ఏకీరస స్థితిలో స్థితులై ఉంటారు. ఒక్కొక్క సెకెను, ఒక్కొక్క మాట ఒకని సంలగ్నతలోనే మరియు ఒకరి సేవ కొరకే ఉంటాయి. నడుస్తూ - తిరుగుతూ, చూస్తూ - మాట్లాడుతూ మరియు కర్మ చేస్తూ కూడా వ్యక్త భావానికి అతీతంగా అవ్యక్తంగా అనగా ఈ వ్యక్త దేహరూపీ భూమి యొక్క స్మృతి నుండి బుద్ధి రూపీ పాదం సదా అతీతంగా ఉంటుంది. ఏవిధంగా అయితే తండ్రి ఈశ్వరీయ సేవార్ధం లేదా పిల్లల్ని వెంట తీసుకువెళ్ళే సేవార్ధం లేదా స్వచ్ఛమైన భక్తులకు చాలాకాలం యొక్క భక్తికి ఫలాన్నిచ్చే కార్యార్ధం అతీతుడు మరియు నిరాకారుడైనప్పటికీ అల్పకాలికంగా ఆధారం తీసుకుంటున్నారు లేదా అవతరిస్తున్నారు. అదేవిధంగా ఫరిస్తా అనగా అతీతము మరియు అతిప్రియం. బాబా సమానంగా స్వయాన్ని, అవతరిత ఆత్మగా భావిస్తున్నారా? అనగా కేవలం ఈశ్వరీయ సేవార్ధమే ఈ సాకార బ్రాహ్మణ జీవితం లభించింది. ధర్మస్థాపకులు, ధర్మస్థాపన అనే పాత్ర అభినయించడానికి వచ్చారు. అందువలనే వారి పేరే - శక్తి అవతారం. కేవలం ధర్మ స్థాపనా కార్యం తప్ప మరే ఇతర కార్యం బ్రాహ్మణులైన మీరు అనగా అవతరిత ఆత్మలైన మీరు చేయకూడదు. సదా ఇదే స్మృతిలో ఇదే కార్యంలో ఉపస్థితులై ఉండేవారినే ఫరిస్తా అని అంటారు. ఫరిస్తా అనగా డబల్‌లైట్ రూపం. ఒకటి లైట్ అనగా సదా జ్యోతి స్వరూపం. రెండు లైట్ అనగా పాత కర్మల ఖాతా యొక్క భారం నుండి అతీతం అనగా తేలికతనం. ఈవిధంగా డబల్‌లైట్ స్వరూపంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఈ బ్రాహ్మణ జీవితం కేవలం ఈశ్వరీయ కార్యార్ధం మరే ఇతర కార్యార్ధం కాదు. శ్రీమతం లేకుండా ఆత్మల మతం అనుసారంగా లేదా స్వయం యొక్క మన్మతం అనుసారంగా ఏదీ ఎక్కడా ఉపయోగించకూడదు. ఈ బ్రాహ్మణ జీవితం కూడా బాబా ద్వారా ఈశ్వరీయ సేవ కోసం లభించిన తాకట్టు. తాకట్టు వస్తువుని నాది అనుకోవడం లేదు కదా సంకల్పం ద్వారా కూడా ఈ బ్రాహ్మణ జీవితం యొక్క ఒక్క శ్వాస అయినా కానీ ఇతర కార్యార్ధం ఉపయోగించకూడదు. అందువలనే భక్తిలో శ్వాసశ్వాసలో స్మరణ అనే స్మృతిచిహ్నం నడుస్తూ వస్తూంది. మీరు నిరంతర ఫరిస్తాలా లేక అల్పకాలిక ఫరిస్తాలా? భక్తిలో కూడా ఒక నియమం ఉంది - దానం ఇచ్చిన వస్తువును లేదా అర్పించిన వస్తువుని ఇతర ఏ కార్యార్ధం ఉపయోగించకూడదు. మరైతే మీరందరూ బ్రాహ్మణ జీవితంలో బాప్‌దాదాతో మొట్టమొదటగా ఏమి ప్రతిజ్ఞ చేశారు. గుర్తుందా? లేక మరిచిపోయారా? బాబా ముందు మొట్టమొదట చేసిన ప్రతిజ్ఞ ఏమిటంటే తనువు, మనసు, ధనం అన్ని నీ ముందు సమర్పణ చేస్తున్నాం. సర్వ సమర్పణ చేశారు. సర్వం అనగా సంకల్పం, శ్వాస, మాట, కర్మ, సంబంధం, సర్వ వ్యక్తి వైభవాలు, స్వభావ సంస్కారాలు, వృత్తి, దృష్టి మరియు స్మృతి... అన్నింటినీ అర్పించారు; దీనినే సమర్పణ అని అంటారు. సమర్పణ కన్నా ఉన్నతమైన మరియు శక్తివంతమైన మాట స్వయాన్ని సర్వస్వత్యాగిగా చెప్పుకుంటున్నారు. అందరూ సర్వస్వ త్యాగులేనా లేక కేవలం త్యాగులా? సర్వస్వ త్యాగి అనగా ఏదైతే త్యాగం చేశారో సంబంధం, సంప్రదింపులు, భావ స్వభావాలు మరియు సంస్కారాలు


Created by Universal Document Converter

వీటన్నింటిని 63 జన్మలుగా మిగిలిపోయిన కర్మలఖాతా యొక్క అంశాన్ని కూడా వంశ సహితంగా త్యాగం చేశారు. అందువలన సర్వస్వ త్యాగం అని అంటారు. ఇలాంటి సర్వస్వ త్యాగులు, మీ యొక్క పాత కర్మలఖాతా అంతటిని వంశ సహితంగా సమాప్తం అయిపోయింది. ఇలాంటి సర్వస్వ త్యాగి అయిన వారు నా యొక్క పాత స్వభావ సంస్కారం ఇలాంటిది అని సంకల్పం కూడా చేయలేరు. పాత కర్మలఖాతా ఇప్పటి వరకు కూడా అప్పుడప్పుడు ఆకర్షిస్తూ ఉందా? కర్మబంధన యొక్క భారం, కర్మ సంబంధం యొక్క భారం ఎవరైనా వ్యక్తి లేదా వైభవం ఆధారం యొక్క భారం ఆత్మనైన నన్ను తనవైపుకు ఆకర్షితం చేస్తుందా? ఇలాంటి సంకల్పాలు లేదా మాటలు సర్వస్వత్యాగులు అనరు. సర్వస్వ త్యాగి అయిన వారు సర్వ బంధనాల నుండి ముక్తులుగా, సర్వ భారాల నుండి ముక్తులుగా ప్రతి సంకల్పంలో భాగ్యం తయారు చేసుకునేవారిగా, పదమాపద భాగ్యశాలిగా ఉంటారు. ఇలాంటి వారి ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన స్వతహాగానే అవుతుంది ఇలాంటి సర్వస్వ త్యాగియే కదా. ఈ మాట యొక్క అర్ధ స్వరూపంలో స్థితి అయ్యి ఉన్నారు కదా! చెప్పేవారు కాదు, చేసేవారు మరియు అనేకులతో చేయించేవారు కదా! కష్టం అనిపించడం లేదు కదా! కష్టం అనిపిస్తుందేమో అనే ప్రశ్న రాకూడదు. ఎందుకంటే బ్రాహ్మణ జీవితం యొక్క ధర్మం మరియు కర్మ కూడా ఇదే . జీవితం యొక్క నిజ కర్మ ఏదైతే ఉంటుందో అది ఎప్పుడూ కష్టం అనిపించదు. స్వయాన్ని అవతరిత ఆత్మగా లేదా శక్తి అవతారంగా భావించరో అప్పుడు కష్టం అనిపిస్తుంది. నేను అవతరిత ఆత్మను సదా ఇది స్మృతిలో ఉంచుకోండి. ధర్మస్థాపన చేసే కార్యార్థం ధర్మాత్మను. ధర్మము అనగా ప్రతి సంకల్పం స్వతహాగానే ధర్మార్థం ఉంటుంది అర్ధమైందా! ఇలాంటి వారిని ఫరిస్తా అని అంటారు. ఏం చేయను, ఎలా చేయను, అవటం లేదు, రావడం లేదు మరియు వద్దనుకున్నా కానీ అయిపోతుంది, ఎప్పుడు ఇలాంటి మాటలు మాట్లాడకండి. ఇలా ఎవరంటారు? ఫరిస్తాలు అంటారా, సర్వస్వత్యాగులు అంటారా? మాస్టర్ సర్వశక్తివంతులు మరి మాట్లాడేది ఈ మాటలు. రెండింటినీ బేరీజు వేసుకోండి. మాస్టర్ సర్వశక్తివంతులు ఈ మాటలు మాట్లాడగలరా? అనేకులను బంధనముక్తులుగా చేసే ఆత్మ ఇలాంటి మాటలు మాట్లాడగలదా? బంధనముక్త ఆత్మల యొక్క మాటలేనా ఇవి. మీరందరూ బంధనముక్త ఆత్మలు కదా? కనుక ఈరోజు నుండి ఇలాంటి సంకల్పాలు మరియు మాటలను సదాకాలికంగా సమాప్తం చేయండి. దృఢసంకల్పం అనే అగ్నితో ఈ బలహీనతలు అనే రావణున్ని కాల్చండి అనగా దసరా జరుపుకోండి. పంచవికారాల యొక్క వంశాన్ని కూడా మరియు పంచతత్వాల యొక్క అనేక రకాల ఆకర్షణలు కూడా మొత్తంగా ఈ పది విషయాలపై విజయిగా అవ్వండి. అనగా విజయదశమి జరుపుకోండి. మంచిది.

**ఈవిధంగా విజయదశమి జరుపుకునే విజయీరత్నాలకు, ఎవరి మస్తకంలో విజయం యొక్క అవినాశి తిలకం పెట్టబడి ఉందో వారికి, ఇలాంటి అవినాశి తిలకధారులకు, సదా అకాల సింహాసనాధికారి, అకాలమూర్తి, సర్వాత్మలను బంధనాల నుండి ముక్తులను చేసేవారికి యోగయుక్తులకు, స్నేహయుక్తులకు, యుక్తియుక్తులకు, సర్వ శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# మహారథీ పిల్లల యొక్క అలౌకిక మిలనం ..... 7-10-75

**కర్మబంధనాల నుండి ముక్తి చేయించేవారు, విశ్వసేవలో తత్పరులైన నిరాకార, జనన మరణ రహిత అమరనాథ్ శివబాబా మహారథీ పిల్లల సమ్ముఖంలో మాట్లాడుతున్నారు -**

మహారథీ మరియు మిగతా పిల్లలందరూ అమృతవేళ ఏదైతే ఆత్మిక సంభాషణ చేస్తారో, మహారథీగా ఆత్మిక సంభాషణ మరియు మిలన సంభాషణ ఇతరాత్మల యొక్క మిలనం మరియు ఆత్మిక సంభాషణలో ఏమి తేడా ఉంటుంది? ఆత్మ పరమాత్మలో లీనం అయిపోతుంది అనే మహిమ ఉంది. ఈ మాట ఏ రకంగా పొరపాటు ఎందుకంటే ఒకమాటను మధ్యలోనుండి తీసేసారు. కేవలం లీనము అని అనకూడదు లవలీనం అని అనాలి. ఒకటి లీనం అవ్వడం, రెండు ప్రేమలో లీనం అవ్వడం. ఎవరైనా కానీ అతి స్నేహంతో కలుసుకునేటప్పుడు ఆ సమయంలో ఆ స్నేహ మిలనంలో ఏ మాటలు వస్తాయి? ఒకరిలో ఒకరు లీనం అయిపోయినట్లు లేదా ఇద్దరూ కలిసి ఒకటైనట్లు అనిపిస్తుంది. అదేవిధంగా స్నేహం యొక్క మాటలను వారు ఈ రూపంలో తీసుకున్నారు. ఒకరిలో ఒకరు లీనం అయిపోయి ఒకటి అయిపోయారని ఏదైతే మహిమ ఉందో అది మహారథీల మిలనానికి సంబంధించింది. బాబాలో లీనం అయిపోయారు అనగా బాబా స్వరూపంగా అయిపోయారు. ఇలాంటి శక్తిశాలి అనుభవం మహారథీలకు ఎక్కువగా అవుతుంటుంది. ఇక మిగతావారు దీని గురించి ఆకర్షించబడుతుంటారు. స్నేహాన్ని శక్తిని తీసుకునేటందుకు ప్రయత్నిస్తారు కానీ యుద్ధం చేస్తూ చేస్తూ సమయాన్ని సమాప్తం చేసుకుంటారు. కానీ మహారథీలు కూర్చోగానే లీనం అయిపోతారు వారి ప్రేమ ఎంత శక్తివంతమైనదంటే బాబాని స్వయంలో లీనం చేసేసుకుంటారు. తండ్రి మరియు పిల్లలు సమాన స్వరూపం యొక్క స్థితిలో ఉంటారు. తండ్రి ఎలాగైతే నిరాకారుడో పిల్లలు కూడా ఆవిధంగానే ఉంటారు తండ్రి యొక్క గుణాలు ఏవైతే ఉన్నాయో మహారథీ పిల్లల యొక్క గుణాలు కూడా తండ్రి సమానంగా ఉంటాయి. అంటే మాస్టర్ అయిపోయారు కదా? కనుక మహారథీ పిల్లల యొక్క మిలనం ఏవిధంగా ఉంటుందంటే లవలీనం అయిపోతారు. బాబాలో లీనం అయిపోతారు లీనం అయిపోవడం అనగా సమాన స్వరూపాన్ని అనుభవం చేసుకోవడం, ఆ సమయంలో తండ్రి మరియు మహారథీ పిల్లల యొక్క స్వరూపం మరియు గుణాల్లో తేడా అనుభవం అవ్వదు. సాకారంలో ఉంటూ కూడా నిరాకారి స్వరూపం యొక్క ప్రేమలో లీనం అయిపోయి ఉంటారు. స్వరూపం కూడా బాబా సమానంగా అయిపోతుంది అనగా మీ నిరాకారి స్వరూపాన్ని ప్రత్యక్షంగా స్మృతిలో ఉంచుకోవాలి. ఎప్పుడైతే స్వరూపం బాబా సమానంగా ఉంటుందో గుణాలు కూడా బాబా సమానంగా ఉంటాయి, కనుక మహారథీల మిలనం ఎలా ఉంటుందంటే బాబాలో లీనం అయిపోతారు ఎలా అయితే నది సాగరంలో కలిసిపోయి సాగర స్వరూపంగా అయిపోతుందో అలాగే బాబా యొక్క సర్వ గుణాలను స్వయంలో అనుభవం చేసుకుంటారు. సాకారంలో బ్రహ్మాబాబాకు ఎలాంటి అనుభవం ఉందో మహారథీలకు కూడా అలాగే ఉంటుంది. అలాగే అనుభవం అవుతుంది కదా? ఇదే సాగరంలో లీనం అవ్వడం అనగా స్వయం యొక్క సంపూర్ణ స్థితిని అనుభవం చేసుకోవడం, ఈ అనుభవం ఇప్పుడు మరింతగా చేసుకోవాలి, ప్రతి సంకల్పంతో వరదాని దృష్టితో వరదాని, దృష్టి ద్వారా అద్భుతం చేసేవారు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క సమీపతను చూస్తున్నారు. సమీపం అనగా లీనం అయిపోవడం. అమృతవేళ


Created by Universal Document Converter

సమయం విశేషమైనది. ఇలాంటి శక్తిశాలి అనుభవం చేసుకునేటందుకు ఈ అనుభవం యొక్క ప్రభావం రోజంతా ఉంటుంది. అతి ప్రియమైన వస్తువు మనసులో సదా నిండి ఉంటుంది కదా. అదేవిధంగా అమృతవేళ మహారథీలు ఇలాంటి మిలనం చేసుకుంటారు. ఎవరెవరు ఎంతెంత సమీపం బాప్‌దాదా కూడా పరిశీలన చేస్తున్నారు. దర్శనం చేయించేటందుకు మందిరంలో పరదాలు తొలగిస్తారు కదా అమృతవేళ కూడా అలాంటి దృశ్యమే ఉంటుంది. ప్రతి బిడ్డ అమృతవేళ బాబాని కలుసుకునేటందుకు ఫస్ట్ నెంబర్‌లో మిలనం చేసుకునేటందుకు పరుగుపెట్టడంలో తత్పరులై ఉంటున్నారు. బాబా చెకుముకి రాయిలాంటి వారు కనుక స్వతహాగానే ఎవరైతే స్వయం స్వచ్ఛంగా ఉంటారో వారే సమీపంగా వస్తారు. బాహ్య రీతిలో ఎవరు ఎంత ప్రయత్నం చేసినా కానీ చెకుముకి రాయివైపు ఆకర్షింపబడేవారు స్వచ్ఛమైన ఆత్మలే ఉంటారు. ఆ దృశ్యం చాలా మజాగా ఉంటుంది. సాక్షిగా అయి ఈ దృశ్యం చూస్తే చాలా మజా వస్తుంది. పిల్లలకు సంకల్పం వస్తుంటుంది బాబా వతనంలో ఏమి చేస్తుంటారని, బ్రహ్మాబాబా సాకార రూపం కంటే కూడా అవ్యక్త రూపంలో ఇప్పుడు రేయింబవళ్ళు సేవలో మరింత సహయోగి అయ్యే పాత్ర అభినయిస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు బాబా సమానంగా జనన మరణాలతో అతీతులు, కర్మబంధన ముక్తులు, కర్మాతీతులు, సిద్ధి స్వరూపులు. ఈ స్థితిలో ప్రతి సంకల్పంతో సిద్ధి ప్రాప్తిస్తుంది. ఏ సంకల్పం చేస్తే అదే సత్యం అందువలన  నలువైపులా సంకల్ప సిద్ధి రూపంలో సహయోగిగా ఉండాలి. మాట కంటే సంకల్పం యొక్క వేగం తీవ్రంగా ఉంటుంది. సాకారం కంటే ఆకారీ వేగం తీవ్రంగా ఉంటుంది. సంకల్పంతో సేవా పాత్ర.. అది కూడా సత్య సంకల్పం, శుద్ధ సంకల్పం. మీరు ఎక్కువగా వాచా ద్వారా సేవ చేస్తున్నారు. మనసు ద్వారా కూడా చేస్తున్నారు కానీ ఎక్కువగా వాచా ద్వారా చేస్తున్నారు. కానీ బ్రహ్మాబాబా ఇప్పుడు సత్య సంకల్పం ద్వారా సేవ చేస్తున్నారు. కనుక దాని యొక్క వేగం తీవ్రంగా ఉంటుంది కదా? ఇప్పుడు సేవ యొక్క పాత్రయే నడుస్తుంది. సేవాబంధన నుండి అయితే ముక్తులు కాలేరు., కర్మ బంధన నుండి మాత్రమే ముక్తులయ్యారు. మంచిది.

# సర్వ అధికారులు మరియు బేహద్ వైరాగ్యం కలవారు

## రాజఋషిలు ..... 7-10-75

సదా విజయీగా తయారు చేసేవారు, సర్వ అధికారాలు ప్రాప్తింపచేసేవారు, ఆత్మిక సేన యొక్క సర్వోన్నత సైన్యాధిపతి, నిరాకార శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా ఏ సభను చూస్తున్నారు? ఇది రాజఋషిల సభ. స్వయాన్ని సదా రాజఋషిగా భావించి నడుస్తున్నారా? ఒకవైపు రాజు, రెండవవైపు ఋషి, ఇద్దరి లక్షణాలు వేర్వేరు. ఒకటి భాగ్యం, మరొకటి త్యాగం. ఒకరు సర్వాధికారి మరియు మరొకరు ఋషి అనగా బేహద్ వైరాగి. సర్వాధికారి మరియు బేహద్ వైరాగి. ఒకరు సర్వులకు ప్రియం మరియు ఇంకొకరు సర్వులకు అతీతం. ఇద్దరి లక్షణాలు మాట మరియు కర్మలో సదా వెనువెంట కనిపించాలి. వర్తమానంలో స్వరాజ్యం అనగా స్వయం యొక్క సర్వ కర్మేంద్రియాలపై రాజు, దీనినే స్వరాజ్యం అని అంటారు. ఇలాంటి వారు భవిష్యత్తులో డబల్ రాజ్యాధికారులు. డబల్ రాజ్యం యొక్క నషా సదా ఉంటుందా? రాజ్యం యొక్క నషా ఎంతగా ఉంటుందో అంతగానే బేహద్ వైరాగ్యం అనగా


Created by Universal Document Converter

ఋషి రూపం సదా స్మృతిలో ఉంటుందా? రెండింటి సమానత ఉందా లేక ఒక స్వరూపం గుర్తుంటుంది మరొకటి మర్చిపోతున్నారా? ఈ పాత దేహం మరియు దైహిక ప్రపంచం నుండి బేహద్ వైరాగి అయిపోయారా? లేక ఇప్పటికి ఈ పాత దేహం మరియు ప్రపంచం తనవైపుకు ఆకర్షిస్తున్నాయా? ఇదంతా స్మశానం వలె అనుభవం అవుతుందా? అందరూ మూర్ఛితులైన ఆత్మలుగా కనిపిస్తున్నారా లేక కేవలం అనటం వరకే ఉన్నారా? వీరందరూ చనిపోయారు అనగా ఇది స్మశానం ఎప్పటి వరకు ఇలా అనుభవం అవ్వదో అప్పటి వరకు బేహద్ వైరాగిగా అవ్వలేరు. ఈనాటి ప్రపంచంలో కూడా హద్దులోని వైరాగులు అడవుల్లోకి లేదా శ్మశానాల్లోకి వెళ్ళిపోతారు. అందువలనే శ్మశాన వైరాగ్యం అనే మహిమ ఉంది. ఎప్పటి వరకు ఈ ప్రపంచం ఒక శ్మశానంలా అనుభవం అవ్వదో అప్పటి వరకు సదాకాలిక బేహద్ వైరాగ్యం యొక్క అనుభవం ఏవిధంగా అవుతుంది?

నేను ఋషిగా అయ్యానా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. ఇలాంటి నిశ్చయబుద్ధి అయిన వారు, వైరాగ్యంతో పాటు అధికారం యొక్క సంతోషంలో కూడా ఉంటారు. కనుక రాజఋషిగా తయారయ్యేటందుకు రాజ్యం యొక్క నషా ఎంతగా ఉంటుందో అంతగానే బేహద్ వైరాగ్యం యొక్క దృశ్యాలు రెండూ కూడా వెనువెంట అనుభవం అవుతాయి. ఈ ప్రపంచం శ్మశానం వలె ఎంతగా అనుభవం అవుతుందో అంతగా ఫరిస్తాల ప్రపంచం ఎదురుగా కనిపిస్తుంది. త్యాగంతో పాటు భాగ్యం కూడా స్పష్టంగా ఎదురుగా కనిపిస్తుంది. సంపూర్ణ రాజ ఋషి స్థితి అనగా నషా మరియు గమ్యం రెండూ స్పష్టంగా ఉంటాయి. గమ్యం అనగా సంపూర్ణ స్థితి. ఈవిధంగా నషాలో ఉండేవారి ఎదురుగా గమ్యం ఎంత సమీపంగా ఉంటుందంటే స్థూల నేత్రాలతో ఎదురుగా ఉన్న స్థూల వస్తువును స్పష్టంగా చూసినంత సమీపంగా ఉంటుంది. వస్తువు ఎదురుగా కనిపిస్తున్నప్పుడు ఆ వస్తువు ఉందా లేదా లేక ఎలా ఉంది అనే ప్రశ్నలు రావు. అదేవిధంగా సంపూర్ణ స్థితి అనే గమ్యం ఎదురుగా కనిపిస్తున్న కారణంగా నేను సంపూర్ణంగా అవుతాను లేక అవ్వను లేదా సంపూర్ణ స్థితిని అని దేనినంటారు? ఇలాంటి ప్రశ్నలు సమాప్తం అయిపోతాయి. సంపూర్ణ స్థితి యొక్క గుర్తులన్నీ స్వయంలో స్పష్టంగా కనిపిస్తాయి. సంపూర్ణ స్థితికి గుర్తులేమిటో తెలుసా? లేదా అనుభవం చేసుకుంటున్నారా? సంపూర్ణ స్థితికి మొదటి గుర్తు పాత ప్రపంచం యొక్క ఏ వ్యక్తితో లేదా వైభవంతో సంకల్పమాత్రంగా లేదా స్వప్నమాత్రంగా కూడా తగుల్పాటు ఉండదు. సదా స్వయాన్ని కలియుగీ ప్రపంచం నుండి అతీతంగా సంగమయుగిగా భావిస్తారు. సృష్టి మొత్తంలోని అసురీ ఆత్మలను కళ్యాణ దృష్టితో మరియు దయా దృష్టితో చూస్తారు. సదా స్వయాన్ని బాబా సమానంగా విశ్వ సేవాధారిగా అనుభవం చేసుకుంటారు. ప్రతి పరిస్థితిలో లేదా పరీక్షలో సదా స్వయాన్ని విజయీగా అనుభవం చేసుకుంటారు. విజయం నా జన్మసిద్ధ అధికారం. ఇలా అధికారీ స్వరూపంగా భావించి ప్రతి కర్మ చేస్తారు. సదా త్రిమూర్తి సింహాసనాధికారిగా అనుభవం చేసుకుంటారు. త్రికాలదర్శి స్థితి యొక్క స్మృతి స్వరూపంగా అయిన కారణంగా ప్రతి కర్మ యొక్క మూడు కాలాలను తెలుసుకుని ప్రతి కర్మ శ్రేష్ఠ కర్మగా చేస్తారు లేదా సుకర్మిగా అవుతారు. వికర్మల యొక్క ఖాతా సమాప్తి అయినట్లుగా అనుభవం చేసుకుంటారు. ప్రతి కార్యం, ప్రతి సంకల్పం సిద్ధించవలసిందే అన్నట్లుగా సదా అనుభవం చేసుకుంటారు. పాత స్వభావ సంస్కారాల నుండి అతీతంగా అనుభవం చేసుకుంటారు. సదా సాక్షి స్థితి అనే ఆసనంపై స్వయం స్థితి అయి ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. ఇవే సంపూర్ణ


Created by Universal Document Converter

స్థితికి గుర్తులు మరియు ఇదే మీ గమ్యం కూడా. ఇలాంటి వారిని రాజఋషి అని అంటారు. ఇలాంటి రాజఋషిగా తయారయ్యారా? రాజఋషి అనే బిరుదు అయితే లభించింది కదా! బిరుదు ఏదైతే ఉందో ప్రత్యక్షంలో కూడా అదే ఉంది కదా? బ్రాహ్మణులు అనగా చెప్పటం మరియు చేయటం, ఆలోచించడం మరియు మాట్లాడడం, వినటం మరియు స్వరూపంలోకి తీసుకురావడం అన్నీ సమానంగా ఉంటాయి. మరైతే అందరూ బ్రాహ్మణులే కదా? ఒక్క సెకనులో స్వయాన్ని ఎక్కడ ఏ స్థితిలో స్థితులు చేసుకోవాలో ఆవిధంగా స్థితులు చేసుకోగలుగుతున్నారు కదా? ఈవిధంగా ఎవరెడీగా (సంసిద్ధంగా) తయారయ్యారా? అశరీరి అభ్యాసం ఎంత సహజంగా అనుభవం అవుతుందంటే శరీరంలోకి రావడం అతి సహజంగా మరియు స్వతహాగా ఎలా అనిపిస్తుందో అలా. ఆత్మిక సైన్యం కదా? సైన్యం అనగా ప్రతి సమయం ప్రతి ఆజ్ఞను సెకనులో అమలులోకి తీసుకువచ్చేవారు. అశరీరి భవ! అని ఇప్పుడిప్పుడే ఆజ్ఞ లభించగానే సంసిద్ధులేనా లేక సంసిద్ధులుగా అవ్వాల్సి వస్తుందా? ఒకవేళ సైన్యం సంసిద్ధులు అవ్వడంలో సమయం పడితే విజయం లభిస్తుందా? కనుక ఈవిధంగా సదా ఎవరెడీగా ఉండే అభ్యాసం చేయండి. మంచిది.

**ఈవిధంగా సదా సర్వ అధికారాల యొక్క నషాలో ఉండేవారికి, సంగమయుగి శ్రేష్ట బ్రాహ్మణులకు, స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం యొక్క నషాలో ఉండేవారికి, శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# మాస్టర్ జ్ఞాన స్వరూపులుగా అయ్యేటందుకు ప్రేరణ ..... 8-10-75

విశ్వమనే బేహద్ డ్రామాలో ముఖ్యమైన లేదా విశేషమైన పాత్రధారిగా తయారుచేసే మరియు అజ్ఞానాంధకారాన్ని తొలగించే జ్ఞాన సూర్యుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని బాప్‌దాదాకి అలంకరణగా, బ్రాహ్మణ కులానికి అలంకరణగా, విశ్వానికి అలంకరణగా, మీ యొక్క ఇంటికి అలంకరణగా భావిస్తున్నారా? బాబా తన పిల్లల్ని శిరోకిరీటాలుగా, కంఠహారాలుగా భావిస్తారు. అందువలన మీరు బాప్‌దాదాకి అలంకరణయే కదా! మీ ఇల్లు అనగా పరంధామం లేదా శాంతిధామంలో కూడా అందరూ మెరుస్తున్న సితారలవలె ఆత్మలుగా ఉంటారు వారి మధ్యలో మీరు విశేషంగా మెరుస్తూ ఆ ఇంటికే అలంకారంగా ఉంటారు. అదేవిధంగా సాకార సృష్టి అనగా విశ్వమనే నాటకంలో హీరో పాత్రధారులు. అనగా విశేష పాత్రాభినయించే విశేషాత్మలు. అంటే విశ్వానికి కూడా అలంకరణే కదా మీరు. ఈవిధంగా మిమ్మల్ని మీరు శ్రేష్ట అలంకారంగా భావిస్తూ నడుస్తున్నారా? ఈరోజు బాప్‌దాదా తన అలంకారాలను చూస్తున్నారు. ఏమి చూశారు అందరినీ మెరుస్తున్న మణుల రూపంలో చూశారు. అందరి రూపం మెరుస్తున్న మణియే కానీ తప్పకుండా నెంబర్‌వారీగానే ఉంటారు. మూడు అలంకారాల్లో మణులను చూశారు. మొదటి అలంకారం శిరోకిరీటంలో మస్తకం మధ్యలో మెరుస్నున్న మణులను చూశారు. అందరి రూపం మెరుస్తున్న మణియే మూడు రకాల మణులలో తమ తమ విశేషతలను చూశారు. మొదటి నెంబర్ యొక్క మణులు అనగా కిరీటంలో

Created by Universal Document Converter

మెరిసేటటువంటి మణుల యొక్క విశేషత ఏమిటంటే ఈ మణులన్నీ బాబా సమానంగా మాస్టర్ జ్ఞాన సూర్యులుగా మెరుస్తూ ఉన్నారు. సూర్య కిరణాలు విశ్వాన్ని ప్రకాశమయం చేస్తాయి, నలువైపులా అంధకారాన్ని దూరం చేస్తాయి. అదేవిధంగా మాస్టర్ జ్ఞానసూర్య స్వరూప మణులు తమ యొక్క సర్వశక్తుల రూపీ కిరణాలను నలువైపులా వెదజల్లుతున్నట్లుగా చూశారు. ప్రతి ఒక్కరి యొక్క ప్రతి శక్తిరూపీ కిరణాలు బేహద్‌గా విశ్వం వరకు చేరుకుంటున్నాయి హద్దు వరకు కాదు, ఒకరి వరకు కాదు, కొద్దిమంది ఆత్మల వరకు కాదు కానీ విశ్వం వరకు వ్యాపిస్తున్నాయి. దీంతో పాటు మీరు బాబా సమానంగా సర్వ గుణాలలో మాస్టర్ సాగరులు. దీనికి గుర్తుగా ప్రతి మణిలో సర్వ రంగులు ఇమిడి ఉంటాయి. ఒక మణిలో సర్వ రంగుల మెరుపు ఉంది ఇటువంటి మాస్టర్ గుణసాగరులు తమ సర్వ రంగుల యొక్క మెరుపుతో మెరుస్తూ ఉండేటటువంటి మణులు కిరీటానికే శ్రేష్ఠ శోభ. కిరీటంలో మస్తకం మధ్యలో ఇమిడి ఉన్నటువంటి ఆ మణులు బాప్‌దాదా యొక్క విశేష అలంకార రూపంలో కనిపించారు. ఈ విశేష మణులు మస్తకం మధ్యలో ఇమిడి ఉండడంలో కూడా రహస్యం ఉంది. ఈ విశేష మణులు సదా సాకార రూపంలో మస్తకం మధ్యలో మెరుస్తున్న మణి అనగా ఆత్మ స్వరూపంలో సదా స్థితి అయి ఉంటారు. సాకార సృష్టిలో ఉంటూ కూడా బుద్ధి సదా బాబా స్మృతిలో ఇంటి స్మృతిలో రాజధాని స్మృతిలో మరియు ఈశ్వరీయ సేవ యొక్క స్మృతిలో ఇమిడి ఉంటుంది అందువలన వీరి యొక్క స్థానం కూడా వీరి ఉన్నత స్థితికి గుర్తుగా మస్తకం మధ్యలో అతికించబడినట్లుగా కనిపించారు మరియు ఇలాంటి ఆత్మలు సదా ఉన్నత స్మృతిలో ఉన్నత దృష్టి, ఉన్నత వృత్తి మరియు ఉన్నత ప్రవృత్తిలో ఉంటారు. అందువలనే వీరికి ఉన్నతమైన స్థానం అనగా శిరోకిరీటంలో ప్రాప్తించింది. అన్నింటికంటే ఉన్నతమైన అలంకారం కిరీటం ఉన్నత స్థితికి గుర్తు కిరీటం మరియు యజమాని స్థితికి కూడా గుర్తు కిరీటం మరియు సర్వ ప్రాప్తులకు గుర్తు అధికారి స్థితికి గుర్తు ఇలాంటి మస్తకమణులు లేదా కిరీటంలో అలంకరించబడిన మణుల యొక్క విశేషత విన్నారు కదా! ఇలాంటి విశేష మణులు చాలా కొద్దిమంది కనిపించారు, వీరు మొదటి నెంబర్ మణులు మరియు మొదటి నెంబర్ అలంకారం.

ఇప్పుడు రెండవ అలంకారం - బాప్‌దాదా యొక్క కంఠహారంలోని మణులు. వీరి యొక్క విశేషత ఏమిటి మరియు ఆధారం ఏమిటి? వీరు కూడా తమ తమ మెరుపులను నలువైపులా వ్యాపిస్తూ ఉన్నారు కానీ తేడా ఏమిటి? మొదటి నెంబర్ యొక్క మణుల యొక్క శక్తి కిరణాలు నలువైపులా సమానంగా వ్యాపించబడి ఉన్నాయి కానీ కంఠహారంలోని మణుల యొక్క కిరణాలు అన్నీ సమానంగా లేవు. కొన్ని చిన్నవి కొన్ని పెద్దవి. కొన్ని కిరణాలు బేహద్ వరకు కొన్ని హద్దు వరకు ఉండిపోయాయి. అనగా బాబాకి సమీపంగా ఉన్నారు కానీ బాబా సమానంగా లేరు. సర్వ గుణాల రంగులో రంగరించబడి ఉన్నారు కానీ సర్వ రంగులు స్పష్టంగా లేవు. స్నేహం మరియు సహయోగం ఆధారంగా బాప్‌దాదాకు బలిహారం అయ్యారు అందువలన కంఠహారం అయ్యారు. ఇలాంటి ఆత్మలు సదా కంఠం ద్వారా అనగా నోటి మాట ద్వారా బాబా యొక్క మహిమ చేసి బాబా పరిచయాన్ని ఇచ్చి బాబాకి సమీపంగా తీసుకువస్తారు అనగా వాచా సబ్జెక్టులో పూర్తిగా పాస్ అవుతారు కానీ మనస్సు యొక్క సబ్జెక్టులో పూర్తి పాస్ అవ్వరు. సదా స్మృతిస్వరూపంగా ఉండరు కానీ సదా స్మృతి ఇప్పించే స్వరూపంగా ఉంటారు దీని ఆధారంగా బాబాకి సమీపంగా బాబా కంఠహారంగా అవుతారు. వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. హారంలో ఎక్కువ మణులుంటాయి కదా! కంఠహారంలోని మణులు కిరీటంలోని మణుల కంటే చాలా ఎక్కువ ఉన్నాయి.

Created by Universal Document Converter

ఇక మూడవ అలంకారం - చేతి గాజులు. వీరి యొక్క విశేషత మరియు ఆధారం ఏమిటి? చేతులు సహయోగానికి లేదా సహాయకారి అయిన దానికి గుర్తుగా మహిమ చేయబడతాయి. చేతులకు హారం లేదా గాజులు రెండూ ఒకటే. గాజులను చేతిహారంగా చెబుతారు కదా మరి వీరి విశేషత ఏమి చూశారు? వీరి కిరణాల యొక్క మెరుపు బేహద్ వరకు లేదు హద్దులోనే ఉంది. సర్వ గుణాలనే రంగులు కూడా లేవు, కానీ కొన్ని కొన్ని గుణాల రూపీ రంగులు మెరుస్తూ కనిపిస్తూ ఉన్నాయి. వీరి విశేషత ఏమిటంటే ప్రతి సేవా కార్యంలో సదా సహయోగిగా ఉంటారు. అనగా కర్మణా సబ్జెక్టులో ఫుల్ పాస్ అవుతారు. సేవార్థం తనువు, మనసు, ధనంతో సదా ఎవరెడీగా ఉంటారు. బాబాపై స్నేహం అనే బాహువుల్లో సదా ఇమిడి ఉంటారు మరియు బాప్‌దాదా యొక్క హస్తాన్ని సదా తమపై ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. సదా వెంట ఉండేవారిగా కాదు కానీ తమపై చేయి ఉన్నట్లుగా అనుభవం చేసుకునేవారిగా ఉంటారు. వీరి యొక్క సంఖ్య కూడా ఎక్కువే వీరు సహయోగి ఆత్మలు వారు సమాన ఆత్మలు మరియు రెండవ నెంబరు సమీప ఆత్మలు మూడు రకాల అలంకారాల గురించి అర్థమైందా? ఇలా ఈరోజు పిల్లలందరినీ మూడు రకాలైన అలంకారాలుగా చూశారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు చూసుకోండి నేనెవరు? ఈరోజు యొక్క సమాచారం ఇది. సూక్ష్మవతనం యొక్క సమాచారం వినాలని ఆసక్తి ఉంటుంది కదా. మంచిది.

**ఈవిధమైనటువంటి నెంబర్‌వారీ సర్వ అలంకారాల యొక్క మణులకు, సదా బాప్‌దాదా యొక్క స్మృతిలో ఉండే సమర్థ ఆత్మలకు మరియు సదా సర్వుల పట్ల శుభ చింతకులకుగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# స్వయం సంతుష్టమయ్యే మరియు ఇతరులను సంతుష్టం చేసే విధి ..... 8-10-75

సర్వులను సంతుష్టం చేసేవారు, శక్తిశాలి స్థితిలో స్థితులు చేసేవారు, అసురీ సంస్కారాలను తొలగించే శివబాబా సంగమయుగీ పిల్లలతో మాట్లాడుతున్నారు -

మీకు మీ యొక్క సంగమయుగీ మరియు భవిష్య స్వరూపం స్పష్టంగా కనిపిస్తుందా? భవిష్యత్తు స్పష్టంగా కనిపించడం ద్వారా పురుషార్థం కూడా సరిగ్గా ఉంటుంది. అంతిమ స్వరూపం మహాకాళి అనగా అసురీ సంస్కారాలను సమాప్తం చేసేవారు అందువలన మీరు సదా స్మృతిలో ఉంచుకోవాలి - నేను మహాకాళి స్వరూపాన్ని కనుక మీలో ఇప్పుడు ఏ అసురీ సంస్కారం ఉండకూడదు నిమిత్త ఆత్మలైన మీకు సదా ఈ ధ్యాస ఉండాలి నేను తీవ్ర పురుషార్థం చేయాలని, తీవ్ర పురుషార్థానికి సూక్తి ఏమిటి? (నేను ఏదైతే కర్మ చేస్తానో నన్ను చూసి ఇతరులు కూడా చేస్తారు) ఇదైతే మధ్యమ పురుషార్థం యొక్క సూక్తి. తీవ్ర పురుషార్థానికి సూక్తి ఏమిటంటే - నేను ఎలాంటి సంకల్పం చేస్తానో నా సంకల్పం ద్వారా అలాంటి వాతావరణమే తయారవుతుంది. సంకల్పం ఆధారంగా వాతావరణం ఉంటుంది మరియు వాతావరణం ఆధారంగా పురుషార్థం ఉంటుంది. మీరు ఏదైతే సంకల్పం చేస్తారో దానిని అందరూ అనుసరిస్తారు. కర్మ అనేది స్థూల విషయం కానీ



Created by Universal Document Converter

సంకల్పంపై కూడా ధ్యాస ఉండాలి సంకల్పాన్ని తేలికైన విషయంగా భావించకూడదు ఎందుకంటే సంకల్పమే బీజం. సంకల్పమనే బీజం బలహీనంగా ఉంటే ఎప్పుడూ కూడా శక్తిశాలి స్థితి అనుభవం అవ్వదు. ఒక్క సంకల్పం వ్యర్థంగా అవ్వడం కూడా పొరపాటే. వాచాలో పొరపాటు ఎలాగైతే తెలుస్తుందో అదేవిధంగా వ్యర్థ సంకల్పం యొక్క పొరపాటు కూడా అనుభవం అవ్వాలి. ఎప్పుడైతే ఇలాంటి పరిశీలన చేసుకుంటారో అప్పుడే మీరు ముందుకు వెళ్ళగలరు. లేకపోతే నిమిత్తంగా అయ్యే అవకాశం ఏదైతే లభించిందో దాని లాభాన్ని పొందలేరు. ఇప్పుడు గుహ్యమైన పురుషార్థం కావాలి. స్థూల పురుషార్థం చేసే సమయం సమాప్తం అయిపోయింది కర్మ మరియు మాటలో పొరపాట్లు జరగడం ఇది బాల్య స్థితి ఇప్పుడు వానప్రస్థీ పురుషార్థం చేయాలి ఇప్పుడు కూడా బాల్య స్థితి యొక్క పురుషార్థం చేస్తున్నట్లయితే బాగ్యం అనే లాటరీని పోగొట్టుకుంటారు. ఒక్కొక్కసారి హర్షితంగా, ఒక్కొక్కసారి ఉదాసీనంగా, ఒకసారి తీవ్ర పురుషార్థం మరియు ఒకసారి మధ్యమ పురుషార్థం ఇవి విశేష ఆత్మ యొక్క గుర్తులు కావు, సాధారణ ఆత్మ యొక్క గుర్తులు. ఇప్పుడు మీ అందరిలో విశేషమైన అతీత స్థితి ఉండాలి. మీ శక్తివంతమైన స్మృతి ద్వారా బలహీన ఆత్మల స్థితిని కూడా శక్తిశాలిగా తయారుచేయాలి. సంతుష్టం అవ్వని కారణంగా సేవ ఆగి ఉంది. ఇప్పుడు ఈ సూక్తిని గుర్తుంచుకోండి - సంతుష్టంగా ఉండాలి కూడా మరియు అందరినీ సంతుష్టం చేయాలి కూడా. అర్థమైందా! మంచిది.

# విజయీగా అయ్యేటందుకు ముఖ్య ధారణలు - 11-10-75

కొన్ని గ్రూపులను కలుసుకున్న సందర్భంలో బాప్‌దాదా వారిని ప్రశ్నించినటువంటి ప్రశ్నలు మరియు వారిచ్చినటువంటి సమాధానాల యొక్క సారాంశం ఇక్కడ రాయబడి ఉంది -

ప్రశ్న: విజయీగా అయ్యేటందుకు ఏ ముఖ్య ధారణ అవసరం?

జవాబు: విజయీగా అయ్యేటందుకు అలర్ట్‌గా ఉండే అవసరం ఉంది. ఒకటి అలర్ట్‌గా ఉండడం రెండు సోమరిగా ఉండడం. ఎవరైతే అలర్ట్‌గా ఉంటారో వారెప్పుడూ మాయతో మోసపోరు, సదా విజయీగా ఉంటారు.

ప్రశ్న: 108 మాలలోకి మరియు 16వేల మాలలోకి వచ్చేవారి చిహ్నాలు లేదా గుర్తులు ఏమిటి?

జవాబు: ఎవరైతే ఇక్కడ సదా విజయీగా ఉంటారో వారే విజయీ మాలలోకి వస్తారు అందువలనే వైజయంతీ మాల అనే పేరు ఉంది. ఎవరైతే అప్పుడప్పుడు విజయం పొందుతారో వారు 16వేల మాలలోకి వస్తారు

ప్రశ్న: ఏ లక్ష్యం పెట్టుకోవడం ద్వారా సదా విజయీగా అవ్వగలరు?

జవాబు: మేము ఇప్పటి విజయులం కాదు, కల్పకల్పము అనేకసార్లు విజయీ ఆత్మలం. ఏ విషయమైతే అనేకసార్లు చేస్తామో ఆ స్వభావ సంస్కారం స్వతహాగానే తయారైపోతుంది. ఈనాటి ప్రపంచంలో ఏదైతే చేయకూడదో అది చేసేస్తున్నారు అది నా సంస్కారం అయిపోయిందంటున్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా అనేకసార్లు విజయీ అయ్యాము అనేటటువంటి స్మృతి విజయీ సంస్కారాన్ని తయారుచేస్తుంది.


Created by Universal Document Converter

ప్రశ్న: వ్యర్ధాన్ని సమర్ధంగా తయారుచేసే తీవ్ర కర్మాగారం ఏది?

జవాబు: ఏ కర్మాగారమైనా, యంత్రమైనా శక్తివంతంగా ఉంటే పని త్వరగా జరిగిపోతుంది, అదేవిధంగా ఇక్కడ కూడా వ్యర్ధ సంకల్పాలను సమర్ధంగా చేసుకునేటందుకు బుద్ధిరూపీ యంత్రం శక్తివంతంగా ఉండాలి. బుద్ధి ఎప్పుడు శక్తివంతంగా ఉంటుందంటే బుద్ధి యొక్క సంబంధం సర్వశక్తివంతునితో ఉన్నప్పుడు ఇక్కడ సంబంధం తెగిపోవడం లేదు కానీ వదులు అవుతుంది. కనుక ఇప్పుడు లూజ్‌గా కూడా ఉండకూడదు. అప్పుడు వ్యర్ధాన్ని సమర్ధంగా తయారుచేసుకోగలరు.

**రెండవ గ్రూప్‌తో సంభాషిస్తూ..**

ప్రశ్న: బ్రాహ్మణ జీవితం యొక్క ముఖ్య కర్తవ్యం ఏమిటి?

జవాబు: బాబా స్మృతిలో సదా స్మృతిస్వరూపులై ఉండడం, ఎలాగైతే చెరకు చెక్కర రూపంలో ఉంటుందో అలాగే ఎలాంటి స్మృతి స్వరూపంగా అవ్వాలంటే స్మృతి మీ నుండి వేరుకాకూడదు. ఒకవేళ బాబా స్మృతిని వదిలేస్తే ఏమి మిగిలింది? ఆత్మ శరీరం నుండి వెళ్ళిపోతే దానిని శవం అని అంటారు కదా, అదేవిధంగా బ్రాహ్మణ జీవితం నుండి స్మృతి తొలగిపోతే బ్రాహ్మణ జీవితం ఏమైంది? కనుక స్మృతి స్వరూపంగా అవ్వాలి, బ్రాహ్మణ జీవితం యొక్క కర్తవ్యమే స్మృతి స్వరూపంగా అవ్వడం.

**మూడవ గ్రూపుతో సంభాషిస్తూ...**

ప్రశ్న: ఢిల్లీ యమునా నది ఒడ్డున ఉంది, యమునా నది ఒడ్డు యొక్క మహిమ ఏమిటి?

జవాబు: ఎలాగైతే ఇప్పుడు సాకార రూపంలో యమునా నది ఒడ్డున నివసిస్తున్నారో అదేవిధంగా బుద్ధియోగం ద్వారా స్వయాన్ని ఈ దేహం మరియు దేహం యొక్క పాతప్రపంచం యొక్క స్మృతి నుండి అతీతంగా అనుభవం చేసుకోండి. సంగమయుగి అనగా కలియుగి ప్రపంచం నుండి దూరం అవ్వడం. దూరం అవ్వడం అనగా అతీతం అవ్వడం, పాత ప్రపంచం నుండి అతీతం అయిపోయారా ఇప్పుడు కూడా దానితో ప్రేమ ఉందా?

ప్రశ్న: దసరాకి అందరూ రావణుని యొక్క దహన సంస్కారాలు చేస్తారు, కాని ఇప్పుడు మీరేం చేయాలి?

జవాబు: స్వయంలో ఏవైతే రావణ సంస్కారాలు ఉన్నాయో ఆ రావణ సంస్కారాల యొక్క సంస్కారం చేయాలి, అనగా రావణ సంస్కారాలకు సదాకాలికంగా సెలవు ఇచ్చి లాభాన్ని పొందాలి. ఎముకలను లేదా బూడిదను మూటగట్టుకుని తీసుకువెళ్ళకూడదు. బూడిద అనగా సంకల్ప రూపంలో కూడా రావణ సంస్కారాలు తీసుకువెళ్ళకూడదు.

**కొంతమంది ముఖ్యమైన అక్కయ్యలతో సంభాషిస్తూ..**

ప్రతి సమయం మిమ్మల్ని మీరు నిమిత్తమైనవారిగా భావిస్తున్నారా? ఎవరైతే స్వయాన్ని నిమిత్తమైనవారిగా భావిస్తారో వారిలో ముఖ్యంగా ఏ విశేషత ఉంటుందంటే ఎంత మహానతయో అంత నమ్రత ఉంటుంది. రెండింటి యొక్క సమానత ఉంటుంది. అప్పుడే నిమిత్తంగా అయిన కార్యంలో సఫలతామూర్తిగా కాగలుగుతారు. ఎక్కడైతే నమ్రతకు బదులు మహానత ఎక్కువగా లేదా మహానతకు బదులు నమ్రత ఎక్కువగా ఉంటే కూడా సఫలతామూర్తిగా అవ్వలేరు. సఫలతామూర్తిగా అయ్యేటందుకు రెండు విషయాలు సమానంగా ఉండాలి. టీచర్ అనగా స్వయాన్ని సదా బాబా సమానంగా విశ్వసేవాధారిగా భావించి నడిచేవారు. విశ్వసేవాధారులే విశ్వకళ్యాణ కార్యం చేయగలరు. టీచర్స్‌కి సదా ఇది స్మృతి ఉండాలి. టీచర్స్ స్వయానికి స్వయం టీచర్‌గా


Created by Universal Document Converter

భావించకూడదు. టీచర్ యొక్క నషా ఉంటే ఆత్మిక నషా ఉండదు. ఈ నషా కూడా దేహాభిమానం అందువలన సదా ఆత్మిక నషాలో ఉండాలి నేను విశ్వకళ్యాణకారి బాబాకు సహయోగి విశ్వకళ్యాణకారి ఆత్మను, స్వయం సంపన్నంగా ఉన్నప్పుడే కళ్యాణం చేయగలరు. స్వయం సంపన్నంగా లేనప్పుడు విశ్వకళ్యాణం చేయలేరు. సదా బేహద్ దృష్టి పెట్టుకోవాలి, బేహద్ సేవార్ధం బేహద్ నషా ఉంటే బేహద్ రాజ్యాన్ని ప్రాప్తింపచేసుకోగలరు. సఫల టీచర్ అనగా సదా హర్షితంగా ఉండాలి మరియు సర్వులను హర్షితముఖీగా తయారుచేయాలి, సఫలతా మూర్తి యొక్క గుర్తులు అర్ధమైందా? టీచర్స్ సఫలతామూర్తులుగా అవ్వాల్సిందే. బాబా మరియు సేవ తప్ప మరే విషయం స్మృతిలో ఉండకూడదు ఇలాంటి స్మృతిలో ఉండే టీచర్ సదా సమర్ధంగా ఉండగలరు, బలహీనంగా ఉండరు. ఇలాంటి టీచరేనా, స్వయాన్ని ఇలాంటి సమర్ధులుగా భావిస్తున్నారా? సమర్ధ టీచరే సఫలతామూర్తిగా ఉండగలరు, ఇలాగే ఉన్నారు కదా? బలహీన మాటలు మాట్లాడడం టీచర్స్‌కి శోభించదు, సంస్కారాలకు వశీభూతం అవ్వలేదు కదా, సంస్కారాలను మీ వశంలో ఉంచుకునేవారేనా, ఫిర్యాదులు చేసే టీచర్స్ కాదు కదా, టీచర్స్ అనేకుల యొక్క ఫిర్యాదులను సమాప్తం చేసేవారిగా ఉండాలి, కనుక మీరు ఫిర్యాదులు చేసేవారిగా ఉండకూడదు కదా, టీచర్స్‌కి అవకాశాలు చాలా లభిస్తాయి, ఫిర్యాదులు సమాప్తం అయిపోతే సంపూర్ణం అయిపోయినట్లే. ఇక ఏమి కావాలి? మంచిది.

మహారథీ పిల్లలను చూస్తూ బాప్‌దాదా అన్నారు -

ఈరోజుల్లో ఈ పాత ప్రపంచంలో విశేషంగా ఏమి నడుస్తుంది? ఈరోజుల్లో విశేషంగా మీ యొక్క ఆహ్వానం నడుస్తోంది, మరి మీరు ఆ ఆహ్వానానికి బదులిస్తున్నారా, భక్తులు ఏమి కోరుకుంటున్నారు? భక్తుల కోరిక ఏమిటంటే దేవీలు చైతన్యరూపంలో ప్రత్యక్షం అవ్వాలని. జడచిత్రాలలో కూడా చైతన్య శక్తులను ఆహ్వానం చేస్తున్నారు. చైతన్య రూపంలో వరదాని అయి వరదానం ఇవ్వాలని పిలుస్తున్నారు. మరైతే భక్తుల యొక్క ఈ కోరిక ఎప్పుడు పూర్తవుతుంది? ఇప్పుడు భక్తి కూడా చాలా ఎక్కువగా నలువైపులా కనిపిస్తూ ఉంది దాంట్లో కూడా ప్రత్యక్షంగా బాబా గుప్తంగా ఉన్నారు మరియు శక్తులు ప్రత్యక్షరూపంలో ఉన్నారు. మొదట్లో భక్తిలో కూడా బాబాని ఎక్కువగా పిలిచేవారు ఓ భగవంతుడా! అని పిలిచేవారు. కానీ ఇప్పుడు ఎక్కువమంది భగవతీ రూపంలో పూజ చేస్తున్నారు. భక్తుల యొక్క భావన పూర్తి చేయడంలో శక్తులే నిమిత్తం అవుతారు, అందువలన శక్తులనే ఎక్కువగా ఆహ్వానిస్తున్నారు కనుక ఇప్పుడు శక్తులలో దయాసంస్కారం ప్రత్యక్షం అవ్వాలి ఇప్పుడు అందరిలో దయాసంస్కారం ప్రత్యక్షంగా లేదు, గుప్తంగా ఉంది. బాబా ఏవిధంగా అయితే నలువైపులా తిరుగుతూ ఉంటారో అదేవిధంగా మీరు కూడా నలువైపులా తిరుగుతూ భక్తులను చూస్తున్నారా? ఎప్పుడైనా విహారానికి వెళ్ళారా? వారి పిలుపు మీకు వినిపిస్తుందా, మరైతే దయ రావడం లేదా? బాబాతో పాటు శక్తులు కూడా పాత్రను అభినయించాలి. అంత:వాహక శరీరం ద్వారా చుట్టూ తిరుగుతుంటారని శక్తుల గురించి మహిమ ఉంది, అదేవిధంగా బాబా కూడా అవ్యక్తరూపంలో చుట్టూ తిరుగుతూ ఉంటారు.



Created by Universal Document Converter

అంత:వాహక శరీరం అనగా అవ్యక్త ఫరిస్తా రూపంలో విహరించాలి. ఇలా అభ్యాసం ఉండాలి మరియు ఇది కూడా అనుభవం అవ్వాలి. విజ్ఞాన యంత్రమైన దుర్భిణీ ద్వారా దూరదృశ్యాలను దగ్గరగా చూస్తున్నారు, అదేవిధంగా స్మృతి అనే నేత్రం ద్వారా మీ ఫరిస్తా స్థితి ద్వారా దూరదృశ్యాన్ని కూడా సాకార నేత్రాల ద్వారా ఏదైనా దృశ్యాన్ని చూసినంత సహజంగా అనుభవం చేసుకోవాలి, పూర్తి స్పష్టంగా కనిపించాలి అనగా అనుభవం అవ్వాలి. విజ్ఞానమంతటికి ఆధారం కరెంట్. కరెంట్ ఆధారంగానే విజ్ఞానం యొక్క మెరుపు కనిపిస్తుంది. ఆ కరెంట్‌యే శక్తి అదేవిధంగా శాంతి శక్తికి ఆధారం - దివ్యదృష్టి. దీని ద్వారా శాంతిశక్తి యొక్క చాలా అద్భుతమైన అనుభవాలు చేసుకోగలరు. ఎలాగైతే స్థూల సాధనాల ద్వారా విహరిస్తారో అలాగే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎక్కడ కావాలంటే అక్కడ అనుభవం చేసుకోగలుగుతారు. కేవలం మీకు అనుభవం అవ్వడం కాదు కానీ ఎక్కడికి మీరు చేరుకుంటారో వారికి కూడా అనుభవం అవుతుంది. ఈరోజు ప్రత్యక్షంగా వారిని కలిసాము అని. సఫలతామూర్తుల యొక్క సిద్ధి ఇదే. మామూలు ఆత్మలకు కూడా సిద్ధి ప్రాప్తిస్తుంది ఒకే సమయంలో అనేక స్థానాల్లో తమ రూపాన్ని ప్రత్యక్షం చేయగలరు, అనుభవం చేయించగలరు కానీ వారిది అల్పకాలిక సిద్ధి, ఇది జ్ఞానయుక్తమైన సిద్ధి ఇలాంటి అనుభవాలు కూడా చాలా అవుతాయి, మున్ముందు కొన్ని కొత్త విషయాలు కూడా జరుగుతాయి, ఎలాగైతే ఆదిలో ఇంటిలో కూర్చుని ఉండగానే బ్రహ్మబాబా రూపం సాక్షాత్కారం అయ్యేది, నిజంగా ఎవరో మాట్లాడుతున్నట్లు, సూచన ఇస్తున్నట్లు కనిపించేది, అదేవిధంగా అంతిమంలో కూడా నిమిత్తమైన శక్తిసేనల ద్వారా ఇలాంటి అనుభవాలు అవుతాయి. మహారథీలందరి సంకల్పం ఏమిటంటే ఇప్పుడు ఏదో కొత్తది జరగాలని, కనుక ఇలాంటి కొత్త అద్భుతాలు ఇప్పుడు జరుగుతాయి, కానీ దీని కొరకు ఒకటి చాలా తేలికతనం కావాలి, బుద్ధిపై ఏ రకమైన బరువు ఉండకూడదు మరియు రెండు - దినచర్య అంతా బాబా సమానంగా ఉండాలి అప్పుడు బ్రహ్మబాబా సమానంగా ఆది నుండి అంతిమం వరకు దృశ్యాలను అనుభవం చేసుకోగలుగుతారు. అర్థమైందా! ఇప్పుడు మహారథీలు ఏమి చేయాలో!! కేవలం యోగం కాదు, సేవారూపాన్ని పరివర్తన చేయాలి, మహారథీల యొక్క యోగం లేదా స్మృతి ఇప్పుడు కేవలం స్వయం పట్ల కాదు, సేవ పట్ల ఉండాలి అప్పుడే మహాదాని మరియు మహాజ్ఞాని అని పిలువబడతారు. మంచిది.

సమయం యొక్క సమాప్తికి గుర్తు ఏమిటి? సంఘటన అంతటి యొక్క మాట ఒకటే - మేము విజయులము, విజయం మా జన్మ సిద్ధ అధికారం లేదా విజయం మా కంఠహారం ఇదే మాట ఉంటుంది. ఈవిధంగా ప్రత్యక్షంగా అనుభవం అవుతుంది, కేవలం చెప్పటం వరకు కాదు ఈ నషా సదా ఉండాలి, ఎదురుగా కనిపిస్తూ ఉండాలి. విజయం అనే గమ్యం కనిపిస్తుంది కదా? మంచిది.

# సంగమయుగంలో తోడు నిలుపుకోవడమే కల్పమంతటికి ఆధారం అవుతుంది ..... 13-10-75

క్రొత్త ప్రపంచాన్ని సాక్షాత్కారింపచేసేవారు, విశ్వపరివర్తకులు అయిన శివబాబా మాట్లాడుతున్నారు -

మీ క్రొత్త ప్రపంచంలో కృష్ణునితో పాటు ఊయల ఎవరు ఊగుతారు, ఊగడంలో మజా ఉంటుంది, ఊపే వారి పాత్ర అయితే వేరుగా ఉంటుంది, ఎవరైతే ఇక్కడ తమ జీవితంలో అనగా జీవితం యొక్క ఆది నుండి అంతిమం వరకు బాబాతో పాటు ఉన్నారో, అంటే బుద్ధియోగంతో తోడుగా ఉన్నారో; సాకార రూపంలో తోడుగా ఉండడం అనేది అదృష్టమే కాని, సాకార తోడుతో పాటు బుద్ధి యొక్క తోడు కూడా సదా ఉన్నట్లయితే జీవితం యొక్క ఆది నుండి అంతిమం వరకు తోడు పెట్టుకున్నట్లయితే వారే అక్కడ కూడా ప్రతి జీవితం యొక్క భిన్న భిన్న ఆయుష్షులలో పాత్ర ఉంటుంది. అంటే బాల్యంలో కూడా తోడుగా ఉంటారు, చదువులో కూడా తోడుగా ఉంటారు, ఆడుకోవడంలో కూడా మరియు తిరిగి రాజ్యం చేయడంలో కూడా తోడుగా ఉంటారు. ఇక్కడ సదా తోడుగా ఉండేవారే అక్కడ కూడా సదా తోడుగా ఉంటారు. మొదటి ఆత్మకు ఎంత నషా, సంతోషం ఉంటుందో ఆ ఆత్మతో పాటు ఉండే ఆత్మలకు కూడా అంతే నషా సంతోషం ఉంటుంది. ఇప్పుడు బాబా సమానంగా అవుతారు వారే అక్కడ కూడా సమాన నషాలో ఉంటారు. కనుక అన్ని స్వరూపాలతో తోడుగా ఉండడం, ఇది కూడా విశేష పాత్ర, బాల్యం, యవ్వనం మరియు వానప్రస్థ అన్ని స్థితుల్లో తోడు. దీనికి ఆధారం ఇక్కడ జీవితం యొక్క ఆదిలోను మధ్యలోను మరియు అంతిమంలోను తోడు నిలుపుకోవాలి, దీంట్లో మజా ఉంది కదా? ఎవరైతే మొదట్లో తోడుగా ఉంటారో వారే 84 జన్మల్లో కూడా అనగా భక్తికాలంలో, అల్పకాలిక రాజుగా అవ్వడంలో లేదా ఏ పాత్ర అభినయించడంలో అయినా ఏదో ఒక రకంగా దగ్గర సంబంధం స్థిరంగా ఉంటూ ఉంటుంది. భక్తి కూడా కలిసే మొదలుపెడతారు, ఎక్కేది కూడా కలిసే తిరిగి పడిపోయేది కూడా కలిసే. కనుక ఇప్పుడు తోడు నిలుపుకునే ఆధారంగానే కల్పమంతా తోడుగా ఉండడం అనేది ఆధారపడి ఉంటుంది. మంచిది

## ఆత్మహత్య చేసుకుని మహాపాపిగా అవ్వకుండా డబల్ అహింసకులుగా అయ్యేటందుకు యుక్తులు ..... 15-10-7

తమ గుణాలను మరియు తన శక్తులను వరదాన రూపంలో ఇచ్చి మనుష్య ఆత్మలను సర్వ శ్రేష్ఠ మహాన్‌గా తయారు చేసే విశ్వ కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు. గుణగానం చేస్తూ ఏమి చూశారంటే డ్రామాలో పిల్లల యొక్క పాత్ర ఎంత ఉన్నతమైనది మరియు సర్వ శ్రేష్ఠమైనదో, కల్పమంతటిలో ఈ సంగమయుగంలో మహిమాయోగ్యంగా అవుతారు. ఈ యుగంలోనే స్వయం పరమాత్మ కూడా శ్రేష్ఠాత్మలైన మీ యొక్క మహిమ చేస్తారు. ఈ సమయంలోనే మీరు డబల్ మహిమకు అధికారిగా అవుతున్నారు. ఒకటి బాబా సమానంగా మాస్టర్ సాగరులుగా అవుతున్నారు

Created by Universal Document Converter

మరియు బాబా గుణాలు లేదా శక్తులు ఏవైతే ఉన్నాయో ఆ రెండింటిలో కూడా మాస్టర్ అవుతున్నారు దాంతో పాటు ఆత్మ యొక్క శ్రేష్ఠ స్థితికి మహిమ ఉంది - సర్వ గుణ సంపన్నం, 16 కళా సంపూర్ణం. ఈ మహిమను కూడా ప్రత్యక్షంలో ఇప్పుడే అనుభవం చేసుకుంటున్నారు. 16 కళలు ఏవి? మర్యాదలు ఏవి? ఈ అన్ని విషయాల యొక్క జ్ఞానం ఈ సమయంలోనే ధారణ చేస్తున్నారు కనుక డబల్ మహిమకు యోగ్యులుగా అవుతున్నారు. అదేవిధంగా రెండు ప్రపంచాలకు యజమానులుగా అవుతున్నారు. డబల్ పూజకు యోగ్యులుగా అవుతున్నారు. ముక్తి మరియు జీవన్ముక్తి అనే డబల్ వారసత్వానికి అధికారిగా అవుతున్నారు. డబల్ కిరీటధారిగా అవుతున్నారు. డబల్ అహింసకులు అవుతున్నారు మరియు ఇద్దరి తండ్రులకు గారాభమైన ప్రియమైన పిల్లలుగా అవుతున్నారు. ఈవిధంగా పిల్లల యొక్క శ్రేష్ఠతను గుణగానం చేస్తున్నారు. విశ్వయజమానికి పిల్లలుగా అయి తిరిగి ఆ యజమానికే యజమానిగా అయిపోతున్నారు. మీ యొక్క ఈ మహిమను స్వయం కూడా స్మరణ చేసుకుంటూ హర్షితంగా ఉంటున్నారా? ఈ స్మరణతో మాయ యొక్క యుద్ధం ఎప్పుడు కూడా జరుగదు. బాబా ఈరోజు చూస్తున్నారు ఏయే పిల్లలు ఏ స్థితి వరకు చేరుకున్నారు? ముఖ్యంగా బాబా సమానంగా సర్వ గుణాలలో మాస్టర్ సాగరులుగా ఎంత వరకు అయ్యారు? సర్వ శక్తుల యొక్క వారసత్వాన్ని ప్రత్యక్ష జీవితంలో ఎంత వరకు అనుభవం చేసుకున్నారు? దాంతో పాటు ఆత్మ యొక్క శ్రేష్ఠ లేదా మహాన్ స్థితి అనగా సంపూర్ణ నిర్వికారి సర్వగుణ సంపన్నం, 16 కళా సంపన్నం, మర్యాదా పురుషోత్తములు మరియు సంపూర్ణ అహింసకులు ఈ మహానతను ఎంత వరకు జీవితంలోకి తీసుకువచ్చారు? గుణ సంపన్న స్థితికే ఈ మహిమ ఉంది. సర్వ గుణ సంపన్న స్థితిలో ఒకవేళ ఒక్క గుణమైనా లోటుగా ఉన్నట్లయితే వారు పూర్తి మహిమకు యోగ్యులుగా పిలువబడరు కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి సర్వ గుణాలలో ఎన్ని గుణాలు మరియు ఎంత శాతంలో ఉన్నాయి మరియు ఎంత లోపం ఉంది. 16 కళలు అనగా సర్వ విశేషతలలో సంపన్నులు అంటే ఎలాంటి సమయమో అలాంటి స్వరూపం తయారు చేసుకోగలగాలి, ఎలాంటి సంకల్పమో అలాంటి స్వరూపం తెచ్చుకోగలగాలి, బాబా ద్వారా లభించిన పురుషార్థం యొక్క విధి ద్వారా సర్వ సిద్ధులను సమయానుసారం స్వయం కోసం లేదా సర్వాత్మల సేవ కోసం కార్యంలో ఉపయోగించగలిగి ఉండాలి. సర్వశక్తులను అనుభవంలోకి తీసుకువస్తూ సర్వాత్మల పట్ల వారి అవసరం అనుసారంగా వరదాని రూపంలో వారికి ఇవ్వగలగాలి, అన్ని విషయాలలో సమానత పెట్టుకోగలగాలి అనగా ఇప్పుడిప్పుడే ప్రేమ స్వరూపంగా మరియు ఇప్పుడిప్పుడే నియమ స్వరూపంగా అవ్వగలగాలి, ఇప్పుడిప్పుడే మహాకాళి రూపంగా మరియు ఇప్పుడిప్పుడే శీతల రూపంగా అవ్వగలగాలి. ఇలా అన్ని విశేషతలు కలిగి ఉండడమే 16 కళా సంపన్నంగా అవ్వడం. దీని కొరకు సర్వ కర్మేంద్రియాలు మరియు సర్వ ఆత్మిక శక్తులు అనగా మనసు, బుద్ధి, సంస్కారాలు అన్నింటిపై అధికారం ఉండాలి. అలాంటి అధికారులే 16 కళా సంపన్నులుగా కాగలరు. ఏదైనా బలహీనత ఉన్నవారు కళను చూపించలేరు అనగా విశేషతలను చూపించలేరు లేదా అనుభవం చేయించలేరు. ఈవిధంగా మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. విశేషతలన్నీ ధారణ చేశానా, అనగా 16 కళా సంపన్నంగా అయ్యానా? అదేవిధంగా సంపూర్ణ నిర్వికారి అనగా సర్వ వికారాలు సర్వ వంశ సహితంగా అంశమాత్రం కూడా అనగా సంకల్పం మరియు స్వప్న మాత్రంగా కూడా ఉండకూడదు. అలాంటి వారినే సంపూర్ణ నిర్వికారి అంటారు. మర్యాదా పురుషోత్తమ అనగా ప్రతి సంకల్పం, ప్రతి సెకెండు


Created by Universal Document Converter

మరియు ప్రతి అడుగు శ్రీమతానుసారం అనగా మర్యాద అనుసారంగా ఉండాలి. సంకల్పం లేదా ఒక్క అడుగు కూడా ఈశ్వరీయ మర్యాదకు ఆవల ఉండకూడదు. అమృతవేళ నుండి రాత్రి నిద్రించేవరకు ప్రతి అడుగు మర్యాదానుసారంగా ఉండాలి.స్మృతి, వృత్తి మరియు దృష్టి కూడా సదా మర్యాద అనుసారంగా ఉండాలి. ఇలాంటి మర్యాదా పురుషోత్తములుగా ఎంత వరకు తయారయ్యారు? డబల్ అహింసకులు అనగా అపవిత్రత అంటే కామము అనే మహాశత్రువు కలలో కూడా యుద్ధం చేయకూడదు. సదా సోదరులు అనే స్మృతి సహజంగా మరియు స్వతహాగా స్మృతి స్వరూపంలో ఉండాలి. ఇలాంటి డబల్ అహింసకులు ఆత్మహత్య యొక్క మహాపాపం కూడా చేయలేరు. ఆత్మహత్య అనగా తమ యొక్క సంపూర్ణ సతోప్రధాన స్థితి నుండి క్రిందికి పడిపోయి తమను తాము హత్యచేసుకోరు. పై నుండి కిందికి పడిపోవడమే హత్య. ఆత్మ యొక్క అసలైన గుణ స్వరూపము మరియు శక్తి స్వరూప స్థితి నుండి కిందికి రావడం అనగా విస్మృతిలోకి రావడం ఇది కూడా పాపఖాతాలోకి జమ అవుతుంది అందువలనే ఆత్మహత్య చేసుకున్న వారు మహాపాపి అని అంటారు దాంతో పాటు అహింసక ఆత్మ ఎప్పుడూ హత్య కూడా చేయదు. హత్య చేయడం అనగా హింసించడం. మీలో ఎవరైనా హత్య చేస్తున్నారా? అనగా బాబా ద్వారా లభించిన దివ్యబుద్ధి లేదా దివ్య వివేకాన్ని లేదా ఈశ్వరీయ వివేకాన్ని మాయకు వశమై, పరమతానికి వశమై, చెడు సాంగత్యానికి వశమై, పరిస్థితులకు వశమై ఈ ఈశ్వరీయ వివేకాన్ని అణిచి పెడుతున్నారంటే ఆ వివేకాన్ని హత్య చేస్తున్నట్లే. దివ్యబుద్ధిని హత్య చేస్తున్నారు ఆ తరువాత అరుస్తున్నారు అనుకోలేదు కాని చేసేసాను, వద్దనుకున్నా అయిపోయింది అంటే ఇది ఈశ్వరీయ వివేకాన్ని హత్య చేయడం అయింది కదా అలాగే అసత్యం మాట్లాడడం, దొంగతనం చేయడం, మోసం చేయడం వీటిని కూడా హింస లేదా మహాపాపం అని అంటారు. అయితే బ్రాహ్మణులైన మీరు ఏ దొంగతనం చేస్తున్నారు? శూద్రుల సంస్కార స్వభావాలు లేదా మాటలు లేదా ఎవరి పట్లయినా భావనలు బ్రాహ్మణులుగా అయిన తరువాత కార్యంలోకి వస్తున్నాయంటే శూద్రుల వస్తువులను దొంగతనం చేసినట్లే కదా! ఇది బ్రాహ్మణుల వస్తువులు కాదు. ఇతరుల వస్తువులు ఉపయోగించుకోవడం అనగా బ్రాహ్మణులు అయిన తరువాత అశురీ లేదా శూద్ర స్వభావ సంస్కారాన్ని ధారణ చేయడం కూడా హింస చేయడమే., అదేవిధంగా అసత్యం ఎలా మాట్లాడుతున్నారు? మేము నిమిత్తులము అన్నీ మీవే తనువు, మనసు, ధనం అన్నీ మీవే అంటున్నారు మరలా నేను అనే మోహానికి వశమై నడుస్తున్నారు. నేను అనుకోవడము, లేదా నాది అనుకోవడం ఇది అసత్యమైందా లేదా నీది అంటున్నారు కానీ నాది అని చేస్తున్నారు అసత్యమైంది కదా? నీతోనే తింటాను, నీతోనే కూర్చుంటాను నీతోనే మాట్లాడతాను మరియు నీతోనే సర్వ సంబంధాలు నిలుపుకుంటాను అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కానీ ప్రత్యక్షంలో ఇతరాత్మలతో కూడా సంబంధ సంప్రదింపులు పెట్టుకుంటున్నారు. బాబా స్మృతికి బదులు ఇతరుల స్మృతి కూడా వెనువెంట చేస్తున్నారు ఇది కూడా హత్య అయింది కదా! నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు ఇది ప్రతిజ్ఞ ఈ నిలుపుకోవడం లేదంటే అసత్యం చెప్పినట్లే కదా అదేవిధంగా మోసం ఎలా చేస్తున్నారు? అన్నింటికంటే పెద్ద మోసం స్వయానికి స్వయం చేసుకుంటున్నారు. తెలిసి ఉండి అంగీకరిస్తూ కూడా స్వయాన్ని శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితం చేసుకుంటున్నారు. ఇది స్వయాన్ని మోసగించుకోవడమే కదా! మోసపోయిన దానికి గుర్తు - దాని ద్వారా దు:ఖం ప్రాప్తిస్తుంది. దీంతో పాటు బ్రాహ్మణ పరివారంలో కూడా మోసం చేస్తున్నారు. చెప్పడం ఒకటి


Created by Universal Document Converter

మరియు చేయడం ఒకటి తమ బలహీనతలు దాచుకుంటున్నారు బయటకు తమ పేరును గొప్పగా చేసుకోవడానికి లేదా స్వయాన్ని మంచి పురుషార్థిగా రుజువు చేసుకుంటున్నారు ఇలా ఇతరులను మోసం చేస్తున్నారు ఏదైనా పొరపాటు చేసి దాచిపెట్టడం కూడా మోసమే కనుక డబల్ అహింసకులు అనగా పుణ్యాత్మ లేదా మహాన్ ఆత్మ. వీరి ద్వారా ఏ రకమైన పాపం జరుగదు. ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి ఆత్మ యొక్క సర్వ శ్రేష్ఠ స్థితి గురించి ఇప్పుడు ఏదైతే చెప్పానో అది ఎంత వరకు ధారణలోకి వచ్చింది. ఇలాంటి సర్వ శ్రేష్ఠ ఆత్మలను బాబా కూడా మహిమ చేస్తారు. ఈరోజు బాబా అలాంటి పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు లేదా మాలను స్మరిస్తున్నారు. మంచిది.

ఈవిధంగా సర్వ మహాన్, సర్వ యోగ్యతలతో సంపన్నులు మహిమ మరియు పూజా యోగ్యులు, డబల్ అహింసక పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# టీచర్‌గా అవ్వటము అనగా సౌభాగ్యం యొక్క లాటరీ తీసుకోవడం .....15-10-75

పాండవులు మరియు శివశక్తి సేన లేదా టీచర్స్ కోసం అవ్యక్త బాప్‌దాదా యొక్క అవ్యక్త మధుర మహావాక్యాలు -

మీరు ప్రతి కర్మను చేసి చూపించేటందుకు నిమిత్తులు, ప్రతి టీచర్‌ను చూసి నడిచేవారు, చేసేవారు ముందుకు వెళ్ళేటటువంటి వారి యొక్క వరుస ఎంత పెద్దది ఉంటుంది? కనుక టీచర్ అనగా సరైన మార్గంలో నడిపించడానికి నిమిత్తం అయినవారు. అలాంటివారు ఆగిపోతే వెనుక ఉన్న వరుస అంతా ఆగిపోతుంది. మీ వెనుక ఉన్న వరుస యొక్క బాధ్యత మీకు ఉంది. ఇలా బాధ్యతాదారిగా భావించి నడిస్తే ప్రతి కర్మ ఎలా చేస్తారు. మామూలుగా కూడా చెబుతారు - బాధ్యత అనేది గొప్ప టీచర్ అని. టీచర్ ఎలాంటి జీవితం తయారు చేసుకుంటారో, అలాంటి జీవితాన్నే తయారుచేసుకునే శిక్షణ ఇచ్చే బాధ్యత కూడా ఉంది. కనుక ప్రతి టీచర్‌పైన ఇంత విశాలమైన బాధ్యత ఉంది. ఇలా భావించడం ద్వారా కూడా మీపై మీకు ధ్యాస ఉంటుంది. ఇలాంటి ధ్యాస ఉంటే బాబా మరియు సేవ తప్ప మరేది బుద్ధిలో ఉండనే ఉండదు. బాధ్యత అనేది పెద్దరికాన్ని తీసుకువస్తుంది. బాధ్యత లేకపోతే బాల్య స్థితి ఉంటుంది. బాధ్యత ఉండడం ద్వారా సోమరితనం సమాప్తి అయిపోతుంది. కనుక టీచర్ అయిన వారు ప్రతి సంకల్పం, ప్రతి అడుగు వేసే ముందు ఆలోచించాలి. నా వెనుక ఇంత బాధ్యత ఉందని. ఈ బాధ్యత మనల్ని బరువు చేస్తుంది, భారం అనిపిస్తుందనుకోకండి. ఈ బాధ్యతలు ఎంత తీసుకుంటారో అంతగా అనేకుల యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. అప్పుడు ఆ భారం అంతా సంతోషంలోకి మారిపోతుంది. భారంగా అనిపించవు తేలికగా ఉంటారు. బ్రహ్మాబాబా ఎలాగైతే నిమిత్తం అయ్యారో ఆలాగే మీరందరూ. కనుక మీరందరూ బ్రహ్మాబాబాని అనుసరించాలి. బాధ్యత మరియు తేలికతనం రెండింటి సమానత ఉండేది. అదేవిధంగా తండ్రిని అనుసరించండి. టీచర్స్‌కి సూక్తి ఏమిటంటే ఫాలో ఫాదర్. తండ్రిని అనుసరించకపోతే సఫల టీచర్‌గా కాలేరు. టీచర్ పొందాల్సిన మొదటి


Created by Universal Document Converter

సర్టిఫికేట్ స్వయం సంతుష్టంగా ఉండడం. మరియు ఇతరులను సంతుష్టం చేయడం. మొదటి నెంబర్ టీచర్ యొక్క గుర్తు ఇదే - సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. టీచర్స్ సంతుష్టంగా ఎందుకు ఉండరు? టీచర్స్‌కి ఎన్ని అవకాశాలుంటాయి? ఒకటి - సమర్పణ అయ్యే అవకాశం, రెండు - సేవకు అవకాశం, మూడు - నిమిత్తంగా అవ్వడం వలన మీపై మీకు అటెన్షన్ పెట్టుకునే అవకాశం మరియు నాలుగు - ఎంతమందిని మీ సమానంగా తయారుచేస్తారో అంతగా పురుషార్థంలో సఫలత పొందే అవకాశం. అన్నింటికంటే ఎక్కువగా పురుషార్థంలో మొదటి నెంబర్ తీసుకునే అవకాశం. విద్యార్థులకైతే హంస మరియు కొంగ కలిసి ఉండాల్సి ఉంటుంది కానీ టీచర్స్‌కి అయితే వాతావరణం కూడా మంచిగా లభించే అవకాశం ఉంది. కనుక టీచర్‌గా అవ్వడం అంటే లాటరీ పొందడం. టీచర్స్‌కి డ్రామాలో చాలా మంచి పాత్ర ఉంది. టీచర్స్ తమ భాగ్యాన్ని చూసుకుని సంతోషపడాలి. మీకు ఏమి లభించాయో ఆ ప్రాప్తుల యొక్క జాబితాను ఎదురుగా పెట్టుకోండి. ఎన్ని లభించాయి? వాటిని చూసుకుంటున్నారా? అమృతవేళ అందరూ ఆత్మిక సంభాషణ చేస్తున్నారా? ఎవరైతే ఆత్మిక సంభాషణ చేయడంలో ఉన్న రసాన్ని పొందుతారో వారు రోజంతటిలో సఫలులుగా ఉంటారు. సోమరిగా ఉండడం లేదు కదా? సదా మీపై మీకు ధ్యాస ఉంటుందా? రసం కూడా అనుభవం అవుతుందా. ఒకరు నియమాన్ని నిలుపుకునేవారు, ఇంకొకరు ప్రాప్తిని పొందేవారు. మీరందరూ ప్రాప్తిని పొందేవారే కదా! ఓంశాంతి

# ప్రసిద్ధి అవ్వడం అనేది సంకల్పం మరియు మాట యొక్క సిద్ధి ఆధారంగా ఉంటుంది ..... 16-10-75

జ్ఞాన ధారణల యొక్క గుహ్యత మరియు మహీనతలోకి తీసుకువెళ్ళేవారు, ఆనందసాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

మహారథీ పిల్లలు వర్తమాన సమయంలో ఏ లెక్కలఖాతా పెట్టుకోవాలి? ఇప్పుడు మహారథీలు సిద్ధి స్వరూపంగా అవ్వాల్సిన సీజన్. వారి యొక్క ప్రతి మాట మరియు సంకల్పం సిద్ధించాలి. అది ఎప్పుడు జరుగుతుందంటే ఎప్పుడైతే వారి యొక్క ప్రతి మాట మరియు ప్రతి సంకల్పం డ్రామానుసారం సత్యం అనగా సమర్థంగా ఉంటుందో అప్పుడు. కనుక మహారథీలు ఇప్పుడు పెట్టుకోవాల్సిన లెక్కలఖాతా ఏమిటంటే రోజంతటిలో అనేక సంకల్పాలు నడుస్తుంటాయి. నోటితో మాటలు వెలువడుతూ ఉంటాయి, వాటిలో ఎన్ని సిద్ధిస్తున్నాయి? సంకల్పం అనేది బీజం. బీజం సమర్థంగా ఉంటే దానికి మంచి ఫలితం లభిస్తుంది. దానినే సంకల్ప సిద్ధి పొందడం అని అంటారు కనుక రోజంతటిలో ఎన్ని సంకల్పాలు మరియు మాటలు సిద్ధిస్తున్నాయి? డ్రామానుసారం ఏదైతే మాట్లాడారో ఏదైతే జరగాలో అదే మాట్లాడారా? దీనికోసం ప్రతి మాట మరియు సంకల్పాన్ని సమర్థంగా తయారుచేసుకోవడంపై ధ్యాస పెట్టుకోవాల్సి ఉంటుంది. కనుక మహారథీల యొక్క లెక్కాచారం ఇప్పుడు ఈవిధంగా ఉండాలి. సంకల్పం అనేది బీజం. ఆ బీజం సమర్థంగా ఉంటే దానికి ఫలం మంచిగా లభిస్తుంది. దానినే సంకల్ప సిద్ధి అని అంటారు. డ్రామానుసారం ఏదైతే మాట్లాడారో ఏది జరగాలో అదే మాట్లాడారా, దీని కొరకు ప్రతి మాట సంకల్పాన్ని సమర్థంగా తయారు చేసుకోవడంపై ధ్యాస పెట్టాల్సి ఉంటుంది. మహారథీల లెక్కలఖాతా ఎప్పుడో దీనికి సంబంధించి ఉండాలి. భక్తి మార్గంలో కూడా వీరు సిద్ధి స్వరూపులు అని అంటారు కదా! అదేవిధంగా ఇక్కడ కూడా ఎవరి సంకల్పము మరియు మాట సిద్ధిస్తాయో ఆ సిద్ధి ఆధారంగా


Created by Universal Document Converter

వారు ప్రసిద్ధులు అవుతారు. సిద్ధి లేకపోతే ప్రసిద్ధులు కాలేరు. భక్తిలో కొంతమంది దేవీ దేవతలు ప్రసిద్ధులుగా ఉంటారు. కొందరు ప్రసిద్ధులుగా ఉండరు. వారు కూడా దేవీదేవతలుగానే అంగీకరించబడతారు కానీ ప్రసిద్ధులుగా ఉండరు. కనుక సంకల్పం మరియు మాట సిద్ధించడం – ప్రసిద్ధి అవ్వడానికి ఇదే ఆధారం. దీని ద్వారా స్వతహాగానే అవ్యక్త ఫరిస్తాగా అయిపోతారు మరియు సమయం మిగులుతుంది. వాచాలోకి రావడం అనేది స్వతహాగానే సమాప్తి అయిపోతుంది ఎందుకంటే శాంతిధామానికి వెళ్లాల్సి ఉంది కదా. శాంతి లేదా ఆకారీ ఫరిస్తా స్థితి యొక్క సంస్కారం తనవైపుకు ఆకర్షిస్తుంది. సేవ కూడా ఎంతగా పెరిగిపోతుందంటే వాచా ద్వారా సేవ చేసే అవకాశమే లభించదు. నయనాల ద్వారా మరియు మీ యొక్క హర్షితముఖం ద్వారా, మస్తకంలో మెరిసే మణి ద్వారా సేవ చేయగలుగుతారు. పరివర్తన అయితే జరుగుతుంది కదా? ఎప్పుడైతే మీ లెక్కాచారం చూసుకుంటారో అప్పుడే అభ్యాసం పెరుగుతుంది. మహారథీల యొక్క లెక్కలఖాతా ఇదే. ఎవరికి దు:ఖం ఇవ్వలేదు కదా, ఏ వికారానికి వశం అవ్వలేదు కదా ఇది మహారథీల లెక్కలఖాతా కాదు. ఇది గుర్రపు సవారీల పని. మహారథీల లెక్కలఖాతా కూడా మహాన్‌గా ఉండాలి. ఇలా పరస్పరం గుహ్య పురుషార్ధానికి ప్లాన్స్ తయారుచేసుకోండి. దీని కోసమే మధ్యమధ్యలో సమయం లభిస్తుంది. మేళాలో అయితే సమయం లభించదు కదా? మేళాలో అయితే మరో రకమైన సేవలో తత్పరులై ఉంటారు. మేళాలలో ఇచ్చేటటువంటి సమయం, మేళా తరువాత స్వయం నింపుకునే సమయం లభిస్తుంది. మేళాలలో ఇవ్వడంలోనే రాత్రి, పగలు సమాప్తం అయిపోతాయి. బాప్‌దాదాకు కూడా తెలుసు ఇంతమంది ఆత్మలకు ఇవ్వటానికి నిమిత్తంగా అయినప్పుడు ఇచ్చేటటువంటి ప్లాన్స్ లేదా సంకల్పాలు నడుస్తుంటాయి కదా, అప్పుడే సంతుష్టత యొక్క సర్టిఫికెట్ స్వతహాగానే లభిస్తుంది. అందరి యొక్క సంతుష్టత ఇది కూడా మీ పురుషార్ధంలో హైజంప్ చేయించడంలో సహయోగం ఇస్తుంది. ఇదైతే చేయవలసి ఉంటుంది అంటారు. ఇవన్నీ తరువాత విషయాలు అందరూ నోట్ చేసుకుంటున్నారు కదా? మరలా వాళ్ళను కూర్చోపెట్టి రివైజ్ చేయండి. ఇప్పుడు లభించేది అంతా బుద్ధిలో నిండిపోతుంటుంది కదా. తిరిగి మరలా కూర్చుని రివైజ్ చేసుకుంటు మహీనతలోకి లేదా గుహ్యతలోకి వెళ్ళినప్పుడే ఇతరులను కూడా గుహ్యతలోకి తీసుకురాగలరు. ఇప్పటి వరకు ఏదైతే నడుస్తుందో, ఏవిధంగా అయితే నడుస్తున్నారో బాప్‌దాదా దాంతో సంతుష్టంగా మరియు హర్షితంగా ఉన్నారు. మంచిది.

# సంకల్ప శక్తిని అదుపు చేసుకుని సిద్ధిస్వరూపంగా అయ్యేటందుకు యుక్తులు .....16-10-75

జ్ఞాని మరియు యోగీ పిల్లలతో సంఘటనా రూపంతో ఒకే సంకల్పం మరియు ఒకే ఆలోచన కలిగిన వారిగా తయారయ్యే విధి చెబుతూ బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

సదా బాబా సమానంగా నిరాకారి స్థితిలో స్థితులై ఈ సాకారీ శరీరాన్ని ఆధారంగా తీసుకుని ఈ కర్మ క్షేత్రంపై కర్మయోగి అయి ప్రతి కర్మ చేస్తున్నారా? పేరే కర్మయోగి; ఈ పేరే రుజువు చేస్తుంది మీరు యోగి అని అనగా నిరాకారీ ఆత్మిక స్వరూపంలో స్థితులై కర్మ చేసేవారు.

Created by Universal Document Converter

కర్మ లేకుండా ఒక్క సెకెను కూడా ఉండలేరు కర్మేంద్రియాలను ఆధారంగా తీసుకోవడం అనగా నిరంతరం కర్మ చేయడం ఎలాగైతే కర్మ లేకుండా ఉండలేరో అలాగే స్మృతి, యోగం లేకుండా కూడా ఒక్క సెకెను కూడా ఉండకూడదు. అందువలన కర్మతో పాటు యోగీ అనే పేరు కూడా వెనువెంట ఉంది. ఎలాగైతే కర్మ స్వతహాగా జరుగుతుంటుందో కర్మ అనేది కర్మేంద్రియాల యొక్క సహజ అభ్యాసం అలాగే బుద్ధికి స్మృతి సహజ అభ్యాసంగా ఉండాలి. ఆది అనాదిగా ఈ కర్మేంద్రియాలకు తమతమ కార్యాలున్నాయి, చేతులు కదిలించడం లేదా పాదాలతో నడవడం; వీటిలో ఏ శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు, అదేవిధంగా బ్రాహ్మణ జీవితం లేదా ఈ సంగమయుగీ జీవితంలో బుద్ధి యొక్క నిజకార్యం లేదా జన్మ యొక్క కార్యం ఏమిటంటే - స్మృతి. ఏదైతే జీవితం యొక్క నిజకార్యం ఉంటుందో అది సహజంగా మరియు స్వతహాగానే జరుగుతూ ఉంటుంది. మరైతే స్వయాన్ని సహజ కర్మయోగిగా అనుభవం చేసుకుంటున్నారా? లేక కష్టమనిపిస్తుందా? ఇతరులదైతే కష్టమనిపిస్తుంది ఇదైతే కల్పకల్పాలుగా మీ కార్యం. అయినా కానీ కష్టం అనిపిస్తుంది అనగా నిరంతర కర్మయోగి స్థితి అనుభవం అవ్వడం లేదంటే దానికి కారణం ఏమిటి?

ఒకవేళ యోగం కుదరడం లేదంటే తప్పకుండా ఇంద్రియాల ద్వారా అల్పకాలిక సుఖాన్ని ప్రాప్తింపచేసి సదాకాలిక ప్రాప్తి నుండి వంచితం చేసే ఏదో ఒక భోగాన్ని భోగించడంలో నిమగ్నం అయి ఉన్నారు. అందువలనే మీ నిజకార్యాన్ని మరిచిపోయారు. ఎలాగైతే ఈనాటి ధనవంతులు లేదా కలియుగీ రాజులు భోగవిలాసాల్లో నిమగ్నం అయిపోతే రాజ్యం చేయడం అనే తమ నిజకార్యాన్ని లేదా తమ అధికారాన్ని మరిచిపోతారు. అలాగే ఆత్మ కూడా భోగాన్ని భోగించడంలో నిమగ్నం అయిపోయిన కారణంగా యోగాన్ని మరిచిపోతుంది అనగా తన అధికారాన్ని మరిచిపోతుంది. ఎప్పటి వరకు ఇలా అల్పకాలిక భోగాలు భోగించడంలో నిమగ్నం అయి ఉంటారో; ఎక్కడ భోగం ఉంటుందో అక్కడ యోగం ఉండదు అందువలనే కష్టం అనిపిస్తుంది.

వర్తమాన సమయంలో మాయ బ్రాహ్మణ పిల్లల బుద్ధిపైన మొదట యుద్ధం చేస్తుంది. బుద్ధి యొక్క సంబంధాన్ని మొదట తెంచేస్తుంది. ఎవరైనే శత్రువులు యుద్ధం చేసేటప్పుడు మొదట టెలిఫోన్, రేడియో మొదలైనవాటి కనెక్షన్లు కట్ చేస్తారు. కరెంట్ మరియు నీరు మొదలైనవాటి కనెక్షన్ కూడా కట్ చేస్తారు. ఆ తరువాత యుద్ధం చేస్తారు. అలాగే మాయ కూడా మొదట బుద్ధి యొక్క కనెక్షన్ త్రెంచేస్తుంది. అప్పుడు లైట్ మైట్ శక్తులు మరియు జ్ఞానం యొక్క సాంగత్యం అన్నీ స్వతహాగానే ఆగిపోతాయి అంటే మూర్ఛితులుగా చేస్తుంది అనగా స్వ స్వరూప స్మృతి నుండి వంచితం చేసేస్తుంది లేదా స్పృహ కోల్పోయేలా చేసేస్తుంది. అందువలన సదా బుద్ధిపైన అటెన్షన్ యొక్క కాపలా ఉండాలి. అప్పుడే నిరంతర కర్మయోగిగా సహజంగా కాగలుగుతారు.

బుద్ధిని ఎక్కడ ఉపయోగించాలంటే అక్కడ స్థితి చేయాలి; ఇలాంటి అభ్యాసం చేయండి. సంకల్పం చేయగానే స్థితి రావాలి ఈ ఆత్మిక వ్యాయామాన్ని సదా బుద్ధి ద్వారా చేస్తూ ఉండండి. ఇప్పుడిప్పుడే పరంధామ నివాసి, ఇప్పుడిప్పుడే సూక్ష్మ అవ్యక్త ఫరిస్తాగా అయిపోవాలి మరియు ఇప్పుడిప్పుడే సాకార కర్మేంద్రియాలను ఆధారంగా తీసుకుని కర్మయోగి అయిపోవాలి. సంకల్పశక్తిని అదుపుచేయడం అని దీనినే అంటారు. సంకల్పాలను రచన అని అంటారు మరియు మీరు రచయిత కనుక ఎంత సమయం ఏ సంకల్పాలు చేయాలంటే అంత సమయం అవే

Created by Universal Document Converter

నడవాలి; బుద్ధిని ఎక్కడ జోడించాలంటే అక్కడే జోడించాలి వారినే అధికారి అని అంటారు. ఈ అభ్యాసం ఇప్పుడు తక్కువగా ఉంది కనుక ఈ అభ్యాసం చేయండి. మీకు మీరే మీ కోసం కార్యక్రమం చేసుకోండి మరియు మిమ్మల్ని మీరే పరిశీలించుకోండి ఎంత సమయం నిర్ణయించుకున్నానో అంత సమయం ఆ స్థితిలో ఉన్నానా?

హఠయోగులు తమ యొక్క ఏ కర్మేంద్రియాన్ని అయినా కాళ్లను లేదా చేతులను ఏకాగ్రం చేసేటందుకు కొంత సమయం నిర్ణయించుకుంటారు అంటే ఇంత సమయం ఒక కాలును లేదా ఒక చేతిని క్రిందకి ఉంచుతాను లేదా పైకి ఉంచుతాను, తలను కిందికి దించుతాను లేదా పైకి ఉంచుతాను అని నిర్ణయించుకుంటారు. కానీ ఇది తప్పు అనుసరణ (రాంగ్‌కాపీ). బాబా నేర్పించారు – బుద్ధిలో ఒక సంకల్పాన్ని ధారణ చేసి కూర్చోండి అని, దానిని వ్యతిరేకంగా కాపీ చేసి ఒకకాలిని పైకి లేపి ఒంటికాలిపై నిలబడతారు. ఒక్క సంకల్పంలో స్థితులవ్వండని బాబా చెబుతారు, వారు ఒంటి కాలిపై నిల్చుంటారు. సదా జ్ఞానసూర్యునికి సన్ముఖంలో ఉండండి, విముఖం అవ్వకండి అని బాబా చెబుతారు వారు స్థూల సూర్యుని వైపు ముఖం పెట్టి కూర్చుంటారు అంటే తప్పుగా అనుసరించినట్లే కదా? యదార్ధ బుద్ధియోగం యొక్క అభ్యాసం ఇప్పుడు మీరు నేర్చుకుంటున్నారు. వారు మొండిగా చేస్తారు, మీరు అధికారికంగా చేస్తారు అందువలన అది కష్టమైనది ఇది సహజమైనది ఇప్పుడు ఈ అభ్యాసాన్ని పెంచుకోండి. ఒక్క సెకెనులో అందరూ ఏకీమతం అయిపోవాలి. సంఘటనగా అందరి సంకల్పం ఒకటే అయినప్పుడు ఒకే స్మృతిలో ఉన్నప్పుడు అందరి స్వరూపం ఒకటిగా అయినప్పుడు సంఘటన యొక్క జయజయకారాల యొక్క పేరు ప్రసిద్ధి అవుతుంది.

ఎలాగైతే స్థూల కార్యం లేదా సేవలో ఆలోచనలను కలుపుకుంటున్నారో అంటే అందరూ ఒకే ఆలోచన కలిగిన వారిగా అవుతున్నారు, అప్పుడే ఆ కార్యం సఫలం అవుతుంది అదేవిధంగా సంఘటనరూపంలో అందరూ ఒకే సంకల్ప స్వరూపంగా అయిపోవాలి. బీజరూప స్మృతి లేదా స్థితి అని అనుకోగానే బీజరూప స్థితిలో స్థితులైపోవాలి, ఎప్పుడైతే అందరూ ఒకే స్మృతిస్వరూపంగా అయిపోతారో అప్పుడు ప్రతి సంకల్పం యొక్క సిద్ధిని అనుభవం చేసుకుంటారు లేదా సిద్ధి స్వరూపులుగా అయిపోతారు. ఏదైతే ఆలోచిస్తారో మరియు ఏదైతో మాట్లాడతారో అదే ప్రత్యక్షంలో కనిపిస్తుంది దీనినే సిద్ధి స్వరూపం అని అంటారు. జై జై కారాలకు ఇదే గుర్తు. దీనికి స్మృతిచిహ్నమే కలియుగీ పర్వతానికి అందరూ కలిసి వ్రేలు ఇవ్వడం, సంకల్పమే వ్రేలు, ఇప్పుడు ఇలాంటి కార్యక్రమాలు తయారుచేయండి.

సంఘటనరూపంలో ఒకే స్మృతిస్వరూపంగా అవ్వటం ద్వారా వాయుమండలం శక్తిశాలిగా అవుతుంది. సంలగ్నత యొక్క అగ్ని అనేది భట్టీవలె అనుభవం అవుతుంది ఆ తరంగాలు నలువైపులా వ్యాపిస్తాయి ఆటంబాంబును ఒక్క స్థానంలో ప్రయోగించడం ద్వారా నలువైపులా దాని యొక్క అంశం వ్యాపించబడుతుందో అది అణుబాంబు అయితే ఇది ఆత్మిక బాంబు. దీని ప్రభావం అనేక ఆత్మలను ఆకర్షితం చేస్తుంది అప్పుడు సహజంగానే ప్రజలు వృద్ధి అవుతారు. ఆ అణుబాంబు యొక్క ప్రభావం భూమిపైన చాలాకాలం ఉంటుంది అదేవిధంగా చైతన్యజీవితాలు అనే భూమిపైన కూడా బేహద్ వైరాగ్యం యొక్క ప్రభావం చాలా పడుతుంది. అందువలన సహజంగానే ప్రజలు తయారవుతారు మంచిది.


Created by Universal Document Converter

ఈవిధంగా ఆత్మిక వ్యాయామం యొక్క అభ్యాసిలకు, సదా అధికారి, విశ్వకళ్యాణి, ప్రతి సంకల్పాన్ని సిద్ధింపచేసుకునే సిద్ధిస్వరూప ఆత్మలకు, బాబా సమానంగా ప్రకృతిని కూడా అధీనం చేసుకుని నడిపించేవారికి మరియు సర్వ సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్. మంచిది.

# వృక్షపతి ద్వారా కల్పవృక్షం యొక్క దుర్ధశ యొక్క పరిస్థితి ..... 19-10-75

మనుష్య సృష్టి రూపీ వృక్షానికి బీజరూపుడు, కొత్త కల్పవృక్షం యొక్క రచయిత పరమపిత శివపరమాత్మ వృక్షం యొక్క విహార సమాచారం అంతా వివరిస్తూ అన్నారు -

ఈరోజు వృక్షపతి మరియు ఆదిదేవ్ ఇద్దరూ తమ వృక్షం యొక్క రూపు రేఖలను చూడడానికి వెళ్ళారు. ఆదిదేవ్ అనగా సాకార మనుష్య సృష్టి యొక్క రచయిత తండ్రి (ప్రజాపిత బ్రహ్మ) వృక్షం యొక్క నలువైపులా చూసినప్పుడు ఏమి చూశారు? మనుష్య ఆత్మ అనే ప్రతి ఒక్క ఆకు పాతదిగా అయితే అయిపోయింది కానీ ఎక్కువ ఆకులకు చీడపట్టి ఉంది అందువలన ఆ ఆకు యొక్క రంగు, రూపం మారిపోయింది అంటే వర్ణం మారిపోయింది. ఒకవైపు రాజ్యసత్తాను చూశారు, రెండవవైపు ధర్మ సత్తా, మూడవ వైపు భక్తి సత్తా, నాల్గవ వైపు ప్రజాసత్తా... ఈ నాలుగు శక్తులు ఆంతరంగికంగా పూర్తిగా శక్తిహీనంగా కనిపించాయి. లోపల ఖాళీ, బాహ్యంగా కేవలం రూపం మిగిలింది అంతే. చెద పట్టినప్పుడు ఎలాగైతే బయట రూపం బాగానే కనిపిస్తుంది కానీ లోపల అంతా డొల్ల అయిపోతుంది. అదేవిధంగా రాజ్యసత్తాలో కూడా రాజ్యం యొక్క సత్తా లేదు, పేరుకు రాజ్యం కానీ రాత్రిపగలు పరస్పరంలో ఈర్ష్య యొక్క అగ్ని మండుతూ కనిపించింది. రాజ్యసుఖాల ప్రాప్తి ఎలా ఉన్నా కానీ ఒక్క నిమిషం కూడా శాంతి లేదు, నిద్ర యొక్క శాంతి కూడా లేదు. మానవజీవితంలో రోజంతటి అలసట పోవడానికి, సంకల్పాలను ఇముడ్చుకోవడానికి సాదారణంగా నిద్ర అనే నియమం పెట్టబడింది. ఆ అల్పకాలిక భాగ్యం కూడా లేదు అంటే భాగ్యహీన రాజ్యం. రాజ్యసత్తా లేదు, రాజ్యం ద్వారా అల్పకాలిక ప్రాప్తి యొక్క సత్తా కూడా లేదు. ఇలాంటి శక్తిహీన రాజ్యాలను చూశారు. సదా భయం అనే భూతాల మధ్య కుర్చీపై కూర్చుని ఉన్నట్టు చూశారు. ఇలా చూస్తూ తిరిగి మరోవైపు ఏం చూశారు? ధర్మసత్తా- ధర్మసత్తాలో కొన్ని చిన్నచిన్న కొత్త ఆకులు కనిపించాయి కానీ ఆ ఆకులకు చాలా త్వరగా అహంకారం అనగా స్వ అభిమానం మరియు సిద్ధిని స్వీకరించాలి అనే పక్షులు ఆ ఆకులను తినేస్తున్నాయి. మరోవైపు ఏమి చూశారు; పేరుకు ధర్మం కానీ అతి కుకర్మ. కుకర్మ అనగా వికర్మ యొక్క పురుగు వారి ధర్మసత్తాను అనగా శక్తిని సమాప్తం చేసేస్తుంది. అనేక రకాలైన వ్యతిరేక నషాల్లో ఉండి ధర్మం యొక్క తెలివితప్పిపోయి ఉన్నారు. ఈవిధంగా ధర్మసత్తా కూడా బాహ్యంగా ఆడంబరరూపంలో ఉండడం చూశారు. త్యాగం, తపస్సు మరియు వైరాగ్యానికి బదులు రిద్ధి, సిద్ధులతో ప్రజలతో ఆడుకోవడం చూశారు. వైరాగ్యానికి బదులు రాగద్వేషాలు ఉన్నట్లు చూశారు. ఎక్కువ మంది ఎలాగైతే రాజ్యసత్తా వారు లాటరీ యొక్క జూదం ఆడుతున్నారో అలాగే వీరు ధర్మసత్తాలో ఉండి కూడా అమాయక భక్తులతో అల్పకాలిక సిద్ధుల యొక్క జూదం ఆడుతున్నారు.


Created by Universal Document Converter

పెద్దపెద్ద ప్రతిజ్ఞలు చేస్తున్నారు. ఈ ప్రాప్తులు చేయిస్తాము వీరు ఇంత ఇవ్వాల్సి ఉంటుంది, రోగాలను తగ్గిస్తాము ఇంత దానపుణ్యాలు చేయాల్సి ఉంటుంది. ఇలా సిద్ధుల యొక్క జూదం ఆడుతున్నారు. ఇంకా ఏమి చూశారు?

భక్తి యొక్క సత్తా - దానిలో ఏమి చూశారు? అంధశ్రద్ధ అనే పట్టీలు కళ్ళకు కట్టుకుని ఉన్నారు. గమ్యం కోసం వెతుకుతున్నారు. ఈ ఆట చూసి ఉంటారు కదా. కళ్ళకు గంతలు కట్టుకున్నవారు మార్గం ఎలా వెతుకుతారు, ఎక్కడ నుండి ధ్వని వస్తుంటే అక్కడకు వెళ్ళిపోతుంటారు కానీ లోపల భయం ఉంటుంది ఎందుకంటే కళ్ళకు గంతలు కట్టి ఉన్నాయి. అలాగే భక్తులు కూడా లోపల నుండి దు:ఖము అశాంతితో బాధపడుతున్నారు ఎటువైపు నుండైనా ఫలానా ఆత్మ చాలా త్వరగా ప్రాప్తి చేయిస్తుంది అని ఎవరైనా అంటే ఆ ధ్వని విని వారివెంట అంధశ్రద్ధతో పరుగులు పెడుతున్నారు. ఏ గమ్యం కనిపించడం లేదు. రెండవవైపు బొమ్మలాటలో ఎంత నిమగ్నమై ఉన్నారంటే ఎవరైనా ఇంటి యొక్క సరైన మార్గం (పరంధామానికి) చెబుతున్నా కానీ ఎవరు వినటానికి తయారుగా లేరు. భక్తిసత్తా అనగా అతి స్నేహం యొక్క సత్తా కానీ స్నేహ సత్తా స్వార్థంలోకి మారిపోయింది. స్వార్థం యొక్క మాటలు ప్రసిద్ధంగా కనిపిస్తున్నాయి. స్వార్థంతో బికారీగా కనిపించారు. శాంతి ఇవ్వండి, సుఖాన్ని ఇవ్వండి, సంబంధీకుల ఆయుష్షు పెంచండి, ధనాన్ని వృద్ధి చేయండి, ఇది ఇవ్వండి, అది ఇవ్వండి .. ఇలా భిక్షమడిగే బికారులుగా ఉన్నారు. ఈవిధంగా భక్తులను బికారీ రూపంలో చూశారు. ఇంకా ముందుకు వెళ్ళండి.

ప్రజాసత్తా - ప్రజల్లో ఏమి చూశారు? అందరూ చింత అనే చితిపై కూర్చుని ఉన్నారు. తింటున్నారు, నడుస్తున్నారు, ఇతర పనులు చేస్తున్నారు కానీ సదా భయంతో కూడిన సంకల్పం ఉంటుంది ఇప్పుడిక అగ్ని అంటుకునే ఉందని. సంకల్పాల్లో స్వప్నంలో ఇదే కనిపిస్తుంది. ఇప్పుడిక పట్టుబడిపోయాము, పట్టుబడిపోయామని, ఒక్కోసారి రాజ్యసత్తా ద్వారా, ఒక్కోసారి ప్రకృతి ఆపదల ద్వారా, ఒక్కోసారి దొంగల ద్వారా ఇలా సంకల్పాల్లో స్వప్నాలను చూస్తూ ఉన్నారు. ఇలా చింత అనే చితిపై కూర్చుని అలజడిగా, దు:ఖీగా మరియు అశాంతిగా ఉన్నారు. తమని రక్షించుకునే మార్గం ఏదీ కనిపించడం లేదు. ఎక్కడికి వెళ్ళితే అక్కడే అగ్ని, ఎక్కడికి వెళితే అక్కడే నీరు ఇలా నలువైపులా టెన్షన్ మధ్యలో భయపడుతూ కనిపించారు. ఇది ఈనాటి విహారం యొక్క సమాచారం. ఇలా విహరించి తిరిగి వచ్చిన తరువాత కొత్తవృక్షం యొక్క అంటు చూశారు. ఆ అంటులో ఎవరున్నారు? మీరందరూ మిమ్మల్ని మీరు కొత్తవృక్షానికి అంటుగా భావిస్తున్నారా? ఎప్పుడైతే పాత వృక్షానికి చీడపట్టేస్తుందో, జడజడీభూతం అయిపోతుందో అప్పుడు కొత్తవృక్షానికి ఆధారమూర్తులైన మీ ద్వారా అంటు కట్టబడుతుంది. బ్రాహ్మణులే కొత్త వృక్షం యొక్క పునాది, మీరు పునాది. పునాదిగా ఎంత శక్తిశాలి అయినవాళ్ళు నిమిత్తం అయ్యారో చూశారా! ఇలా నలువైపులా చూసి బ్రహ్మాబాబాకు సంకల్పం వచ్చింది - ఇప్పుడిప్పుడే పిల్లల యొక్క తపస్వీరూపం ద్వారా యోగాగ్ని ద్వారా ఈ పాతవృక్షాన్ని భస్మం చేసేయాలి అని. ఇంతలో తపస్వీ రూపంలో బ్రాహ్మణులు లేదా ఆత్మిక సైన్యం ప్రత్యక్షం అయ్యారు. అందరూ తపస్వీ రూపంలో తమ తమ శక్తిని అనుసరించి యోగాగ్నిని ప్రజ్వలితం చేస్తూ కనిపించారు. సంఘటన రూపంలో యోగాగ్ని యొక్క ప్రభావం తప్పకుండా మంచిగా ఉంటుంది. కానీ విశ్వవినాశనార్థం విశాలరూపం యొక్క యోగం లేదు, శక్తి ఉంది కానీ పూర్తి శక్తిలేదు అనగా బ్రాహ్మణులందరిలో నెంబర్‌వారీగా శక్తిని అనుసరించి సంపూర్ణ స్థితిని ఏదైతే ప్రాప్తింపచేసుకోవాలో దానిలో పూర్తిగా లేరు అనగా

Created by Universal Document Converter

సంపన్నంగా లేరు. అందువలన పూర్తిశక్తి లేదు. ఒక్క దెబ్బతో వినాశనం అయిపోవాలి లేదా పాతవృక్షం భస్మం అయిపోవాలి కనుక ఇప్పుడు ఏమి చేస్తారు? బ్రహ్మాబాబా సంకల్పాలను సాకారంలోకి తీసుకురండి. బాబాకి స్నేహీ అయి ఈ విశాలకార్యంలో సహయోగి అవ్వండి కానీ ఎప్పుడో కాదు ఇప్పుడు నుండే స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోండి. అర్థమైందా. మంచిది.

ఈవిధంగా సంకల్పాన్ని సాకారం చేసేవారికి, స్నేహానికి బదులుగా సహయోగాన్ని ఇచ్చేవారికి, సదా దయాహృదయులకు విశ్వకళ్యాణకారీ స్థితిలో స్థితులయ్యేవారికి, అచంచలంగా మరియు స్థిరంగా ఉండేవారికి, సదా శుభచింతనలో ఉండేవారికి, శుభచింతకులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# మాయతో సవాల్ చేసే సైన్యమే తమ జెండాను ఎగురవేయగలరు .....19-10-75

**ధైర్యం మరియు ఉల్లాసాన్ని నింపి నిర్భయంగా తయారుచేసేవారు, అహింసక పాండవసేనతో శివబాబా మాట్లాడుతున్నారు -**

బ్రహ్మాబాబా ఏమి కోరుకుంటున్నారు? సైన్యం తయారుగా ఉండాలని అనుకుంటున్నారు కనుక సాకారంలో నిమిత్తమైన ఆత్మలు ఇప్పుడు సైన్యాన్ని తయారుచేయడంలో తీవ్రగతిని చూపించాలి, తీవ్రగతి అనగా త్వరగా చేయడం, త్వరగా చేయడం అనగా ఆలోచించగానే చేసేయడం, సంకల్పం మరియు కర్మలో సమానత రావాలి ప్లాన్ వేయడం మరియు ప్రత్యక్షంలోకి తీసుకురావడంలో సమానత ఉండాలి. ఇలాంటి వేగం ఉందా? లేక చాలా ప్లాన్‌లు తయారుచేస్తున్నారు కానీ, ప్రత్యక్షంలోకి తక్కువగా తీసుకువస్తున్నారా? సంకల్పాలు చాలా చేస్తున్నారు కాని కర్మలోకి తక్కువ వస్తున్నాయా? సంకల్పం మరియు కర్మలో సమానతయే సంపూర్ణతకు గుర్తు ఈ గుర్తు ద్వారానే మీ గమ్యానికి ఎంత దగ్గరగా ఉన్నారో నిర్ణయించుకోగలరు. కనుక మీ సంఘటనను ఎలా తయారుచేయాలంటే వారిని చూసి ఇతరులు కూడా ధైర్యం ఉల్లాసంలోకి వచ్చి అనుసరించాలి. ఎలాగైతే సాకార తండ్రి యొక్క ఉదాహరణ; పురుషార్థీల పురుషార్థాన్ని సహజం చేసిందో అదేవిధంగా నమూనా తయారుచేస్తే వారిని చూసి ఇతర పురుషార్థులకు కూడా సహజమైపోవాలి, అలాంటి సంఘటన తయారేనా? శక్తుల యొక్క ఎలాంటి సంఘటన ఉండాలంటే; మాయ ఎంతటి శక్తి గలవారిలో ఉన్నా కానీ మాయకు సవాల్ చేసేవారిగా ఉండాలి. జూదంలో ఓటమి అయితే వారికే ఉంటుంది. కల్పపూర్వపు స్మృతిచిహ్నంలో కూడా జూదాన్ని చూపించారు కానీ యదార్ధ రూపంలో చూపించలేదు. కౌరవులు తమ జూదంలో నిమగ్నమై ఉన్నారు మరియు ధర్మసత్తా గలవారు తమ జూదంలో నిమగ్నమై ఉన్నారు. జూదంలో వారి ఓటమి తప్పదు మరియు పాండవుల యొక్క జెండా ప్రసిద్ధి అవుతుంది.

**ఈవిధంగా సవాల్‌చేసే నిర్భయులకు, మాయా తుఫానులకు కూడా భయపడనివారికి, నిరంతర విజయం యొక్క ఛాలెంజ్ చేసే ఇలాంటి సేనకు ఇన్‌ఛార్జ్‌గా అవ్వాలి అప్పుడే ఇతరులు కూడా అనుసరిస్తారు.**

Created by Universal Document Converter

# త్యాగమూర్తి మరియు తపస్వీమూర్తి అయిన సేవాధారులే యధార్థ టీచర్ ..... 20-10-75

సర్వస్వత్యాగి, అలసిపోని సేవాధారి, విశ్వశిక్షకుడైన శివబాబా మాట్లాడిన మధుర మహావాక్యాలు -

టీచర్స్ అనగా సేవాధారి. సేవాధారి అనగా త్యాగి మరియు తపస్వీమూర్తులు. టీచర్లు తమను తాము లోతైన రూపంలో పరిశీలించుకోవాల్సి ఉంటుంది, పైపై రూపంలో కాదు. లోతైన రూపంలో ఏమి పరిశీలించుకోవాలంటే రోజంతటిలో అన్నిరకాలుగా త్యాగమూర్తిగా ఉన్నానా లేక త్యాగమూర్తికి బదులు ఏ సాధనాన్ని అయినా లేక ఏ వస్తువునైనా స్వీకరిస్తున్నానా? ఎవరైతే త్యాగమూర్తులుగా ఉంటారో వారు ఎప్పుడు కూడా ఏ వస్తువును కూడా స్వీకరించరు. ఎక్కడైతే స్వీకరించాలనే సంకల్పం వస్తుందో అక్కడ తపస్సు కూడా సమాప్తం అయిపోతుంది. త్యాగం తపస్వీమూర్తిగా తప్పక తయారుచేస్తుంది. ఎక్కడ త్యాగం మరియు తపస్సు సమాప్తి అయిపోతాయో అక్కడ సేవ కూడా సమాప్తి అయిపోతుంది. బాహ్యరూపంగా ఎవరు ఎంత సేవ చేసినా కానీ, త్యాగం మరియు తపస్సు లేకుండా సేవలో సఫలత రాదు. కొంతమంది టీచర్లు అనుకుంటున్నారు - సేవలో సఫలత ఎందుకు రావడం లేదని? సేవలో వృద్ధి జరగకపోవడం అనేది వేరే విషయం కానీ విధిపూర్వకంగా నడవడం ఇదే సేవ యొక్క సఫలత. విధిపూర్వకంగా ఎప్పుడు నడవగలరంటే ఎప్పుడైతే త్యాగం మరియు తపస్సు ఉంటుందో అప్పుడే. నేను టీచర్‌ను, నేను ఇన్‌ఛార్జ్‌ని, నేను జ్ఞానిని, నేను యోగిని... ఇదే స్వీకరించడం. దీనిని కూడా త్యాగం అనరు ఇతరులు అనినా కానీ స్వయానికి స్వయంమాత్రం అనుకోకూడదు. ఒకవేళ స్వయానికి స్వయం అనుకుంటే దానిని కూడా " స్వ అభిమానం " అంటారు. కనుక త్యాగం యొక్క పరిభాష సాధారణమైనది కాదు. పైపై త్యాగం ప్రజలు కూడా చేస్తారు కానీ ఎవరైతే నిమిత్తమయ్యారో వారి త్యాగం లోతైనరూపంలో ఉండాలి. ఏ పదవిని లేదా ఏ వస్తువును ఏ వ్యక్తి ద్వారా కూడా స్వీకరించకూడదు; ఇదే త్యాగం.

## సర్వ ప్రాప్తులను పొందేటందుకు
## సహజ సాధనం సత్యం .... 20-10-75

సర్వప్రాప్తులను మరియు శక్తులను సహజంగా అనుభవం చేయించే ఆత్మిక తండ్రి శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా భావిస్తున్నారా? బాబా ద్వారా ఏవైతే సర్వశక్తుల యొక్క, జ్ఞానమంతటి యొక్క స్వయంపై రాజ్యం చేసే మరియు విశ్వంపై రాజ్యం చేసే అధికారం లభించిందో ఆ అధికారాన్ని ఎంతవరకు స్వరూపంలోకి తీసుకువచ్చారు. ఈ ఆత్మికనషా నిరంతరం బుద్ధిలో ఉంటుందా? రోజంతటిలో స్వయంపై రాజ్యంచేసే అధికారం ఎంతవరకు ప్రత్యక్షంలో ఉంటుం - ఇది పరిశీలించుకుంటున్నారా? జ్ఞానం యొక్క అధికారంతో శక్తిశాలి స్వరూపం ఎంత వరకు వచ్చింది? ప్రాప్తించిన సర్వశక్తుల అధికారంతో మాయాజీత్‌గా లేదా ప్రకృతిజీత్‌గా తయారవ్వడంలో ఎంతవరకు ప్రత్యక్ష అనుభవం వచ్చింది? ఎప్పుడు ఏ శక్తి ద్వారా ఏ కార్యం


Created by Universal Document Converter

చేయాలనుకుంటే ఆ కార్యం సఫలతా రూపంలో కనిపించాలి ఇలాంటి అధికారాన్ని అనుభవం చేసుకుంటున్నారా? బేహద్ తండ్రి పిల్లలందరినీ తన సమానంగా సర్వశక్తివంతులుగా తయారుచేస్తున్నారు మరయితే బాబాసమానంగా తయారయ్యారా? ఎంతవరకు తయారయ్యారు? ఈ పరిశీలన చేసుకోవడం వస్తుందా? కొంతమంది పిల్లలు బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణ చేస్తూ ఒక విషయాన్ని తరచుగా చెప్తున్నారు అదేమిటంటే మేము పరిశీలించుకుంటున్నాము కానీ పరివర్తన కాలేకపోతున్నాము. అన్నీ తెలుసు, అంగీకరిస్తున్నాము మరియు అనుకుంటున్నాము కూడా కానీ చేయలేకపోతున్నాము. యుక్తిని ఉపయోగిస్తున్నా కానీ ముక్తిని పొందలేకపోతున్నాము దీనికోసం ఏమి చేయాలి? దీనికి కారణం - ఒక చిన్నపొరపాటు లేదా తప్పు అదే చక్రవ్యూహంలో చిక్కుకునేలా చేస్తుంది. అది ఏమిటి? మందు ఎంత గొప్పదైనా కానీ మోతాదులు అన్నీ సమయానికి తీసుకుంటున్నా కానీ ఒక్కసారైనా గానీ పత్యం చేయకుండా ఏదైనా పదార్థం స్వీకరించినట్లయితే లేదా స్వీకరించాల్సినవి స్వీకరించకపోయినట్లయితే మందుద్వారా ఆ వ్యాధి నుండి ముక్తులు కాలేరు. అదేవిధంగా ఇక్కడ కూడా జ్ఞానమనే మందు తీసుకుంటున్నారు అనగా జ్ఞానాన్ని బుద్ధిలో త్రిప్పుతూ ఉన్నారు. ఇది యదార్థం, అది అయదార్థం, ఇది చేయాలి లేదా ఇది చేయకూడదు, ఇది పొరపాటు - ఇది నిజం, ఇది గెలుపు -ఇది ఓటమి.. ఈ తెలివంతా బుద్ధిలో ఉంది అంటే సమయానికి మోతాదులు కూడా తీసుకుంటున్నారు. ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. క్లాసు చేస్తున్నారు, సేవ చేస్తున్నారంటే అన్ని మోతాదులు తీసుకుంటున్నారు కానీ మొట్టమొదటి పత్యం లేదా మర్యాద ఏమిటంటే ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు ఇదే స్మృతిలో మరియు సమర్థతలో ఉండాలి కానీ ఈ పత్యాన్ని నిరంతరం చేయడం లేదు ఎక్కడో అక్కడ ఏదో ఒకటి చెప్పి స్వయాన్ని మోసగించుకుంటున్నారు. నేను శివబాబా బిడ్డను, నాకు బాబా తప్ప మరెవ్వరున్నారు అని అంటున్నారు కానీ ప్రత్యక్షంలో అలాంటి స్మృతిస్వరూపంగా ఉండాలి అంటే సంకల్పంలో కూడా ఒక్క బాబా తప్ప ఇతర ఏ వ్యక్తి, వైభవం, సంబంధ సంప్రదింపులు లేదా ఏ సాధనం స్మృతిలోకి రాకూడదు ఇది కఠినమైన మరియు ముఖ్యమైన పత్యం. ఈ పత్యం చేయడంలో నిర్లక్ష్యంగా ఉంటున్న కారణంగా మన్మతం కారణంగా వాతావరణం యొక్క ప్రభావం కారణంగా లేదా సాంగత్యదోషం కారణంగా నిరంతరం ఈవిధంగా ఉండలేకపోతున్నారు. ఎంత ధ్యాసపెట్టాలో అంతపెట్టలేకపోతున్నారు. కొద్దిసమయం పాటు పూర్తి ధ్యాసపెడుతున్నారు ఆ తరువాత మెల్లమెల్లగా పూర్తి ధ్యాస అనేది సమాప్తం అయిపోయి కేవలం ధ్యాస మాత్రమే ఉంటుంది. ఆ తరువాత అటెన్షన్ అనేది అనేకరకాల టెన్షన్లలోకి వెళ్ళిపోతుంది. పరిస్థితులకు లేదా పరీక్షలకు వశమైపోయి అటెన్షన్‌కు బదులు టెన్షన్ రూపంగా అయిపోతున్నారు. ఈ కారణంగానే స్మృతి ఎలా మారిపోతుందో సమర్థత కూడా అలా మారిపోతుంది. సర్వశక్తివంతులకు బదులు మాయకు వశీభూతం అయిపోతున్న కారణంగా వశీకరణమంత్రం పనిచేయడం లేదు అనగా యుక్తి అనేది ముక్తిని ఇవ్వడం లేదు; ఆ తరువాత అరుస్తున్నారు, అనుకుంటున్నా కానీ ఎందుకు అవ్వడంలేదని. కనుక ముఖ్యపత్యం చేయాలి. ఈ ఒక్క విషయంపై నిరంతరం ధ్యాసపెట్టండి.

రెండవపత్యం - బాబా మీకు అధికారం ఇచ్చారు. మీపై మీరు యజమానులు అయ్యేటందుకు లేదా రచయిత స్థితి యొక్క అధికారం ఇచ్చారు. కానీ రచయితగా అవ్వడానికి బదులు, స్వయాన్ని రచన అనగా దేహంగా భావిస్తున్నారు. ఎప్పుడైతే రచయిత స్థితి మరిచిపోతారో అప్పుడు మాయ అనగా దేహాభిమానం రచయిత అయిన మీపై రచయిత అయిపోతుంది అంటే

Created by Universal Document Converter

తన అధికారం చెలాయిస్తుంది. వాస్తవానికి రచయితపై ఎవరూ అధికారం చేయలేరు. విశ్వయజమానిపై ఎవరూ యజమాని కాలేరు కానీ మాయముందు రచనగా అయిపోతున్నారు మరియు అధీనం అయిపోతున్నారు కనుక ఇలా యజమాని స్థితి లేదా అధికారి స్థితి యొక్క స్మృతి స్వరూపంగా ఉండే వత్యం నిరంతరం చేయడం లేదు.

మూడవ వత్యం - బాబా ద్వారా అన్నింటికి మీరు నిమిత్తులయ్యారు ఈ దేహానికి కూడా నిమిత్తులు మనస్సు అనగా సంకల్పానికి కూడా మీరు నిమిత్తులు. లౌకిక లేదా అలౌకిక ప్రవృత్తి ఏదైతే లభించిందో దాంట్లో కూడా మీరు నిమిత్తులు కానీ నిమిత్తులకు బదులు గృహస్థిగా అయిపోతున్నారు. గృహస్థి యొక్క దుర్దశ గురించి మీరు ఒక ఉదాహరణ చిత్రం తయారుచేశారు. గృహస్థిని అన్నివైపుల నుండి అన్ని బంధనాలు లాగుతూ ఉన్నట్లు. గృహస్థిని గాడిద రూపంలో చూపించారు అంటే అనేకరకాలైన బరువులు చూపించారు ఇలాంటి ఉదాహరణ మీరు తయారుచేస్తారు కదా ఎప్పుడైతే గృహస్థిగా అయిపోతారో నాది అనే అనేకరకాలైన బరువులు వచ్చేస్తాయి. అన్నింటికంటే రాయల్‌రూపం యొక్క భారం ఏమిటంటే ఇది నా బాధ్యత, దీనిని నేను నిలుపుకోవాలి మరికొంతమంది గృహస్థీలు తమ కర్మేంద్రియాలకు వశమై అనేక రసాలలో సమయాన్ని పోగొట్టే గృహస్థీలు చాలామంది ఉన్నారు. ఈరోజు చెవుల యొక్క రసానికి వశమై సమయాన్ని పోగొట్టారు, రేపు నాలుక యొక్క రసానికి వశమై సమయాన్ని పోగొడతారు. ఇలా గృహస్థంలో చిక్కుకుంటున్న కారణంగా నిమిత్త స్థితిని మరిచిపోతున్నారు. ఈ తనువు కూడా నాది కాదు, తనువుకు కూడా నేను నిమిత్తుడను. నిమిత్తులు యజమాని లేకుండా ఏ వస్తువును తమకోసం ఉపయోగించరు. ఈవిధంగా కర్మేంద్రియాల యొక్క రసనాల్లో నిమగ్నమైపోవడాన్ని కూడా గృహస్థి అనే అంటారు, నిమిత్తులు కారు. ఎందుకంటే శ్రేష్ఠాతి శ్రేష్ఠ యజమాని నిమిత్తులు అయిన మీరు యజమాని యొక్క శ్రీమతం అనుసారంగా ఒకని రసంలోనే సదా ఏకీరసంగా స్థితులై ఉండాలి. ఈ కర్మేంద్రియాల ద్వారా ఒకని యొక్క రసనాలే పొందాలి. మరయితే అనేక కర్మేంద్రియాల ద్వారా భిన్న భిన్న రసాలు ఎందుకు పొందుతున్నారు? ఈవిధంగా లౌకిక లేదా అలౌకిక ప్రవృత్తిలో గృహస్థిగా అయిపోతున్నారు. అందువలన అనేకరకాలైన భారాలు; వాటికోసమే బాబా ఆజ్ఞ ఇస్తారు వాటన్నింటినీ నాకిచ్చేయండి. కానీ ఆ భారమైన పనులన్నీ స్వయంపై వేసుకుని ఆ భారంతో ఎగరాలనుకుంటున్నా ఎగరలేకపోతన్నారు. ఈ వత్యం లోపం కారణంగా యుక్తి ఉపయోగిస్తున్నా కానీ ముక్తి పొందలేకపోతున్నారు. ఇలాంటి పిల్లలపై బాప్‌దాదాకు కూడా జాలి వేస్తుంది. మాస్టర్ సాగరులు కానీ ఒక దోసిలి నీటి కోసం దాహంతో ఉన్నారు. అనగా జ్ఞాన యోగాల ద్వారా ఏదైతే అనుభవాల యొక్క ప్రాప్తి లభిస్తుందో ఆ అనుభవం యొక్క దోసిలికి దాహంతో ఉన్నారు కనుక ఇప్పుడు ఈ వత్యాన్ని చేయండి. దీని ద్వారా సర్వ ప్రాప్తులు సదా అనుభవం అవుతాయి. సర్వ ప్రాప్తులనే ఆస్తికి యజమానులు, పిల్లల నుండి యజమానులు అయినవారు ప్రాప్తుల నుండి వంచితులుగా ఉంటారా? బాబా కూడా ఇలా చూడలేకపోతున్నారు. ఇప్పుడు 63 జన్మల యొక్క గృహస్థీ స్థితి యొక్క సంస్కారాన్ని వదిలేయండి, తనువుకి మరియు మనసుకు నిమిత్తులుగా అవ్వండి. బాధ్యత అంతా బాబాది. నా బాద్యత కాదు, ఈ స్మృతి నుండి తేలికగా ఉండండి అప్పుడు మీరు ఏది ఆలోచిస్తారో అది అవుతుంది అనగా హైజంప్ చేయగలరు కనుక ఏడవడం, అరవడం ఇవన్నీ ఆత్మిక సంభాషణలోకి పరివర్తన అయిపోవాలి, ఆత్మిక సంభాషణ ద్వారా ఆత్మల్లో శక్తిని నింపాలి. లేకపోతే ఒకసారి స్వయం యొక్క ఫిర్యాదులు మరోసారి

Created by Universal Document Converter

పరిస్థితులు యొక్క ఫిర్యాదులు దీనిలోనే ఆత్మిక సంభాషణ యొక్క సమయం అంతా సమాప్తి అయిపోతుంది. కనుక ఇప్పుడు ఫిర్యాదులను ఆత్మీయతలోకి పరివర్తన చేయండి. అప్పుడు సంగమయుగీ సుఖాలను అనుభవం చేసుకోగలరు. అర్ధమైందా!

ఈవిధంగా సదా ఆత్మీయతలో ఉండేవారికి, అడుగడుగు శ్రీమతంపై నడిచేవారికి, ఆజ్ఞాకారియై ప్రతి ఆజ్ఞను స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, బాబాకి ప్రియమైనటువంటి జ్ఞానీ, యోగీ ఆత్మలైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# బేహద్ వైరాగ్యవృత్తియే విశ్వపరివర్తనకు ఆధారం ..... 21-10-75

విశ్వాన్ని కొత్తగా పరివర్తన చేసేవారు, సర్వాత్మలకు పరమప్రియుడైన శివబాబా, నవ విశ్వనిర్మాణానికి ఆధారమూర్తులైన పిల్లలతో మధుర సంభాషణ చేస్తూ పలికినటువంటి అమూల్య మహావాక్యాలు -

అందరూ కొత్తప్రపంచం తీసుకురావడానికి నిమిత్తంగా అయ్యారు కదా, కొత్త ప్రపంచం ఎప్పుడు వస్తుందో అని అందరూ ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రపంచం ఏ తిథి తారీఖున వస్తుందో తెలిస్తే బాగుండును అని అందరికీ సంకల్పం ఉంది. మరి ఆ తిథి తారీఖు తెలుస్తుందా? త్రికాలదర్శులు కదా కనుక తప్పక తెలియాలి. మూడుకాలాలు తెలిసినవారికి భవిష్యత్తు కూడా వర్తమానం వలె తెలుస్తుంది. అంతేకాదు భవిష్యత్తును తెలుసుకునేటందుకు ఆధారం కూడా వర్తమానమే. కొత్త ప్రపంచంలోకి వచ్చేవారు కూడా బ్రాహ్మణులే. కొత్త ప్రపంచంలోకి ఎవరైతే రానున్నారో వారి వర్తమానం ఆధారంగానే భవిష్యత్తు యొక్క తిథి తారీఖు స్వతహాగానే తెలుస్తుంది. కొత్త ప్రపంచం అని అంటున్నారు కదా! మరి కొత్త ప్రపంచానికి అధికారి ఆత్మలలో కూడా కొత్తదనం ఉండాలి కదా! ఏ పాత సంస్కారం లేదా సంకల్పం లేదా మాట లేదా నడవడిక ఉండకూడదు. ఇప్పుడు కూడా పరస్పరంలో నడవడికను చూసి, ఇది వీరి పాత సంస్కారం అని అనుకుంటారు కదా! ఇప్పటి వరకు వీరిలో ఈ పాత సంస్కారం లేదా నడవడిక పోలేదు అంటారు కదా. ఇలా ఏ విషయంలోనూ పాతదనం అనేది ఉండకూడదు. సంకల్పంలో కూడా పాత స్వభావ సంస్కారాలకు వశం అవకూడదు. ఎప్పుడైతే ఎక్కువమందిలో లేదా ముఖ్య ఆత్మల్లో ఇలాంటి నవీనత కనిపిస్తుందో అప్పుడే కొత్తప్రపంచం యొక్క తిథి, తారీకు స్పష్టం అవుతుంది. ఎవరైతే నిమిత్తమైన ముఖ్య ఆత్మలు ఉన్నారో వారిలో నవీనత మరియు పరివర్తన అనుభవం అవ్వాలి. వారి పరివర్తన ఆధారంగానే విశ్వ పరివర్తన యొక్క తారీఖు ప్రత్యక్షం అవుతుంది. విశ్వపరివర్తనకు ముందు విశ్వంలో ఉన్న సర్వాత్మల్లో వైరాగ్యవృత్తి రావాలి, ఆ వైర్యాగ్యవృత్తి ద్వారానే బాబా పరిచయాన్ని ధారణ చేయగలుగుతారు. ఆత్మలైన మనతండ్రి వచ్చేసారు అని గ్రహిస్తారు. ఎలాగైతే విశ్వ ఆత్మల్లో వైరాగ్యవృత్తియే పరివర్తనకు ఆధారమవుతుందో అదేవిధంగా ఎవరైతే నిమిత్తమై ఉన్నారో వారిలో కూడా సంపూర్ణ పరివర్తనకు ఆధారం బేహద్ వైరాగ్యవృత్తియే అవుతుంది. కనుక సంఘటనలో కూడా బేహద్ వైరాగ్యవృత్తిని తీసుకువచ్చేటందుకు పురుషార్థం చేయండి. ఒకరికొకరు తోడుగా, సహయోగిగా అవ్వండి. ఎప్పుడైతే వైరాగ్యవృత్తి ప్రత్యక్ష రూపంలో


Created by Universal Document Converter

ఉంటుందో అప్పుడు పాత స్వభావసంస్కారాలు చాలా త్వరగా మరియు సహజంగా ఆ వైరాగ్యవృత్తి లోపల గుప్తమైపోతాయి. ఏమవుతుందో అని అందరూ ఆలోచిస్తున్నారు కదా, పాతదనం అంతా మరిచిపోతారు. మనిషికి ఎప్పుడైతే హద్దులోని వైరాగ్యం వస్తుందో అప్పుడు పాత ఆకర్షణల యొక్క సంస్కారాలు మరియు స్వభావం మొదలైనవన్నీ సమాప్తం అవ్వడానికి వైరాగ్యవృత్తియే ఆధారమవుతుంది. దీని ద్వారానే మార్పు వస్తుంది ఇప్పుడు ఇలాంటి భూమిని తయారుచేయండి. బేహద్ వైరాగ్యం యొక్క సంఘటన తయారుచేయండి. వారి తరంగాలు మరియు వాయుమండలం ద్వారా ఇతరాత్మలలో కూడా ఆ సంస్కారం ప్రత్యక్షం అవ్వాలి. ఎలాగైతే సేవాధారుల సంఘటన ఉంటుందో అలాగే బేహద్ వైరాగుల సంఘటన గట్టిగా ఉండాలి. వారిని చూస్తూనే ఇతరాత్మలకు కూడా అలాంటి తరంగాలు రావాలి. ఒకవైపు బేహద్ వైరాగ్యం ఉండాలి, మరోవైపు బాబా సమానంగా బాబా ప్రేమలో లవలీనమై ఉండాలి. అప్పుడే బేహద్ వైరాగ్యం వస్తుంది. అలాంటి వారు ఒక్క సెకెను కూడా మరియు ఒక్క సంకల్పంలో కూడా ఈ లవలీన స్థితి నుండి క్రిందికి రారు, అలాంటి ప్రియమైన తండ్రి యొక్క ప్రియమైన పిల్లల సంఘటన కావాలి. ఆ సంఘటనను ప్రియమైన సంఘటన అంటారు. ఒకవైపు అతి ప్రేమ రెండవవైపు బేహద్ వైరాగ్యం రెండింటి యొక్క సంఘటన వెనువెంట ఉండాలి మరియు సమానంగా కనిపించాలి. ఇలాంటి సంఘటనను తయారుచేయండి అప్పుడు తారీఖు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సంఘటనయే తారీఖును ప్రసిద్ధం చేస్తుంది.

# ప్రతి ఒక్క బ్రహ్మాముఖ వంశావళి బ్రాహ్మణులు చైతన్య సాలిగ్రామానికి మందిరం .....24-10-75

దృష్టి మరియు వృత్తిని పవిత్రంగా తయారుచేసి, స్వచ్ఛమైన బ్రాహ్మణులుగా తయారయ్యే యుక్తులు చెబుతూ బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు బాబాకి ప్రియంగా అనుభవం చేసుకుంటున్నారా? కమలపుష్పం తేలికగా ఉంటుంది అందువలన నీటిలో ఉంటూ కూడా నీటికి అతీతంగా ఉంటుంది, ప్రవృత్తిలో ఉంటూ స్వయం నివృత్తిగా ఉంటుంది అదేవిధంగా మీరందరూ కూడా లౌకిక లేదా అలౌకిక ప్రవృత్తిలో ఉంటూ కూడా నివృత్తి అనగా అతీతంగా ఉంటున్నారా? నివృత్తిగా ఉండేటందుకు విశేషంగా మీ వృత్తిని పరిశీలించుకోండి. ఎలాంటి వృత్తియో అలాంటి ప్రవృత్తి తయారవుతుంది. ఎలాంటి వృత్తి కలిగి ఉండాలి? ఆత్మికవృత్తి; ఈ వృత్తి ద్వారా ప్రవృత్తిలో కూడా ఆత్మీయత నిండుతుంది అనగా ప్రవృత్తిలో ఆత్మీయత కారణంగా తాకట్టుగా భావించి నడుస్తారు. నాది అనే భావం సహజంగానే సమాప్తం అయిపోతుంది. తాకట్టుపెట్టిన వస్తువుపై ఎప్పుడూ నాది అనే భావం ఉండదు. నాది అనే భావంలోనే మోహం మరియు దాంతోపాటు

Created by Universal Document Converter

ఇతర వికారాల యొక్క ప్రవేశం జరుగుతుంది. నాది అనేది సమాప్తం అయిపోవడం అనగా వికారాల నుండి ముక్తి అయిపోవడం. నిర్వికారి అనగా పవిత్రంగా అవ్వడం దీనిద్వారానే ప్రవృత్తి కూడా పవిత్ర ప్రవృత్తి అయిపోతుంది. వికారాలు పోవడం అనగా శ్రేష్ఠంగా తయారవడం. ఈవిధంగా వికారాన్ని పోగొట్టుకున్న శ్రేష్ఠ ఆత్మగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ప్రవృత్తిని పవిత్ర ప్రవృత్తిగా తయారుచేసుకున్నారా? అన్నింటికంటే మొదటి ప్రవృత్తి - మీ దేహం యొక్క ప్రవృత్తి; ఆ తరువాత దేహసంబంధాల యొక్క ప్రవృత్తి. మొదటి ప్రవృత్తి అనగా దేహం యొక్క ప్రతి కర్మేంద్రియాన్ని పవిత్రంగా తయారుచేసుకోవాలి ఎంతవరకు దేహం యొక్క ప్రవృత్తిని పవిత్రంగా తయారుచేసుకోరో అంతవరకు దేహసంబంధాల ప్రవృత్తి హద్దులోనిదైనా బేహద్దుదైనా రెండింటినీ కడా పవిత్ర ప్రవృత్తిగా తయారుచేసుకోలేరు. బ్రహ్మాకుమారీ కుమారుల ప్రవృత్తి ఎలాంటిది హద్దులోని సంబంధాల ప్రవృత్తి ఎలాగైతే ఉంటుందో అలాగే బ్రహ్మాకుమారీ కుమారుల సంబంధంతో విశ్వంలోని ఆత్మలందరితో సాకారీగా సోదరీసోదరుల సంబంధం ఉంటుంది. మీది ఎంతపెద్ద బేహద్ ప్రవృత్తి కానీ మొదట దేహం యొక్క ప్రవృత్తిని తయారుచేసుకోవాలి అప్పుడు బేహద్ ప్రవృత్తిని కూడా తయారుచేయగలరు అందువలనే ఇంటి నుండి ఉద్ధరణ ప్రారంభించండి అని అంటారు. మొదట మీ దేహం యొక్క ప్రవృత్తి అనగా మీ ఇంటిని పవిత్రంగా తయారుచేసుకునే సేవ చేయాలి ఆ తరువాత బేహద్ సేవ చేయాలి కనుక మొదట మిమ్మల్ని మీరు అడగండి. మీ శరీరరూపీ ఇంటిని పవిత్రంగా తయారుచేసుకున్నారా? సంకల్పాన్ని, బుద్ధిని, నయనాలను మరియు నోటిని ఆత్మికంగా అనగా పవిత్రంగా తయారుచేసుకున్నారా? దీపావళికి ఇంటిలో ప్రతిమూల శుభ్రం చేస్తారు, ఒక్కమూల కూడా వదలరు, అంతధ్యాసపెడతారు అదేవిధంగా ప్రతికర్మేంద్రియాన్ని స్వచ్ఛంగా తయారుచేసుకుని ఆత్మరూపీ దీపాన్ని సదాకాలికంగా వెలిగించారా? ఇలాంటి ఆత్మిక దీపావళిని జరుపుకున్నారా లేక ఇప్పుడు జరుపుకోవాలా? అందరి దీపము అఖండంగా వెలుగుతూ ఉంది కదా? ఇల్లు మందిరంగా అవుతుందనే మహిమ ఉంది కదా! ఆవిధంగా మీ దేహరూపీ ఇంటిని మందిరంగా తయారుచేసుకున్నారా? ఎప్పుడైతే ఇంటింటినీ మందిరంగా తయారుచేస్తారో అప్పుడే విశ్వం కూడా చైతన్యదేవతల యొక్క చైతన్యనివాసస్థానం అనగా మందిరంగా తయారుచేస్తారు. ఎంతమంది బ్రాహ్మణులున్నారో వారు ప్రతిఒక్కరు చైతన్యశక్తికి మందిరం. ఈవిధంగా మందిరంగా భావించి దేహాన్ని శుద్ధంగా పవిత్రంగా తయారుచేసుకున్నారా? ఇప్పటి పురుషార్థం యొక్క సమయప్రమాణంగా లేదా విశ్వం యొక్క సంపన్న పరివర్తన యొక్క సమయ ప్రమాణంగా ఈ సమయంలో ఏ కర్మేంద్రియం ద్వారా కూడా ప్రకృతికి లేదా వికారాలకు వశీబూతం అవకూడదు. ఎలాగైతే మందిరంలో భూతాలు ప్రవేశించవో అలాగే ప్రతిఒక్కరు ఇంటిని మందిరంగా చేసుకున్నారా? ఎక్కడ అశుద్ధత ఉంటుందో అక్కడే అశుద్ధ వికారాలు లేదా భూతాలు ప్రవేశిస్తాయి. చైతన్య సాలిగ్రామ మందిరంలో లేదా చైతన్య శక్తిస్వరూపం యొక్క మందిరంలో అసురీ సంహారిణి యొక్క మందిరంలో అసురీ సంకల్పాలు లేదా అసురీ సంస్కారాలు ఎప్పుడూ ప్రవేశించలేవు; ఒకవేళ ప్రవేశిస్తున్నాయి అంటే ఏదో ఒక రకమైన అశుద్ధత అనగా అస్వచ్ఛత ఉంది. ఈవిధంగా మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - ఎక్కడైనా ఏ రకమైన అశుద్ధత మిగిలిపోయి ఉందా ఉంటే ఇప్పుడే సమాప్తి చేసుకోండి. అనగా స్వచ్ఛమైన దీపావళి జరుపుకోండి. ఎప్పుడైతే ఇలాంటి పవిత్ర ప్రవృత్తిని తయారుచేసుకుంటారో అప్పుడే విశ్వ పరివర్తన అవుతుంది.



Created by Universal Document Converter

ఇక్కడ మధువనానికి కూడా ఆత్మికయాత్ర చేయడానికి వచ్చారు. ఈ ఆత్మికయాత్రలో మీ బలహీనతలను వదిలి వెళ్ళాలి. మధువనమే పరివర్తనా భూమి పరివర్తనా భూమికి వచ్చి పరివర్తన చేసుకోకపోతే ఈ పరివర్తనా భూమి యొక్క లాభం ఏమి పొందినట్టు? కేవలం పరివర్తనా భూమిలోనే పరివర్తన తీసుకురావడం కాదు సదాకాలిక పరివర్తనను తీసుకురావాలి. మధువనాన్ని మహాయజ్ఞం లేదా రాజస్వ అశ్వమేధ యజ్ఞం అని అంటారు మరి యజ్ఞంలో ఆహుతి చేస్తారు కదా! ఈ మహాయజ్ఞంలో మహా ఆహుతి చేసి వెళ్తున్నారా? లేక చేసిన ఆహుతిని తిరిగి తీసుకువెళ్తున్నారా? పేరు ఎలాగైతే ఇస్తున్నారో పనికూడా అలాగే చేస్తున్నారా లేదా. పేరు మహాయజ్ఞం పరివర్తనా భూమి మరియు వరదాన భూమి ఎలాంటి పేరుయో అలాంటి కార్యం చేయండి ఇక్కడ ఏదైతే ప్రతిజ్ఞ చేసుకుని వెళ్తున్నారో దానిని నిలబెట్టుకోండి లేక నిలబెట్టుకోవడం కష్టమనిపిస్తుందా? ఇలా నిలుపుకోవడంలో మూడురకాలైన ఆత్మలు తయారవుతున్నారు కొందరు నిలుపుకోవడంలో స్వచ్ఛమైన దీపపు పురుగువలే స్వయాన్ని బాబాపై బలిహారం చేసుకుంటున్నారు. అనగా బాబా ఆజ్ఞకు బలి అయిపోతున్నారు. మరికొందరు నిలుపుకోవడంలో భక్తులయిపోతున్నారు అనగా బాబా నుండి సరిపడినంత శక్తిని తీసుకుంటూ ఉంటారు అంటే అడుగుతూ ఉంటారు. సహనశక్తి ఇవ్వండి అప్పుడు నిలుపుకుంటాను. ఎదుర్కొనేశక్తిని ఇవ్వండి అప్పుడు నిలుపుకుంటాను. ఇలా భిక్షమడుగుతూ ఉంటారు అనగా భక్తులైపోతుంటారు. మరికొందరు మోసకారులుగా కూడా అయిపోతున్నారు. చెప్పేది మరియు రాసేది ఒకటి, కానీ చేసేది మరొకటి బాబా ముందు కూడా మోసం చేస్తున్నారు. తమ పొరపాటును దాచుకునే మోసం చేస్తున్నారు ఇలాంటి మోసకారులు కూడా ఉన్నారు. కొంతమందిలో నిలుపుకునే శక్తిలేనేలేదు కానీ తమను తాము రక్షించుకునేటందుకు సాకులు తయారుచేస్తున్నారు. అనగా తమ బలహీనత దాచుకుని ఇతరుల సాకులు తయారుచేసి చెబుతున్నారు. ఫలానా సంబంధీకులు ఈవిధంగా ఉన్నారు అందువలనే ఇలా జరుగుతుంది లేదా వాయుమండలం మరియు వాతావరణం ఆవిధంగా ఉంది అందుకే ఇలా జరుగుతుంది పరిస్థితులు అలా ఉన్నాయంటున్నారు. ఇలా సాకులు తయారుచేస్తూ ఉంటారు. ఇలా నిలుపుకోవడంలో ఇన్ని రకాలైనవారున్నారు. అందరూ ఒకటే చెబుతారు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు. బాబా ఏమి చెబితే మరియు ఏమి చేయిస్తే అదే చేస్తామంటారు కానీ చేయడంలో మరియు ప్రత్యక్షంలోకి రావడంలో అనేకరకాలుగా అయిపోతున్నారు అందువలన ఇప్పటివరకు సాధారణంగా భావించి ఏదైతే చేశారో అది జరిగిపోయిందేదో జరిగిపోయింది అనగా మీపై మీరు దయ చూపించుకోండి. ఈ భూమి యొక్క గొప్పతనాన్ని కూడా మంచిగా తెలుసుకోండి. ఈ భూమిని సాధారణభూమిగా భావించకూడదు. గొప్ప స్థానానికి వస్తున్నారు, మిమ్మల్ని గొప్పగా తయారుచేసుకునేటందుకు కనుక మీరు గొప్పగా తయారవ్వడమే గొప్పతనాన్ని తెలుసుకోవడం. అర్థమైందా!

**ఈవిధంగా సమయ ప్రమాణంగా స్వయాన్ని పరివర్తన చేసుకునేవారికి, విశ్వపరివర్తనకు నిమిత్తంగా అయినవారికి, బాబాతో ప్రీతి యొక్క రీతిని నిలుపుకునేవారికి, బాబాని సదా తమతోడుగా చేసుకునేవారికి మరియు సదా కమలపుష్ప సమానంగా సాక్షిగా ఉండేవారికి, ఈవిధమైన సదా స్నేహి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# శక్తుల యొక్క విశేష గుణం నిర్భయత ..... 24-10-75

శివశక్తి సేన యొక్క సర్వోన్నత అధిపతి సర్వశక్తివాన్ శివబాబా పంజాబ్ మరియు గుజరాత్ జోన్ శివశక్తులను సంబోధిస్తూ మాట్లాడిన మధుర మహావాక్యాలు -

శక్తుల యొక్క విశేష గుణం నిర్భయత అనే మహిమ ఉంది. అది మీలో అనుభవం చేసుకుంటున్నారా? కేవలం మనుష్య ఆత్మలతో నిర్భయంగా ఉండడం అని కాదు కానీ మాయా యుద్ధంలో కూడా నిర్భయులుగా ఉండాలి. మాయకు భయపడనటువంటివారిని శక్తి అని అంటారు. మాయతో భయపడడం లేదు కదా? ఎవరైతే భయపడతారో వారు ఓడిపోతారు. ఎవరైతే నిర్భయంగా ఉంటారో వారితో మాయ భయపడుతుంది ఎందుకంటే భయం కారణంగా శక్తిని కోల్పోతారు మరియు తెలివిని కూడా కోల్పోతారు. మామూలుగా కూడా ఎప్పుడైనా భయమేస్తే తెలివి మాయమైపోతుంది. మామూలుగా ఉండే తెలివి కూడా మాయమైపోతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా ఎవరైతే మాయతో భయపడతారో వారు తెలివిని కోల్పోతున్నారు అందువలన మాయను జయించలేకపోతున్నారు. పేరు శక్తిసేన, కనుక శక్తి యొక్క విశేషత - నిర్భయత ప్రత్యక్షంలో కనిపించాలి అప్పుడే శక్తులు అని అంటారు. ఏరకమైన భయం ఉన్నా కానీ వారిని శక్తి అని అనరు. ఎవరైతే అబలగా ఉంటారో వారు సదా ఆధీనమై ఉంటారు. వారెప్పుడూ అధికారిగా కాలేరు మీరైతే అధికారి కదా? భయం కారణంగా ఆధీనం అయిపోరు కదా? పంజాబ్ యొక్క శక్తిసేన ఇలాంటి నిర్భయులేగా? ఎప్పటి నుండి బ్రాహ్మణులుగా అయ్యారో అప్పుడు మాయకు శపథం చేశారు -రా మాయ! ఎంత యుద్ధం చేయాలనుకుంటే అంతా చేయు, నేను శివశక్తిని అని అన్నారు. మీ యొక్క ఏదోక బలహీనత కారణంగానే మాయకు పరవశం అవుతారు. ఎక్కడ బలహీనత ఉంటుందో అక్కడ మాయ ఉంటుంది; ఎక్కడ మురికి ఉంటుందో అక్కడ దోమలు తప్పకుండా ఉత్పన్నం అవుతాయి అదేవిధంగా మాయ కూడా ఎక్కడ బలహీనత ఉంటుందో అక్కడే ప్రవేశిస్తుంది. బలహీనం అవ్వడం అంటే మాయను ఆహ్వానించటం. మీరే ఆహ్వానిస్తున్నారు మరియు మీరే భయపడుతున్నారు మరైతే ఆహ్వానించేదే ఎందుకు? మేమే శివశక్తి సేన ఈ నషా పెట్టుకోండి. కల్పపూర్వం కూడా మాయపై విజయీగా అయ్యారు. ఇప్పుడు కూడా అదే పాత్రను తిరిగి పునరావృతం చేస్తున్నారు ఎన్నిసార్లు విజయీ అయ్యారు? అనేకసార్లు విజయీ అయినవారు ఎంత నిర్భయంగా ఉంటారు? భయపడతారా వారు? బాబాని ప్రత్యక్షం చేసే నగాడా శక్తిసేన ఏమి మ్రోగించారు. కుంభకర్ణులను మేల్కొలిపేందుకు పెద్ద నగాఢా మోగించండి. చిన్న నగాఢా మోగిస్తే కుంభకర్ణులు లేచి మంచిది, మంచిది... అంటూ మరలా నిద్రపోతున్నారు. వారి కొరకు ఇప్పుడు చిన్న చిన్న నగాఢాలతో పని జరగదు అందువలన తరచుగా సంప్రదింపులను పెంచండి, వారి దోషమేదీ లేదు, వారు గాఢనిద్రలో ఉన్నారు. మీ పని - ఏదో ఒక విశేష కార్యక్రమం పెట్టి వారిని మేల్కొల్పడం ప్రవృత్తిలో ఉంటూ స్వయాన్ని సేవాధారిగా భావించడం ద్వారానే బాబాని సదా తోడుగా చేసుకోగలరు.

పంజాబ్ నుండి వచ్చిన గోపీలతో సంభాషిస్తున్న సమయంలో అవ్యక్త బాప్‌దాదా చెప్పిన మధుర మహావాక్యాలు - ఎలాంటి స్థానమో ఆ స్థానం యొక్క స్మృతి ద్వారా స్థితిలో కూడా బలం లభిస్తుంది. మధువన నివాసీ అవ్వడం ద్వారా ఫరిస్తా స్థితి స్వతహాగానే వస్తుంది. ఫరిస్తా అనగా వారికి దేహంతో సంబంధం ఉండదు, కనుక దేహ సంబంధాలన్నింటినీ ఇక్కడే మరిచిపోతారు.


Created by Universal Document Converter

కొద్ది సమయం కొరకైనా ఈ అనుభవం చేసుకుంటున్నారు కదా? మధ్యమధ్యలో మధువనం వస్తున్నారు ఎంత కష్టమైనా కానీ ఈ అనుభవం చేసుకునేటందుకు ఎందుకు వస్తున్నారు? తరచుగా ఈ అనుభవం చేయిస్తుంటారు ఇక్కడ. ఇక్కడి అనుభవం అక్కడ స్మృతిలో బలం నింపుతుంది. కనుక మధువనం రావడం తప్పనిసరి. అక్కడ మీరు ప్రవృత్తిలో ఉంటారు, అది కూడా సేవార్థం. ఇల్లు అని భావిస్తే గృహస్థి అయిపోతారు. సేవాధారిగా భావిస్తే నిమిత్తులు. గృహస్థీలను నలువైపులా కర్మబంధనాలు లాగుతాయి. సేవాధారిగా భావిస్తే నిమిత్త స్థితిలో నాది అనే భావం సమాప్తం అయిపోతుంది. గృహస్థంలో నాది అనే భావం ఉంటుంది. నాది అనే భావం చాలా పెద్దది. ఎక్కడ నాది అనే భావం ఉంటుందో అక్కడ బాబా ఉండరు. ఎక్కడ నాది అనే భావం ఉండదో అక్కడ బాబా ఉంటారు. ఈ స్థితిలో హద్దు యొక్క అధికారిగా అయిపోతున్నారు. నాది అంగీకరించాలి, నాది వినాలి మరియు నా అనుసారంగా నడవాలి... ఇలా హద్దు యొక్క అధికారం ఉంటుందో అక్కడ బేహద్ అధికారం సమాప్తి అయిపోతుంది. కనుక ఇప్పుడు జరిగిపోయిందేదో జరిగిపోయిందిగా భావించి బిందువు పెట్టుకుంటూ వెళ్ళండి. ఫుల్‌స్టాప్ అనగా బిందువు. ఫుల్‌స్టాప్ పెట్టడం లేదు అనగా బిందురూపంలో స్థితులవ్వడం లేదు. ఆశ్చర్యార్థకమో లేదా కామా లేదా ప్రశ్నార్థకమో పెడుతున్నారు. ఆశ్చర్యార్థకం అంటే ఏమిటి? ఇలా కూడా జరుగుతుందా? బ్రాహ్మణుల్లో ఇలాంటి విషయాలుంటాయా?.... ఇవే ఆశ్చర్యార్థకాలు; ఇవి కూడా ఉండకూడదు. ఇది ఎందుకు జరిగింది? ఎందుకు, ఏమిటి అని అనటం ప్రశ్నలు; ఇవి కూడా వ్యర్థ సంకల్పాలను ఉత్పన్నం చేయడానికి ఆధారం అవుతాయి. ఏదైతే జరుగుతుందో దానిని సాక్షి అయి చూడండి సాక్షి అవ్వడానికి బదులు ఆత్మకు తోడుగా అయిపోతున్నారు. బాబాకి తోడుగా అవ్వడానికి బదులు ఆత్మకు తోడుగా అయిపోతున్నారు. అవునా.. అలాంటి విషయమా.. నేను కూడా అలాగే అనుకుంటున్నాను ఇలా వినటంలో తోడు మరియు వినిపించడంలో తోడు ఇలా ఎప్పుడైతే ఆత్మకు తోడుగా అయిపోతారో పరమాత్మకు తోడుగా ఎలా అవుతారు? ఎంత సమయం ఆత్మకు తోడుగా ఉంటారో అంత సమయం బాబాకి తోడుగా కాలేరు. ఇది కూడా ఖండిత యోగం. ఖండిత వస్తువుని పడేస్తారు పూజకు యోగ్యమైన మూర్తి ఎప్పుడైతే ఖండితం అయిపోతుందో అప్పుడు ఏ విలువ ఉండదు. అదేవిధంగా ఇక్కడ కూడా ఎప్పుడైతే యోగం ఖండితం అవుతుందో అప్పుడు శ్రేష్టప్రాప్తి ఉండదు అనగా విలువ ఉండదు. సదా తోడుగా ఉండేవారు అఖండ యోగులు, అఖండ యోగీ మరియు నిరంతరం బాబాకు తోడు. పంజాబ్ నివాసీలు ఇలా ఉన్నారు కదా.

## మహాదాని మరియు వరదానియే మహారథి ..... 27-10-75

విశ్వకళ్యాణకారి మరియు మహావరదాని శివబాబా మహారథీ పిల్లలను చూస్తూ మాట్లాడుతున్నారు -

బ్రహ్మాబాబా సమానంగా మహారథీలు కూడా సదా స్వయాన్ని నిమిత్తమాత్రంగా అనుభవం చేసుకుంటున్నారా? మహారథీల యొక్క విశేషత ఏమిటంటే వారిలో నేను అనే భావం ఉండదు. నేను నిమిత్తం మరియు నేను సేవాధారిని ఈ స్వభావం స్వతహా:సిద్ధంగా ఉంటుంది. ఈ స్వభావాన్ని తయారుచేసుకోవాల్సిన అవసరం ఉండదు ఆ స్వభావానికి వశమై సంకల్పం, మాట మరియు కర్మ స్వతహాగానే జరుగుతాయి. మహారథీల యొక్క ప్రతి కర్తవ్యంలో విశ్వకళ్యాణం యొక్క భావన స్పష్టరూపంలో కనిపిస్తూ ఉంటుంది. దానికి ప్రత్యక్ష రుజువు ప్రతి విషయంలో ఇతరాత్మలు ముందుకు తీసుకువెళ్ళేందుకు ముందు మీరు అనే పాఠం వారికి పక్కాగా ఉంటుంది. ముందు నేను అనరు. మీరు అనడం ద్వారానే ఆ ఆత్మ యొక్క కళ్యాణానికి నిమిత్తం అవుతారు. మహారథీలు ఇటువంటి శ్రేష్ఠ ఆత్మలుగా మరియు శ్రేష్ఠ స్వభావం కలిగి ఉంటారు. అలాంటివారే బాబా సమానము అని మహిమ చేయబడతారు.

మహారథీ అనగా మహాదాని; తమ సమయాన్ని, తమ సుఖసాధనాలను, తమ గుణాలను మరియు తమకు ప్రాప్తించిన సర్వశక్తులను కూడా ఇతరాత్మల యొక్క ఉన్నతి కోసం దానమిచ్చేవారినే మహాదాని అని అంటారు. ఇలాంటి మహాదాని అయిన వారి సంకల్పం మరియు మాట స్వతహాగానే వరదానరూపంలో ఉంటుంది. వారు ఏ ఆత్మ గురించి ఏ సంకల్పం చేస్తారో లేదా ఏ మాట మాట్లాడతారో అది ఆ ఆత్మకు వరదానమైపోతుంది. ఎందుకంటే వారు మహాదాని అనగా త్యాగి మరియు తపస్వీమూర్తులు అందువలన త్యాగం తపస్సు మరియు మహాదానం యొక్క ప్రత్యక్ష ఫలంగా వారి సంకల్పం వరదాన రూపంగా అయిపోతుంది. అందువలనే మహారథీలకు మహాదాని మరియు వరదాని అనే మహిమ ఉంది. ఇలాంటి మహారథీల సంఘటన లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్‌వలె పనిచేస్తుంది. ఈవిధంగా తయారీలు చేస్తున్నారు కదా! ఇలాంటి సంఘటన


Created by Universal Document Converter

తయారవ్వడం అనగా జైజై కారాలు రావడం ఆ తరువాత హాహాకారాలు వస్తాయి. ఈ దృశ్యం కూడా అద్భుతంగా ఉంటుంది, ఒకవైపు అతి హాహాకారాలు మరియు మరోవైపు తిరిగి జైజై కారాలు మంచిది. ఓంశాంతి.

# క్వశ్చన్ (ప్రశ్న), కరెక్షన్ (దిద్దుబాటు) మరియు కొటేషన్ (ఇతరులను ఉదాహరణ తీసుకోవటం) ద్వారా పురుషార్థంలో డీలా స్థితి ..... 27-10-75

ఆత్మిక పూలతోట యొక్క తోటమాలి అయిన శివబాబా తోటలోని పూలని చూస్తూ మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా బేహద్ పూలతోటను విశేష రూపంలో చూస్తున్నారు. ప్రతి ఒక్క పుష్పంలో రంగు, రూపం మరియు సువాసన ఎంత ఉన్నాయని. రూపము అనగా సాకారీ స్వరూపంలో అనగా నయనాల్లో మరియు ముఖంలో బ్రాహ్మణత్వం లేదా ఫరిస్తా స్థితి యొక్క శ్రేష్ట పాత్రధారీ ఆత్మ యొక్క, స్మృతి యొక్క నషా మరియు సంతోషం ప్రత్యక్ష రూపంలో ఎంత కనిపిస్తుంది? రంగు అనగా నిరంతరం బాబా సాంగత్యం అనే రంగు అనగా సదా తోడుగా అయ్యే రంగు ఎంత అంటింది? సువాసన అనగా సదా ఆత్మిక వృత్తి మరియు దృష్టి ఎంత వరకు ధారణ చేశారు? ప్రతి ఒక్కరిలో ఈ మూడు విశేషతలను చూశారు. ఈ విశేషతలను చూస్తూ మరొక విచిత్ర విశేషతను చూశారు. అదేమి చూసారంటే ఏ విశేష పూలపై అయితే బాప్‌దాదా యొక్క దృష్టి ఉందో, ఉల్లాసము మరియు ఉత్సాహము యొక్క మెరుపు కూడా ఉందో, ఆశావాదులుగా ఉన్నారు, సర్వబ్రాహ్మణ పరివారం యొక్క స్నేహం కూడా ఉందో, లక్ష్యం కూడా చాలా శ్రేష్టంగా ఉంది మరియు అడుగులు కూడా తీవ్రవేగంతో వేస్తున్నారు కానీ ఆ పుష్పాలు ఇప్పుడిప్పుడే బాబా ఏదైతే వర్ణన చేశారో ఆరూపంలో కనిపిస్తున్నాయి మరియు కొంచెం సమయం తరువాత బాబా యొక్క దృష్టిలో ఉండే ఈ పుష్పాలపై మాయ యొక్క రాయల్ రూపం యొక్క దృష్టి తగులుతున్న కారణంగా ఆ పుష్పాల రూపం, రంగు మారిపోతుంది. యదార్ధ మార్గంలో అడుగులు తీవ్రవేగంతో వేయడానికి బదులు వ్యర్థమార్గంలో తీవ్రవేగంతో పడుతున్నాయి, ఫరిస్తా స్థితి యొక్క నషాకు బదులు మరియు ఈశ్వరీయ సంతోషానికి బదులు అనేకరకాలైన వినాశీ నషాలు మరియు వెనువెంట సాధనాల ఆధారంగా ఏదైతే సతోషం లభిస్తుందో ఆ నషాలో నిమగ్నమైపోతున్నారు అనగా సదా బాబా సాంగత్యం అనే రంగుకు బదులు, ఒక్క బాబా యొక్క తోడును తీసుకోవడానికి బదులు సమయానుసారం ఏ ఆత్మల ద్వారా అల్పకాలిక తోడు లభిస్తుందో ఆ ఆత్మలనే సాకారీ తోడుగా తయారుచేసుకుంటున్నారు అంటే సాంగత్యం యొక్క రంగులోకి వెళ్ళిపోతున్నారు దీంట్లో కూడా ఎక్కువమంది పిల్లలు ఒక విషయం కనిపించింది. ఎక్కువమంది ఈ బ్రాహ్మణజీవితం యొక్క ఆదిలో అనగా మొట్టమొదట ఎప్పుడైతే బాబా ద్వారా బాబా పరిచయం లేదా జ్ఞాన ఖజానా ప్రాప్తించిందో తమ జన్మసిద్ధ అధికారం ఏమిటో తెలిసిందో, స్మృతి ద్వారా అనుభవాన్ని పొందారో దు:ఖం సుఖంలోకి మారిందో అశాంతి శాంతిలోకి మారింది మరియు భ్రమించడం సమాప్తమై



Created by Universal Document Converter

గమ్యం దొరికింది ఆ మొదటి స్థితిలో చాలామంచిగా తీవ్ర ఉత్సాహఉల్లాసాలు కలిగినవారిగా సంతోషంలో ఊగేవారిగా సేవలో రాత్రిపగలను ఒకటిగా చేసుకునేవారిగా, సంబంధాలు మరియు శరీరం యొక్క వ్యవహారాలు కూడా మరిచిపోయి ఫస్ట్‌క్లాస్ సేవాధారిగా జ్ఞానసాగరులుగా మరియు శక్తిశాలిగా స్వయాన్ని అనుభవం చేసుకునేవారు మరియు ఇతర బ్రాహ్మణులు కూడా వారిని ఆవిధంగానే అనుభవం చేసుకునేవారు కానీ ఆ ఆది తరువాత ఎప్పుడైతే మధ్యలోకి వస్తున్నారో అప్పుడు పురుషార్ధంతో, తమ సేవతో, సంతోషము మరియు ఉల్లాసంతో సంతుష్టంగా ఉండడం లేదు అప్పుడు తమతో తాము ప్రశ్నించుకుంటున్నారు - మొదట్లో ఇలా ఉండేవాళ్ళం ఇప్పుడు ఇలా ఎందుకు; మొదట్లో ఉండే ఉల్లాసము ఇప్పుడు ఎక్కడికి వెళ్ళిపోయింది; మొదట్లో ఉండే సంతోషం ఎందుకు మాయమైపోయింది; ఎక్కే కళకు బదులు ఎందుకు ఆగిపోయాము? జ్ఞానం గుహ్యమవుతూ ఉంది, సమయం సమీపంగా వస్తూ ఉంది, సేవాసాధనాలు కూడా చాలా ప్రాప్తిస్తున్నాయి అయినా కానీ మొదట్లో అయినట్లుగా అనుభవం ఎందుకు అవ్వడం లేదు? ఎక్కువమంది యొక్క అనుభవం ఇప్పుడు చూశారు. దీనికి కారణం ఏమిటి? కారణం ఏమిటంటే సేవలో మరియు బ్రాహ్మణపరివారం యొక్క సంప్రదింపుల్లో లేదా సేవ ద్వారా ఏదైతే ప్రత్యక్ష ఫలం లభిస్తుందో వాటిలో నడుస్తూ నడుస్తూ ఏదోక హద్దులోని పదవిలోకి వచ్చేస్తున్నారు మరియు అసామాన్య సేవాసహయోగులు లేదా సంప్రదింపుల్లోకి వచ్చే తమ సహయోగులతో వ్యతిరేకం చేయడంలో నిమగ్నం అయిపోతున్నారు. కొందరు స్థూల సౌకర్యాలు తీసుకోవడంలో లీనం అయిపోతున్నారు. అనగా సౌకర్యాల ఆధారంగా సేవ మరియు పురుషార్ధం చేస్తున్నారు. కొందరు ప్రశ్నించడంలో మరియు సరిదిద్దడంలో నిమగ్నం అయిపోతున్నారు. మరికొందరు ఇతరులకు ఉదాహరణ ఇవ్వడంలో నిమగ్నం అయిపోతున్నారు అనగా ఇతరులను ఉదాహరణగా తీసుకుని తమ సిద్ధాంతాలను తయారుచేసుకోవడంలో ఉన్నారు. ఈ ఐదింటిలో ఏదొక వ్యతిరేక మార్గాన్ని అనుసరిస్తున్నారు. బాబా ఏమి చెప్పారంటే సదా తపస్వీ అయి సదా ఈశ్వరీయ బ్రాహ్మణజీవితం యొక్క సర్వస్వ త్యాగీ పదవిలో స్థితులై ఉండాలని, కానీ హద్దులోని పదవులు అనగా నేను అందరికంటే ఎక్కువ సేవాధారిని, నాది ప్లానింగ్ బుద్ధి, నేను ఆవిష్కరణకర్తను, నేను ధన సహయోగిని, రాత్రిపగలు తనువును ఉపయోగించేవాడిని అనగా హార్డ్‌వర్కర్‌ని లేదా నేను న్ఛార్జిని ఇలాంటి హద్దులోని పేరు, గౌరవం మర్యాదల యొక్క వ్యతిరేకపదవులను పట్టుకుంటున్నారు. అనగా యదార్ధ గమ్యం నుండి వ్యర్ధ మార్గాల్లో తీవ్రవేగంతో నడుస్తున్నారు. బాబా అన్నారు - మీరు అందరికీ ముక్తినిచ్చేసేన అనగా ఇతరాత్మలకు సౌకర్యాలు కల్పించేవారు కాని హద్దులోని సౌకర్యాలు లేదా సాధనాలు ఉంటే సేవ చేస్తాం, మొదట సాధానాలు ఇవ్వండి, ఆ తరువాత సేవ చేస్తామంటున్నారు. ఆ సాధనాలు కూడా సేవార్ధం కాదు కానీ తమ సుఖం కోసం అడుగుతున్నారు. ఒకవేళ ఇలా చేసినట్లయితే మేము చాలా సేవ చేయగలం అంటున్నారు. అదనపు స్నేహాన్ని, గౌరవాన్ని ఇస్తే, అదనపు మర్యాద ఇస్తే, మా పేరును విశేషంగా తీసుకుంటే...ఈవిధంగా అనేకరకాలైన పదవుల ఆధారంగా పురుషార్ధం చేయడంలో ఉన్నారు. ఈ ఆధారాలన్నీ పొరపాటు ఆధారాలు. అందువలన స్వ ఉన్నతిని అనుభవం చేసుకోలేకపోతున్నారు. అదేవిధంగా బాబా చెబుతున్నారు - మాయను వ్యతిరేకించండి అని కానీ మాయకు మిత్రులుగా అయిపోతున్నారు అనగా అసురీ సంస్కారాలు అనే అసురీ సాంప్రదాయానికి వ్యతిరేకం అవ్వడానికి బదులు ఈశ్వరీయ సాంప్రదాయంలో ఒకరికొకరు వ్యతిరేకం అయిపోతున్నారు. వీరిలా చేస్తున్నారు,


Created by Universal Document Converter

నేను వీరికంటే ఎక్కువచేసి చూపిస్తాను. వీరు సేవాధారి అయితే నేను కూడా సేవాధారినే, వీరు ముందుంటే నేను వెనుక ఎందుకు ఉండాలి, నేను గుప్త పురుషార్ధిని నన్ను ఎవరూ గ్రహించడం లేదు, నిమిత్త టీచర్ కంటే ఎక్కువ సేవాధారిని ఇలా టీచర్‌తో కూడా వ్యతిరేకం చేస్తున్నారు. మీరు అనుభవీకాదు నేను అనుభవీని, మీరు చదువుకోలేదు నేను చదువుకున్నాను ఇలా పరస్పరంలో వ్యతిరేకం చేసుకోవడంలో మీయొక్క సదాకాలిక శ్రేష్ఠ పదవిని పోగొట్టుకుంటున్నారు. పరస్పరం వ్యతిరేకించుకుంటున్న కారణంగా మాయను వ్యతిరేకించడంలో బలహీనం అయిపోతున్నారు అనగా విజయీ కాలేకపోతున్నారు. ఈవిధంగా ప్రశ్నించడంలో ఇతరులను సరిదిద్దడంలో, ఇతరులను ఉదాహరణగా తీసుకోవడంలో చాలా తెలివైనవారిగా ఉన్నారు. న్యాయవాదిగా మరియు న్యాయమూర్తిగా కూడా అయిపోతున్నారు. బాబాకే తప్పుఒప్పులు చెబుతుంటారు తాము తప్పించుకునేటందుకు అనగా తమ పొరపాటును దాచుకునేటందుకు ఇతరుల గురించి ఉదాహరణ చెబుతుంటారు - నాకంటే పెద్ద మహారథీలు కూడా ఈవిధంగా చేస్తున్నారు. ఈ సమస్య గురించి బాప్‌దాదా ఇలా చెప్పారు అందువలనే నేను కూడా ఆ శ్రీమతాన్నే పాటిస్తున్నాను. ఫలానా తారీఖు మురళీలో బాబా ఈ విషయాన్ని చెప్పారు. దాని ఆధారంగా నేను చేస్తున్నాను అని అంటారు. సమయాన్ని మరియు పరిస్థితిని చూడరు కాని మాటలను పట్టుకుంటారు. ఈ పొరపాటు కారణంగా ఒక్క పొరపాటుతో అనేక పొరపాట్లు పెరిగిపోతున్నాయి. నిర్లక్ష్య సంస్కారం పెరిగిపోతోంది. పురుషార్ధం యొక్క వేగం కూడా తీవ్రం నుండి మధ్యమంగా అయిపోతుంది. బాబా చెప్పారు మీరు మాస్టర్ త్రికాలదర్శి అనగా మూడు కాలాలు తెలిసినవారు. దీనిని ధారణ చేసి స్వయాన్ని సరిదిద్దుకోవడానికి బదులు ఇతరులను సరిదిద్దుతుంటారు. ఇలా ఇతరులను సరిదిద్దడంలో బాబాతో సంబంధాన్ని త్రెంచేసుకుంటారు. అందువలన శక్తిహీనం అయిపోయి అలజడి అయిపోతుంటారు. సుఖం, శాంతి లేదా అతీంద్రియ సుఖం యొక్క అనుభూతి అనే గమ్యం కనిపించడంలేదు. పరచింతన పతనం వైపుకు తీసుకువెళ్తుంది. అర్ధమైందా.. ఈ విషయాల్లోకి వచ్చేస్తున్న కారణంగా ఆదిలో ఉండే నషా మరియు సంతోషం ఏదైతే అనుభవం అవ్వాలో అది సమాప్తం అయిపోతుంది. అందువలన మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఈ ఐదింటిలో ఏదో ఒక వ్యతిరేకమార్గంలో నడిచి సమయాన్ని నాశనం చేసుకోవడం లేదు కదా? పరిశీలించుకోండి మరియు తిరిగి మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోండి. అప్పుడు మరలా వృద్ధికళ వైపునకు నడవగలుగుతారు. ఇలా ఎక్కువమంది ఆత్మల యొక్క అనుభవాన్ని బాప్‌దాదా చూశారు. ఇది మేళా యొక్క అంతిమం కనుక అంతిమంలో అంతిమ ఆహుతి చేయండి అనగా సదాకాలికంగా మిమ్మల్ని మీరు సమర్ధంగా తయారుచేసుకోండి. ఫలితం చెబుతాను. వర్తమాన సమయంలో పురుషార్ధీలు నడుస్తూ.. నడుస్తూ ఆగిపోతున్నారు అనే సమాచారం చెప్పాను; ఇకముందు పరివర్తనా భూమి యొక్క పరివర్తనను సదా మీ వెంట ఉంచుకోండి. దీనినే మేళా జరుపుకోవడం అని అంటారు. మేళా జరుపుకోవటము అనగా స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకోవడం మంచిది.


**ఈవిధంగా సెకెండులో స్వయాన్ని దృఢ సంకల్పంతో పరివర్తన చేసుకునేవారికి, తమ వృత్తిద్వారా వాయుమండలాన్ని సతో ప్రధానంగా తయారుచేసేవారికి, మరియు దృష్టి ద్వారా అద్భుతం చేసేవారికి, బాబాకి సదా తోడుగా సహయోగిగా మరియు శక్తిశాలిగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# వందమంది బ్రాహ్మణులు కంటే ఉత్తమమైన కన్యగా తయారయ్యేందుకు ధారణలు..... 28-10-75

**కుమారీలతో అవ్యక్త బాప్‌దాదా పలికిన అవ్యక్త వ్యాక్యాలు** - కుమారీలందరూ బాబాతో మొట్టమొదట ప్రతిజ్ఞ చేశారు. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరని దానిని నిలుపుకుంటున్నారా? ఈ ప్రతిజ్ఞను సదా నిలుపుకునే కుమారి విశ్వకళ్యాణం కోసం నిమిత్తం అవుతుంది. కుమారీలకు పూజ జరుగుతుంది ఆ పూజకు ఆధారం సంపూర్ణ పవిత్రత. కనుక కుమారీల గొప్పతనం పవిత్రతపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ కుమారి కుమారీగా ఉంటూ పవిత్రంగా లేనట్లయితే ఆ కుమారీ జీవితానికి గొప్పతనం లేదు. కనుక కుమారీకి ఏదైతే విశేషత ఉందో దానిని సదా వెంట ఉంచుకోండి, వదిలిపెట్టకండి. మీ విశేషతలను వదిలేస్తే వర్తమాన జీవితం యొక్క అతీంద్రియ సుఖాన్ని మరియు భవిష్యత్ యొక్క రాజ్యసుఖము. రెండింటి నుండి వంచితం అయిపోతారు. అతీంద్రియసుఖం సంగమయుగం యొక్క వారసత్వం అని వింటారు, చెబుతారు కానీ అనుభవం మాత్రం అవ్వదు. ఎప్పుడైతే కుమారీ జీవితం యొక్క గొప్పతనాన్ని సదా స్మృతిలో ఉంచుకుంటారో అప్పుడే సఫల టీచర్‌గా లేదా బ్రహ్మాకుమారీగా కాగలరు. ఈ లక్ష్యం మీకున్నట్లయితే కుమారీ స్థితి యొక్క విశేషతలను లక్షణాలను సదా స్థిరంగా ఉంచుకోండి. ఈ విశేషతలను కదపడానికి మాయ ఎంతగా ప్రయత్నించినా కానీ అంగదుని సమానంగా స్థిరంగా ఉండాలి. కుమారీ అనగా నిర్బంధన కానీ కుమారీగా ఉంటూ మాయకు ఎక్కడ వశం అయిపోతారో అనే భయం ఉంటుంది. ఈ భయం అనే కారణాన్ని తొలగించలేరు. ఇక ట్రయల్ వేయాల్సిన అవసరం ఉంది. ఇక రెండవది పరివర్తనాశక్తి కావాలి. ఎలాంటి ఆత్మ అయినా కానీ ఎలాంటి పరిస్థితి అయినా కానీ స్వయాన్ని పరివర్తన చేసుకునే శక్తి ఉండాలి. అప్పుడే సఫల టీచర్‌గా మరియు సేవాధారిగా తయారుకాగలరు. ఒకటి - సంపూర్ణ పవిత్రత, రెండు - పరివర్తనా శక్తి. ఈ రెండు విశేషతలతో సేవ, స్నేహం మరియు సహయోగంతో విశేష ఆత్మగా తయారుకాగలరు. లేకపోతే ట్రయల్ వేసేవారి జాబితాలో ఉంటారు కాని సమర్పణ అయినవారి జాబితాలోకి రాలేరు. ఈ రెండు విశేషతలను స్థిరంగా ఉంచుకునే కుమారి మహిమకు మరియు పూజకు యోగ్యం అవుతుంది. అల్పకాలిక వైరాగ్యం కాదు సదాకాలిక వైరాగ్యం ఉండాలి అనగా త్యాగం మరియు తపస్సు. అప్పుడే విశేష కుమారి అని అంటారు. ఇప్పుడైతే నిమిత్తమైనవారు ధ్యాస పెట్టవలసి వస్తుంది. ఎందుకంటే ఇప్పటివరకు విశేషత కనిపించటంలేదు అందువలన సేవ ఆపవలసి వస్తుంది. ఎవరి ద్వారా మీ గురించి ఏ ఫిర్యాదు వినబడకూడదు, అప్పుడే మీరు సంపూర్ణ టీచర్ లేదా వందమంది బ్రాహ్మణులకంటే ఉత్తమమైన కన్యగా కాగలుగుతారు. మంచిది





Created by Universal Document Converter

# మాస్టర్ సర్వజ్ఞులు అనే స్థితి ద్వారా సర్వశక్తివంతుని యొక్క ప్రత్యక్షత .....28-10-75

దీదీగారితో అవ్యక్తబాప్‌దాదా మాట్లాడిన మధురమహావాక్యాలు -

ఏ విశేష బలహీనతలు తొలిగించుకునేటందుకు విశేష సంఘటన కావాలి. మహాకాళీ స్వరూప శక్తుల యొక్క సంఘటన కావాలి. వారు తమ యోగాగ్ని యొక్క ప్రభావంతో ఈ వాతావరణాన్ని పరివర్తన చేయాలి. ఇప్పుడైతే డ్రామానుసారం ప్రతి ఒక్కరి నడవడిక రూపీ దర్పణంలో అంతిమ ఫలితం స్పష్టం కానున్నది. ఇకముందు మహారథీ పిల్లలు తమ జ్ఞానశక్తి ద్వారా ప్రతి ఒక్కరి ముఖం ద్వారా వారి యొక్క కర్మలకథలు స్పష్టంగా చూడగలరు. ఏవిధంగా అయితే మలిన భోజనం యొక్క దుర్వాసన తెలిసిపోతుందో అలాగే మలిన సంకల్పాలనే ఆహారాన్ని స్వీకరించే ఆత్మల యొక్క వైబ్రేషన్ ద్వారా బుద్ధిలో స్పష్టంగా ప్రేరణ వస్తుంది. దీనికి యంత్రం బుద్ధిలైన్ క్లియర్‌గా ఉండాలి. ఎవరి యొక్క ఈ యంత్రం శక్తివంతంగా ఉంటుందో వారు సహజంగా తెలుసుకోగలరు. శక్తులు లేదా దేవతల యొక్క జడచిత్రాల్లో కూడా ఈ విశేషత ఉంటుంది. ఏ పాపాత్మ అయినా కానీ వారి పాపాలను దేవతల ముందు దాచలేరు, తమకు తామే వర్ణన చేసేస్తారు, మేము ఇలాంటి వాళ్ళము అని స్వతహాగానే తమగురించి వర్ణన చేస్తారు జడ స్మృతిచిహ్నాంలో కూడా అంతిమకాలం వరకు ఈ విశేషత కనిపిస్తుంది. చైతన్యరూపంలో శక్తుల యొక్క ఈ విశేషత ప్రసిద్ధమైంది అందువలనే స్మృతిచిహ్నాంలో కూడా ఆ విధంగా ఉంది. ఇది మాస్టర్ సర్వజ్ఞ స్థితి అనగా జ్ఞాన సాగర స్థితి. ఈ స్థితి ప్రత్యక్ష రూపంలో అనుభవం అవుతుంది. ఇప్పుడు అవుతూ ఉంది.. ఇకముందు అవుతుంది కూడా. ఇలాంటి సంఘటన తయారుచేశారా? తయారవ్వాల్సిందే. ఇలాంటి దీపపు స్వరూపం యొక్క సంఘటన కావాలి వారి యొక్క ప్రతిఅడుగు ద్వారా బాబా ప్రత్యక్షం అవ్వాలి. ఎవరైతే సదా బాబాలో లవలీనం అయ్యి ఉంటారో అనగా స్మృతిలో లీనమై ఉంటారో అలాంటి ఆత్మల యొక్క నయనాల్లో మరియు నోటి ద్వారా వచ్చే ప్రతి మాటలో బాబా నిండి ఉంటారు. అందువలన శక్తిస్వరూపానికి బదులు సర్వశక్తివంతుడు కనిపిస్తారు. స్థాపన ఆదిలో బ్రహ్మారూపంలో సదా శ్రీకృష్ణుడు కనిపించేవారు. అదేవిధంగా శక్తుల ద్వారా సర్వశక్తివంతుడు కనిపించాలి. ఈవిధంగా అనుభవం అవుతుంది కదా. ఎవరైతే సదా బాబా యొక్క స్మృతిలో ఉంటారో నేను అనే భావాన్ని త్యాగంచేసే వృత్తి కలిగి ఉంటారో వారి ద్వారానే బాబా కనిపిస్తారు. అదేవిధంగా ఇతరులకు కూడా వారి యొక్క రూపం కనిపించదు కానీ సర్వశక్తివంతుని రూపం కనిపిస్తుంది.. మంచిది.





Created by Universal Document Converter

# మహారథీ యొక్క సర్వ విశేషతలను ఈ సంవత్సరం ధారణ చేయండి ..... 31-10-75

మీటింగ్‌కు వచ్చిన అన్ని జోన్ల మహారథీ సోదరీ సోదరులతో అవ్యక్తబాప్‌దాదా మాట్లాడిన మధుర మహావాక్యాలు -

ప్లానింగ్ బుద్ధి కల పార్టీ వీరు. వెనువెంట సఫలతామూర్తులు కూడా ప్లానింగ్ బుద్ధి తరువాత సఫలతామూర్తి అవ్వడంలో ఏదైతే సమయం ఇస్తున్నారో శ్రమిస్తున్నారో ఆ ఫలితం తీసుకువచ్చేటందుకు మహారథీల సఫలత విశేషంగా ఒక విషయంపై ఆధారపడి ఉంటుంది; అది ఏవిషయం? మహారథీల విశేషత ఏమిటి? ఆ విశేషత ద్వారానే వారు మహారథీ అయ్యారు అది ఏమిటి? మహారథీల విశేషత ఏమిటంటే వారు సర్వుల ద్వారా సంతుష్టతా సర్టిఫికెట్ తీసుకుంటారు. అప్పుడే మహారథీ అని అంటారు. సంతుష్టతయే శ్రేష్టత లేదా మహానత. ప్రజలు కూడా దీని ఆధారంగానే తయారవుతారు. సంతుష్టం అయ్యారంటే ఆ ఆత్మలు వారిని రాజుగా భావిస్తారు ఏదొక సేవా సహయోగం ద్వారా స్నేహాన్ని గాని, సహయోగాన్ని గాని, ధైర్యాన్ని గాని, ఉల్లాసాన్ని గాని మరియు శక్తిని గాని ప్రాప్తింపచేస్తే వారు సంతుష్టం అవుతారు. మహారథియే కాని వారితో అందరూ సంతుష్టంగా లేకపోతే వారు పేరుకే మహారథి పనికి కాదు. పెద్ద అక్కయ్య, అన్నయ్య తల్లిదండ్రులతో సమానంగా ఉంటారు. తల్లిదండ్రులు అందరినీ సంతుష్టం చేస్తారు. కనుక మహారథీలు మొదట ఈ ధ్యాస పెట్టుకోవాలి. దీనికోసం స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి కానీ ఈ సంతుష్టత అనే సర్టిఫికెట్ తప్పక తీసుకోవాలి. ఎంతమంది ఆత్మలు నాతో సంతుష్టంగా ఉన్నారు, నాతో అందరూ సంతుష్టంగా ఉండాలంటే నేను ఏమి చేయాలని పరిశీలించుకోండి. మహారథీలలో స్వయాన్ని మలుచుకునే శక్తి ఉండాలి, మలుచుకునేవారే బంగారంలాంటివారు. మలుచుకోలేని వారు నిజమైన బంగారం కాదు, కల్తీ బంగారం అనగా గుర్రపు సవారీ. మహారథీలు అయితే మలుచుకుంటారు. ప్లాన్ తయారుచేయడం అనగా బీజాన్ని నాటడం. కనుక బీజం శక్తిశాలిగా ఉండాలి. సర్వుల సంతుష్టత యొక్క మరియు స్నేహం యొక్క ఆశీర్వాదాలు స్నేహమనే నీరు తప్పక కావాలి. లేకపోతే ప్లానింగ్ అనే బీజం శక్తిశాలిగా ఉంటుంది కానీ స్నేహం, సహయోగం అనే నీరు లభించకపోతే వృక్షం రాదు. ఒక్కోసారి వృక్షం వచ్చినా కానీ ఫలం రాదు. ఒకవేళ ఫలం వచ్చినా కానీ అది రెండవ తరగతి, మూడవ తరగతికి చెందినది ఉంటుంది. దానికి కారణం నీరు లభించకపోవడం. మహారథీ అనగా సర్వగుణ సంపన్నులు సర్వకళలు, సర్వ విశేషతలు ఉండాలి. ఒకవేళ ఒకటి రెండు కళలు తక్కువైతే సర్వకళాసంపూర్ణులు కాదు. సర్వగుణాలు లేకపోతే మహారథీ అనే టైటిల్ నుండి తొలగిపోతారు. ఇది మహారథీల గ్రూపు మహారథీలకే ఆహ్వానం లభించింది. సఫలతామూర్తులుగా అయ్యేటందుకు ముఖ్యంగా రెండే విశేషతలు కావాలి ఒకటి - పవిత్రత, రెండు - ఐక్యత. పవిత్రత తక్కువగా ఉంటే ఐక్యతలో కూడా లోపం వస్తుంది, కేవలం బ్రహ్మచర్య వ్రతాన్నే పవిత్రత అని అనరు. సంకల్పం, స్వభావం, సంస్కారంలో కూడా పవిత్రత ఉండాలి. ఉదాహరణకి ఒకరిపట్ల ఒకరికి ఈర్ష్య లేదా ద్వేషం యొక్క సంకల్పాలుంటే అది పవిత్రత కాదు, అపవిత్రత. పవిత్రత యొక్క పరిభాష ఏమిటంటే సర్వ వికారాలు అంశమాత్రంగా కూడా ఉండకూడదు. సంకల్పంలో కూడా ఏరకమైన అపవిత్రత ఉండకూడదు పిల్లలైన మీరు నిమిత్తంగా అయ్యారు చాలా ఉన్నత కార్యాన్ని సంపన్నం చేసేటందుకు.


Created by Universal Document Converter

మహారథీలుగా నిమిత్తమై ఉన్నారు కదా. ఒకవేళ జాబితాని తీసినట్లయితే ఆ జాబితాలో కూడా సేవాధారులు లేదా సేవకు నిమిత్తమైన బ్రాహ్మణ పిల్లలే మహారథీ జాబితాలో లెక్కించబడతారు. కానీ మహారథీ యొక్క విశేషతలు ఎంతవరకు వచ్చాయో ప్రతి ఒక్కరికి స్వయానికి స్వయం తెలుసు. మహారథీలు ఏ జాబితాలో అయితే లెక్కించబడతారో వారు ఇకముందు మహారథీ అవుతారు లేదా వర్తమాన లిస్ట్‌లో మహారథీగా ఉంటారు. కనుక ఈ రెండు విషయాలపై ధ్యాస అవసరం. ఐక్యత అనగా స్వభావ సంస్కారాలను కలుపుకోవడం ఎవరి స్వభావ సంస్కారాలైన కలవకపోయినట్లయితే ప్రయత్నించి మరీ కలుపుకోండి, ఇదే ఐక్యత. కేవలం సంఘటనని ఐక్యత అని అనరు. నిమిత్తమైన సేవాధారి ఆత్మలు ఈ రెండు విషయాలు లేకుండా బేహద్ సేవకు నిమిత్తం కాలేరు. హద్దులో సేవకు అయితే అవుతారు కానీ, బేహద్ సేవకు అయితే ఈ రెండు విషయాలు కావాలి. చెప్పాను కదా నాట్యంలో తాళం కలవాలి అప్పుడే ఓహో ఓహో అంటారు. అలాగే ఇక్కడ కూడా తాళం కలవాలి అనగా నాట్యం చేయాలి ఇంతమంది ఆత్మలు ఎవరైతే జ్ఞానాన్ని వర్ణిస్తూ ఉన్నారో అందరి నోటి నుండి ఒకటే మాట రావాలి మీరు అందరూ ఒకే విషయం చెబుతున్నారు, వీరందరి టాపిక్ ఒకటే, ఒకే మాట అందరూ చెబుతున్నారు అని రావాలి. ఈవిధంగా అందరి స్వభావ సంస్కారాలు ఒకరితో ఒకరికి కలవాలి అప్పుడే నాట్యం చేసినట్లు. దీనికోసం ప్లాన్ తయారుచేశారా (ప్లాన్ వినిపించారు) లక్ష్యం అయితే పెట్టుకున్నారు స్థాపనా కార్యాన్ని ప్రఖ్యాతి చేయాలని, ప్రఖ్యాతి చేయాలని ఏదైతే ప్లాన్ తయారుచేశారో అది బాగుంది. ప్రఖ్యాతి చేసేటందుకు ప్లాన్ రాబోయే సంవత్సరానికి తయారుచేసారు. ఈ సంవత్సరంలో ఏదైతే కొద్ది సమయం ఇంకా మిగిలి ఉందో ఈ సమయంలో ప్రతి ఒక్క స్థానంలో వర్తమాన వాతావరణం అనుసారంగా సంప్రదింపుల్లోకి వచ్చే వ్యక్తి ఒకరు తప్పక కావాలి. రాబోయే సంవత్సరం యొక్క సేవా సఫలత ఈ సంవత్సరంపై ఆధారపడి ఉంటుంది. ప్రాపకాండలో ఇలాంటి సహయోగి ఆత్మల యొక్క సహయోగం కావాలి. దీనిద్వారా తక్కువ ఖర్చు ఎక్కువ పేరు, శ్రమ తక్కువ – సఫలత అధికంగా లభిస్తుంది. సమయానుసారం మీరు అలాంటివారికి సేవచేస్తే సహయోగం లభించదు. కానీ సమయానికి ముందే అలాంటివారికి సేవ చేయడం ద్వారా సహయోగం తీసుకోవచ్చు, అప్పుడు ప్రభావం పడుతుంది. ప్లాన్స్ అయితే అన్నీ బాగున్నాయి వినిపించిన ప్లాన్స్‌లో అన్నీ బాగున్నాయి ప్రతి వర్గంలోని వ్యక్తి తప్పక సంప్రదింపుల్లోకి రావాలి, ఎడ్యుకేషన్‌కి సంబంధించిన వ్యక్తి సంప్రదింపుల్లోకి రావడం ద్వారా తయారైపోయినటువంటి వేదిక లభిస్తుంది. ఏ ప్లాన్ అయినా కానీ విహంగమార్గం యొక్క సేవ కోసం ఇవన్నీ కావాలి. గీతా పాయింట్ల ద్వారా  అయితే వస్తే హాహాకారులు లేదా జైజైకారాలు వస్తాయి. మొదట అలజడి జరుగుతుంది తరువాత జైజై కారాలు వస్తాయి. ఇలాంటి పాయింట్లు క్లియర్ చేయడానికి అందరి సహయోగం కావాలి. మినిష్టర్, న్యాయవాది మరియు న్యాయమూర్తి అందరూ కావాలి. ఇక్కడ కూడా డాక్టరు, న్యాయవాదులు అందరూ వస్తున్నారు కదా దీనికోసం అందరి యొక్క సంప్రదింపులు తప్పక కావాలి. మినిస్ట్రీ అసోసియేషన్ లాంటివారితో సంప్రదింపులు కావాలి. ఇప్పుడు అందరూ వినాలనే కోరిక పెట్టుకుంటున్నారు. దీనిలో నడిచేధైర్యం లేదు. కనుక సహయోగి కాగలరు వారు మొదట వారి సేవతో భూమిని తయారుచేసి ఆ తరువాత విశాలకార్యం యొక్క బీజాన్ని నాటండి, ప్లానంతా బాగుంది. ఈ సంవత్సరంలో ఏదొకటి కొత్త విషయం తప్పకుండా ఉండాలి. 76వ సంవత్సరం కోసం ప్లాన్ తయారు చేశారు. నిమిత్తంగా అవ్వాల్సి ఉంటుంది కానీ జరిగేది


Created by Universal Document Converter

డ్రామానుసారం జరుగుతుంది. కానీ ఎవరైతే నిమిత్తంగా అవుతారో వారి పేరు బ్రాహ్మణ కులంలో ప్రసిద్ధి అవుతుంది. ఇది కూడా ఒక కానుక ప్రతి ఒక్కరు మీమీ జోన్లవైపు నుండి మీటింగ్ పెట్టుకుని ఫలితం తీయండి. ప్లాన్ సెట్ చేసుకుని తరువాత ఫలితం యొక్క మీటింగ్ పెట్టుకోండి. ప్లాన్‌లో అయితే అందరూ అలాగే.. అలాగే అంటారు కానీ ఫలితంలో అయితే ఐదుగురే వస్తారు. కనుక రిజల్టు కోసం కూడా మీటింగ్ పెట్టుకుని ఉత్సాహం పెంచుకునేటందుకు లక్ష్యం పెట్టుకోండి. అందరినీ బిజీగా ఉంచండి. మేము కూడా మా వ్రేలు ఇచ్చాము అని వారికి కూడా సంతోషం ఉంటుంది. శ్రమించి పనిచేసేవారైనా, ప్లాన్లు తయారుచేసే బుద్ధి కలవారైనా, చిన్నవారైనా, అందరినీ ముందుకు తీసుకువెళ్ళండి. లేకపోతే ఒకరు ఉత్సాహ ఉల్లాసాలతో సేవ చేస్తారు, ఇతరుల యొక్క వైబ్రేషన్ సఫలతలో విఘ్నం వేస్తుంది. కనుక అందరి సహయోగం కావాలి. ప్రతి ఒక్కరికి ఏదొక డ్యూటీ తప్పకుండా పంచండి. ఎలాగైతే ప్రసాదాన్ని అందరికీ ఇస్తారు కదా! అలాగే ఈ సేవా ప్రసాదాన్ని కూడా అందరికీ పంచండి. అప్పుడు అందరి యొక్క ఉత్సాహంతో కూడిన వాయుమండలం ఉంటుంది. ఆ వాయుమండలం యొక్క ప్రభావంతో ఎవరూ బయటకు వెళ్ళలేరు. చుట్టూ తిరిగేవారిగా అయినా లేదా అర్పణ అయిపోయేవారిగా అయినా అవుతారు. కనుక ఈ సంవత్సరంలో ఏ విశేషత ఉండాలి. అందరూ నా బాబా అని అంటున్నారు. అదేవిధంగా నా సేవ, నా కార్యక్రమం అని అనాలి. పెద్దవారు తయారుచేశారు, వెళ్ళాలా వద్దా అని అనుకోకూడదు, నా కార్యక్రమం అని అనుకోవాలి. ఇలా అందరి యొక్క ధ్వని వస్తే సఫలత వస్తుంది కనుక అందరికీ సేవకు అవకాశం ఇవ్వండి. అచ్ఛా ఓంశాంతి.

# ఆత్మిక గాలిపటమై అలౌకిక దీపానికి స్వాహో అవ్వండి ..... 6-12-75

విశ్వమనే షోకేస్‌లో అమూల్య రత్నాలుగా ప్రసిద్ధం చేసేవారు, మాస్టర్ త్రికాలదర్శి స్థితిలో స్థితులు చేసేవారు సర్వగుణాలలో మాస్టర్ సాగరులుగా తయారుచేసేవారు, ఆత్మీయత అనే రంగుతో చిత్రాన్ని మనోకర్షణగా తయారుచేసే ఆత్మిక తండ్రి శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని ప్రపంచమంతటి మధ్యలో మెరుస్తున్న విశేష అదృష్ట సితారగా అనుభవం చేసుకుంటున్నారా? మీరు ఎంత అదృష్టవంతులంటే మీ మహిమ స్వయం తండ్రి పాడుతున్నారు. ఇంతకంటే శ్రేష్ఠభాగ్యం మరెవరికైనా ఉంటుందా; సదా ఈ సంతోషం ఉంటుందా? మీ సంతోషాన్ని చూసేవారి యొక్క చింత లేదా దు:ఖం యొక్క ఘటనలు సమాప్తం అయిపోవాలి. దు:ఖాన్ని మరిచి సుఖం యొక్క ఊయలలో ఊగడం మొదలుపెట్టాలి. ఈ విధంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? మహిమ ఉంది కదా - పరుసవేది యొక్క సాంగత్యంలో లోహం కూడా బంగారంగా అయిపోతుందని. ఆవిధంగా స్వయాన్ని పరుసవేది మణులుగా మీ యొక్క సాంగత్యంతో ఇనుపయుగంలోని ఆత్మలు స్వర్ణిమయుగంలోనివారిగా తయారైపోవాలి. ఇలాంటి స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? ఏ ఆత్మ అయినా సరే బికారిగా వస్తే సంపన్నమైపోయి వెళ్ళాలి. ఈవిధంగా మీ అదృష్ట చిత్రాన్ని రోజూ మీ దర్పణంలో చూస్తున్నారా? ఏ సమయంలో చూస్తున్నారు? అమృతవేళ చూస్తున్నారా? చూసుకునే సమయం నిర్ణయించుకున్నారా లేక నడుస్తూ తిరుగుతూ ఎప్పుడు


Created by Universal Document Converter

పడితే అప్పుడే చూసుకుంటూ ఉంటున్నారా? రోజంతటిలో ఎన్నిసార్లు చూసుకుంటారు; అనేకసార్లు చూసుకుంటారా లేక ఒకసారే చూసుకుంటారా మాటిమాటికి తమముఖాన్ని అద్దంలో చూసుకోవడం ఈరోజుల్లో ఫ్యాషన్ కదా! వారు తమ ముఖకవళికలను చూసుకుంటూ ఉంటారు. మీరు మీ భవిష్యత్తును చూసుకోవాలి. మీ ముఖకవళికలపై ధ్యాస లేదు కానీ ప్రతి సమయం మీ భవిష్యత్తుని శ్రేష్టంగా తయారుచేసుకోవాలనే ధ్యాస ఉంది. ఈవిధంగా మీ అదృష్టచిత్రాన్ని చూసుకుంటున్నారా? మా చిత్రంలో ఎంత వరకు ఆత్మీయత పెరుగుతూ వెళ్తుంది అని. ప్రజలు లౌకిక దృష్టితో వారి రూపంలో లేదా వారి ముఖంలో ఎంతవరకు ఎరుపురంగు వచ్చింది అని చూసుకుంటారు కానీ వీరందరూ మీ అలౌకిక చిత్రాన్ని చూసుకుంటూ ఆత్మీయత అనే ఎరుపురంగు చూసుకుంటున్నారా? ఈరోజు విశేషంగా దూరదేశీ లేదా డబల్‌విదేశీ అనగా త్రికాలదర్శి పిల్లలను విశేషంగా కలుసుకునేటందుకు వచ్చారు. ఇది కూడా విశేష అదృష్టం కదా! మిమ్మల్ని మీరు అటువంటి అదృష్టవంతులుగా భావిస్తున్నారా? పదమాపద భాగ్యశాలీ ఆత్మలుగా స్వయాన్ని భావిస్తున్నారా లేదా సౌభాగ్యశాలులేనా పదమాపదం అనే మాట కూడా సరిపోదా స్వయాన్ని ఏమని భావిస్తున్నారు? మా ప్రతి అడుగులో పదమాలు నిండి ఉన్నాయి అని చెప్పండి. ఎవరి అడుగుల్లో అనేక పదమాలు నిండి ఉంటాయో వారు స్వయం ఏమవుతారు? ఎవరైనా తమ విశేషతను లేదా తమ శ్రేష్టతను వర్ణించి చెప్పేటప్పుడు ఏమంటారు? వారు మా ముందు ఎంత మా పాదం క్రింద ఉండేవారు అని అంటారు. అదేవిధంగా పదమాలు అనగా కోటానుకోట్ల సంపాదన మీ పాదాల క్రింద ఉంటుంది ఇలాంటి శ్రేష్ట అదృష్టవంతులేనా కేవలం మీ భాగ్యాన్ని స్మరణ చేసుకున్నా కూడా మీరు ఏవిధంగా అయిపోతారు? భాగ్యాన్ని స్మరణ చేస్తూ చేస్తూ బాబాకంటే కూడా సర్వశ్రేష్టంగా మరియు బాబాకి కూడా శిరోకిరీటంగా అయిపోతారు. మీ సర్వశ్రేష్ట స్థితి యొక్క స్మృతిచిహ్న చిత్రం చూశారా? మీ సర్వశ్రేష్ట భాగ్యానికి గుర్తుగా ఏ స్మృతిచిహ్న చిత్రం తయారైంది? ఆ చిత్రం ద్వారా అందరికంటే ఉన్నతులుగా ప్రసిద్దులు అయ్యారు. అది ఏ చిత్రం? విరాటస్వరూపంలో బ్రాహ్మణులను సర్వశ్రేష్టులుగా పిలకరూపంలో చూపించారు. పిలకకంటే ఉన్నతమైనది ఏమైనా ఉంటుందా? శక్తిసేన కూడా స్వయాన్ని ఇటువంటి అదృష్టవంతులుగా భావిస్తున్నారా అందరికంటే అధికులుగా స్వయాన్ని అదృష్టవంతులుగా భావిస్తున్నారా? బాబా కూడా ఈరోజు విశేషంగా పిల్లల యొక్క విశేషభాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. మూలమూలల నుండి, విదేశాలలోని మూలల నుండి కూడా వచ్చి మీ ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వచ్చిన పిల్లలను చూసి బాబా కూడా హర్షిస్తున్నారు. అర్ధకల్పం నుండి ఆశ పెట్టుకుంటే ఇప్పటికి ఇక్కడికి చేరుకున్నారు. పిల్లలు తమ గమ్యానికి చేరుకోవడం చూసి లేదా సర్వ ఆశలు పూర్తి అవ్వడం చూసి బాబా కూడా హర్షిస్తున్నారు. విదేశీ గ్రూపు యొక్క విశేషత ఏమిటి? విదేశీయుల యొక్క విశేషత చూస్తూ బాబా కూడా విశేషంగా హర్షిస్తున్నారు. ఎక్కువమంది భారతవాసీలు అయినా కానీ ఇప్పుడు విదేశీయులుగా అయితే పిలువబడుతున్నారు కదా! మొదటిక్వాలిటీ ఆత్మలు రావడంతోనే గాలిపటాల వలే దీపంలో కాలిపోయి చనిపోతున్నారు. దాంట్లో ఇక ఏమీ ఆలోచించడం లేదు. అనగా విన్నారు, అనుభవం చేసుకున్నారు మరియు నడుస్తూ ఉన్నారు. విదేశీయుల్లో ఈ క్వాలిటీ భారతవాసీలకంటే విశేషమైనది. భారతవాసీలు అయితే మొదట ప్రశ్నిస్తారు, తరువాత ఆలోచిస్తారు ఆ తరువాత స్వాహా అవుతారు. విదేశాల నుండి వచ్చినటువంటి ఆత్మలు దీపంపై గాలిపటాల సమానంగా స్వాహా అయిపోయే విశేషత కలిగి ఉన్నారు. అర్థమైందా! కొంతమంది దూరంగా కూర్చుని చాలా తపనతో ఉన్నారు

Created by Universal Document Converter

అలాంటి తపనగల ఆత్మలకు గమ్యం దొరికితే ఎంత బాగుంటుంది అదేవిధంగా తపించే ఆత్మలందరూ కూడా ఎక్కువమంది విదేశీగ్రూపులో కనిపిస్తున్నారు. అర్థమైందా! మీ విశేషత ఏమిటో! ఇలా గాలిపటాలుగా అయ్యేవారికి స్వతహాగానే వారి యొక్క పురుషార్థం స్మృతి మరియు సేవ తప్ప మరేమి ఉండదు. అందువలన వేగంగా ముందుకు వెళ్ళిపోతున్నారు. కానీ మీరు ఎప్పుడు ఎందుకు మరియు ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. మాయా యుద్ధంతో ఓడిపోయేవారా లేక సదా విజయులా. మాయను ఓడింపచేసేవారు కానీ ఓడిపోయేవారు కాదు. విదేశీయులకు బాబా యొక్క విశేష సహాయం కూడా ఉంది. ఆ సహాయం యొక్క బహుమతి కారణంగా వేగంగా వెళ్ళిపోతున్నారు. ఈ విశేషతను సదా స్థిరంగా ఉంచుకోండి. ఎందుకు మరియు ఏమిటి అనే ప్రశ్నలకు బదులు సదా మాస్టర్ త్రికాలదర్శి స్థితిలో స్థితులై ప్రతికార్యం లేదా సంకల్పాన్ని స్వరూపంలోకి తీసుకురండి. త్రికాలదర్శి అయినప్పుడు ఎందుకు మరియు ఏమిటి అనే ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి కదా! కనుక సదా మాస్టర్ త్రికాలదర్శి స్థితిలో స్థితులై ఉండండి. సదా స్వయాన్ని ఒకే బాబా యొక్క స్మృతిలో లీనమై ఉండే బాప్‌సమానంగా భావించి నడుస్తూ ఉండండి. తత్వయోగులు సదా తత్వంలో లీనమైపోవాలి, కలిసిపోవాలి అనే లక్ష్యం పెట్టుకుంటారు కదా, కానీ ఈ సమయంలో జ్ఞానం ఆధారంగా మీరు అర్థం చేసుకున్నారు బాబా స్మృతిలో లీనమైపోవాలి లేదా లవలీనం అయిపోవాలి అంతే కాని లీనమైపోవడం అనేది ఉండదు అని. బాబా స్మృతిలో లీనమైపోయి మిమ్మల్ని మీరు మరిచిపోవడాన్ని వారు ఒకటి అయిపోవడం అని చెబుతారు. ఎప్పుడైతే ప్రేమలో లీనమైపోతారో అనగా సంలగ్నతలో నిమగ్నమైపోతారో అప్పుడు బాబాసమానంగా అయిపోతారు. దీనినే వారు లీనమైపోవడంగా చెబుతారు. మీరు ఈవిధంగా అనుభవం చేసుకుంటున్నారు కదా! బాబా యొక్క ప్రేమలో ఆత్మ తనను తాను పూర్తిగా లీనం చేసుకోవాలి. అలా అనుభవం చేసుకోవాలి. అలాంటి అనుభవం అవుతుంది కదా! ఎవరైనా సాగరంలో లీనమైపోయారనుకోండి ఆ సమయంలో వారి అనుభవం ఏముంటుంది కేవలం సాగరం తప్ప మరేది కనిపించదు. అలాగే బాబా అనగా సర్వగుణాల సాగరునిలో లీనమైపోవాలి. దీనినే లవలీనం అయిపోవడం అనగా బాబా స్నేహంలో లీనమైపోవడం అని అంటారు. బాబాలో లీనం అయిపోవడం కాదు, బాబా స్మృతిలో లీనమైపోవడం... ఇలాంటి అనుభవం అవుతుందా, విదేశీయుల పార్టీని చూసి బాప్‌దాదా వారి యొక్క భవిష్యత్తును చూస్తున్నారు. విదేశీయుల భవిష్యత్తు ఏమిటి; సత్యయుగీ భవిష్యత్తు కాదు. సత్యయుగం యొక్క భవిష్యత్తు అయితే రాజా రాణి కానీ సంగమయుగం యొక్క భవిష్యత్తు ఏమిటి? (బాబాని ప్రత్యక్షం చేయటం) కాని అది ఎప్పుడు చేస్తారు? దానికి తారీఖు ఏమిటి? తారీఖు నిర్ణయం కానంత వరకు శక్తిశాలి ప్లాన్ తయారవ్వదు. విదేశీయుల ద్వారానే భారతదేశం యొక్క కుంభకర్ణులు మేల్కొంటారు. ఒకవేళ మీరు చేసేస్తాము అని ఆలోచిస్తూ ఉన్నట్లయితే వారు కూడా మేల్కొంటాము అని చెబుతూనే ఉంటారు. అందువలన మేల్కొలిపేవారిలో పూర్తిశక్తి ఉండాలి. శక్తిశాలి ప్లాన్ తయారుచేయాలి ఈ సంవత్సరంలో ఇది చేయాలి అని మీరు అనుకున్నప్పుడే వారు కూడా ఈ సంవత్సరంలో మేల్కొంటాము అని అంటారు. మేల్కొలిపేవారి సమయం ఇప్పుడు ఇంకా నిర్ణయింపబడలేదు అందువలన మేల్కొనేవారికి కూడా సమయం నిర్ణయం కాలేదు. మేల్కొలిపేవారు ఆలోచిస్తున్నారు చేయాలని. అదేవిధంగా వారు కూడా మేల్కోవాలి అనుకుంటూ అంతిమంలో మేల్కొంటారు. అందువలన విదేశీయుల భవిష్యత్తు ఏమిటి? భారతదేశంలోని పేరు ప్రఖ్యాతులు కలవారిని

Created by Universal Document Converter

మేల్కొల్పడం - ఇదే విదేశీయుల భవిష్యత్తు. వారు సాధారణ కుంభకర్ణులు కారు. ప్రసిద్ధ కుంభకర్ణులను మేల్కొల్పాలి. అలాంటి వారిని ఒక్కరిని మేల్కొల్పటం ద్వారా అనేకులు మేల్కొంటారు, వారినే ప్రసిద్ధులు అని అంటారు. ధరణి అనగా వేదిక అయితే తయారవుతూ ఉంది ఇప్పుడు కేవలం పాత్రధారులు పాత్ర అభినయించాలి అంతే. కానీ ఆ పాత్ర కూడా హీరోపాత్ర సాధారణ పాత్రతో జరగనిది హీరో పాత్ర అభినయించడం ద్వారానే కుంభకర్ణులు మేల్కొని ఇక్కడ అక్కడ అని అంటారు. మంచిది.

ఈవిధంగా అదృష్టాన్ని మేల్కొల్పేటందుకు నిమిత్తులైన జాగృతీ జ్యోతులకు, సదా స్వయం యొక్క మరియు సమయం యొక్క విలువను తెలుసుకునే వారికి, ఇటువంటి అమూల్య రత్నాలకు, విశ్వమనే షోకేస్‌లో విశేషంగా ప్రసిద్ధమయ్యే సర్వసిద్ధి స్వరూపులకు, ప్రతి సంకల్పాన్ని స్వరూపంలోకి తీసుకువచ్చే బాప్‌సమాన ఆత్మలకు, సర్వగుణాలను సేవలోకి మరియు స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, ఇటువంటి విశేష ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శక్తుల యొక్క సిద్ధి ద్వారానే మహారథి యొక్క పరిశీలన ..... 8-12-75

సర్వశక్తులు మరియు సిద్ధుల యొక్క వరదానమిచ్చే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

ప్రతి ఒక్కరి మస్తకం ద్వారా మస్తకమణిని చూస్తూ అదృష్టరేఖను గుర్తించగలుగుతున్నారా? మస్తకం మధ్యలో మెరిసేమణి అనగా శ్రేష్ఠ ఆత్మ యొక్క తరంగాల ద్వారా సహజంగానే గ్రహించవచ్చు. ప్రతి ఒక్క ఆత్మ యొక్క పురుషార్ధం లేదా ప్రాప్తి యొక్క అనుభవం తరంగాల ద్వారా సహజంగానే అర్ధమైపోతుంది. సువాసన కలిగించేది ఏదైనా కానీ వాతావరణంలో వెంటనే వ్యాపించేస్తుంది, దాని ద్వారా అది బాగుందో లేదో సహజంగానే గ్రహించవచ్చు. అదేవిధంగా ఎంతెంత పరిశీలనాశక్తి పెరుగుతుంటుందో అంతగా ఏ ఆత్మ ఎదురుగా వచ్చినా కానీ వారు ఎంతవరకు ఆత్మీయతను అనుభవం చేసుకున్నారో వారి వైబ్రేషన్ ద్వారా వెంటనే స్పష్టంగా తెలిసిపోతుంది. ఎంత శాతం అనే పరిశీలన కూడా సహజంగా వచ్చేస్తుంది. వారు ఎంత శాతం ఆత్మిక స్థితిలో స్థితులై ఉన్నారో తెలిసిపోతుంది. ఎలాగైతే విజ్ఞాన యంత్రాల ద్వారా శాతం తెలిసిపోతుందో అలాగే శాంతిశక్తి ద్వారా, ఆత్మ యొక్క స్థితి ద్వారా ఇది కూడా తెలిసిపోతుంది, దీనినే పరిశీలనాశక్తి అని అంటారు. సంస్కారాల ద్వారా మాటల ద్వారా మరియు నడవడిక ద్వారా పరిశీలించడం అనేది సాధారణ విషయం కానీ సంకల్ప తరంగాల ద్వారా పరిశీలించడం దీనినే పరిశీలనాశక్తి అని అంటారు. అర్ధమైందా! మహారథీల పరిశీలనాశక్తి ఈవిధంగా ఉంటుంది. ఎలాగైతే ఎదురుగా ఉన్నవారిని ఎలా పరిశీలించగలమో అలాగే ఎవరైనా ఎదురుగా లేకపోయినా కానీ లేదా రాబోతున్నా కానీ లేదా దూరంగా ఉన్నా కానీ పరిశీలనాశక్తి ఆధారంగా వారిని కూడా పరిశీలించగలరు. దీనినే మరోమాటలో శక్తుల యొక్క సిద్ధి అని అంటారు. ఈ సిద్ధి ప్రాప్తిస్తుంది. ఆత్మజ్ఞానులకు కూడా వారి నోటి నుండి ఏదైనా మాట్లాడినా మాట్లాడకపోయినా ఏమి మాట్లాడాలనుకుంటున్నారో వారికి తెలిసిపోతుంది అలాంటి సిద్ధి వారికి ఉంటుంది. ఏమి


Created by Universal Document Converter

చేయబోతున్నారో ముందుగానే పరిశీలించేస్తారు. అదేవిధంగా ఇక్కడ కూడా పరిశీలనాశక్తి సిద్ధిరూపంలో ప్రాప్తిస్తుంది. కానీ ఈ శక్తులను యదార్ధరీతిగా ఉపయోగించాలి. వ్యర్ధంగా పోగొట్టకూడదు మరియు వ్యర్ధకార్యాల్లో ఉపయోగించకూడదు. అప్పుడు ఈ సిద్ధి లేదా శక్తి చాలా కళ్యాణానికి నిమిత్తం అవుతుంది. ఇలా కూడా జరుగుతుంది. మీరు ఇలాంటివారు అలాంటివారు అని... భక్తిలో శక్తుల యొక్క మహిమ ఏదైతే చేస్తారో అలాగే వారిని చూసి కూడా అందరి నోటి నుండి మహిమ వస్తుంది. ఈ మహిమ మొదట ప్రత్యక్ష రూపంలో ఉంటుంది, ఆ తరువాత స్మృతిచిహ్నరూపంలో నడుస్తుంటుంది. కొద్దిసమయం కొరకు కొద్దిమందికి ఇలాంటి స్థితి కూడా ఉంటుంది. అందువలనే అంటారు ఎవరైతే అంతిమం వరకు ఉంటారో వారికి ఈ అన్ని దృశ్యాలు చూసే మరియు అనుభవం చేసుకునే ప్రాప్తి లభిస్తుంది. అంతిమం వరకు వ్రేలు ఇచ్చే పాత్ర కూడా ఇలాంటి శక్తులకే ఉంటుంది కదా? శక్తులకా లేక పాండవులకా? శక్తిస్వరూపులకే ఉంటుంది బలహీనులకు ఉండదు. ఒకవైపు హాహాకారాలు మరోవైపు జైజై కారాలు రెండూ వెనువెంట ఉంటాయి అవి కూడా అతిలో ఉంటాయి. ఇవి కూడా అతిలో ఉంటాయి. మంచిది.

## పిల్లల యొక్క విభిన్నస్థితులు ..... 8-12-75

సదా విజయీ స్వరూపంగా తయారుచేసేవారు, సర్వ వరదానాలకు అధికారి మరియు విశ్వం ద్వారా సదా సత్కారీగా తయారుచేసేవారు, విశ్వకళ్యాణకారి తండ్రి మాట్లాడుతున్నారు -

అశరీరి భవ! ఈ వరదానాన్ని పొందారా? నేను అశరీరిని అని ఏ సమయంలో సంకల్పం చేస్తారో అదే సెకనులో స్వరూపంగా అయిపోండి. ఇలాంటి సహజ అభ్యాసం ఉందా? ఇది సహజంగా అనుభవం అవ్వడమే సంపూర్ణకు గుర్తు. అప్పుడప్పుడు సహజం.. అప్పుడప్పుడు కష్టం.. ఒక్కోసారి సెకనులో.. ఒక్కోసారి నిమిషంలో... లేదా ఇంకా ఎక్కువ సమయంలో అశరీరి స్వరూపం యొక్క అనుభవం అవుతుందంటే సంపూర్ణ స్థితికి ఇప్పటికీ దూరంగానే ఉన్నట్లు. ఈ అభ్యాసం సదా సహజంగా అనుభవం అవ్వడమే సంపూర్ణతకు పరిశీలన.

1) ఇప్పుడిప్పుడే బాప్‌దాదా విదేశము మరియు భారతదేశం యొక్క పిల్లలందరినీ చూసి వచ్చేటందుకు బయలుదేరారు. చుట్టూ తిరుగుతూ విశేషంగా ఏ విషయం చూశారు; మూడు రకాలైన పిల్లలను చూశారు. ఒకటి జ్ఞానరత్నాలు మరియు స్మృతిశక్తి ద్వారా సర్వశక్తులను స్వయంలో సంపన్నం చేసుకునేవారు, నిరంతరం చైతన్య ఛాత్రకులై ప్రతిసెకెను తీసుకునేవారు అనగా ధారణ చేసేవారు. వీరికి ప్రాప్తి పొందాలని లేదా స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోవాలనే ఉంటుంది కాని మరే ఇతర తగుల్బాటు ఉండదు. రాత్రయినా పగలైనా సంలగ్నత ఏకీరసంగా ఉంటుంది. ఇలాంటి చైతన్య ఛాత్రకులు విదేశంలో కూడా ఉన్నారు మరియు భారతదేశంలో కూడా రెండు స్థానాల్లోనూ చూశారు.

2) సేవా సంలగ్నతలో నిమగ్నమై ఉన్నవారు. వీరు రాత్రివగలు సేవా ప్లాన్లు తయారుచేయడంలో నిమగ్నమై ఉన్నారు. సేవకు ఫలస్వరూపంగా స్వయంలో సంతోషాన్ని అనుభవం చేసుకునేవారు కానీ సర్వశక్తుల్లో, ప్రతి సంకల్పంలో మాయాజీత్‌గా అయ్యే శక్తిలో

Created by Universal Document Converter

లేదా అశరీరి భవ అనే వరదానం యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకోవటంలో సదా ఏకీరస స్థితిలో లేరు. విశేషంగా సంతోషం యొక్క అనుభవం చేసుకుంటారు కానీ శక్తి యొక్క అనుభవం తక్కువ చేసుకునేవారు వీరు. జ్ఞానసాగరుల యొక్క అనుభవం ఎక్కువ ఉంటుంది కానీ శక్తిశాలి అనే అనుభవం తక్కువ ఉంటుంది. జ్ఞానాన్ని ఎక్కువ స్మరణ చేస్తారు కానీ సమర్ధ స్వరూపంగా తక్కువగా ఉంటారు. ఇలాంటి పిల్లలను చూశారు.

3) రాత్రిపగలు గమ్యాన్ని ఎదురుగా ఉంచుకుని సంపూర్ణంగా తయారవ్వాలనే శుభఆశ పెట్టుకుని సదా పురుషార్ధంలో నిమగ్నమై ఉంటారు. పురుషార్ధంలో ఎక్కువ సమయం మరియు ప్రాప్తి యొక్క సమయం తక్కువగా అనుభవం చేసుకుంటారు. ఏదో ఒక సమస్యను ఎదుర్కోవడంలోనే ఎక్కువ సమయం ఉపయోగించేవారిగా ఉంటారు. కష్టాన్ని సహజం చేసుకోవటంలో నిమగ్నమై ఉంటారు. ఇలాంటి పిల్లలు చాలాసమయం యుద్ధ స్థలంలోనే స్వయాన్ని అనుభవం చేసుకుంటారు. అతీంద్రియసుఖం యొక్క ఊయల్లో అనగా ప్రాప్తి యొక్క అనుభవంలో తక్కువ సమయం ఉంటారు. ఇలాంటివారు కూడా చాలామంది ఉన్నట్లు చూశారు. మొదటి నెంబర్ ఛాత్రకుల స్థితి సదా ఇదే ఉంటుంది. ఏదైతే పొందాలో అది పొందారు. ఇప్పుడు సమయం కూడా కొంచెమే ఉంది. రెండవనెంబర్‌వారు సేవాధారులు, వీరు జ్ఞానసాగరులుగా ఎక్కువగా ఉంటారు కానీ శక్తిశాలిగా తక్కువగా ఉంటారు. వీరి స్థితి ఎలాఉంటుందంటే పొందాము, కలుసుకుంటున్నాము మరియు పొందుతాము అనే నిశ్చయంలో ఉంటారు. సంతోషం యొక్క ఊయల్లో ఊగుతూ ఉంటారు కానీ మధ్యమధ్యలో ఊయల బాగా ఊగేటందుకు ఏదొక ఆధారం అవసరం అవుతుంది, ఆ ఆధారం ఏమిటి? చేసిన సేవకు ఇతరుల ద్వారా ధైర్యము, ఉల్లాసము ఇచ్చేవిధంగా అనగా చాలా మంచిది, చాలా బాగుంది అనేవారిగా ఉంటారు. అలా లేకపోతే సంతోషం యొక్క ఊయల ఊగుతూ ఊగుతూ ఆగిపోతుంది. ఆగిపోయిన దానిని మరలా నడిపించాలి కదా! మొదటి స్థితి వారికి స్వతహా ఊయల, మూడవ స్థితి గల వారికి అప్పుడప్పుడు ప్రాప్తి లేదా విజయం ఆధారంగా అతి హర్షితం మరియు అప్పుడప్పుడు మాటిమాటికి యుద్ధం యొక్క పరిస్థితిలో అలసటను అనుభవం చేసుకునేవారిగా ఉంటారు. ఏదో ఒక సాధనం ఆధారంగా స్వయాన్ని కొద్దిసమయం కొరకు సంతోషాన్ని అనుభవం చేసుకునేవారిగా ఉంటారు. ఒక్కోసారి సంతోషం ఒక్కోసారి ఫిర్యాదులు. ఫిర్యాదులు అనగా ఏమి చేయను, ఎలా చేయను; చేస్తున్నాను, ఇంతగా శ్రమిస్తున్నాను, నా అదృష్టమే ఇంత, డ్రామాలో నా పాత్ర ఇలాగే నిర్ణయించబడి ఉంది మరియు కల్పపూర్వం కూడా ఇంతేచేశాను ఇలా ఒక్కోసారి ఉన్నతంగా ఒక్కోసారి నీచంగా ఈ మెట్లపై ఎక్కుతూ దిగుతూ ఉంటారు. ఈరకంగా మూడురకాలైన పిల్లలను చూశారు. సమయ ప్రమాణంగా వర్తమాన స్థితి ఎలా ఉండాలంటే ప్రతిసమయం సర్వప్రాప్తుల యొక్క అనుభవం అవుతుండాలి. ఈ చివరిసమయంలో యుద్ధంలో ఉండడం కాదు సదా విజయీ స్థితి యొక్క నషాలో ఉండాలి. ఎందుకంటే బాబా సర్వశక్తుల్లో మనల్ని మాస్టర్‌గా తయారుచేశారు. స్వయంకంటే కూడా శ్రేష్ట ప్రాప్తికి అధికారిగా తయారుచేశారు. ఇలాంటి మాస్టర్ లేదా సర్వాధికారి రెండవ లేదా మూడవ స్థితి యొక్క అనుభవంలో కాదు మొదటి స్థితి యొక్క అనుభవంలో ఉండాలి. విదేశీ గ్రూపుని లాస్ట్ ఈజ్ ఫాస్ట్ అంటారు కదా ఫాస్ట్ ఈజ్ ఫస్ట్ అంటారు కనుక విదేశీ గ్రూపు ఎవరైతే వచ్చారో వారందరూ మొదటి స్థితి కలిగినవారే కదా. మొదటి స్థితి అనగా సదా అనుభవీ మూర్తి ప్రతిసెకెండ్ అనుభవంలో నిమగ్నమై ఉండేవారు అలా ఉన్నారు కదా. అప్పుడప్పుడు

Created by Universal Document Converter

మరియు ఇప్పుడిప్పుడే ఇలా అనేవారు కాదు కదా! ఒకసారి ఇలా అవుతుంది ఇంకోసారి అలా అవుతుంది ఇలా లేరు కదా. సదా ఏకీరసంలో ఉండేవారు ఒకని ద్వారానే సర్వప్రాప్తులు పొందేవారు అలాంటివారినే ఫస్ట్ అని అంటారు. బాప్‌దాదాకు కూడా ఇలాంటి లాస్ట్ సో ఫాస్ట్ పిల్లలపై గారాబముంది. ప్రతి ఒక్కరి మస్తకం యొక్క అదృష్టరేఖను బాప్‌దాదా చూస్తారు. ప్రతి బిడ్డ యొక్క భవిష్యత్తు ఏమిటి అని, భవిష్యత్తుని చూసి హర్షిస్తారు ఇప్పుడు వచ్చిన గ్రూపులో కూడా మంచి ఆశావంతులైన పిల్లలున్నారు, వారు విశ్వానికి దీపంలా అయి బాబా సమానంగా అనేకులకు మార్గం చెప్పటానికి నిమిత్తం అవుతారు. ఇప్పుడైతే విశేషంగా విదేశీయుల కోసం కదా. కొంతమంది ఇక్కడ కూర్చున్నారు ఎదురుగా మరియు కొంతమంది విదేశాల్లో రాత్రివగలు ఇదే స్మృతిలో ఉన్నారు. వారు ఏమి అనుభవం చేసుకుంటున్నారు - రేడియోలో లేదా టీవీలో ఏదైనా విశేష కార్యక్రమం రాబోతుందంటే అందరూ తమ తమ స్విచ్‌లు ఆన్‌చేసుకుని పెట్టుకుంటారు కదా! అందరి ధ్యాస ఒకవైపే ఉంటుంది. అదేవిధంగా విదేశాల్లో కూడా నలువైపులా ఉన్న పిల్లలందరూ తమ స్మృతి అనే స్విచ్ ఆన్‌చేసుకుని కూర్చున్నారు. అందరి సంకల్పం ఇదే, ఒకే మధువనం యొక్క స్మృతిలో ఉన్నారు. దూరంగా ఉంటూ కూడా కొంతమంది పిల్లలు బాబాకి ఈ సంఘటనలో సన్ముఖంగా కనిపిస్తున్నారు. మంచిది.

**ఈవిధంగా సాకార రూపంలో ఎదురుగా కూర్చునేవారికి లేదా ఆకారీ రూపంలో బుద్ధి యోగం ద్వారా ఎదురుగా కూర్చునేవారికి, సదా విజయీ స్వరూపులకు, అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగేవారికి, ప్రాప్తి స్వరూపులకి, సర్వ వరదానాలకు అధికారి, విశ్వం ద్వారా సదా సత్కారి, విశ్వం పట్ల సదా కళ్యాణి ఇలాంటి విశ్వానికి దీపాలైన వారికి, హృదయ సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# మహావీర్ అనగా విశేష ఆత్మల యొక్క విశేషతలు 9-12-75

విశేష పురుషార్థంతో విశేష అనుభవీగా తయారుచేసే విశేషాత్మలతో శివబాబా మాట్లాడుతున్నారు -

ఇది మహారథీ అనగా మహావీరుల సంఘటన మహావీర్ అనగా విశేషాత్మ. ఇలాంటి మహావీర్ విశేషాత్మల యొక్క సంఘటన యొక్క విశేషత ఏమి ఉంటుంది? వర్తమాన సమయంలో విశేషాత్మలకు ఇదే విశేషత ఉండాలి. అది ఏమిటంటే ఒకేసమయంలో అందరూ ఏకీరసంగా ఒకేస్థితిలో స్థితులైపోవాలి. అనగా ఎంత సవయం ఏ స్థితిలో ఉండాలంటే అంత సమయం ఆ స్థితిలో సంఘటిత రూపంలో స్థితులైపోవాలి. సంఘటిత రూపంలో అందరి సంకల్పమనే వ్రేలు ఒకటిగా ఉండాలి. ఎప్పటి వరకు సంఘటనగా ఇలాంటి అభ్యాసం ఉండదో అప్పటి వరకు సిద్ధి లభించదు. సంఘటనలోనే అలజడి ఉన్నట్లయితే సిద్ధిలో కూడా అలజడి జరుగుతుంది. సిద్ధి అంటే ఏమిటో తెలుసుకాని అది స్వరూపంలోకి రావడం లేదు. ఆజ్ఞ లభించగానే రెడీగా ఉండాలి. విశేషంగా నిమిత్తమైన విశేషాత్మలు ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. ఇప్పుడు ఐదు నిమిషాలు వ్యర్థ సంకల్పాలన్నింటినీ పూర్తిగా సమాప్తం చేసి శక్తిశాలి బీజరూప స్థితిలో ఏకీరసంగా స్థితులవ్వండి

Created by Universal Document Converter

అని ఆజ్ఞాపిస్తే ఆ విధంగా ఉండే అభ్యాసం ఉందా? అలాకాకుండా కొందరు మననం చేసే స్థితిలో కొందరు ఆత్మిక సంభాషణ చేస్తున్నట్టు కొందరు అవ్యక్త స్థితిలో ఇలా ఉండకూడదు. ఆజ్ఞ ఏమిటి బీజ రూప స్థితిలో స్థితులవ్వమని కానీ ఆత్మిక సంభాషన చేస్తున్నారు అంటే ఆజ్ఞను పాటించలేనట్లే కదా. ఈ అభ్యాసం ఎప్పుడవుతుందంటే ఎప్పుడైతే మొదట వ్యర్థ సంకల్పాలు సమాప్తం అయిపోతాయో అప్పుడు వ్యర్థ సంకల్పాలవలనే అలజడి జరుగుతుంది కనుక ఈ వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేసుకునేటుందుకు మరియు మీ సంఘటనను శక్తిశాలిగా ఏకీమతంగా తయారుచేసుకునేటందుకు ఏ శక్తి కావాలి? దాని ద్వారా సంఘటన శక్తిశాలిగా మరియు ఏకీమతంగా అయిపోవాలి మరియు వ్యర్థ సంకల్పాలు కూడా సమాప్తం అయిపోవాలి.

దీనికొరకు ఒకటి నిశ్చయం, రెండు ఇముడ్చుకునే శక్తి కావాలి. సంఘటన జోడించడానికి కారణం నమ్మకం ఎవరైనా ఏదైనా చేశారు పొరపాటే చేశారు, కాని సంఘటన అనుసారంగా లేదా తమ సంస్కారం అనుసారం లేదా సమయప్రమాణంగా వారు ఏదైతే చేశారో దాంట్లో కూడా తప్పక భావార్థం ఉంటుంది. సంఘటిత రూపంలో ఎక్కడ సేవ ఉంటుందో అక్కడ వారియొక్క సంస్కారాలను కూడా దయాహృదయ దృష్టితో చూస్తూ సంస్కారాలను ఎదురుగా పెట్టుకోకుండా దీంట్లో కూడా ఏదో కళ్యాణం ఉంటుంది, వీరితో కలిసి నడవడంలో కూడా కళ్యాణం ఉంటేంది అనే నమ్మకం సంఘటనలో ఒకరిపట్ల ఒకరికి ఉండాలి అప్పుడే సఫలత లభిస్తుంది. అంతేకానీ ముందునుండే వ్యర్థ సంకల్పాలను నడిపించకూడదు ఎవరికైనా మీ పొరపాటు తెలిసిందనుకోండి దానిని మీకు మీరు వ్యాపింపచేసుకోరు కదా ఇముడ్చుకుంటారు కదా. ఇతరులు ఎవరైనా వ్యాపింపచేస్తే అది చెడుగా అనిపిస్తుంది కదా అదే విధంగా ఇతరుల పొరపాటు కూడా మీ పొరపాటుగా భావించి దానినే వ్యాపింపచేయకూడదు. వ్యర్థ సంకల్పాలు నడిపించకూడదు. దానిని కూడా మీలో ఇముడ్చుకోవాలి. దీనినే ఒకరిపై ఒకరికి నమ్మకం అని అంటారు మరియు స్నేహశక్తితో దానిని సరిచేయాలి. లౌకిక పద్ధతిలో కూడా ఇంటి విషయాలను బయటపెట్టుకోరు. లేకపోతే ఆ ఇంటికే నష్టం జరుగుతుంది అదేవిధంగా సంఘటనలో మీతోపాటు ఉండేవారు ఏమైనా చేసినా కానీ దాంట్లో కూడా తప్పక రహస్యం ఉంటుంది. ఒకవేళ వారు పొరపాటే చేసినా కూడా దానిని పరివర్తన చేయాలి. ఇలా రెండురకాలైన నమ్మకాలు పెట్టుకుని ఒకరికొకరు సంప్రదింపుల్లోకి రావడం వలన, నడవడం వలన సంఘటనలో సఫలత లభిస్తుంది. కనుక ఈ విషయంలో ఇముడ్చుకునే శక్తి చాలా కావాలి. వ్యర్థ సంకల్పాలను ఇముడ్చుకోవాలి. గడిచిపోయిన సంస్కారాలను ఎప్పుడూ కూడా వర్తమాన సమయంతో బేరీజువేయకూడదు అంటే గతాన్ని వర్తమానం చేయకూడదు. గతాన్ని వర్తమానంలో కలపడం వలనే సంకల్పాల యొక్క వరుస పెద్దదైపోతుంది. ఎప్పటి వరకు ఈ వ్యర్థ సంకల్పాల యొక్క వరుస ఉంటుందో అప్పటివరకు సంఘటిత రూపంలో ఏకీరస స్థితిలో స్థితులు కాలేరు.

ఇతరుల పొరపాటును మీ పొరపాటుగా భావించండి. ఇదే సంఘటనను గట్టిగా చేసుకోవడం అంటే ఇది ఎప్పుడుజరుగుతుందంటే ఒకరిపట్ల ఒకరికి నమ్మకం ఉన్నప్పుడు. పరివర్తన చేయాలనే నమ్మకం. లేదా కల్యాణం చేయాలనే నమ్మకం. ఎలాగైతే ఆత్మజ్ఞానుల యొక్క సిద్ధి గురించి మహిమ ఉంటుందో అలాగే సంఘటనగా మీ అందరికీ ఒకే సంకల్పం ఉండాలి సంఘటనరూపంలో ఒకే సంకల్పం యొక్క శక్తి లేని కారణంగా ఎలాగైతే శక్తి వ్యర్థం అవుతుందో


Created by Universal Document Converter

అలాగే రిజల్టు కూడా వ్యర్థంగా వస్తుంది. దీంట్లో ఇముడ్చుకునే శక్తి తప్పకుండా కావాలి. చూశారు, మరియు విన్నారు ఆ విషయాన్ని పూర్తిగా ఇముడ్చుకుని అదే ఆత్మిక దృష్టితో మరియు కళ్యాణభావనతో ఉండాలి. అజ్ఞానుల కొరకు చెబుతారు కదా అపకారులకి ఉపకారం చేయండి అని అదేవిధంగా సంఘటనలో కూడా ఒకరిపట్ల ఒకరికి దయాభావన ఉండాలి ఇప్పుడు దయాభావన తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఆత్మిక స్థితి యొక్క అభ్యాసం తక్కువగా ఉంటుంది. ఇలాంటి శక్తిశాలి సంఘటన ఉండడం ద్వారానే సిద్ధి లభిస్తుంది ఇప్పుడు మీరు సిద్ధిని ఆహ్వానిస్తున్నారు కానీ అప్పుడు మీ ఎదురుగా సిద్ధి స్వయమే వంగుతుంది. ఏవిధంగా అయితే సత్యయుగంలో ప్రకృతి దాసీ అయిపోతుందో అదే విధంగా సిద్ధి మీ ఎదురుగా తనకు తానే వంగుతుంది. సిద్ధి మిమ్మల్ని ఆహ్వానిస్తుంది శ్రేష్ఠ జ్ఞానం, శక్తిశాలి స్థితి ఉంటే సిద్ధి అనేది గొప్పవిషయమా? అల్పకాలికమైన వారికే సిద్ధి ప్రాప్తిస్తున్నప్పుడు సదాకాలిక స్థితిలో సిద్ధి ప్రాప్తించకపోవడం అనేది జరగనే జరగదు. ఈ విధంగా సంఘటనా శక్తి కావాలి. ఒకరు ఒకటి చెప్పారు రెండోవారు దానిని స్వీకరించారు. ఎదుర్కొనే శక్తి బ్రాహ్మణ పరివారంలో ఉపయోగించ కూడదు. ఎదుర్కొనే శక్తిని మాయముందు ఉపయోగించాలి. పరివారంతో ఎదుర్కొనే శక్తిని ప్రయోగిస్తే సంఘటన శక్తిశాలిగా ఉండదు. ఏ విషయమైనా నచ్చకపోయినా కానీ ఒకరికొకరు గౌరవించు కోవాలి ఎవరియొక్క సంకల్పాలను లేదా మాటలను ఆ సమయంలోనే కట్ చేయకూడదు. అందువలన ఇప్పటి నుంచి ఇముడ్చుకునే శక్తిని ధారణ చేయండి. సాకార బాబాని చూశారు కదా! అథారిటీ ఉన్నాకానీ తండ్రి ముందు పిల్లలు చిన్నవారు రచన అయినా కానీ పిల్లలతో గౌరవంగా మాట్లాడేవారు. ఎప్పుడూ ఎవరినీ ఏమీ అనలేదు, అధికారం ఉన్నా కానీ అధికారాన్ని చూపించలేదు. మరైతే పరస్పరంలో సోదరీ సోదరుల సంబంధంతో మీరేవిధంగా ఉండాలి? సంఘటిత రూపంలో బ్రాహ్మణుల పిల్లలైన మీ యొక్క భాష కూడా అవ్యక్త భావంతో ఉండాలి. ఫరిస్తాలు లేదా ఆత్మ ఆత్మతో మాట్లాడుతున్నట్టుండాలి. ఎవరిద్వారా అయినా విన్న పొరపాటును సంకల్పంలో కూడా స్వీకరించకండి మరియు స్వీకరింపచేయకండి. ఇలాంటి స్థితి ఎప్పుడు తయారవుతుందో అప్పుడే బాప్‌దాదాకు సంఘటన పట్ల ఏదైతే శుభకామన ఉందో అది ప్రత్యక్షంగా జరుగుతుంది. ఒకటైనా శక్తిశాలి సంఘటన ఉంటే ఒకరినుండి ఒకరు 108 మాల యొక్క సంఘటన ఒకటిగా అయిపోతుంది. ఒకేమతమనే తాడు మరియు సంస్కారాల సమీపత ఉండాలి అప్పుడే మాల అందంగా ఉంటుంది. పూసలు వేర్వేరుగా ఉంటే, దారం దూరం దూరంగా ఉంటే మాల అందంగా ఉండదు కదా.

ఇప్పుడు ప్రత్యక్షతా సంవత్సరం జరుపుకునే ముందు మొదట స్వయంలో లేదా నిమిత్తమైన సేవాధారుల సంఘటన రూపంలో ఈ శక్తి ప్రత్యక్షంగా కనిపించాలి. ఒకవేళ స్వయంలోనే శక్తి యొక్క ప్రత్యక్షత జరగకపోతే బాబాని ప్రత్యక్షత చేయడంలో ఎంత సఫలత మీరు కోరుకుంటున్నారో అంత లభించదు. డ్రామానుసారం జరగాల్సిందే అదైతే అలాగే జరుగుతుంది. కానీ నిమిత్తంగా అయినవారికి నిమిత్తంగా అయినందుకు ఫలం కనిపించాలి అది కనిపించదు. డ్రామా చేయిస్తుంది అందువలన సంఘటిత రూపంలో సంఘటిత రూపంలో ఒకవిశేష పురుషార్థం మరియు స్మృతియాత్ర యొక్క కార్యక్రమం పెట్టుకోవాలి. విశేష పురుషార్థం అనగా విశేష అనుభవాలను పరస్పరం పంచుకోవాలి. ఇలా పాండవుల యొక్క సంఘటన తయారవ్వాలి. ఇలా విశేష యోగం యొక్క ప్రోగ్రాం జరుగుతుంటే అప్పుడు చూడండి వినాశీ జ్వాల యొక్క రెక్కలు ఎలా


Created by Universal Document Converter

విచ్చుకుంటాయో, యోగాగ్ని ద్వారానే వినాశనాగ్ని ప్రజ్వరిల్లుతుంది. అది వినాశన జ్వాల ఇది యోగజ్వాల. జ్వాలతోనే జ్వాల ప్రజ్వరిల్లుతుంది. మీయొక్క యోగం సాధారణంగా ఉంటే వినాశనజ్వాల కూడా సాధారణంగానే ఉంటుంది. సంఘటన శక్తిశాలిగా ఉండాలి. ఏ పదార్థమైనా తయారయ్యేటప్పుడు దాంట్లో నీరు, నేయి, ఉప్పు ఇలా అన్ని వస్తువులు కావాలి కదా ఏది లేకపోయినా పదార్థం తయారవ్వదు. అదే విధంగా ప్రతి ఒక్కరిలో తమతమ విశేషత ఉంటుంది. కానీ ఇక్కడ సర్వుల విశేషత యొక్క సంఘటన కావాలి. ఎందుకంటే సమయం కూడా ఇప్పుడు చాలెంజ్ చేస్తుంది. మంచిది.





Created by Universal Document Converter